19-1Pg1exHMNWJQE.qxd:19-1Pg1exHMNWJQE.qxd 1/1/02 7:27 AM Page 1

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

విశాఖపట్నం fb.com/vaartha

Published from Visakhapatnam, Vijayawada, Hyderabad, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam

19-1-2025 ఆదివారం సంపుటి: 30 సంచిక: 351 పేజీలు: 14 వెల: 8.00

**తొలిరోజునే ట్రంప్ 10 ఉత్తర్వులు!**
రేపు ప్రమాణ స్వీకారానికి భారీ ఏర్పాట్లు
5లో

**కేజ్రీవాల్ కాన్వాయ్‌పై రాళ్ల దాడి**

# ప్రతిష్టాత్మకంగా 'స్వచ్ఛాంధ్ర'

- ప్రతి మూడవ శనివారం ప్రభుత్వ కార్యాలయాల్లో ఇదే కార్యక్రమం
- సీమరైతు మీసం తిప్పేరోజొస్తుంది
- రెండేళ్లలో పోలవరం పూర్తి
- పేదరికం లేని సమాజమే ఎన్టీఆర్ లక్ష్యం: సిఎం చంద్రబాబు



**కడప, జనవరి 18, ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం తలపెట్టిన స్వచ్ఛాంధ్రప్రదేశ్ కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తామని, నెలలో ప్రతి మూడవ శనివారం ప్రభుత్వ కార్యాలయాల్లో ఈ కార్యక్రమం మాత్రమే నిర్వహించేలా చర్యలు తీసుకుంటామని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమానికి శనివారం మైదుకూరులో శ్రీకారం చుట్టారు. ఇందులో భాగంగా మాజీ సిఎం దివంగత ఎన్టీఆర్ 29వ వర్ధంతిని పురస్కరించుకుని ఘనంగా వర్ధంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన బహిరంగసభలో చంద్రబాబు మాట్లాడుతూ స్వచ్ఛాంధ్ర విజయవంతానికి ఐదు సూత్రాలు అమలు చేస్తామని, తద్వారా రాష్ట్రాన్ని స్వర్ణాంధ్రప్రదేశ్‌గా మారుస్తామని అభిప్రాయపడ్డారు. 12 నెలల్లో ప్రజల్లో చైతన్యం తీసుకొస్తామని, ప్రతి ఇంటి వద్ద నూరు శాతం చెత్త సేకరణ ద్వారా విద్యుదుత్పత్తితోపాటు మరికొన్ని లాభాలు కూడా ఉంటాయని తెలిపారు. అక్టోబర్ 2వ తేదినాటికి ఎక్కడ కూడా చెత్త లేకుండా చూస్తామని పూర్తి స్థాయిలో అక్టోబరు 26 నాటికి ఈ కార్యక్రమం అమలు చేస్తామని తెలిపారు. స్వచ్ఛాంధ్ర ద్వారా స్వచ్ఛభారత్‌లో ఎపిని అగ్రగామిగా నిలబెడతానని అభిప్రాయపడ్డారు. గత ప్రభుత్వ హయాంలో ముఖ్యమంత్రి సభలకు బయట నుంచి జనాలను తరలించి ఆర్భాటం చేశారని, ఇక నుంచి దీనికి చెక్ పెట్టినట్లు సిఎం పేర్కొన్నారు. వచ్చే రెండేళ్లలో పోలవరం పూర్తి చేసి రాయలసీమ ప్రాంతంలోని ప్రాజెక్టులకు ఎన్టీఆర్ జలయజ్ఞంలో భాగంగా నీరందిస్తామని హామీ ఇచ్చారు. తద్వారా కరవుసీమలో రైతు మీసం తిప్పే రోజు దగ్గరలోనే వస్తుందని అన్నారు. ఎన్టీఆర్ వల్లే సీమలో ప్రాజెక్టుల నిర్మాణం జరిగిందన్నారు. గోదావరి పెన్నా పోలవరం పెరకచర్ల వరకు అనుసంధానం చేస్తే గేమ్ చేంజర్‌గా తయరవుతుందని ఎట్టి పరిస్థితుల్లో పెరకచర్లకు నీరు తీసుకురావడం తన జీవిత ఆశయమన్నారు. రాజకీయాలకు కొత్త నిర్వచనం చెప్పి పేదల జీవితాలను మార్చిన ఘనత ఆయనదేనన్నారు. ఆనాడే రూ.35 పింఛన్ పథకాన్ని ఎన్టీఆర్ ప్రవేశపెట్టగా ఆయన స్ఫూర్తితో ఇప్పుడు రూ.4వేలు పింఛన్ ఇస్తున్నట్లు తెలిపారు. భవిష్యత్తులో కడప జిల్లాను >>2



శనివారం రాత్రి విజయవాడ వచ్చిన అమిత్‌షాతో భేటీ అయిన సిఎం చంద్రబాబు, డిప్యూటీ సిఎం పవన్

# ఎపికి పూర్తి సాయం

**హామీలన్నీ అమలు..**

**ఎన్డీయె సర్కార్లకు ఢోకాలేదు..**

**సిఎం చంద్రబాబు నివాసంలో విందుకు హాజరైన కేంద్ర హోంమంత్రి అమిత్‌షా**

**నేడు గన్నవరంలో ఎన్డీఆర్ఎఫ్ వేడుకకు హాజరు**

**విజయవాడ,జనవరి18,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలో ఎన్డీఏ కూటమి అభ్యున్నతి బాటలో సంఘటితంగా ముందుకు సాగుతుందని కేంద్రమంత్రి అమిత్‌షా వ్యాఖ్యానించారు. కేంద్రంలోను, రాష్ట్రంలో ఎన్డీఏ కూటమి అధికారంలో ఉండటం బహుళ ప్రయోజనాలున్నాయని వ్యాఖ్యానించారు. కేంద్రం ఆంధ్రప్రదేశ్‌కు అన్ని విధాలుగా సహకారం అందిస్తామన్నారు. ఢిల్లీ నుంచి ప్రత్యేక విమానంలో విజయవాడ విమానాశ్రయానికి చేరుకున్నారు. అక్కడ ఆయనను టిడిపి,జనసేన,బిజెపికి చెందిన 14మంది కీలక రాష్ట్ర నాయకులు స్వాగతం పలికారు. అక్కడ నుంచి రోడ్డు మార్గంలో నేరుగా ఉండవల్లిలోని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నివాసానికి కేంద్ర హోంమంత్రి అమిత్ షా చేరుకున్నారు. ఆయనకు అక్కడ సిఎం చంద్రబాబు, డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్ స్వాగతం పలికారు. ఆ వెంటనే అమిత్‌షా సిఎం చంద్రబాబు, డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్‌తో మాట్లాడారు. >>2

# నేడు దావోస్ పర్యటనకు సిఎం

## డబ్ల్యుఇఎఫ్‌లో బిజినెస్ దిగ్గజాలతో భేటీలు

**విజయవాడ, జనవరి 18,ప్రభాతవార్తప్రతినిధి:** బ్రాండ్ ఎపి ప్రమోషన్ నినాదంతో రాష్ట్రానికి భారీ పెట్టుబడులు సాధించేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దావోస్‌లో జరిగే వరల్డ్ ఎకనమిక్ ఫోరం సదస్సుకు ఈ నెల 19వ తేది అర్ధరాత్రి దాటి తరువాత వెళుతున్నారు. ప్రపంచ బిజినెస్ దిగ్గజాలు వచ్చే ఈ సదస్సులో భాగస్వాములు అవ్వడం ద్వారా రాష్ట్రానికి పెట్టుబడులు తెచ్చేందుకు ప్రయత్నం చేస్తున్నారు. అధికారంలోకి వచ్చిన తరువాత రాష్ట్రంలో పెట్టుబడుల సాధనకు సిఎం చంద్రబాబు అనేక ప్రయత్నాలు చేస్తున్నారు. దేశానికి సంబంధించి పలు దిగ్గజ సంస్థలతో పాటు గూగుల్ వంటి ప్రతిష్టాత్మక సంస్థలు కూడా ఇప్పటికే ఎపిలో పెట్టుబడులపై ఒప్పందాలు చేసుకున్నాయి. ముఖ్యమంత్రి చంద్రబాబు అనుభవం, పారిశ్రామిక దిగ్గజాలతో ఉన్న పరిచయాలు, గతంలో సాధించిన విజయాలు కారణంగా 7 నెలల కాలంలోనే పెద్ద సంఖ్యలో పెట్టుబడులవచ్చాయి. ముఖ్యంగా పారిశ్రామిక వేత్తల్లో నమ్మకాన్ని కల్గించిన చంద్రబాబు... పెట్టుబడుల విషయంలో ఒక పాజిటివ్ వాతారణాన్ని తీసుకురాగలిగారు. దీంతో దేశంలోని ప్రముఖ సంస్థలు రాష్ట్రంలో పెట్టుబడులపై ఆసక్తి చూపుతున్నాయి. ఈ క్రమంలో ఇప్పటి వరకు రూ. 4 లక్షల కోట్లకు పైగా పెట్టుబడులపై ఒప్పందాలు జరిగాయి. వీటిలో కొన్ని ప్రాజెక్టులకు ఇప్పటికే శంకుస్థాపనలు కూడా జరిగాయి. రానున్న రోజుల్లో అర్సెల్లార్ మిత్తల్ స్టీల్ పరిశ్రమ, బిపిసిఎల్ వంటి ప్రాజెక్టుల పనులు కూడా ప్రారంభం కానున్నాయి.

**జాబ్ ఫస్ట్ విధానం**

ఎన్నికల్లో ప్రకటించినట్లు 5 ఏళ్లలో 20 లక్షల ఉద్యోగాల సాధన లక్ష్యంగా ప్రభుత్వం అడుగులు వేస్తోంది. 20 లక్షల ఉద్యోగ, ఉపాధి >>2

**ఆర్జీకర్ కేసులో సంజయ్‌రాయ్ దోషి**

**పట్టుబడిన సైఫ్ కేసు నిందితుడు**

**అద్దె ఇళ్లలోని వారికి సైతం ఉచిత విద్యుత్: కేజ్రీవాల్ హామీ**
5లో



శనివారం పోలవరం డయాఫ్రం వాల్ నిర్మాణ పనులు ప్రారంభించిన దృశ్యం

# పోలవరం డయాఫ్రంవాల్ నిర్మాణం ఆరంభం

**విజయవాడ,జనవరి18,ప్రభాతవార్తప్రతినిధి:** పోలవరం ప్రాజెక్టు వద్ద నూతన డయాఫ్రం వాల్ నిర్మాణ పనులు ప్రారంభమయ్యాయి. గత వైఎస్సార్సీ హయాంలో ప్రాజెక్టు పనులు నిలిచిపోగా కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఈ పనులను మళ్లీ పట్టాలెక్కించారు. ఈ నేపథ్యంలోనే కొత్త డయాఫ్రం వాల్ నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. ఇందుకు సంబంధించిన పనులను ఇవాళ కాంట్రాక్టు సంస్థ ప్రారంభించింది.
ఇందులో భాగంగా ఉదయం 10:19 గంటలకు కొత్త డయాఫ్రంవాల్ నిర్మాణ పనులను జలవనరుల శాఖ అధికారులు ప్రారంభించారు. ముందుగా ప్రాజెక్టు ప్రాంతంలో లక్ష్మీ గణపతి హోమం నిర్వహించారు. అనంతరం భారీ యంత్రాలకు పూజలు చేశారు. పనులను బావర్ కంపెనీ ప్రతినిధులు ప్రారంభించగా ఇరిగేషన్ అధికారులు పర్యవేక్షించారు. ఈ నిర్మాణం కోసం ప్లాస్టిక్ కాంక్రీట్‌టీ5 మిశ్రమాన్ని వినియోగించనున్నారు. మొత్తం ప్రాజెక్టు పూర్తయితే 194 టిఎంసిల మేర నీటిని నిల్వ చేయవచ్చు. గతంలో టిడిపి హయాంలోనే డయాఫ్రం వాల్ నిర్మించినా వైఎస్సార్సీ ప్రభుత్వం నిర్లక్ష్యం కారణంగా 2020 గోదావరి వరదలకు అది మూడు చోట్ల దెబ్బతింది. >>2

# తొక్కిసలాట ఘటనపై కేంద్రహోంశాఖ విచారణ

**తిరుమల, జనవరి 18ప్రభాతవార్తప్రతినిధి:** పది రోజుల వైకుంఠద్వారదర్శనాలకు ఆఫ్‌లైన్‌లో ఉచిత టైమ్‌స్లాట్ టోకెన్లు జారీకి ముందే తిరుపతిలో తొక్కిసలాట ఘటనలో ఆరుగురు మృతిపై కేంద్ర హోంశాఖ కూడా విచారణ చేపట్టనుంది. ఇప్పటికే ఈ ఘటనపై పలువురు జాతీయ మానవహక్కుల కమిషన్‌కు ఫిర్యాదు చేయడం, హైకోర్టులో న్యాయవాది పిల్ దాఖలు చేయడం వంటి వాటితో కేంద్రహోంశాఖ స్పందించింది. ఈనెల 8వతేదీ తిరుపతిలో ఏం జరిగింది, తొక్కిసలాటకు కారణాలు, తిరుమల లడ్డూవితరణ శాలలో అగ్ని ప్రమాదం ఘటనపై విచారణ చేయాలని కేంద్ర హోంశాఖ ఆదేశించింది. దీనికోసం అదనపు కార్యదర్శి సంజీవ్ కుమార్ సోమ >>2

# స్వచ్ఛాంధ్రకు అంకితం కావాలి

**35 మంది పారిశుధ్య కార్మికులను సత్కరించిన డి. సిఎం పవన్**



శనివారం చెత్తవాహనం ప్రారంభించి, స్వయంగా నడుపుతున్న పవన్ కల్యాణ్

**విజయవాడ,జనవరి18,ప్రభాతవార్తప్రతినిధి:** స్వచ్ఛ ఆంధ్ర, స్వచ్ఛ దివస్‌లో భాగంగా రాష్ట్ర ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ నంబూరు గ్రామంలో పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. గ్రామంలోని సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్ కేంద్రాన్ని పరిశీలించారు. చెత్త సేకరణ, నిర్వహణ, సంపద సృష్టి తదితర అంశాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. శనివారం రాష్ట్రవ్యాప్తంగా స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ కార్యక్రమం ప్రారంభం అయ్యింది. ప్రతి నెల మూడో శనివారం రాష్ట్ర వ్యాప్తంగా ఈ కార్యక్రమం నిర్వహించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నిర్ణయం తీసుకున్నారు. నంబూరు గ్రామంలో నిర్వహించిన కార్యక్రమంలో ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ పాల్గొన్నారు. నంబూరులోని చెత్త నుంచి సంపద సృష్టి కేంద్రం వద్ద మొక్కను నాటి స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం గ్రామ స్థాయిలో సేకరించిన చెత్త వివిధ నిర్వహణా క్రమాన్ని పరిశీలించారు. మొదట పళ్లు, కూరగాయల వ్యర్థాల నిర్వహణను పరిశీలించారు. ప్లాస్టిక్ వ్యర్థాల రీ సైక్లింగ్, శానిటరీ వేస్ట్ మేనేజ్ మెంట్ పరికరాల పనితీరును అడిగి తెలుసుకున్నారు. వ్యర్థాలతో వర్మికంపోస్ట్ తయారీ విధానాన్ని స్వయంగా పరిశీలించారు. ఇళ్ల నుంచి చెత్త సేకరణకు ఉపయోగిస్తున్న మూడు రకాల బుట్టలను అధికారులు పవన్ కళ్యాణ్‌కు చూపారు. తడి చెత్త, పొడి చెత్తతో పాటు విష పూరిత వ్యర్థాలను వేరు చేసేందుకు ఇంటికి మూడు చెత్త బుట్టలు ఇస్తున్నట్టు తెలిపారు. చెత్త నిర్వహణలో ఉపయోగించే వివిధ రకాల యంత్ర పరికరాల పనితీరుని పవన్ కళ్యాణ్ అడిగి తెలుసుకున్నారు. చెత్త నుంచి సంపద సృష్టించే కార్యక్రమం విజయవంతంగా నిర్వహిస్తున్న గ్రామాల >>2

# వెంకన్న సాక్షిగా.. పుష్ప'విలాపం'!




భక్తుడు సమర్పించిన విగ్రహాలు

**కోటి రూపాయల పుష్పాలంకరణ తొలగింపుపై ఓ దాత ఆగ్రహం**

**భక్తుల ఎదుటే తీవ్రస్థాయిలో ఆవేదన**

**తిరుమల,జనవరి 18ప్రభాతవార్త ప్రతినిధి:** కలియుగ వైకుంఠం తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో పదిరోజుల వైకుంఠద్వారదర్శనాలు పురస్కరించుకుని దాతల సహకారంతో ఎంతో అద్భుతంగా తీర్చిదిద్దుతున్న పుష్పాలంకరణలు, దేవుని దశావతారాల విగ్రహాలు భక్తులను ఆకట్టుకుంటున్నాయి. ఈ అలంకరణల్లో భాగంగా బెంగుళూరుకు చెందిన దాత సుమారు కోటిరూపాయలు విలువైన విగ్రహాలు, పలురకాల సువాసనల పుష్పాలను విదేశాల నుండి ప్రత్యేకంగా తీసుకువచ్చి >>2



19-1pg2exHMNWJQE.qxd:19-1pg2exHMNWJQE.qxd 1/1/02 7:25 AM Page 1





శనివారం ప్రయాగరాజ్‌లో కుంభమేళా ఉత్సవాల సందర్భంగా సంగమంవద్ద పుణ్యస్నానాలు ఆచరిస్తున్న రక్షణ మంత్రి రాజ్‌నాథ్ తదితరులు

# దయాఫ్రంవాల్ నిర్మాణం ఆరంభం

>> ఇసుక కోతకు గురై అగాథాలు ఏర్పడ్డాయి. ప్రస్తుతం వాటిని పూడ్చి, ఇసుకను వైబ్రో కాంపక్షన్ విధానంలో గట్టిపరిచి కొత్త దయాఫ్రం వాల్ నిర్మాణం చేపడుతున్నారు. ఇందులో భాగంగా మొత్తం 383 ప్యానెల్స్‌తో లక్ష క్యూబిక్ మీటర్లకు పైగా ప్లాస్టిక్ కాంక్రీట్ మిశ్రమాన్ని వినియోగించనున్నారు. కనిష్ఠంగా 20 మీటర్లు, గరిష్ఠంగా 94 మీటర్ల లోతు నుంచి నిర్మాణం చేపట్టనున్నారు. ఇందుకోసం 3 ట్రెంచ్ కట్టర్లు, 3 భారీ గ్రాబర్లు, 3 డిశాండింగ్ యూనిట్లు వంటి భారీ యంత్రాలను జర్మనీ నుంచి తెప్పించారు. 1.396 కిలోమీటర్ల పొడవైన దయాఫ్రం వాల్ నిర్మాణం కోసం ప్రణాళికలు రూపొందించారు. 1.5 మీటర్ల మందంతో నది ప్రవాహ మార్గంలో భూమి లోపల దీని నిర్మాణం చేపట్టనున్నారు. సగం నిర్మాణం పూర్తి కాగానే సమాంతరంగా దాని పైన ఎర్త్ కం రాక్ ఫిల్ డ్యాం నిర్మాణం చేపట్టేందుకు ప్రభుత్వం కార్యాచరణ షెడ్యూల్ ఖరారు చేసింది. కొత్త దయాఫ్రం వాల్ కోసం రూ.990 కోట్లు ప్రభుత్వం ఖర్చు చేయనుంది. నిర్దేశించిన లక్ష్యానికి ముందుగానే దీని నిర్మాణం పూర్తి చేస్తామని అధికారులు ధీమా వ్యక్తం చేస్తున్నారు.దయాఫ్రంవాల్‌పైనే ప్రాజెక్ట్‌లో అత్యంత కీలకమైన ఎర్త్ కం రాక్‌ఫిల్ డ్యాం నిర్మించనున్నారు. దాదాపు 2 కిలోమీటర్ల పొడవైన ఇసీఆర్ఎఫ్ డ్యాం పూర్తయితే గోదావరి నీటిని రిజర్వాయర్‌లో ఒడిసిపట్టేందుకు వీలవుతుంది. మొత్తం ప్రాజెక్ట్ పూర్తయితే 194 టీఎంసీల మేర నీటిని నిల్వ చేయవచ్చు. గతంలో తెలుగుదేశం హయాంలోనే దయాఫ్రంవాల్ నిర్మించినా వైఎస్సార్సీపీ ప్రభుత్వం నిర్లక్ష్యం కారణంగా 2020 గోదావరి వరదలకు దయాఫ్రమ్ వాల్ మూడు చోట్ల దెబ్బతింది. ఇసుక కోతకు గురై అగాథాలు ఏర్పడ్డాయి. ప్రస్తుతం వాటిని పూడ్చి, ఇసుకను వైబ్రో కాంపక్షన్ విధానంలో గట్టిపరిచి కొత్త దయాఫ్రం వాల్ నిర్మాణం చేపడుతున్నారు.కొత్త దయాఫ్రమ్ వాల్ నిర్మాణంలో భాగంగా మొత్తం 383 ప్యానెల్స్‌తో లక్ష క్యూబిక్ మీటర్లకు పైగా ప్లాస్టిక్ కాంక్రీట్ మిశ్రమాన్ని వినియోగించనున్నారు. కొత్త దయాఫ్రం వాల్ నిర్మాణానికి 998 కోట్ల రూపాయల వ్యయం కానుంది. ప్రస్తుతం ప్రాజెక్టును వేగంగా పూర్తి చేసేందుకు దయాఫ్రమ్ వాల్ సగం నిర్మాణం పూర్తవ్వగానే సమాంతరంగా ఎర్త్ కం రాక్ ఫిల్ డ్యాం పనులను చేపట్టాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఏడాదిన్నరలోగా కొత్త దయాఫ్రమ్ వాల్ నిర్మాణం పూర్తి చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం షెడ్యూలు ఖరారు చేసింది.

# ఎపికి పూర్తి సాయం

>> ఈ సందర్భంలోనే సిఎం చంద్రబాబు, పవన్ కళ్యాణ్‌లు ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి కేంద్ర అందిస్తున్న సహకారానికి ధన్యవాదాలు తెలిపారు.అమరావతి రాజధాని నిర్మాణ పనులు తిరిగి ప్రారంభించేందుకు ముందస్తు కార్యాచరణ ప్రారంభమైనట్లు సిఎం చంద్రబాబు అమిత్‌షాకు వివరించారు. అమరావతి నిర్మాణానికి ప్రపంచబ్యాంకు,ఆసియా అభివృద్ధి బ్యాంకుల ద్వారా భారీగా రుణాల మంజూరుకు కేంద్రం అండగా నిలిచినందుకు ధన్యవాదాలు తెలిపారు. పోలవరం కోసం ప్రత్యేక నిధుల కేటాయించడమేకాకుండా,నేటి నుంచి నూతన డయాఫ్రమ్‌వాల్ నిర్మాణ పనులు ప్రారంభించామన్నారు. విశాఖ స్టీల్ ప్లాంట్‌కు కేంద్రం రూ. 11 వేల 440 కోట్లతో ప్రత్యేక ప్యాకేజీని ప్రకటించింది. ఈ మేరకు ప్రధాని నరేంద్రమోదీ నేతృత్వంలో జరిగిన ఆర్థిక వ్యవహారాల క్యాబినెట్ కమిటీ సమావేశంలో నిర్ణయం తీసుకున్నట్లు కేంద్ర ప్రభుత్వం తమకు అధికారికంగా ఈ ప్యాకేజీని ప్రకటించడం పట్లచంద్రబాబు,పవన్ కళ్యాణ్‌లు అమిత్‌షాకు ధన్యవాదాలు తెలిపారు.రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్ని అనుసంధానించేందుకు కొత్త జాతీయ రహదారులు, రైలు మార్గాలు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు.

విశాఖ రైల్వేజోన్ ఏర్పాటును పనులను ముమ్మరం చేసి,వెంటనే పూర్తి చేయాలని, పారిశ్రామిక కారిడార్ల వేగవంతంగా ఏర్పాటు చేసేలా కేంద్రం చొరవ తీసుకోవాలని కోరారు. దక్షిణాదిలో తలసరి ఆదాయం ఆంధ్రప్రదేశ్‌లోనే అత్యల్పమనే విషయాన్ని గమనంలోకి తీసుకొని రాష్ట్రంలో ఉద్యోగ, ఉపాధి కల్పనకు అనువైన పరిశ్రమల ఏర్పాటుకు ప్రోత్సాహకాలు అందించాలని సిఎం విన్నవించారు. విజన్ 2047లో పేదరిక నిర్మూలన కీలకంశం తీసుకున్న పలు నిర్ణయాలను సిఎం చంద్రబాబు కేంద్రమంత్రి అమిత్‌షాకు వివరించారు.గత ఐదేళ్లలో వివరీతంగా పెరిగిన అప్పుల భారంతో రాష్ట్ర ఆర్థిక ఇబ్బందులు చేయి దాటిన విషయాన్ని వివరించానని పేర్కొన్నారు.

రాష్ట్రంలో పంచాయతీరాజ్ శాఖ పరిధిలో గ్రామీణాభివృద్ధికి కేంద్ర సహకారాన్ని పవన్ కళ్యాణ్ అమిత్‌షాను కోరారు.ఎన్డీఏ ప్రభుత్వ పక్షాలన్ని నిర్మాణాత్మక వైఖరిలో ముందుకు అడుగులు వేయాలని అమిత్‌షా సిఎం, డిప్యూటీ సిఎంలకు సూచించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి సమగ్ర ప్రణాళిక రూపొందించి రాష్ట్ర ఆర్థిక పరిస్థితులను తిరిగి పట్టాలెక్కిస్తామని కేంద్ర మంత్రి పేర్కొన్నారు.ఆ తరువాత చంద్రబాబు నివాసంలో జరగనున్న విందుకు ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు పురందేశ్వరి, పలువురు సీనియర్ నేతలు హాజరయ్యారు. అంతకు తెలుగుదేశం పార్టీ నుంచి మంత్రి నారా లోకేశ్, హోం మంత్రి వంగలపూడి అనిత, సత్య కుమార్, కూటమి నేతలు అమిత్‌షాకు విజయవాడ విమానాశ్రయంలో స్వాగతం పలికారు. చంద్రబాబు నివాసంలో అమిత్ షాకు విందు ఏర్పాటు చేశారు. అమిత్‌షా ఆదివారం గన్నవరంలోని ఎన్‌డీఆర్‌ఎఫ్ వేడుకల్లో పాల్గొనున్నారు. కార్యక్రమం అనంతరం మధ్యాహ్నం గన్నవరం నుంచి ఢిల్లీ వెళ్లనున్నారు.

**విమానాశ్రయంలో ఘనస్వాగతం**

రెండురోజుల పర్యటన నిమిత్తం అమరావతికి వచ్చిన కేంద్రహోంశాఖామంత్రి అమిత్‌షాకు గన్నవరం విమానాశ్రయంలో పలువురు ప్రజాప్రతినిధులు, అధికారులు ఘనస్వాగతం పలికారు. అమిత్‌షా న్యూఢిల్లీ నుండి ప్రత్యేక విమానంలో శనివారం సాయంత్రం గన్నవరం అంతర్జాతీయ విమానాశ్రయానికి చేరుకున్నారు. విమానాశ్రయంలో కేంద్ర మంత్రి భూపతిరాజు శ్రీనివాసవర్మ, రాష్ట్రమంత్రులు నారా లోకేష్, సత్యకుమార్ యాదవ్, అచ్చెంనాయుడు, వంగలపూడి అనిత, కొల్లు రవీంద్ర, నాదెండ్ల మనోహర్, అనగాని సత్యప్రసాద్, కొలుసు పార్థసారధి, ప్రభుత్వ విప్‌లు యార్లగడ్డ వెంకట్రావ్, తంగిరాల సౌమ్య, పంచుమర్తి అనురాధ, యంపిలు వల్లభనేని బాలశౌరి, కేశినేని శివనాథ్, సియం.రమేష్, బిజెపి రాష్ట్రఅధ్యక్షులు దగ్గుపాటి పురంధేశ్వరి, ఎమ్మెల్యేలు గద్దె రామ్మోహనరావు, శ్రీరాం తాతయ్య, బోడె ప్రసాద్, సుజనాచౌదరి, నక్కా ఆనందబాబు, బిజెపి నాయకులు చిగురుపాటి కుమారస్వామి, జిల్లాకలెక్టర్ డికె.బాలాజీ, ఎస్పీ గంగాధర్, తదితరులు విమనాశ్రయంలో హోంమంత్రికి పుష్పగుచ్చాలు అందించి ఘనస్వాగతం పలికారు.

# స్వచ్ఛాంధ్రకు అంకితం కావాలి

>> వివరాలు, సంపద సృష్టి కేంద్రాల సహకారంతో పండించిన పళ్లు, కూరగాయల ప్రదర్శనను తిలకించారు రాష్ట్ర ఆహార పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్, పొన్నూరు శాసన సభ్యులు దూళిపాళ్ల నరేంద్ర పాలుపంచుకున్నారు.ఇక ఇటీవల విజయవాడ వరదల్లో అహర్నిశలు పని చేసి పారిశుద్ధ్య మెరుగుదలకు కృషి చేసిన 35 మంది స్వచ్ఛ కార్మికులను డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్ సత్కరించారు. ప్రతి ఒక్కరినీ పేరు పేరునా పలుకరిస్తూ, శాలువా కప్పి నూతన వస్త్రాలు, పళ్లు బహూకరించారు. గ్రామ స్థాయిలో చెత్త సేకరణకు ఏర్పాటు చేసిన వాహనాలను పవన్ కళ్యాణ్ ప్రారంభించి స్వయంగా నడిపారు.




శనివారం కడపజిల్లాలో చేపట్టిన స్వచ్ఛాంధ్ర ర్యాలీలో పాల్గొన్న సిఎం చంద్రబాబు

# ప్రతిష్టాత్మకంగా 'స్వచ్ఛాంధ్ర'

>> ఆర్టికల్చర్ హబ్‌గా మారుస్తామన్నారు. మైక్రో ఇరిగేషన్‌కు 90 శాతం సబ్సిడీ ఇస్తే, దాన్ని గత ప్రభుత్వం తీసేసిందని, మళ్లీ ఆ సబ్సిడీ డ్రిప్‌కు 90 శాతం సబ్సిడీ ఇస్తామని భరోసా ఇచ్చారు. సీమలో ఫ్యాక్షనిజాన్ని తమ ప్రభుత్వ హయాంలోనే రూపుమాపినట్లు పునరుద్ఘాటించారు. ప్రపంచంలోనే సుందరమైన ప్రదేశాలలో ఒక్కటైన గండికోట టూరిజాన్ని అభివృద్ధి చేసి ఉపాధి అవకాశాలను కల్పిస్తామన్నారు. కేంద్ర ప్రభుత్వం రూ.80 కోట్లు మంజూరు చేసిందన్నారు. అదేవిధంగా రాజోలి బండ ఆనకట్టను అభివృద్ధి చేసి 90 వేల ఎకరాలకు సాగునీరందిస్తామని సిఎం హామీ ఇచ్చారు. కేంద్ర ప్రభుత్వ సాయంతో ఎపి అభివృద్ధి పరుగులు పెట్టనున్నట్లు తెలిపారు. పోలవరం పనులు పట్టాలెక్కించడంతోపాటు విశాఖ స్టీల్‌ప్లాంట్‌కు ప్యాకేజి వచ్చిందని రూ.50వేల కోట్లతో జాతీయ రహదారి అభివృద్ధి చేస్తామని పేర్కొన్నారు. అదేవిధంగా రూ.70వేల కోట్లతో రైల్వే లైన్లు వేస్తున్నామని, ప్రస్తుతం 12.94శాతం వృద్ధిరేటు సాధించామని, దీన్ని 16 శాతానికి పెంచడమే లక్ష్యంగా పనిచేస్తున్నామని తెలిపారు. మంత్రి లోకేష్ ఆధ్వర్యంలో కార్యకర్తల సంక్షేమానికి పెద్దపీఠ వేస్తున్నామని, అందులో భాగంగానే రూ.130 కోట్లతో కార్యకర్తల భీమా సౌకర్యం కల్పిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇంచార్జి మంత్రి సవిత, మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి, ఎమ్మెల్యేలు పుట్టా సుధాకర్‌యాదవ్, వరదరాజులరెడ్డి, పుత్తా చైతన్యరెడ్డి, మాధవిరెడ్డి, ఆదినారాయణరెడ్డి, ఎమ్మెల్సీ రాంభూపాల్‌రెడ్డి, పొలిట్‌బ్యూరో సభ్యులు శ్రీనివాసరెడ్డి, కలెక్టర్ శ్రీధర్, డిఐజి కోయ ప్రవీణ్, జెసి అదితిసింగ్, ఎస్పీ విద్యాసాగర్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## డి.సిఎం పవన్ క్యాంప్ ఆఫీస్‌పై ఎగిరిన

# గుర్తు తెలియని డ్రోన్

## తీవ్ర ఆందోళనలో జెఎస్పీ కార్యకర్తలు, డిజిపికి ఫిర్యాదు

**విజయవాడ.జనవరి18,ప్రభాతవార్తప్రతినిధి:** ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ క్యాంపు కార్యాలయంపై గుర్తుతెలియని డ్రోన్ ఎగరడం తీవ్ర కలకలం రేపుతోంది. శనివారం మధ్యాహ్నం 1:30 నుంచి 1:50 గంటల వరకూ దాదాపు 20 నిమిషాలపాటు డ్రోన్ ఎగిరినట్లు జనసేన నేతలు గుర్తించారు. ఈ విషయాన్ని ఉప ముఖ్యమంత్రి కార్యాలయ సిబ్బందికి పార్టీ నేతలు తెలియజేశారు. దీంతో భద్రతా పరమైన కారణాల దృష్ట్యా డిజిపి కార్యాలయానికి డిప్యూటీ సిఎం కార్యాలయ సిబ్బంది సమాచారం అందించారు. అలాగే గుంటూరు జిల్లా కలెక్టర్, ఎస్పీలకు సైతం విషయాన్ని తెలియజేశారు నిర్మాణంలో ఉన్న పార్టీ కార్యాలయం భవనంపై డ్రోన్ ఎగరడం పలు అనుమానాలను తావిస్తోంది. ఇటీవల అల్లూరి సీతారామరాజు మన్యం జిల్లా పర్యటనకు పవన్ కల్యాణ్ వెళ్లగా అక్కడ నకిలీ ఐపిఎస్ హడావుడి చేశారు. అనంతరం అతన్ని పోలీసులు అరెస్టు చేశారు. మరోవైపు విజయవాడలో ఇటీవల ప్రారంభమైన బుక్ ఫెస్టివల్‌లో స్టాల్స్‌ను పవన్ పరిశీలిస్తుండగా విద్యుత్ అంతరాయం ఏర్పడింది. తాజాగా జనసేన కార్యాలయంపై గుర్తుతెలియని డ్రోన్ ఎగిరింది. ఇలాంటి వరస ఘటనలతో జనసేన శ్రేణులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. తమ అభిమాన నేతపై ఎవరైనా కుట్రలు పన్నుతున్నారా? అనే అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు.

# పాఠశాల ఆవరణలో ఉపాధ్యాయుడు ఆత్మహత్య

**పలమనేరు,జనవరి 18,ప్రభాతవార్త:** పాఠశాల ఆవరణలో ఓ ఉపాధ్యాయుడు ఆత్మహత్య చేసుకున్న సంఘటన చిత్తూరు జిల్లా, పలమనేరు పట్టణంలో శనివారం చోటు చేసుకుంది.పోలీసుల కథనం మేరకు...పట్టణానికి చెందిన శ్రీనివాస శర్మ(50) స్థానిక గండికోట ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయుడిగా పని చేస్తున్నారు.పాఠశాలలు సెలవు రోజులు కావడంతో పాఠశాల ఆవరణలో శనివారం ఉదయం ఆయన ఓ స్థంబానికి ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకోగా స్థానికులు గుర్తించి పోలీసులకు సమాచారం అందించారు.డిఎస్పీ దేగల ప్రభాకర్,సిఐ నరసింహారాజు,ఎస్ఐ స్వర్ణతేజా సంఘటన స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పంచనామా నిమిత్తం స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి కేసు నమోదు చేసి మృతికి గల కారణాలను ధర్యాప్తు చేస్తున్నారు.

# నేడు దావోస్ పర్యటనకు సిఎం

కల్పన టాస్క్ ఫోర్స్‌కు మంత్రి నారా లోకేష్ నేతృత్వంలో పెట్టు బడుల కోసం ప్రయత్నాలు చేస్తున్నారు. ఈ క్రమంలో ఇతర రాష్ట్రాల పోటీని తట్టుకుని నిలబడేందుకు ప్రభుత్వం దాదాపు 15కు పైగా కొత్త పాలసీలను ప్రకటించింది. జాబ్‌ఫస్ట్ విధానంతో తెచ్చిన ఈ కొత్త పాలసీలతో పెట్టుబడుదారులను ఆకర్షిస్తోంది. ఇండస్ట్రియల్ డవల్మెంట్ పాలసీ, ఎంఎస్ఎంఇ పాలసీ, ఫుడ్ ప్రాసెసింగ్ పాలసీ, ఎలక్ట్రానిక్ పాలసీ, ప్రైవేటు పార్క్ పాలసీ, క్లీన్ ఎనర్జీ పాలసీ, సెమికండక్టర్ పాలసీ, డ్రోన్ పాలసీ, డాటా సెంటర్ పాలసీ,స్పోర్ట్స్ పాలసీలు, టూరిజంకు పరిశ్రమ హోదా వంటి నిర్ణయాల ద్వారా పెట్టుబడుల కోసం ప్రయత్నాలు చేస్తోంది. ఈ అంశాలను దావోస్‌లో జరిగే వరల్డ్ ఎకనమిక్ ఫోరం సదస్సులో ప్రముఖంగా ప్రస్తావించి పెట్టుబ బడులకోసం నెట్వర్క్ చేయాలనేది ముఖ్యమంత్రి ఆలోచనగా ఉంది. రాష్ట్రంలో ఉన్న మానవ వనరులు, మౌలిక సదుపాయాలు, ప్రభుత్వ రాయితీలు, సమర్థవంతమైన నాయకత్వం, స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ విధానాలను వివరించడం ద్వారా జాతీయ అంతర్జాతీయ కంపెనీలను ఆకర్షించేందుకు సిఎం దావోస్ పర్యటనను వేదికగా చేసుకోబోతున్నారు.

**నేటి రాత్రి ఢిల్లీ నుంచి జ్యూరిచ్‌కు సిఎం బృందం**

కొత్త పాలసీలు, రాష్ట్ర అనుకూలతలు వివరించి పెట్టుబడిదారులకు ఆహ్వానించే క్రమంలో ఆదివారం సాయంత్రం అమరావతి నుంచి దావోస్ ప్రర్యటనకు వెళ్లనున్నారు. సాయంత్రం 4 గంటలకు గన్నవరం ఎయిర్ పోర్టు నుంచి బయలు దేరి ముందుగా ఢిల్లీ చేరుకుంటారు. ఢిల్లీ నుంచి అర్ధరాత్రి 1.30 గంటల సమయంలో తన బృందంతో జ్యూరిచ్‌కు చేరుకుంటారు. ముందుగా జ్యూరిచ్‌లో ఉన్న ఇండియన్ అంబాసిడర్‌తో భేటీ అవుతారు. అనంతరం హిల్టన్ హోటల్ లో 10 మంది పారిశ్రామిక వేత్తలతో సమావేశం అవుతారు. తరువాత అక్కడి నుంచి హోటల్ హయత్‌లో తెలుగు పారిశ్రామిక వేత్తలతో సమావేశంలో పాల్గొంటారు. మీట్ అండ్ గ్రీట్ విత్ తెలుగు దయాస్పోరా పేరుతో నిర్వహిస్తున్న ఈ సమావేశంలో రాష్ట్రంలో పెట్టుబడులపై వారితో చర్చిస్తారు. ఎపిని ప్రమోట్ చేయడం, పెట్టుబడులకు వారిని ఆహ్వానించడంపై సమావేశంలో చర్చిస్తారు. అక్కడ నుంచి 4 గంటల పాటు రోడ్డు మార్గంలో ప్రయాణించి దావోస్ చేరుకుంటారు. తొలి రోజు రాత్రి పలువురు పారిశ్రామిక వేత్తలతో డిన్నర్ మీటింగ్‌లో సిఎం పాల్గొంటారు. తరువాత అర్సెల్లార్ మిట్టల్ ఎగ్జిక్యూటివ్ చైర్మన్ లక్ష్మీ మిట్టల్‌తో ప్రత్యేక సమావేశంలో పాల్గొంటారు. తొలి రోజు సమావేశాలు ముగించుకుని హోటల్ కు చేరుకుంటారు. రెండవ రోజు సిఐఐ సెషన్ లో గ్రీన్ హైడ్రోజన్ అంశంపై చర్చలో పాల్గొంటారు. తరువాత సోలార్ ఇంపల్స్, కోకకోలా, వెల్ స్పన్, ఎల్ జి, కార్ల్స్ బర్గ్, సిస్కో, వాల్ మార్ట్ ఇంటర్ నేషనల్, కాగ్నిజెంట్ టెక్నాలజీస్ వంటి సంస్థల సీఈవోలతో, చైర్మన్‌లతో రెండో రోజు ముఖ్యమంత్రి సమావేశంఅవుతారు. యుఎఈ ఎకానిమీ మినిస్టర్ అబ్దుల్లా బిన్‌తో సిఎం సమావేశం అవుతారు. అనంతరం వరల్డ్ ఎకనమిక్ ఫోరం నిర్వహిస్తున్న ఎనర్జీ ట్రాన్సిషన్ : వేర్ పబ్లిక్ పాలసీ మీట్స్ ప్రైవేట్ గోల్స్ అనే అంశంపై జరిగే చర్చలో పాల్గొంటారు. అనంతరం ది నెక్స్ట్ వేవ్ పైనీరింగ్ ది బ్లూ ఎకానమీ ఆఫ్ టుమోరో అనే చర్చా కార్యక్రమంలో పాల్గొంటారు. రెండో రోజు ఈ భేటీలతో పాటు వివిధ జాతీయ అంతర్జాతీయ మీడియా సంస్థలు నిర్వహించే చర్చా కార్యక్రమాల్లో సిఎం పాల్గొంటారు. బ్లూమ్ బర్గ్ వంటి మీడియా సంస్థలకు ప్రత్యేక ఇంటర్వ్యూలు ఇవ్వడం ద్వారా ఎపి పాలసీల గురించి వివరిస్తారు. మూడవ రోజు కూడా పలు బిజనెస్ టైకూన్‌లతో ముఖ్యమంత్రి సమావేశం కానున్నారు. రోజుకు కనీసం పదికిపైగా భేటీలు, సమావేశాల్లో చంద్రబాబు పాల్గొనబోతున్నారు. నాలుగవ రోజు ఉదయం దావోస్ నుంచి జ్యూరిచ్‌కు చేరుకుని అక్కడి నుంచి స్వదేశానికి రానున్నారు. షెడ్యూల్ మీటింగ్స్‌తో పాటు...నాలుగు రోజుల సమయంలో పలువురు పారిశ్రామిక దిగ్గజాలతో ప్రత్యేక సమావేశాల్లో ముఖ్యమంత్రి బృందం పాల్గొంటుంది. సిఎం బృందంలో పరిశ్రమల శాఖా మంత్రి టిజి భరత్, ఐటి మంత్రి నారా లోకేష్‌తో పాటు ఇండస్ట్రీశాఖ అధికారులు, ఇడిబి అధికారులు ఉన్నారు. 4 రోజుల దావోస్ పర్యటనలో బ్రాండ్ ఎపి ప్రమోషన్‌తో పెద్దఎత్తున పెట్టుబడులకు మార్గం సుగమం చేసేందుకు సిఎం ఆలోచనలు చేస్తున్నారు. దెబ్బతిన్న బ్రాండ్ పునరుద్దరణతో మళ్లీరాష్ట్రానికి దేశ, విదేశీ పెట్టుబడులు తెచ్చి యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించాలని రాష్ట్రం ప్రభుత్వం గట్టి ప్రయత్నాలు చేస్తోంది. దీనికి ఈ పర్యటన దోహదం చేస్తుందని ప్రభుత్వం భావిస్తోంది.

# విచారణ

>> వారం తిరుమలకు వస్తున్నారు. ఆయన స్వయంగా ఇక్కడ పరిశీలన చేసి వివరాలు తెలుసుకోనున్నారు. కాగా ఈ ఘటనలో ఇప్పటికే టిటిడి జెఇఒ గౌతమి, సివిఎస్ఒ శ్రీదర్‌తోబాటు తిరుపతి జిల్లా ఎస్పీ సుబ్బరాయుడు, తిరుపతి టౌన్ డిఎస్పీ వెంకటనారాయణను బదిలీ చేశారు. మరో ఇద్దరు అధికారులు సస్పెన్షన్‌కు గురయ్యారు. మరీ కేంద్రహోంశాఖ విచారణ తరువాత ఇంకెవరిపై చర్యలు ఉంటాయో అందరిలో ఉత్కంఠగా మారింది.



శనివారం సూళ్లేరుపేటలో ఫ్లెమింగో ఫెస్టివల్‌ను ప్రారంభిస్తున్న మంత్రి కందుల దుర్గేష్

# అట్టహాసంగా ఫ్లెమింగో ఫెస్టివల్ ప్రారంభం

## మంత్రి దుర్గేష్ చేతులు మీదుగా ఎగ్జిబిషన్ స్టాల్ ఆవిష్కరణ

**సూళ్లూరుపేట, జనవరి 18 ప్రభాతవార్త:** సూళ్లూరుపేట కేంద్రంగా నేలపట్టు, పులికాట్ పక్షుల కేంద్రాల విశిష్టతను చాటుతూ ఫ్లెమింగో ఫెస్టివల్ 2025ను రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్ చేతులు మీదుగా శనివారం అట్టహాసంగా ప్రారంభించారు. ముందుగా పట్టణంలోని హోలీక్రాస్ జంక్షన్ నుంచి జూనియర్ కాలేజి మైదానం వరకు ఫ్లెమింగో ఫెస్టివల్ శోభాయాత్రను నిర్వహించారు. కళారూపాల విన్యాసాలు, డప్పు నృత్యాలు, కేరళ వాయిద్యాలు, టాల్‌మెన్ షో వంటి వినూత్న కార్యక్రమాలకు ఆద్యంతం శోభాయాత్ర కొనసాగింది. అనంతరం స్థానిక కళాశాల మైదానంలోని ఫ్లెమింగో ఫెస్టివల్‌కు వేదిక కానున్న ఎగ్జిబిషన్ గ్రౌండ్‌ను మంత్రి ప్రారంభించారు. ఫ్లెమింగో ఫెస్టివల్ బెలూన్ ఎగురవేసి పండుగకు శ్రీకారంచుట్టారు. ఈ సందర్భంగా ప్రభుత్వం తరపున ఏర్పాటు చేసిన పశు సంవర్ధకశాఖ, ఉద్యానవన, డిఆర్‌డిఎ, ఆఫ్కో, శ్రీసిటీ, షార్, వన్యప్రాణి విభాగం, ఐసిడిఎస్ ప్రాజెక్టు, వ్యవసాయ శాఖ ప్రదర్శన స్టాల్స్‌ను మంత్రిసందర్శించి వాటిని ఆవిష్కరించారు. అనంతరం అడ్వంచర్ ఆక్టివిటీస్‌లో భాగంగా నిర్వహించిన డ్రోన్ వినియోగం, దాని విన్యాసాలను మంత్రి ప్రారంభించారు. స్టాల్స్ ఎగ్జిబిషన్‌ను సందర్శించిన మంత్రి దుర్గేష్ కొత్తదనంగా ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమాలను చూస్తుంటే సంతోషంగా ఉందన్నారు. అనతికాలంలోనే సమయం తక్కువగా ఉన్నప్పటికీ ఇటువంటి మంచి కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిన తిరుపతి జిల్లా యంత్రాంగానికి ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ, ఇతర నేతలకు ఆయన అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్, జాయింట్ కలెక్టర్ శుభంబన్సల్, టూరిజం ఆర్‌డి రమణప్రసాద్, డిఎఫ్ఒ హారిక, ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ, మాజీ ఎంఎల్‌సి వాకాటి నారాయణరెడ్డి, పారిశ్రామికవేత్త కొండేపాటి గంగాప్రసాద్, మాజీమంత్రి పరసా రత్నం, ఆర్డీఓ కిరణ్మయి, మాజీ ఎంపి నెలవల సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

# వెంకన్న సాక్షిగా.. పుష్ప'విలాపం'!



సిబ్బందితో వాగ్వాదానికి దిగిన భక్తుడు

>> టిటిడికి అందజేశారు. వైకుంఠద్వారదర్శనంలో ఏడవరోజు శుక్రవారం ఉదయం ఏడుకొండల వెంకన్న ఆలయం ముందు, ఆలయంలోపల మహద్వారం, ధ్వజస్తంభం ప్రాంతాల్లో పుష్పాలతో అద్భుతంగా అలంకరించారు. అయితే ఈ అలంకరణలను దాతలకు తెలియకుండానే టిటిడి ఆలయ సిబ్బంది, ఉద్యానవన విభాగం సిబ్బంది శనివారం ఉదయం ఉన్నపళంగా తీసేసి చెత్తట్రాక్టర్‌లో పడేశారు. ఈ విషయాన్ని దాత బెంగుళూరుకు చెందిన సునీతగౌడ్ తెలుసుకుని కుటుంబంతో కలసి ఆలయం ముందుకు వచ్చారు. అక్కడ తాము ఎంతో భక్తివిశ్వాసాలతో దేవునికి సమర్పించుకున్న విదేశీ పుష్పాలు,విగ్రహాలను తీసేయడంతో ఆవేదన చెందారు. అంతేగాక తమకు తెలియకుండా ఇలా చేయడం మంచిదికాదని ఆలయం ముందే కన్నీటిపర్యంతమయ్యారు. తమ కష్టాలు తీర్చి అన్నీ శుభాలు కలుగుతాయని, తమ ఇష్టదైవమ్ ఏడుకొండల వేంకటేశ్వరస్వామిపై భక్తివిశ్వాసాలతో తాము స్వచ్ఛంద విరాళంగా ఇచ్చిన పుష్పాలను, విగ్రహాలను ఇలా చెత్తలో పడేయడం ఎంతవరకు సమంజసమని అసహనం చెందారు. అప్పటికే ఆలయం ముందు ఉద్రిక్తత పరిస్థితులు నెలకొన్నాయి. విషయం తెలుసుకున్న తిరుమల 1టౌన్ సిఐ విజయకుమార్, ఏఎస్ఐ మోహన్‌నాయుడు, సిబ్బంది, టిటిడి ఉద్యానవనవిభాగం డిప్యూటీడైరెక్టర్ శ్రీనివాసులు అక్కడకు చేరుకున్నారు. దాతలతో మాట్లాడి సర్దిచెప్పారు. అయినా దాతలు మనసు అంగీకరించకపోవడంతో కొంతసేపు వాగ్వాదం చోటుచేసుకుంది. చివరకు పోలీసులు దాతలను ఆలయం ముందు నుండి పక్కకు తీసుకెళ్లడంతో పరిస్థితి సద్దుమణిగింది.అయితే ఆలయంలోపల ఏర్పాటుచేసిన విగ్రహాలను ఆలయం ముందు గొల్లమండపం సమీపంలో దాతలు ఏర్పాటుచేసి ప్రత్యేక పూజలు చేశారు. ఈ విషయం కూడా వివాదాస్పదంగా మారింది. అయితే దాతలు ఎంతో భక్తితో, విశ్వాసంతో స్వామివారికి అలంకరణలకు ఇచ్చే పుష్పాలు, విగ్రహాలను ఇలా చేయడం టిటిడి అధికారుల నిర్లక్ష్యం, వింతవైఖరిని తెలియజేస్తుంది. దాతలను సగౌరవంగా ఆహ్వానించి ఇలా చేయడం పట్ల మాత్రం భక్తుల్లో తీవ్ర అసహనం వ్యక్తమవుతోంది. మరీ దీనిపై టిటిడి అధికారులు రాత్రి 8గంటల వరకు స్పందించకపోగా మీడియాప్రతినిధులు సంప్రదించినా తగిన సమాధానం ఇవ్వడానికి నిరాకరించారు. సాధారణంగా రెండురోజుల వైకుంఠద్వారాలు తెరచి వుంచే రోజుల్లో దాతలు మైసూరు, బెంగుళూరు,కోయంబత్తూరు, చెన్నై ,తెలుగురాష్ట్రాలకు చెందిన వాళ్లు పుష్పాలు, ప్రత్యేక విగ్రహాలను ఇలా అందజేస్తారు. ప్రస్తుతం పదిరోజుల వైకుంఠద్వారాలు తెరచి భక్తులకు దర్శనం చేయిస్తుండటంతో తొలిరోజు, నాల్గవరోజు, ఏడవరోజు ,ఎనిమిదవరోజు ఇలా వరుసగా పుష్పాలంకరణలు దాతల సహకారంతోనే ఎప్పటికప్పుడు మార్పుచేస్తుంటారు. ఈ ఏడాది ఈ ఏడవరోజు అలంకరణలో దాతలకు తీవ్ర నిరాశ,ఆగ్రహం కలిగించారు.

# దాత తీరుపై టిటిడి స్పందన

## రంగనాయకుల మండపంలో నమూనా విగ్రహాలకు పూజలు చేయడం సరికాదు

**తిరుమల,జనవరి 18ప్రభాతవార్తప్రతినిధి:** వైకుంఠద్వార దర్శనాల సందర్భంగా ఆలయంలో పుష్పాలంకరణ, నమూనా విగ్రహాలుకు పూజలు చేయడం దాత చేపట్టవచ్చని, ఆలయ నిబంధనల ప్రకారం ఆలయం వెలుపల నమూనావిగ్రహాలను ఉంచుకోవచ్చని టిటిడి ఆలయ అర్చకవర్గాలు తెలిపాయి. అయితే ఆలయంలో పుష్పాలంకరణ మరుగన నమూనా విగ్రహాలను దాత కుటుంబం రంగనాయకుల మండపంలో ఉంచి పూజలు చేసేందుకు ప్రయత్నించడం, ఆది ఆగమశాస్త్ర విరుద్ధమని వాటిని బయటకు పంపడం జరిగిందని టిటిడిపేర్కొంది. దాతలకు అన్నివిధాలా సహకారం ఉంటుందని, దాతకూడా తప్పిదం జరిగిందని వివరణ ఇవ్వడంతో వివాదం సద్దుమణిగింది.

## వారం - వర్జ్యం

తేది : 19-01-2025, ఆదివారం
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
పుష్యమాసం, ఉత్తరాయణం,
హేమంత ఋతువు, కృష్ణపక్షం,
పంచమి ఉ.7.31
ఉత్తర సా.5.29
వర్జ్యం : రా.2.56-4.44
దు.సా.4.29-5.14
శుభసమయం: ఉ.7.00-8.00
మ.6.15-7.30
రాహుకాలం - సా.4.30-6.00

## వార్తాఫలం

**మేషం** :మీ శత్రువర్గం మీపై చేయు దుష్ప్రచారాలను సమర్థవంతంగా త్రిప్పికొట్టగలుగుతారు.

**వృషభం**: బదిలీ యత్నాలను ముమ్మరం చేస్తారు. మీలోని ప్రతిభా పాటవాలు వెలుగులోకి వస్తాయి.

**మిథునం**: ఆర్థికాభివృద్ధి సాధిస్తారు. కుటుంబసమస్యలు తీరి ప్రశాంతత పొందుతారు.

**కర్కాటకం** : గృహ నిర్మాణాలోచనలు కలిసి వస్తాయి. ఆకస్మిక ప్రయాణాలు చేసి తద్వారా లాభపడతారు.

**సింహం**: విద్యార్థినీ, విద్యార్థులు పోటీ పరీక్షలలో విజయం సాధిస్తారు. వాహనయోగం పొందుతారు.

**కన్య** : ఇన్నాళ్లుగా మీ మనస్సులో దాగివున్న భయము, భ్రాంతి నిష్కారణమైనవేనని తేలిపోతుంది.

**తుల** : మనస్సు తేలిక పడుతుంది. మీ అలవాట్లలో మార్పులను సూచిస్తోంది. ఆర్థిక పరిస్థితి అనుకూలం.

**వృశ్చికం**: అడిగిన వారికి కాదనకుండా మీ పరిధులను అనుసరించి తగు సహాయ హకారాలను అందిస్తారు.

**ధనుస్సు**: ప్రజా సంబంధాలు అధికంగా కలిగిన వ్యాపారస్తులకు అనుకూలంగా ఉంటుంది.

**మకరం**: సాఫ్ట్‌వేర్ రంగంలోని వారికి నూతన అవకాశాలు కలిసి వస్తాయి. కీలక నిర్ణయాలు తీసుకొంటారు.

**కుంభం**:సంతాన విద్యా విషయంలో ప్రత్యేకశ్రద్ధను కనబరుస్తారు. దూరప్రాంతాల నుండి శుభవార్తలు.

**మీనం** : మదుపు చేసిన ధనాన్ని కొత్తపెట్టుబడులకు గాను పెట్టుబడిగా పెట్టే అవకాశాలున్నాయి.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

19-1Pg3exHMNWJQE.qxd:19-1Pg3exHMNWJQE.qxd 1/1/02 7:10 AM Page 1



## సిఎం చంద్రబాబు నేతృత్వంలోనే రాష్ట్రంలో అభివృద్ధి

### - మంత్రి రాం ప్రసాద్‌రెడ్డి

**విజయవాడ,జనవరి18,ప్రభాతవార్తప్రతినిధి:** సీఎం చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వంతోనే ఏపీ అభివృద్ధి చెందుతుందని తాము మొదటి నుంచీ చెబుతూనే ఉన్నామని రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి అన్నారు. విశాఖపట్నం స్టీల్ ఫ్యాక్టరీకి రూ.11,440కోట్లు కేటాయించినందుకు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, నిర్మలా సీతారామన్, కుమారస్వామిలకు ధన్యవాదాలు తెలిపారు. ఇది కూటమి ప్రభుత్వం సాధించిన ఘనత అని చెప్పారు. ఈ సందర్భంగా మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ... కేంద్ర ప్రభుత్వం చారిత్రాత్మకమైన నిర్ణయం తీసుకోవడం అభినందనీయమని చెప్పారు. అమృతరావు, తెన్నేటి విశ్వనాధం కృషి, వేలాదిమంది తెలుగువారి పోరాటం ఫలితంగా 32మంది ప్రాణాలు కోల్పోయిన సందర్భంలో విశాఖలో స్టీల్ ప్లాంట్ నిర్మాణం జరిగిందని గుర్తుచేశారు. ఆనాడు 64 గ్రామాల ప్రజలు స్టీల్ ప్లాంట్ నిర్మాణానికి సహకారం అందించిన చరిత్ర ఉందని అన్నారు. విశాఖ స్టీల్ ప్లాంట్ అప్పుల ఊబిలో కూరుకుపోవడం, క్యాపిటల్ మైన్స్ లేని పరిస్థితి ఉందన్నారు. అక్కడ పని చేసే ఉద్యోగులు, కార్మికులకు జీతాలు కూడా ఇవ్వలేని పరిస్థితికి వచ్చిందని చెప్పారు. ఒక నెల 30శాతం, మరో నెల 60శాతం మాత్రమే జీతాలు ఇచ్చారని గుర్తుచేశారు. కార్మిక సంఘాల ప్రతినిధులను కేంద్ర మంత్రులు నిర్మలా సీతారామన్, కుమారస్వామి వద్దకు సీఎం చంద్రబాబు నాయుడు తీసుకెళ్లి పరిస్థితిని వివరించారని అన్నారు. విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ జరగదు.. ఆర్థిక సాయం అందజేసే ఆలోచన ఉన్నట్లు తమకు కేంద్ర మంత్రి కుమార స్వామి చాలా సందర్భాల్లో ధైర్యం చెప్పారని అన్నారు. ఎంతోమంది కృషి ఫలించి నేడు కేంద్ర ప్రభుత్వం రూ.11,440కోట్లు ఆర్థిక ప్యాకేజీ అందించడం ఆనందంగా ఉందని అన్నారు. గతంలో ఆనాటి ప్రధాని వాజ్ పేయ్ హయాంలో కూడా ఆర్థిక ఇబ్బందుల కారణంగా ప్యాకేజీ ప్రకటించి స్టీల్ ప్లాంట్‌ను ఆదుకున్నారని చెప్పారు. ఇప్పుడు విశాఖపట్నం స్టీల్ ప్లాంట్ విషయంలో మరోసారి రుజువైందని మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి అన్నారు.



**కడప ప్రభాతవార్త ప్రతినిధి :** జిల్లాలో చేపట్టిన స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాలలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు. శనివారం రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మైదుకూరు పట్టణంలో స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర రవాణా, యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మరియు ఇతర మంత్రులతో కలిసి కార్యక్రమాన్ని జండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ....

## స్వచ్ఛాంధ్రలో అంతా భాగస్వాములు కావాలి: సిఎం చంద్రబాబు

స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ కార్యక్రమాన్ని జిల్లా, మండల, డివిజన్, జిల్లా స్థాయిలలో ప్రభుత్వ మరియు ప్రైవేటు కార్యాలయాలు, విద్యాసంస్థలు, ఆలయాలు, ఆసుపత్రులు, బస్టాండ్లు, బహిరంగ ప్రదేశాలు, చెరువులు, కాలువలు, కుంటలు తదితర ప్రదేశాలలో చెత్తాచెదారాలను తొలగించే విధంగా నేడు జిల్లా వ్యాప్తంగా స్వచ్ఛత కార్యక్రమాలు చేపట్టడమైనది. పరిశుభ్రత ప్రతి ఒక్కరికి అత్యంత ముఖ్యంమని ప్రతి నెల మూడవ శనివారం స్వచ్ఛత కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. అనంతరం రాష్ట్ర రవాణా యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ.... ప్రతి ఒక్కరూ నిత్య జీవితంలో పరిశుభ్రతను పాటించే విధంగా అవగాహన కలిగి ఉండాలన్నారు. మన సంస్కృతిలో కూడా పరిశుభ్రతకు అత్యంత ప్రాముఖ్యత ఉందని ప్రస్తుత సమాజంలో వస్తున్న మార్పులకు అనుగుణంగా మన తరం, మన పిల్లలకు అలాగే భావితరాలకు కూడా పరిశుభ్రతకు అంతే ప్రాముఖ్యత ఇచ్చేలా మనందరిలో ఒక చైతన్యం రావాలన్నారు. మన గ్రామంలోని చెత్తను, మురికి కాలువలను, పరిసరాలను ప్రజల భాగస్వామ్యంతో అటు ప్రజా ప్రతినిధులు, అధికారులు, స్వచ్ఛంద సంస్థలు అందరూ సమిష్టిగా పరిశుభ్రతలో భాగస్తులు కావాలన్నారు.

రాబోయే రోజులలో ఆంధ్రప్రదేశ్ ను చెత్తరహిత రాష్ట్రంగా తీర్చిదిద్దేందుకు గ్రామస్థాయి నుండి, జిల్లా స్థాయి వరకు ప్రతి ఒక్కరు తమ వంతు బాధ్యతగా పనిచేయాలన్నారు.

## చరిత్ర మరువలేని మహానేత ఎన్టీఆర్

### - టిడిపి కేంద్ర కార్యాలయంలో ఎన్టీఆర్‌కు ఘన నివాళి అర్పించిన మంత్రులు, ఎమ్మెల్యేలు

**విజయవాడ,జనవరి18,ప్రభాతవార్తప్రతినిధి:** చరిత్ర మరువలేని మహానేత దివంగత నందమూరి తారక రామారావు అని,ఆయన పేద ప్రజల పెన్నిదని పలువురు రాష్ట్ర మంత్రులు,ప్రజాప్రతినిధులు,టీడీపీ నాయకులు అన్నారు.తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో స్వర్గీయ ఎన్టీఆర్ వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎన్టీఆర్ విగ్రహానికి పార్టీ నేతలు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో హోం మంత్రి అనిత , మంత్రులు అచ్చెన్నాయుడు , పలువురు సీనియర్ నేతలు పాల్గొన్నారు. బ్లడ్ డొనేషన్ క్యాంపును మంత్రులు ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి అచ్చెన్నాయుడు మాట్లాడుతూ ఎన్టీఆర్ సామాన్య కుటుంబంలో పుట్టి అంచలంచెలుగా ఎదిగారన్నారు. ఎన్టీఆర్ సినీ రాజకీయ రంగంలో మకుటం లేని మహారాజుల ఎదిగారని తెలిపారు. పార్టీ పెట్టిన తొమ్మిది నెలల్లో ఎన్టీఆర్ అధికారంలోకి తీసుకు రాగలిగారని.. బీసీలకు రాజకీయ అవకాశం కల్పించిన వ్యక్తి ఎన్టీఆర్ అని కొనియాడారు. దేశంలో సంక్షేమం అనే పదం పుట్టింది ఎన్టీఆర్ నోటి నుంచే అని చెప్పుకొచ్చారు. తెలంగాణలో పటేల్ పట్వారి వ్యవస్థను కూకటివేళ్లతో పెకిలించింది ఎన్టీఆర్ అని తెలిపారు. ఎన్టీఆర్ ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోతారన్నారు. ఒక ప్రాంతీయ పార్టీకి అధ్యక్షుడైన ఎన్టీఆర్ ఆనాడు దేశంలో ఉన్న పార్టీలన్నింటినీ ఏకతాటిపైకి తెచ్చారని అన్నారు. ఎన్టీఆర్ ఆశయాలను పునికి పుచ్చుకొని చంద్రబాబు పార్టీని నడిపిస్తున్నారన్నారు. "నాకు ప్రాణం తెలుగుదేశం పార్టీ. నా జీవితం తెలుగుదేశం పార్టీకి చంద్రబాబుకి అంకితం అని మంత్రి అచ్చెన్నాయుడు స్పష్టం చేశారు. సినిమా రంగంలో రాముడైనా.. రావణాసురుడైనా ఎన్టీఆర్ అని హోంమంత్రి వంగలపూడి అనిత అన్నారు. మహిళలు అన్నగా పిలిచిన... ఆరాధ్య దైవంగా పిలిచిన అన్న ఎన్టీఆర్ అని తెలిపారు. సినిమా రంగంలో నటన ఎన్టీఆర్‌కు తెలుసుగాని... రాజకీయరంగంలో నటన అనేదే ఎన్టీఆర్‌కు తెలియదన్నారు. కోటి దాటినా పార్టీ సభ్యత్వ నమోదుతో తాత ఎన్టీఆర్‌కు లోకేష్ నిజమైన నివాళులర్పించారని తెలిపారు. రెండు తెలుగు రాష్ట్రాల్లో ఎన్టీఆర్ పేరు ఎత్తకుండా ఏ రాజకీయ పార్టీ కూడా మనుగడ సాధించలేదన్నారు. ఎన్టీఆర్ పెట్టిన పార్టీకి ఒడిదుడుకులు ఎదురవుతున్న చంద్రబాబు నడిపిస్తూనే వస్తున్నారన్నారు. కార్యకర్తల సంక్షేమం కోసం చంద్రబాబు, లోకేష్ నిరంతరం శ్రమిస్తున్నారని హోంమంత్రి అనిత వెల్లడించారు. ఇక ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా విజయవాడ క్యాంపు కార్యాలయంలో ఎన్టీఆర్ చిత్రపటానికి మంత్రి నిమ్మల రామానాయుడు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.

## డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్‌తో పీపుల్ టెక్ ఎంటర్ ప్రైజెస్ సంస్థ ప్రతినిధుల భేటీ

**విజయవాడ.జనవరి18,ప్రభాతవార్తప్రతినిధి:** పర్యావరణహిత రీత్యా ఎలక్ట్రిక్ వాహనాలు విరివిగా అందుబాటులోకి రావాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, అటవీ పర్యావరణ శాఖ మంత్రి పవన్ కల్యాణ్ అన్నారు.కర్నూలు జిల్లా ఓర్వకల్లులో ఎలక్ట్రిక్ వెహికిల్ పార్క్ ఏర్పాటు పర్యావరణహితమైన వాహనాల వినియోగం పెరగాల్సిన అవసరం ఎంతైనా ఉంది. కాలుష్యాన్ని గణనీయంగా తగ్గించడంపై ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ గారు ప్రత్యేక దృష్టి పెట్టారు. ఇందులో భాగంగా తన వ్యక్తిగత క్యాంపు కార్యాలయంలో పీపుల్ టెక్ ఎంటర్ ప్రైజెస్ సంస్థ ప్రతినిధులు ఉప ముఖ్యమంత్రితో భేటీ అయ్యారు. ఈ సంస్థ ఓర్వకల్లు దగ్గర 12వందల ఎకరాల్లో ఎలక్ట్రిక్ వెహికిల్ పార్కు నెలకొల్పేందుకు ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వంతో ఎం.ఓ.యూ. చేసుకొంది. ఇందుకు సంబంధించిన వివరాలను పీపుల్ టెక్ గ్రూప్ సి.ఈ.ఓ. టి.జి.విశ్వప్రసాద్ తెలియచేశారు. వాహన తయారీ, ఆర్. అండ్ డి. కేంద్రాలు, టెస్టింగ్ ట్రాక్స్, ప్లగ్ అండ్ ప్లే ఇండస్ట్రియల్ ప్రాంతాలాంటివి ఇందులో ఉంటాయి. దేశంలో ఇదే తొలి ప్రైవేట్ ఈ.వి. పార్కు. దీని ద్వారా రూ. 13 వేల కోట్ల పెట్టుబడులు వస్తాయనీ, 25 వేల మందికి ఉద్యోగ ఉపాధి అవకాశాలు లభిస్తాయని వివరించారు. పవన్ కల్యాణ్ స్పందిస్తూ కర్నూలు జిల్లా ఓర్వకల్లు దగ్గర ఎలక్ట్రిక్ వెహికిల్ పార్క్ ఏర్పాటు కానుండటం ఆహ్వానించదగ్గ పరిణామం. రాష్ట్ర పారిశ్రామిక అభివృద్ధికి ఇదొక మైలు రాయి అని వ్యాఖ్యానించారు. ముఖ్యమంత్రి నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం రాష్ట్రంలో పరిశ్రమల ఏర్పాటుకి అనువైన విధానాలు తీసుకొచ్చింది అన్నారు. సమావేశ మైన వారిలో భాస్కర రెడ్డి, రవికిరణ్ ఆకెళ్ళ, బాబ్ డఫ్ఫీ, స్టీవ్ గెర్బర్, హెరాల్డ్ రక్రిజెల్ ఉన్నారు.



## విధుల్లో మరింత అప్రమత్తంగా వ్యవహరించండి

**- భక్తులకు నిషేధిత వస్తువుల రవాణాపై అవగాహన కల్పించండి**

**- అలిపిరి తనిఖీకేంద్రంలో ఇన్‌ఛార్జి సివిఎస్ఓ చందోలు**

**తిరుమల,జనవరి 18ప్రభాతవార్తప్రతినిధి:** దేశం నలుమూలల నుండి ప్రతిరోజూ పలు రకాల మనస్తత్వాలు కలిగిన భక్తులు శ్రీవారి దర్శనార్థం తిరుమలకు వస్తుంటారని, ప్రధాన ప్రవేశ ద్వారం అలిపిరి తనిఖీ కేంద్రంలో సిబ్బంది విధుల నిర్వహణలో అప్రమత్తంగా వ్యవహరించాలని టిటిడి ఇన్‌ఛార్జి సివిఎస్ఓ వి.ఎన్ మణికంఠ చందోలు సూచించారు. భక్తులకు నిషేధిత వస్తువులు తీసుకురాకుండా అవగాహన కల్పించాలని, వారిలో చైతన్యం కలిగించాలన్నారు. నిషేధిత వస్తువులు తనిఖీ చేసే సమయంలో భక్తుల మనోభావాలు దెబ్బ తినకుండా వ్యవహరించాలని సుతిమెత్తగా హెచ్చరించారు. తిరుమలకొండపై శనివారం మధ్యాహ్నం కోడిగ్రుడ్లకూర, ఫలావ్‌అన్నం భక్తులు తీసుకెళ్ళడంతో అలిపిరి తనిఖీ కేంద్రంలో భద్రత, సిబ్బంది పనితీరుపై ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. అలిపిరిలో దాదాపు అర్ధగంటపైగా ఉండి తనిఖీ కేంద్రంలో భక్తులను ఎలా పరీక్షిస్తున్నారు, వాహనాలను ఎలా తనిఖీ చేసి పంపుతున్నారనే విషయాలను గమనిచారు. అక్కడ విధుల్లో ఉన్న సిబ్బందితో మాట్లాడి, పనితీరుపై కొన్ని సూచనలు చేశారు. సిసి కెమెరాల పనితీరును ఆయన స్వయంగా పరిశీలించారు. అలిపిరి తనిఖీ కేంద్రంలో భక్తులను మరింత నిశితంగా తనిఖీ చేయాలని, భక్తుల వాహనాలను, అనుమానాస్పద కార్యకలాపాలను, వస్తువులను పసిగట్టి బయటకు తీయాలన్నారు. తనిఖీల సమయంలో సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించారు. ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేయాలని, భక్తుల రద్దీ సమయంలో ఎటు వంటి అసౌకర్యం కలగకుండా చూడాలని ఆయన విజిలెన్స్, ఎస్‌పిఎఫ్, టిటిడి సెక్యూరిటీ సిబ్బందికి సూచనలు చేశారు.

## తమిళభక్తుల మహాపచారం !

### - కోడిగుడ్లు, పలావ్ పాత్రతో తిరుమలకు

### - అలిపిరిలో విజిలెన్స్ సిబ్బంది తనిఖీల లోపం



**తిరుమల,జనవరి 18ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమల ఆలయ పవిత్రతకు భంగం కలిగించేలా తమిళనాడుకు చెందిన భక్తులు ఏకంగా కోడిగ్రుడ్లుతో తయారుచేసిన కూర, ఫలావ్‌అన్నం ఉన్న పెద్దపాత్రతో కొండపైకి చేరుకుని భోంచేయడం మహాపచారంగా మారింది. ఈ విషయం శనివారం మధ్యాహ్నం తిరుమలలో రాంభగీచా బస్టాండ్ సమీపంలోని పార్కింగ్‌స్థలంలో చోటుచేసుకుంది. తమిళనాడు రాష్ట్రం తిరువళ్ళూరుసమీపంలోని గుమ్మడిపూండికి చెందిన 28మంది భక్తబృందం శనివారం మధ్యాహ్నం ఓ వాహనంలో తిరుమలకు చేరుకున్నారు. వీళ్ళు ముందుగానే వండి తయారుచేసిన కోడిగ్రుడ్ల కూర, ఫలావ్‌అన్నం పెద్దపాత్రతో తిరుపతి అలిపిరి తనిఖీ కేంద్రం దాటుకుని తిరుమలకు వచ్చారు. కొండపై నిత్యం భక్తుల రద్దీతో కిటకిటలాడే రాంభగీచా బస్టాండు ప్రాంతంలోని పార్కింగ్ స్థలంలో అందరూ కూర్చుని భోజనం చేసే సమయంలో యాత్రికులు గమనించారు. పోలీసులకు సమాచారం ఇవ్వడంతో తిరుమల 2టౌన్ పోలీసులు, ట్రాఫిక్ సిఐ హరిప్రసాద్ అక్కడకు చేరుకున్నారు. ఆ నాన్‌వెజ్ భోజనాలను,పాత్రను సీజ్ చేశారు. భక్తులు ఎక్కడా ఇలాంటి భోజనం తినడం నిషేధమని తెలిసినా ఎలా వచ్చారు అని ప్రశ్నించారు. అయితే ఆ భక్తబృందం తిరుమలలో నిబంధనలు గురించి మాకు తెలియదని, తెలియక తప్పుచేశామని చింతించారు.

**తిరుమలలో అపచారాలకు విజిలెన్స్ నిఘా వైఫల్యమే : వైఎస్సార్సీనేత భూమన**

**తిరుపతి,జనవరి 18ప్రభాతవార్తప్రతినిధి:** కూటమి ప్రభుత్వంలో సిఎం చంద్రబాబునాయుడు చెప్పేమాటలకు, జరుగుతున్న విషయాలకు పొంతనలేకుండా పోయిందని, తిరుమలలో ఏకంగా నిషేధిత పదార్థాలతో, మాంసాహారంతో భక్తులు రావడం విజిలెన్స్‌పూర్తిగా నిఘా వైఫల్యమేనని టిటిడి మాజీ ఛైర్మన్,వైసిపి జిల్లా అధ్యక్షుడు భూమన కరుణాకర్‌రెడ్డి విమర్శించారు. గత ఏడునెలల కాలంలో తిరుమలలో ఎర్రచందనం స్మగ్లర్లు విజృంభించారని, దుంగలను పట్టుకోవడం, దొంగలను అరెస్టుచేయడం నామమాత్రంగామారిందని దుయ్యబట్టారు. తిరుమలలో మాంసాహారం, మద్యం పట్టుబడుతుండటం దేనికి సంకేతమనిప్రశ్నించారు. శనివారం రోజు తమిళనాడు భక్తులు మాంసాహార భోజనంతో తిరుమలకు రావడం విజిలెన్స్ వైఫల్యమేనని మండిపడ్డారు. టిడిపి నాయకుల సేవలో ఛైర్మన్ తరిస్తున్నారని, భక్తులను పట్టించుకోవడంలేదని విమర్శించారు.

## కేన్సర్ బాధితులకు ఉచిత చికిత్స

### 50వేల మంది గుర్తింపు, చికిత్సలకు రూ.624 కోట్ల వ్యయం

**విజయవాడ,జనవరి18,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో ఏటా దాదాపు 40 వేల మందికి పైగా ప్రాణాలను బలి తీసుకుంటున్న క్యాన్సర్ మహమ్మారిపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు విస్తృత ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించాలని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ నిర్ణయించింది. గతేడాది నవంబర్ 14 నుండి ప్రారంభమైన స్క్రీనింగ్ పది నెలల పాటు కొనసాగుతుంది. డాక్టర్ ఎన్ టిఆర్ వైద్యసేవ ద్వారా క్యాన్సర్ చికిత్సలకు 201920లో రు.217 కోట్లు ఖర్చు పెట్టగా, 202324 నాటికి అది రూ.624 కోట్లకు పెరిగిందని వైద్య ఆరోగ్యశాఖ ఒక ప్రకటనలో వెల్లడించింది. ఈ వ్యాధిని కట్టడి చేసేందుకు వీలుగా రాష్ట్ర వ్యాప్తంగా ప్రజలందరికీ క్యాన్సర్ స్క్రీనింగ్ నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించింది. 18 సంవత్సరాల పైబడిన వారికి నోటి, రొమ్ము క్యాన్సర్, 30 సంవత్సరాలు పైబడిన మహిళలకు గర్భాశయ, ముఖద్వార క్యాన్సర్ స్క్రీనింగ్ జరుగుతోంది. విస్తృత స్థాయిలో చేపడుతున్న ఈ కార్యక్రమంలో 155 మంది స్పెషలిస్టు డాక్టర్లు, 238 జిల్లా ఆస్పత్రుల నిపుణులు, 3,944 మంది వైద్యాధికారులు, 10,032 మంది సామాజిక ఆరోగ్యాధికారు (సిహెచ్ఓ)లు, 3,944 మంది ఎఎన్ఎంలు, 42 వేల మందికి పైగా సామాజిక ఆరోగ్య కార్యకర్తలు భాగస్వాములయ్యారు. ముందు సామాజిక స్థాయి స్క్రీనింగ్లో భాగంగా ఆశా కార్యకర్తలు క్యాన్సర్ వ్యాధి దుష్ప్రభావాలపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు వీలుగా ఇంటింటికి కరపత్రాలు పంపిణీ చేస్తారు. ఎఎన్ఎం, సిహెచ్ఓలు అ సాంక్రమిక వ్యాధుల (ఎన్సిడి) సర్వేలు నిర్వ హించి మహిళలు సర్వైకల్ పరీక్షలు చేసుకునేలా ప్రోత్సహిస్తారు. ప్రాథమిక రోగ నిర్ధారణ కోసం బిపి, ఆర్ బిఎస్, హిమొగ్లోబిన్, నోటి, రొమ్ము క్యాన్సర్ పరీక్షలు నిర్వహిస్తారు. గ్రామీణ ఆరోగ్యకేంద్రం స్థాయిలో జరిపే స్క్రీనింగ్లో వైద్యా ధికారులు అనుమానిత కేసులను పరిశీలించనున్నారు. అధిక రక్తపోటు, మధుమేహం వంటి వ్యాధులను నిర్ధారించి చికిత్స అంద చేస్తారు. అనుమానిత క్యాన్సర్ కేసులను ఉన్నత స్థాయి వైద్య కేంద్రాలకు రిఫర్ చేస్తారు. రోగ నిర్ధారణ కోసం బిపి, ఆర్ బిఎస్, సర్వైకల్ క్యాన్సర్ వంటి వ్యాధుల నిర్ధారణ కోసం జుతి పరీక్షతో పాటు హెచ్ఐవి, హెచ్ సివి, హెచ్బిఎస్ఎజి వంటి వాటి కోసం వైరల్ మార్కర్ల పరీక్షలు నిర్వహించి నివారణ కోసం ప్రివెంటివ్ అంకాలజీ యూనిట్‌కు రిఫర్ చేస్తారు. అంకాలజీ యూనిట్ (పిఓయు) స్థాయిలో సూపర్ స్పెషలిస్ట్ సమక్షంలో రోగ నిర్ధారణ, చికిత్స అందిస్తారు. దీనికోసం రాష్ట్రంలో 17 పిఓయులను ఏర్పాటు చేశారు. ఈ కేంద్రాలలో బయాప్సీ, రేడియాలజీ పద్ధతుల ద్వారా పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి కీమో థెరపీ, రేడియేషన్ శస్త్రచికిత్సల వంటి వాటిని ప్రభుత్వ, అనుబంధ ఆస్పత్రులలో ఉచితంగా అందజేస్తారు. ఇప్పటి వరకూ దాదాపు 53,07,448 మందికి పరీక్షలు నిర్వహించగా, అందులో 19,447 మంది నోటి క్యాన్సర్, 15,401 మంది రొమ్ము క్యాన్సర్, 17,373 మంది గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ అనుమానితులను గుర్తించారు.

# తిరుమల సమాచారం

## నేటి అర్ధరాత్రికి మూతపడనున్న వైకుంఠద్వారాలు

### - పదిరోజులు 7.20లక్షలమందికి దర్శన అవకాశం



**తిరుమల,జనవరి 18ప్రభాతవార్తప్రతినిధి:** ఏడుకొండల వేంకటేశ్వరస్వామి ఆలయంలో పవిత్రమైన ధనుర్మాసంలో పదిరోజుల వైకుంఠద్వార దర్శనాలు ఆదివారం (నేటి)అర్ధరాత్రితో మూతబడ నున్నాయి. వైకుంఠ ఏకాదశి పర్వదినం పురస్కరించుకుని ఈనెల 10వతేదీ వేకువజామున 2గంటలకు తెరచుకున్న తిరుమల ఆలయంలోని వైకుంఠ ద్వారం నిరవధికంగా పదిరోజులపాటు తెరచిఉంచి భక్తులకు మోక్షమార్గం దర్శనం చేయిస్తున్నారు. 10వతేదీ వైకుంఠఏకాదశి,11నద్వాదశి ఘడియలతో బాటు అదనంగా ఎనిమిదిరోజులు జనవరి 19వతేదీ ఆదివారం అర్ధరాత్రి 12గంటల వరకు వైకుంఠద్వారాలు తెరచి భక్తులను అనుమతిస్తున్నారు. రోజుకు సరాసరి 65వేలమంది భక్తులకు ప్రశాంతంగా మూలవిరాట్టు ఆనందనిలయుడి దర్శనంతోబాటు వైకుంఠద్వార దర్శనాలు చేయిస్తున్నారు. గత తొమ్మిదిరోజుల వైకుంఠద్వారదర్శనాలు 6,60,547మంది భక్తులు శనివారం రాత్రివరకు దర్శనం చేసుకోగలిగారు. హుండీ ఆదాయం 27.50కోట్ల రూపాయలు వరకు చేకూరింది. నేడు ఆదివారంతో కలుపుకుని పదిరోజులపాటు సరాసరి 7.20లక్షలమంది భక్తులు స్వామివారిని వైకుంఠద్వారంలో దర్శనం చేసుకునేలా టిటిడి అధికారులు చక్కటి ఏర్పాట్లు చేశారు. జనవరి 10నుండి మొదలైన ఈ దర్శనాలు తొమ్మిదిరోజులు పాటు 6.60లక్షలమందికి దర్శనం చేయించారంటే మాటల్లోచెప్పలేనిది. ఆఫ్‌లైన్‌లో 4.35లక్షల టోకెన్లు,ఆన్‌లైన్‌లో ఎస్ఇడి టిక్కెట్లు 1.40లక్షలు, శ్రీవాణి బ్రేక్ 19,500, దాతలు 8వేలవరకు ,ఇకప్రోటోకాల్ ప్రముఖులు ఇలా వరుసగా 65వేలమంది వరకు దర్శనాలు చేసుకోగలుగుతున్నారు. దేశవిదేశాల నుండి భక్తులు తిరుమలకు చేరుకుని వైకుంఠద్వారంలో వెంకన్నను దర్శనం చేసుకుని ఆధ్యాత్మికతతో పులకించారు.

## స్వామివారి ఆశీస్సులతోనే అంతా మంచి జరుగుతోంది

### - తిరుమలలో ప్రముఖులు



**తిరుమల,జనవరి 18ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగ ప్రత్యక్షదైవం తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి ఆశీస్సులతోనే రాష్ట్రానికి మంచి జరుగుతోందని, త్వరలో ప్రభుత్వం మరిన్ని మంచికార్యక్రమాలు కూడా చేపట్టనుందని ప్రముఖులు తెలిపారు. గతంలో శ్రీవారిని దర్శించుకుని రాష్ట్రం అన్ని విధాలా పురోగతి చెందాలని, ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని వేడుకున్నట్లు తెలిపారు. వైకుంఠద్వార దర్శనాల సమయంలో శనివారం రోజు తిరుమలకు చేరుకుని స్వామివారిని దర్శించుకోవడం ఆనందంగా ఉందని ప్రముఖులు తెలిపారు. శనివారం ఉదయం రాజస్థాన్ గవర్నర్ హరిబాకీసన్రావ్‌బగాడే, ఎంపి సిఎం రమేశ్, తెలంగాణా ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్, ఎంఎల్‌సి దువ్వాడశ్రీనివాసులు, సినీనిర్మాత ఏక్తాకపూర్, పుష్పాలంకరణ దాత సునీతతిమ్మాగౌడ కుటుంబంతో కలసి ఆలయంలోనికి చేరుకున్నారు.వైకుంఠద్వార దర్శనం చేసుకున్నారు. అందరూ సాంప్రదాయదుస్తులు ధరించి నుదుటిన తిరునామంతో గోవింద నామస్మరణ చేసుకుంటూ ఆలయంలో భక్తిని చాటుకున్నారు. వైకుంఠద్వారంలో శ్రీవారిని దర్శించుకుని ప్రముఖులంతా భక్తిపారవశ్యంతో ఆనందం వ్యక్తం చేశారు.

## మహా కుంభమేళాలో శ్రీనివాసకల్యాణం

### - గోవిందనామస్మరణలతో ప్రతిధ్వనించిన ప్రయాగ్‌రాజ్



**తిరుమల,జనవరి 18ప్రభాతవార్తప్రతినిధి:** నిత్య కల్యాణంపచ్చతోరణంగా విరాజిల్లే కలియుగ ప్రత్యక్ష దైవం తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామికి ఆలయంలో నిర్వహించే రీతిలోనే ఉత్తరప్రదేశ్ ప్రయాగ్‌రాజ్ మహాకుంభమేళాలో శనివారం శ్రీనివాస కల్యాణాన్ని నిర్వహించారు. ప్రయాగ్‌రాజ్‌లోని శ్రీవారి నమూనా ఆలయం ప్రాంగణంలో తిరుమల ఆలయ ప్రధాన అర్చకుడు వేణుగోపాలదీక్షితులు ఆధ్వర్యంలో అర్చకులు శ్రీదేవిభూదేవిసమేత మలయప్పస్వామి ఉత్సవర్లను కల్యాణవేదికవద్దకు వేంచేపు చేశారు. అక్కడ ఉదయం 11గంటల నుండి 12గంటల వరకు వేదపండితులు వేద మంత్రోచ్ఛరణలు, మంగళవాయిద్యాల నడుమ విశ్వక్సేనారాధన, పుణ్యాహవచనం, కంకణ ధారణ, అగ్నిప్రతిష్టాపన, యజమాని సంకల్పం, భక్త సంకల్పం, మాంగళ్యపూజ, మంగళసూత్ర ధారణ మొదలైన ఘట్టాలతో శాస్త్రోక్తంగా స్వామివారి కల్యాణాన్ని నిర్వహించారు. చివరగా స్వామి అమ్మవార్లకు నక్షత్రహారతి ,మంగళహారతి సమర్పించడంతో కల్యాణం విజయవంతంగా ముగిసింది. అక్కడ తిలకించిన భక్తులు పులకించారు. ఈ కార్యక్రమంలో శ్రీవారి ఆలయ ప్రధాన అర్చకుడు గోపీనాథ్‌దీక్షితులు, హెచ్‌డిపిపి కార్యదర్శి శ్రీరామ్‌రఘునాథ్, డిప్యూటీ ఇఒ గుణభూషణ్‌రెడ్డి పాల్గొన్నారు.

## ధార్మికక్షేత్రంలో ముంతాజ్‌హోటల్ నిర్మాణాలను ఆపాలి

### - ప్రభుత్వం తక్షణమే అనుమతులు రద్దుచేయాలి:తిరుక్షేత్రాల రక్షణ సమితి

**తిరుమల,జనవరి 18ప్రభాతవార్తప్రతినిధి:** ధార్మికనగరం తిరుపతికి సమీపంలోని అలిపిరి ప్రాంతంలో ముంతాజ్‌హోటల్ నిర్మాణ పనులను వెంటనే ఆపాలని, గత ప్రభుత్వం ,గత పాలకమండలి ఇచ్చిన అనుమతులు తక్షణం రద్దుచేయాలని తిరుక్షేత్రాల రక్షణసమితి స్వామీజీలు, ప్రతినిధులు డిమాండ్ చేశారు. తిరుమల ప్రపంచ ప్రసిద్ధిగాంచిన హిందూ పుణ్యక్షేత్రమని, అలాంటిది అలిపిరిలో ముంతాజ్ హోటల్ ఎలా నిర్మిస్తారని ,అనుమతులను టిటిడి ఛైర్మన్, కూటమి ప్రభుత్వం రద్దుచేయాలన్నారు. ముంతాజ్ హోటల్ నిర్మాణాన్ని ఆపేయాలని డిమాండ్ చేస్తూ తిరుక్షేత్రాల రక్షణ సమితి తుమ్మ ఓంకార్ ఆధ్వర్యంలో శనివారం హిందూ సంఘాలు, స్వామీజీలు, టిటిడి ఇఒ శ్యామలరావును కలసి వినతిపత్రం అందజేశారు. కూటమి ప్రభుత్వం రద్దుచేస్తున్నట్లు ప్రకటించినా నిర్మాణాలు సాగుతుండటం దేనికి నిదర్శనమన్నారు. దేవునితో చెలగాటమాడితే ఎవరినైనా శిక్షిస్తాడని అన్నారు. గత ప్రస్తుత జిఒలను వెంటనే రద్దుచేయాలని సాధుపరిషత్ అధ్యక్షుడు శ్రీనివాసానందసరస్వతిస్వామి, ఓంకార్, శివానందస్వామి, గణేష్‌స్వామి, నీలకంఠ, కిరణ్‌కుమార్, మహేశ్‌డేగల పాల్గొన్నారు.

**కాజీపేట-గుంటూరు రూట్‌లో రైలు మార్గం పనులు! - ఫిబ్రవరి వరకు పలు రైళ్ల రద్దు**

**గుంతకల్లు రైల్వే,జనవరి 18,ప్రభాతవార్త** దక్షిణ మధ్య రైల్వే కాజీపేట–డోర్నకల్–విజయవాడ–గుంటూరు గ్రాండ్ ట్రంక్ ప్రధాన రైలు మార్గంలో జరుగుతున్న రైలు మార్గం నిర్వహణ పనుల కారణంగా ఈ మార్గంలో తిరిగే పలు రైలు సర్వీసులను రద్దు చేసినట్లు రైల్వే వర్గాలు తెలిపాయి. కాజీపేట–డోర్నకల్–కాజీపేట మధ్య తిరిగే నెంబర్ 67765/66మెమో పాసింజర్ రైలుతో పాటు డోర్నకల్–విజయవాడ–డోర్నకల్ మధ్య తిరిగే నెంబర్ 67767/68మెమో పాసింజర్,విజయవాడ–గుంటూరు–విజయవాడ మధ్య తిరిగే నెంబర్ 67769/70మెమో పాసింజర్ రైలు సర్వీసులను ఈ నెల 20(సోమవారం) నుంచి ఫిబ్రవరి 28వరకు రద్దు.

VISAKHAPATNAM METROPOLITAN REGION DEVELOPMENT AUTHORITY

VMRDA

"e"-Procurement Tender Notice

VMRDA invites the following tender on "e" Procurement Platform

| Sl.No | Tender Notice No. | ECV in Rs. | Last Date & Time |
| --- | --- | --- | --- |
| 1. | 7/2024-25/EE-I/VMRDA dt.17.01.2025 | 32,70,032/- | 23-01-2025-3:00PM |

For details logon to www.apeprocurement.gov.in

Sd/- Metropolitan Commissioner
VMRDA

కృష్ణా,గోదావరి నీటిని రాయలసీమ తరలించడానికి బనకచర్ల కీలకంగా మారబోతున్నది.కాళేశ్వరం లిఫ్ట్ ఇరిగేషన్ తరహా లో పోలవరంను వాడుకొంటారు. తెలంగాణ ప్రథమ ముఖ్యమంత్రి చంద్రశేఖర్ రావు నిర్మించిన మల్లన్నసాగర్, కొండ పోచమ్మ తరహాలో చంద్రబాబు నాయుడు ప్రతిపాదించిన కొత్త ప్రాజెక్టుకు బొల్లపల్లి రిజర్వాయర్ కీలకంగా మారబోతుంది. ఆంధ్రప్రదేశ్ నలు చెరగులా సాగు, తాగునీరు అందించడానికి గోదావరిబనకచెర్ల లింక్ ప్రాజెక్టుకు రూపకల్పన చేశారు. లింక్ ప్రాజెక్టును గేమ్‌చేంజర్‌గా, గేట్ వే ఆఫ్ రాయలసీమగా అభివర్ణించారు. వీలైనంత త్వరగా పనులు కూడా చేపడతామని ముఖ్యంగా ప్రతిజ్ఞకూడా చేశారు. మొదటి దశలో పోలవరం ప్రాజెక్టు కుడి ప్రధాన కాలువపై ఏర్పాటు చేసిన తాడిపూడి లిఫ్ట్ ప్రధాన కాలువ ద్వారా జలాలను 175 కిలోమీటర్ల దూరంలోని ప్రకాశం బ్యారేజ్‌కు తరలిస్తారు. రెండో దశలో అక్కడి నుంచి జలాలను ఆరు దశల్లో లిఫ్ట్ చేస్తారు. 84వ కిలోమీటరు వద్ద 150 టీఎంసీల సామర్థ్యంతో బొల్లపల్లి రిజర్వాయర్‌ను నిర్మించి గోదావరి జలాలను కృష్ణా బేసిన్‌కు మళ్లిస్తారు. మూడో దశలో బొల్లపల్లి నుంచి 110 కిలోమీటర్ల కాలువ ద్వారా పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటరీ దిగువన ఉన్న బనకచర్ల రెగ్యులేటర్‌కు గోదావరి జలాలు పెన్నా బేసిన్‌కు తరలిస్తారు. నెల్లూరు, ప్రకాశం జిల్లాలతోపాటు రాయలసీమ జిల్లాలన్నింటికీ సాగునీరందించేలా ప్రణాళికలు సిద్ధం చేశారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సుమారు 80,112 వేల కోట్ల రూపాయలు గోదావరి నీళ్ళను కృష్ణాబేసిన్ తోపాటు రాయలసీమకు తరలించడానికి వ్యయం చేయబోతున్నది. నీరే నిప్పుగామారి తెలుగు ప్రజల సఖ్యతను దెబ్బతీయకుండా మమతల పూలు పూసేలా పాలకులు సముచిత నిర్ణయం తీసుకోవాలి, కొట్లాటలు లేకుండా చూసుకోవాలి.

# నీరే నిప్పుగా మారితే?

భాగ్యనగర్ భాస్కర్‌కుమార్

"గుండెలో సుడిగుండాలున్నా నిండుగ నవ్వును ఏరు"-సినారె కితాబు ఇచ్చిన గోదావరి కూడా ఇప్పుడు కృష్ణానదికి తోడైంది. కృష్ణాజలాల కోసం తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వాలు పరస్పరం ఫిర్యాదులు చేసుకోవడమే కాదు ఆనకట్టలపై ఇరురాష్ట్రాల పోలీసులను దింపి బాహాబాహి పోరాటంకు ఉసిగొల్పుకుంటున్న సంఘటనలు, ఆర్‌డిఎస్ వద్ద గలాటలు తెలుగు ప్రజల మనసుపొరల్లో ముల్లులా గుచ్చుకొని తొలుస్తున్నది. కర్ణాటక, తమిళనాడు మధ్య చిచ్చురేపిన కావేరి జలవివాదం వలే తెలుగు రాష్ట్రాలలో కృష్ణా గోదావరి జలాల వివాదం నానాటికీ పెరిగిపోవడం ఆందోళన కలిగిస్తోంది. నదీ జలాల పంపిణీకి జాతీయ, అంతర్జాతీయ న్యాయసూత్రాలు ప్రామాణికంగా తీసుకొని బెసిన్‌దాటి తరలించకుండా బేసిన్ లోని ప్రతి ఎకరాకు తడుపుకొనేందుకు ఉభయ రాష్ట్రాలు చిత్తశుద్ధితో వ్యవహరించడంలేదు.హెల్సింకి రూల్ నుంచి మొదలుకొని ప్రస్తుతం అమలులోఉన్న యునైటెడ్ నేషనన్స్ వాటర్ కోర్సెస్ కన్వెన్షన్ (యుఎన్‌డబ్ల్యుసి- 1997) వరకు నీటి వినియోగాల్లో నది బెసిన్ ప్రాంతాలకు సమన్యాయం, సహేతుకతపై ఆధారపడి నీటి కేటాయింపులు చేయాల్సి ఉన్నప్పటికి కేంద్రప్రభుత్వం కూడా "చేటలో తౌడు పోసి కుక్కలు ఎగదోసినట్లు" ఉదాసీనంగా వ్యవహరిస్తున్నది. ఫలితంగా తెలుగు రాష్ట్రాలలో జలవివాదం. కృష్ణానీటిని పంపిణీ చేయాలని తెలంగాణ ప్రభుత్వం డిమాండ్ చేస్తే గోదావరి నదిలో మా వాటాతేల్చాలని ఆంధ్రప్రదేశ్ పట్టుబడుతోన్నది. తెలంగాణ కోరిన విధంగా కృష్ణాజలాల పంపిణీ వ్యవహారంలో బ్రిజేష్ కుమార్ ట్రైబ్యునల్ కీలక నిర్ణయం తీసుకుంది. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల మధ్యనీటి విభజన వ్యవహారంలో కేంద్రప్రభుత్వం సమర్పించిన అదనపు టర్మ్స్ ఆఫ్ రెఫరెన్స్‌పై మొదట విచారణ చేపట్టాలని ట్రిబ్యునల్ నిర్ణయం తీసుకుంది. ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టంలోని సెక్షన్ 89ప్రకారం కాకుండా తొలుత ఐఎస్‌ఆర్‌డబ్ల్యు డిఎ- 1956 చట్టంలోని మూడో సెక్షన్ ప్రకారం రెండు రాష్ట్రాల మధ్య కృష్ణాజలాల పంపిణీ అంశంపై మొదట వాదనలు వింటామని తెలిపింది. ముందుగా 811 టీఎంసీల్లో తెలంగాణ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలవాటాను ముందే తేల్చాల్సిన అవసరం ఉందని ట్రైబ్యునల్ పేర్కొంది. ఇందులో భాగంగా ఫిబ్రవరి 19 నుంచి 21 వరకు ఇరు రాష్ట్రాల వాదనలు వింటామని తెలిపింది. ఆ తర్వాతే 89వ సెక్షన్ ప్రకారం ప్రాజెక్టుల వారీగా కేటాయింపులు తెలుస్తామని బ్రిజేష్‌కుమార్ ట్రైబ్యునల్ స్పష్టం చేసింది. అవిభక్త ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోనే పోతిరెడ్డిపాడు సామర్థ్యంను 80వేల క్యూసెక్కులకు పెంచిన నాటి నుంచి తెలంగాణలో వ్యతిరేకత వ్యక్తమైంది. దీనికి తోడు రాష్ట్ర విభజన తరువాత



ఆంధ్రప్రదేశ్‌కు కృష్ణా జలాలలో512 టిఎంసిలు, తెలంగాణకు 299 టిఎంసిలు నీటిని పంపిణీ చేయడంతో తెలంగాణకు మరింత అన్యాయం జరుగుతోందనే భావన మొదలైంది. శ్రీశైలం ప్రాజెక్టులో 881అడుగులకుమించి నీటిమట్టాలు ఉన్నప్పుడే హెడ్ రెగ్యులేటర్ పూర్తిగా నీటినితోడే అవకాశం సంవత్సరానికి 10,15రోజులు ఉందని పోతిరెడ్డి పాడు హెడ్ రెగ్యులేటర్ కెనాల్ వ్యవస్థ విస్తరణనుఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సమర్థించుకొంది. అంతేకాదు శ్రీశైలం నుంచి డెడ్ స్టోరేజిలో నీటిని తోడుకొనేందుకు మౌలిక వసతులను ఆంధ్రప్రదేశ్ వైఎస్ జగన్‌హయాంలో నిర్మించుకొంది. రోజుకు 8 టిఎంసిలను శ్రీశైలం నుంచి తీసుకొంటూ కృష్ణాబేసిన్ ఆవలకు నీటిని పంపుతుందని తెలంగాణ నుంచి విమర్శలు వెలువడుతున్నాయి. దీనికి ప్రతిగా పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకంతో పాటు అనుమతులు లేకుండా అనేక నీటిపారుదల ప్రాజెక్టులను చేస్తోందని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సిడబ్ల్యుసికి ఫిర్యాదు చేస్తూ వచ్చింది. 2014లో రాష్ట్ర విభజన తర్వాత 150.53 టీఎంసీల కృష్ణా నది నీటిని వినియోగించుకోవడం కోసం తెలంగాణ ఐదు కొత్త ప్రాజెక్టులను చేపట్టింది. దీనివల్ల 16.87లక్షల ఎకరాల ఆయకట్టు కొత్తగా సృష్టించబడుతుంది. రాయలసీమ, నెల్లూరు, ప్రకాశం జిల్లాల్లోని కరువు పీడిత ప్రాంతాన్ని ప్రతికూలంగా ప్రభావితం చేయనుందనికేఆర్‌ఎంబీ, సెంట్రల్ వాటర్ కమిషన్ (సీడబ్ల్యూసీ),అపెక్స్ కౌన్సిల్ ఆమోదం తీసుకోకుండానే ఏపీ పునర్వ్యవస్థీకరణ చట్టం సెక్షన్89కి భిన్నంగా ప్రాజెక్టులు చేపట్టారని ఆనాటి ఆంధ్రప్రదేశ్ నీటి పారుదల శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ ఆదిత్యనాథ్ దాస్ ఆరోపించారు. ఈ ప్రాజెక్టులపై ఆంధ్రప్రదేశ్ గతంలో పలుమార్లు నిరసనలు తెలిపిందని తెలిపారు. పాలమూరు రంగారెడ్డి (ఎల్‌ఐఎస్) లిఫ్ట్ఇరిగేషన్ స్కీమ్, డిండి లిఫ్ట్, భక్త రామదాస్ లిఫ్ట్, మిషన్ భగీరథ కింద వాటర్ గ్రిడ్ ప్రాజెక్టు, తుమ్మిళ్ల లిఫ్ట్‌వంటి ఐదు ప్రాజెక్టులు ఆంధ్రప్రదేశ్‌లోని పలు ప్రాజెక్టుల ఉనికికి ప్రమాదంకలిగించే అవకాశం ఉందని ఫిర్యాదుల చేశారు. ప్రస్తుతంఉన్న కల్వకుర్తి ఎల్‌ఐఎస్,నెట్టంపాడు ఎల్‌ఐఎస్, శ్రీశైలం ఎడమ గట్టుకాలువల పరిధిని 77 టీఎంసీల నుంచి 105.4 టీఎంసీలకు పెంచారని,ఆయకట్టు 7.2లక్షల ఎకరాల నుంచి 9.93లక్షల ఎకరాలకు పెరిగిందని ఆంధ్రప్రదేశ్ లేఖలో ఆందోళనపడుతు ఆవేదన వ్యక్తం చేసింది. ఆంధ్రప్రదేశ్‌తో ఎలాంటి ఒప్పందాలు చేసుకోకుండానే డిపిఆర్ వివరాలు అందించకుండానే గోదావరి నదిపై కొత్త ప్రాజెక్టులు అనేకం చేపట్టారని గోదావరినది యాజమాన్య బోర్డుకు ఆంధ్రప్రదేశ్ ఫిర్యాదు చేసింది. గోదావరి పరివాహక ప్రాంతంలోని జలాలలో ఆంధ్రప్రదేశ్ నీటివాటా తేల్చాలని ట్రిబ్యునల్‌ను ఆంధ్రప్రదేశ్ కోరింది. గోదావరి నదిపై ఉన్న ప్రాజెక్టులను కూడా గోదావరి నది యాజమాన్య బోర్డులు ఆధీనంలోకి తీసుకోవాలనికోరుతోన్నది. ఇప్పటికే కృష్ణానది యాజమాన్యబోర్డు కృష్ణా నదిపై ఉన్న ప్రాజెక్టుల నిర్వహణ తమ పరిధిలోకి తీసుకొన్నాయి. దానిని తెలంగాణ పూర్తిగా వ్యతిరేకిస్తున్నది. జిఆర్ఎంబికి గోదావరి ప్రాజెక్టులను కూడా స్వాధీనం చేసుకోవడానికి ఎలాంటి అవకాశం ఇవ్వకూడదనే పట్టుదలతో తెలంగాణ ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్‌పై అనేక వేదికలపై ఫిర్యాదు చేస్తున్నది. పోలవరం ప్రాజెక్టును ఆదినుంచి తెలంగాణ చత్తీస్‌ఘడ్ ఒరిస్సా ప్రభుత్వాలు వ్యతిరేకిస్తున్నాయి. మరోవైపు ఇటీవల భూకంపం ములుగుజిల్లా అడువుల్లో కేంద్రంగా రావడంతో కూడాగోదావరి నదిపైకట్టే ప్రాజెక్టులవల్ల భవిష్యత్‌లో సంభవించబోయే ప్రమాదాలపైకూడా ప్రజలు ఆందోళన చెందుతున్నారు. గోదావరి నుంచి సముద్రంలో కలిసే వరద జలాలను పోలవరంనుంచి బనకచర్ల మీదుగా పెన్నా బేసిన్‌కు తరలించేందుకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తాజాగా అంతరాష్ట్ర రివర్ లింక్ ప్రాజెక్టుకు ప్రణాళికలు రూపొందిస్తుండటంతో తెలంగాణఅభ్యంతరం వ్యక్తం చేస్తున్నది. ఈప్రాజెక్టు కోసం నిధులు మంజూరు చేయాలని ఇటీవలే కేంద్రాన్ని చంద్రబాబు సర్కార్‌కోరింది. ట్రిబ్యునల్ అవార్డుకు విరుద్ధంగా గోదావరి నీళ్ల తరలించుకొనిపోవడానికి చేస్తున్న కుట్రగా తెలంగాణ సాగునీటి రంగనిపుణుల్లో ఆందోళన వ్యక్తమవుతున్నది. ఇదిపూర్తిగా గోదావరినదినే చెరబట్టేందుకు ఎపి పన్నుతున్న పన్నాగమన్న వాదనలు వినిపిస్తున్నాయి. పోతిరెడ్డిపాటు హెడ్‌రెగ్యులటరీ విస్తరణతో కృష్ణాజలాలను కొల్లగొట్టేందుకు నాడు వైఎస్ రాజశేఖర్‌రెడ్డి కుట్రలు చేస్తే,నేడు జీబీలింక్‌తో గోదావరి జలాలను చెరబట్టేందుకు చంద్రబాబు కుతంత్రాలు చేస్తున్నాడని సాగునీటి రంగనిపుణులు హెచ్చరిస్తున్నారు. బచావత్ ట్రిబ్యునల్ అవార్డు ప్రకారం పోలవరం ప్రాజెక్టు ద్వారా గోదావరినీటిని కృష్ణా బేసిన్‌కు మళ్లించినట్టయితే, ఎంతనీటిని మళ్లిస్తారో ఆమేరకు కృష్ణాబేసిన్‌లోని రాష్ట్రాలకు వాటాకేటాయించాల్సి ఉంటుంది. పోలవరం నుంచి 80 టీఎంసీలను నాగార్జున సాగర్ ఆయకట్టుకు మళ్లించారు. ఈ నేపథ్యంలో 80టీఎంసీల జలాలను కృష్ణాబేసిన్‌లోని నాటి ఉమ్మడి ఏపీకి 45టీఎంసీలు, కర్ణాటకకు 21, మహారాష్ట్రకు 14టీంఎంసీల చొప్పున ట్రిబ్యునల్ వాటాను కేటాయించింది. అందుకు ఉమ్మడి ఏపీప్రభుత్వం సైతం అంగీకరించింది. ప్రస్తుతం ఏపీ జీబీ లింక్‌ద్వారా 200 టీఎంసీలు మళ్లిస్తామనిచెప్పన్న బేసిన్ రాష్ట్రాలవాటాపై ప్రస్తావించకపోవడం తెలంగాణ రాష్ట్రం వివాదంచేస్తోన్నది.కృష్ణాలో తెలంగాణకు వచ్చేఅదనపు వాటాను ఎగ్గొట్టడానికే ఏపీ గోదావరిలో లేని వరద జలాల కాన్సెప్టును తెరపైకి తెస్తున్నదని తెలంగాణ వాదిస్తోంది. ●

# 'కుంభ్' కళ..

ఉత్తరప్రదేశ్

ఎ.వి.వి ప్రసాద్

కనీవినీ ఎరుగని ఒక మహా సమ్మేళనం. ప్రపంచం నలు మూలల నుంచి బారులు బారులుగా వస్తున్న జనం. గంగా తరంగాల సుస్వరనాద హోరు నడుమ ఎలుగెత్తి వినిపించే సాధుసంత్‌ల మహాప్రభంజనం.గతవారం ప్రయాగ్ రాజ్‌లో మొదలైన మహాకుంభమేళా.అన్ని జాతులవారు, అన్ని దేశాలవారు, అన్ని సంస్కృతుల వారు ఒక్కచోట కనిపించే ఈ మహా సమ్మేళనానికి త్రివేణీ సంగమ స్థలి అయిన ప్రయాగ్‌రాజ్ వేదిక అయింది. గత సోమవారం భోగి(13,జనవరి) రోజున అసాధారణ రీతిలో ప్రారంభమైన ఈ మహాకుంభ్‌లో నిత్యం సగటున రెండు కోట్ల మంది 'అమృత స్నానం' ఆచరిస్తున్నారంటే ఆ జనహోరును ఎలా కొలవగలం! గత ఆరు రోజులలో సందర్శకుల సంఖ్య దాదాపు 13 కోట్లు ఉంటుందని ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ స్వయంగా చెప్పడాన్ని బట్టి ప్రయాగ్‌రాజ్‌లోని 'జనజాతర' ఎంత ఉధృతంగా సాగుతున్నదో ఊహించుకోవచ్చు. ధార్మిక ఘోషతో జరిగే ఈ వేడుకలు రానురాను అనేక పరిణామాలు చెంది కాలానుగుణంగా వచ్చిన మార్పులకు తగినట్లుగా అనేక రంగులతో ఇప్పుడు కనిపిస్తున్నాయి. సాధారణంగా నదుల పేర్లు తలచుకొంటేనే ప్రతి భారతీయుని మదిలోను ఒక పరవశం కలుగుతుంది. నీటికి, మనిషికి ఉన్న సంబంధానికిఅది ఒక సంకేతం. నదీ ప్రవాహాన్ని చూడగానే దానిలో ఒకసారైనా మునగాలనిపిస్తుంది. గోదావరి, గంగ, కృష్ణవంటి నదుల్లో నిత్యంస్నానాలు చేసే వారు కూడా ఉన్నారు. కొన్ని పుణ్యతిథులలో చేస్తే దానిప్రభావం ఎంతో ఉంటుందనీ, జీవితాలు వికసిస్తాయనీ చాలా మంది విశ్వాసం. ఆ విశ్వాసాల నుంచే ఇన్నిరకాల వేడుకలు ఆవిర్భవించాయనిపిస్తుంది. వాటిలో అతి గొప్ప నదీ వేడుకగా ఈ మహాకుంభమేళాను చెప్పవచ్చు. ప్రతి జీవనదికి పన్నెండు సంవత్సరాలకు ఒక సారి పెద్దఎత్తున వేడుకలు జరుపుతారు. వాటినే 'పుష్కరాలు' అంటాం. ఖగోళ శాస్త్రంతోముడిపడి ఉండే ఈ వేడుకలన్నీ మాస ప్రాధాన్యం,వత్సర ప్రాధాన్యం, తిథి ప్రాధాన్యం ప్రకారం నిర్వహిస్తూంటారు. 12 రోజులు ఉండడంతోబృహస్పతి (గురుడు) ఆ రాశులలోకి ప్రవేశించినప్పుడల్లా ఒక్కొక్క నదికి పుష్కరాలు వస్తూంటాయి. పుష్కర కాలంలో ఆ నదీజలాలకు అనేక రకాల మహత్తులు ఉంటాయనే నమ్మకంతో నదీ స్నానానికి ఎక్కువ ప్రాధాన్యమిస్తుంటారు. అలాగురుడు మేషరాశిలోకి ప్రవేశించినప్పుడు గంగానదికివచ్చే పుష్కరాలనే కుంభమేళా అంటారు. కుంభఅంటే కుండ అనీ, కలశం అనీ అర్థాలు. మేళా అంటే జాతర లేదా సమ్మేళనా అని చెప్పవచ్చు. పూర్ణ కుంభ మేళా అంటే 12 సంవత్సరాలకోసారివచ్చే గంగా పుష్కరాలను ప్రధానంగా ప్రయాగ, హరిద్వార్, ఉజ్జయిని, నాసిక్ అనే నాలుగు ప్రాంతాల్లో నిర్వహిస్తూంటారు. అలా 12 పూర్ణ కుంభమేళాలు పూర్తయ్యాక 144 సంవత్సరాలకోసారి ప్రయాగలో మహాకుంభ మేళా జరుగుతుంది. గంగ, యమున,సరస్వతి (అంతర్వాహిని) నదుల సంగ స్థలి అయిన ప్రయాగ్‌రాజ్‌లో జరిగే ఈ వేడుకలకు అందుకే విశేషప్రాధాన్యం. ఒక మహాకుంభమేళాను చూసిన వారు తమ జీవిత కాలంలో మరో పర్యాయం ఈ వేడుకలను చూడలేకపోవచ్చు. అందుకే ప్రయాగ్‌రాజ్‌లో జరిగే వేడుకలకు అన్ని కోట్ల సందర్శకులరాక. పుష్యపౌర్ణమి రోజున మొదలయ్యే మహాకుంభ్ 45 రోజులపాటు జరగడం కూడా విశేషమే. పుష్కరాలు పన్నెండు రోజులు మాత్రమే జరుగుతూంటాయి. కానీ ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం ఈ మహాకుంభ్‌ను 45 రోజులు నిర్వహించడం దాని విశిష్టతను మరింత పెంచుతోంది. అటు ఆధ్యాత్మికత ఇటు వ్యాపారం రెండూ కలగలసి సాగుతున్నట్లుగా కూడా కనిపిస్తాయి. 45రోజులు అంటే నెలన్నర పాటు కొనసాగవలసి రావడంతో భారీనిర్మాణాలనే యుపిప్రభుత్వం చేపట్టింది. వాటి కోసం45వేల కోట్ల రూపాయలు ఖర్చుపెట్టిందంటే అదికూడా సాధారణ విషయం కాదనేచెప్పాలి. రోజూ వచ్చే కోట్లమంది పర్యాటకుల కోసం, కొన్ని రోజుల పాటు అక్కడ ఉండేవారి కోసం రెండులక్షల 'టెంట్'లను నిర్మించింది. వాటిలో సాధారణ టెంట్‌లతో పాటు విలాసవంతమైన సకల సౌకర్యాలతో నిర్మించిన టెంట్‌లు కూడాఉన్నాయి. దాదాపు పదివేల ఎకరాలలో నిర్మించిన ఈ వేలాదిశిబిరాల సముదాయాన్ని చూస్తుంటే పౌరాణిక సినిమాలలోయుద్ధ క్షేత్రంలో రాజులు నిర్మించుకొనే తాత్కాలిక శిబిరాల్లా కనిపిస్తాయి. రోజుకు మూడు వేల నుంచి మూడు, నాలుగు లక్షల అద్దెవసూలు చేసే అన్ని 'తరగతుల' శిబిరాలు వీటిలో ఉండడం మరో విశేషం. సాధారణ భక్తులు తీరంపొడవునా ఏదో ఒకచోట మునుగుతూంటారు. కానీ విఐపి భక్తులు,అఖాడాలకు చెందిన విఐపి స్వామిజీలు అలా చేయలేరు గనుక వారి కోసం వీటిలో తేలియాడే ప్రత్యేకమైన జెట్టీలను కూడా నిర్మించారు. చాలా ఆకర్షణీయంగా కనిపించే ఈజెట్టీలపై వెళ్లి ప్రత్యేకంగా నిర్దేశించిన ప్రదేశాలలో ఆ విఐపిలు'పుణ్య స్నానాలు' చేసి వస్తారు. ఇలా 'హోదా'లకు తగినట్లుగా పుణ్యాన్ని సంపాదించుకొనే సౌకర్యాలు కూడా త్రివేణి సంగమం వద్దకనిపించడం మరో విశేషం. గంగానదిపై 30 బల్లకట్టు వంతెనలు నిర్మించడం మరో ఆకర్షణ. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని పూర్తిస్థాయిలోవినియోగించుకోవడం ఈ మహాకుంభమేళాలో మరో ప్రత్యేకత.144 సంవత్సరాల క్రితం జరిగినప్పుడు ఇన్ని సౌకర్యాలు ఉండిఉండకపోవచ్చు. ఇన్ని ఆకర్షణలూఉండకపోవచ్చు.కానీ క్యుఆర్ కోడ్‌లు,డ్రోన్‌లు ఉపయోగిస్తూ అత్యంత ఆధునిక కంప్యూటర్ పరిజ్ఞానంతో సౌకర్యాలు కల్పిస్తూ,అన్నిరకాలవ్యాపారాలతో పర్యాటకులను ఆకట్టుకుంటూ ఇంతమహోన్నతంగా నిర్వహించడం మాత్రం నిజంగా అపూర్వం. ఈవేడుకల ద్వారా ప్రభుత్వానికి రెండులక్షలకోట్ల రూపాయల ఆదాయం వస్తుందని అధికారులే చెబుతున్నారు. దానిని బట్టే అర్థమవుతోంది. అక్కడ వ్యాపారం ఏస్థాయిలో జరుగుతున్నదో తెలియడానికి. అటు ఆధ్యాత్మికం,ఇటువ్యాపారం ఒక దానికొకటి పోటీగా సాగుతున్నాయి. ఏది ఏమైనా ఇది చరిత్రలో నిలిచిపోయే వేడుక. ●



సాధువులు

# ప్రధానిరేసులో మాజీ బ్యాంకర్!

కెనడా

గన్ని మోహన్

విస్తీర్ణంలో ప్రపంచంలోనే అతిపెద్ద దేశంగా కొనసాగుతున్న కెనడాలో నెలకొన్న అంతర్గత సంక్షోభం కొలిక్కి వచ్చే సంకేతాలు వెలువడుతున్నాయి. ఇప్పుడు అత్యవసరంగా పాలనాపరంగా ఎదురైన సంక్షోభం అధిగమించేందుకు అధికారంలో ఉన్నలిబరల్‌పార్టీ కొత్తనేతను ఎన్నుకోవాల్సి వస్తోంది. మార్చి 9నాటికి కొత్తనేతను ఎన్నుకోవడం జరుగుతుందని ప్రకటించిన లిబరల్ పార్టీ నేతలు ఆక్రమంలో ఇద్దరు ముగ్గురు నేతలపేర్లు కూడా బయటకువచ్చాయి. తర్వాత కొందరు రేసు నుంచి తప్పుకున్నారు. కొత్తగా ముగ్గురిపేర్లు మాత్రమే వినవస్తున్నా వారిలో చంద్ర ఆర్యా ఒకరైతే మరొకరు బ్యాంక్ ఆఫ్ ఇంగ్లండ్, కెనరా కేంద్రబ్యాంక్ మాజీ గవర్నర్ మార్క్ కార్నీ మరొకరు.కెనడాలో నెలకొన్న ఆర్థిక సంక్షోభం,ద్రవ్యోల్బణం పెరుగుదల, పక్కగృహాల సమస్యలు వంటివి అధిగమించడంతోపాటు పక్కనేఉన్న అమెరికా నుంచి ఎదురవుతున్న ముప్పును కూడా అధిగమించేందుకు ఒక ఆర్థికవేత్త, పాలనాదక్షుడు అయిన నాయకుడు అవసరంఅని అటు లిబరల్‌పార్టీతోపాటు ఇటు కెనడా ప్రజలు కూడా బలంగా నమ్ముతున్నారు.ఇప్పుడు కొత్తగా రేసులోకి వచ్చిన మార్క్‌కార్నీ తాను కెనడాఆర్థిక వ్యవస్థను గాడిలో పెట్టగలనని నమ్ముతున్నారు. అలాగే పక్కలోబల్లెంగా తయారవుతున్నఅమెరికా ధోరణులకు కూడా ఫుల్‌స్టాప్ పెట్టే వ్యూహాలు తనవద్ద ఉన్నాయని చెపుతున్నారు.కెనడా బయటి వ్యక్తిగానే తనను చెపుతున్నా తాను పెరిగింది కెనడాలోనే కావడంతో కార్నీ లిబరల్ పార్టీ చీఫ్ పదవికి ప్రచారాన్ని ప్రారంభించారు. ఆల్‌బెర్టా రాజధాని ఎడ్మాంటన్ నుంచే తన అభిమానులు, మద్దతుదారులతో కూడినర్యాలీలో ఆయన ప్రసంగించారు.లిబరల్‌పార్టీ చీఫ్‌గాను,కెనడాకొత్తప్రధాని పదవికోసం జరుగుతున్న ఎంపికలో తానుకూడా అభ్యర్థి కాదలిచినట్లు ఆయన ప్రకటించారు. 59 ఏళ్ల మాజీ బ్యాంకర్ ఇప్పుడు మాజీ ప్రధాని జస్టిన్ ట్రూడో స్థానంలో వినిపిస్తున్న మొదటిపేరు అని చెప్పుకోవాలి. 2008 నుంచి 2013వరకూ ఆయన బ్యాంక్ ఆఫ్ కెనడాకు గవర్నర్‌గా పనిచేసారు.ఆతర్వాత బ్యాంక్ ఆఫ్ ఇంగ్లండ్‌కు 2020 వరకూ గవర్నర్‌గా పనిచేసిన అనుభవం ఉంది. వచ్చే అక్టోబరునాటికి పార్టీని,ప్రభుత్వాన్ని కూడా ముందుకు తీసుకెళ్లే సామర్థ్యం మార్క్ కార్నీకి ఉందని లిబరల్ పార్టీలో కూడా బలంగా వినిపిస్తోంది.ఇటీవల దేశవ్యాప్తంగా నిర్వహించిన సర్వేల్లో లిబరల్ పార్టీ కంటే కన్సర్వేటివ్ పార్టీకి20 పర్సంటేజి పాయింట్లుఎక్కువ వచ్చాయి. కెనడాలో ప్రస్తుతంలిబరల్‌పార్టీ ప్రభుత్వంపై వ్యతిరేకత అంతకంతకూ పెరుగుతున్నట్లు ఈసర్వే చెపుతోంది. దీనికితోడు అమెరికాకు అధ్యక్షుడుగా ఎన్నికైన రిపబ్లికన్ నేత డొనాల్డ్‌ట్రంప్ తాను బాధ్యతలు చేపట్టిన వెంటనే కెనడా దిగుమతులపై 25 శాతం సుంకం వసూలు చేస్తాననిప్రకటించారు.లేని పక్షంలో కెనడా అమెరికాలో 51వ రాష్ట్రంగా విలీనంకావాలని ఆయనబహిరంగంగానే ప్రకటించారు. బ్రిటిష్‌వలసవాదులనుంచి శతాబ్దకాలంగా స్వాతంత్ర్యం పొంది అత్యున్నత దేశంగా భాసిల్లుతున్నకెనడా ప్రజలు ట్రంప్ వైఖరిని సుతరాము అంగీకరించడంలేదు. సరికదా సుంకాలను అడ్డుకోడానికి అత్యంత అనుభవం కలిగిన ఆర్థికవేత్తలు ప్రధానిగా రావాలని బలంగా కోరుకుంటున్నారు. చెప్పుకోడానికి బయటి వ్యక్తి అయినా మార్క్‌కార్నీ అయితేనే ప్రస్తుత సమస్యలకు జవాబుదారీగా బాధ్యతగా పాలన కొనసాగిస్తారని అటు పార్టీనేతల్లోను, ఇటు ప్రజల్లోను బలంగా ఉంది. తాను రేసులో ఉన్నానని ప్రచారం ప్రారంభిస్తూనే కార్నీకెనడాలో యువత అందుబాటులో పక్కాఇంటిని కూడా పొందలేకపోతోందని,ఎక్కువమందికి వైద్యులు కూడా అందుబాటులోలేని దుస్థితి ఉందని వీటన్నింటినీ అధిగమించి కెనడా సార్వభౌమత్వాన్ని పరిరక్షిస్తానని చెపుతూ ఎన్నికల తెరపైకిదూసుకువచ్చారు.కాగా పోల్‌సర్వేలో ముందువరుసలో ఉన్నకన్సర్వేటివ్ పార్టీ నాయకుడు పియరీ పోలీవర్‌ను కూడా కార్నీవిమర్శించారు. ఆయనకున్న కన్సర్వేటివ్ భావాలు కెనడా అభివృద్ధి, సంక్షేమానికి పనికిరావంటూ కొట్టిపారేసారు. ఒకవేళ ఎన్నికలుఅంటూ జరిగి కన్సర్వేటివ్స్ అధికారంలోకి వస్తే పియరీ పోలివర్ ప్రధాని కాగలరన్న అంచనాలు కూడా ఉన్నాయి.కెనడాకు ప్రధానిగా పియరీ వస్తేకెనడా విధ్వంసానికి కారకుడవుతారని, ఆర్థిక వ్యవస్థ విచ్ఛిన్నం అవుతుందని ఆయన కన్సర్వేటివ్‌లపై ప్రజల్లో అపోహలు పెంచే ప్రయత్నం చేసి కార్నీ సఫలీకృతుడయ్యాడు.గత ప్రధాని ట్రూడో ప్రభుత్వం విధించిన కర్బనఉద్గార విధానాన్ని తీవ్రంగా వ్యతిరేకించిన పియరీ ట్రూడో తన ప్రచారంలో ట్రూడో విధేయుడికే మళ్లీ పట్టంకడతారా అంటూ కార్నీపై ప్రతి విమర్శలతో ముందుకు వస్తున్నాడు. అంతేకాకుండా కర్బన ఉద్గారాలపై సుంకం విధించాలన్న ట్రూడోకు మద్దతుపలికిన కార్నీని ఎన్నుకుంటే ప్రజలకు సుంకాల భారం తప్పదంటూ మరోవాదన తీసుకువచ్చాడు.ఇవన్నీ పక్కన పెడితే ఇప్పుడు మార్క్‌కార్నీ పార్టీచీఫ్ ప్రధానిగా వస్తేముందుగా ఎదుర్కొనాల్సింది అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌నే. ఆయన విధించే25శాతం సుంకాలను విజయ వంతంగా తిప్పికొట్టే ప్రణాళికలు, 51వ రాష్ట్రంగా అమెరికాలో విలీనం కావాలన్న ట్రంప్ కోరికలను అధిగమించి కెనడా స్వయం ప్రతిపత్తిని పరిరక్షించాల్సిన బాధ్యత కొత్త ప్రధానిదే. వీటితో పాటు వచ్చే అక్టోబరులో జరిగే ఎన్నికల్లో మళ్లీ లిబరల్‌పార్టీని అధికారంలోకి తెచ్చే బాధ్యత ఇప్పుడు ఎన్నుకునే కొత్త నేతపైనే ఉంది. కార్బన్‌ట్యాక్స్ కార్నీ అంటూ కన్సర్వేటివ్‌లు చేస్తున్న ప్రచారాన్ని అధిగమించి ఆర్థిక, పాలనా సంస్కరణలతో కెనడాను మళ్లీ ట్రాక్‌లోకి తీసుకువస్తానని చెపుతున్న మెక్ కార్నీకే లిబరల్ పార్టీనేతలు ఓటువేస్తారా? లేక కన్సర్వే టివ్‌లకు ఎన్నికల్లో మళ్లీ పట్టం కడతారా అన్నది వచ్చే మార్చి నాటికి స్పష్టం అవుతుంది. సర్వేలను బట్టిచూస్తే మాజీ బ్యాంకర్‌కే పార్టీచీఫ్ రేసులో అగ్రతాంబూలం లభిస్తోంది. దీన్ని బట్టి చూస్తే ఒక మాజీ బ్యాంకర్ కెనడాకు అధిపతిగా వస్తున్నారని కెనడా ప్రజల్లో బలంగా నాటుకు పోయిందని చెప్పవచ్చు. ●



మార్క్ కార్నీ

# రోడ్డు ప్రమాదాల నివారణకు చర్యలేవి?

డాక్టర్ నీలం సంపత్

పంచ భూతాలలో ఒకటైన భూమి మానవ మనుగడకు అవసరమైన సకల వనరులను దేశ ఆర్థిక వ్యవస్థకు వెన్నెముకగా కొనసాగుతున్న రవాణా రంగానికి గుండెకాయ లాంటి రోడ్డు రవాణా రంగం నేడు రహదారి ప్రమాదాల రూపంలో అన్నిరకాల రోడ్డు యూజర్లను పెను ప్రమాదాల విషవలయంలోకి నెట్టివేస్తూ ఏటా లక్షాఎనభైవేల మంది వారి ప్రాణాలను బలితీసుకోవడంతో పాటు ఐదులక్షల పై చిలుకు ప్రమాద బాధితులను క్షతగాత్రులుగా మారుస్తూ వారిని జీవన్మరణ పోరాటం చేసేలా మార్చడంతో పాటు వారి కుటుంబాలతో పాటు దేశఆర్థికవ్యవస్థను చిన్నాభిన్నం చేస్తున్న వైనంతో పాటు తెలంగాణ రాష్ట్రంలోనూ గతేడాది 23491 రోడ్డు ప్రమాదాలు జరిగి 6640 మంది ప్రాణాలు కోల్పోయిన వైనం ఆందోళన కలిగిస్తోంది. రోడ్లపై ఒత్తిళ్లు పెరుగుతున్నాయి?! దేశంలో ఒక వంద నలభై రెండు కోట్ల పై చిలుకు జనాభా, తెలంగాణ రాష్ట్రంలో మూడు కోట్ల ఎనభై లక్షల పైచిలుకు జనాభా రోజువారీ మౌలిక అవసరాలను తీర్చడంలో పబ్లిక్ ట్రాన్స్‌పోర్ట్ రంగం ఆశించిన స్థాయిలో పని చేయని నేపథ్యంలో లక్షలూ, కోట్ల సంఖ్యలో వ్యక్తిగత వాహనాలు రోడ్లపైకి వస్తున్న నేపథ్యంలో దేశంలో, రాష్ట్రంలో అన్నిరకాల రోడ్లపై రద్దీ విపరీతంగా పెరిగిపోతోంది. రోడ్లనిర్మాణంలో నాణ్యతా లోపాలు, రహదారులపై ఏర్పడిన బ్లైండ్ స్పాట్లు, బ్లాక్ స్పాట్లు,డ్రైవర్ల దుందుడుకు తనంతో నిర్లక్ష్యంతో మితిమీరిన వేగంతో నడపబడే వాహనాలు, మద్యం మత్తులో, నిద్రమత్తులో మొబైల్ ఫోన్లలో మాట్లాడుతూ డ్రైవర్లు వాహకలిగి వుండి వాటిని ప్రజలువినియోగించుకోవడానికి అనువైన పదార్థాలుగా ఉత్పత్తి చేయడంతో పాటు భౌగోళికంగా దేశంలోని వివిధ ప్రాంతాలలో నివసిస్తున్న ప్రజల దైనందిన అవసరాలను తీర్చడానికి సదరు సరుకులను చేర్చడానికి అవసరమైన రవాణా సదుపాయాన్ని కలిగిస్తుండడం గమనార్హం. ఈ నేపథ్యంలో వాహనాలను నడుపుతుండడం ఫలితంగా దృష్టి మరలడం, పొగమంచుతో రోడ్లు సరిగ్గా కనపడకపోవడంతోపాటు డ్రైవింగ్ నైపుణ్యాలు లేని వారు డ్రైవింగ్ చేయడం మూలంగా ప్రమాదాలు జరుగుతున్న వైనం బహిరంగ రహస్యమే. వీటికి తోడు ఫిట్‌నెస్ లేని వాహనాలు రోడ్లపై తిరుగుతుండడం, రోడ్డు స్థితిగతులను తెలియజేసే సైన్ బోర్డ్‌లనూ, సూచికలనూ డ్రైవర్లతో సహా రోడ్డు యూజర్లందరికీ తెలియజేయకపోవడం, ఒకవేళ తెలియ జేసినా వాటిని అర్థంచేసుకునే శక్తి డ్రైవర్లకు లేకపోవడం ఫలితంగానే ఘోర రోడ్డు ప్రమాదాలు జరుగుతున్న వైనం ఆందోళన కలిగిస్తోంది.దేశంలో అన్నిరకాల రహదారులపై పెరుగుతున్న వాహనాల సంఖ్య ఫలితంగా పెచ్చుమీరుతున్న రోడ్డు ప్రమాదాలను నివారణకు అవసరమైన అవగాహనను కలిగించడం కోసం 1989లో మొట్ట మొదటి సారి మోర్త్ ఆధ్వర్యంలో జాతీయ రోడ్డుభద్రత వారోత్సవం ప్రారంభమై నేడు 36వ జాతీయ రోడ్డుభద్రత మాసోత్సవాలకు చేరుకున్నప్పటికీ ప్రభుత్వాలు ఆశించిన స్థాయిలోరోడ్డు ప్రమాదాలను అరికట్టలేకపోవడం శోచనీయం. నిన్న గాక మొన్న జరిగిన పార్లమెంట్ సమావేశంలో సాక్షాత్తూ కేంద్ర ఉపరితల రవాణాశాఖ మంత్రి నితిన్‌గడ్కరీ మాట్లాడుతూ ప్రపంచ స్థాయి సదస్సులలో మన దేశంలో జరుగుతున్న రోడ్డు ప్రమాదాల ఘటనలతో కలతచెందాల్సి వస్తుందని బాధను వ్యక్తం చేయడం దేశంలో రోడ్డు ప్రమాదాల తీవ్రతకు ఉదాహరణగా భావించక తప్పదు. ఈ నేపథ్యంలోఘోర రోడ్డు ప్రమాదాలను అరికట్టడానికి అవసరమైన చైతన్యాన్ని కలిగించడానికి మోర్త్ మార్గదర్శకాలకు అనుగుణంగాజనవరి 1, 2025 నుండి తెలంగాణ రాష్ట్రంలో ప్రారంభమైన జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాలు ఊరూరా వాడ వాడా ఎంతో సందడిగా కొనసాగుతున్న వైనం బహిరంగ రహస్యమే. ఐతే మోర్త్ మార్గదర్శకాలకు అనుగుణంగా తెలంగాణ రాష్ట్ర రవాణాశాఖ ఆదేశాల ప్రకారం తయారుచేసిన రోజువారి కార్యక్రమాల నిర్వహణకోసం రాష్ట్ర,జిల్లాస్థాయి నుండి క్షేత్రస్థాయి వరకు రవాణాశాఖ అధికార యంత్రాంగం చూపిస్తున్న చొరవ నిస్సందేహంగా అభినందనీయమే.ఐతే మోర్త్



మార్గదర్శకాల ప్రకారం జిల్లాస్థాయి రోడ్డు భద్రత కమిటీలో ప్రధాన కార్యదర్శిగా ఎంతోకీలకమైన బాధ్యతను నెంవేర్చాల్సిన రహదారులు భవనాలశాఖ జిల్లాస్థాయి యంత్రాంగం పాత్ర కేవలం ప్రచార సామగ్రిలో భాగమైన బ్యానర్లూ, పోస్టర్లూ, ఫ్లెక్సీలు, కరపత్రాలకే పరిమితమౌతున్న వైనం విచారకరమే. అంతేకాకుండ మాసోత్సవాలలో రోడ్డు భద్రత కమిటీలో మెంబర్లుగా కొనసాగాల్సిన యన్.జి.ఓ.ల ఉనికి ఎక్కడా కనపడడం లేదని చెప్పక తప్పదు. జిల్లా ఇక పోతే సదరు రోడ్డుభద్రత కమిటీలో ఓ సభ్యుడిగా కొనసాగు తున్న రవాణాశాఖ అధికారులుమాత్రం జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాల ను విజయవంతం చేయడానికి అవసరమైన మొత్తం ఖర్చుల భారాన్ని తామే మోయాల్సి వస్తుండడం నిస్సందేహంగా వారికి ఇబ్బందిని కలిగించేదని పరిశీలకులనుకుంటున్నారు. ప్రభుత్వ పరంగా పైసా బడ్జెట్ రాదు. దానికితోడు రోడ్డు భద్రత స్టేక్ హోల్డర్లలో మరొకరైన పోలీసుశాఖ సైతం సదరు ఖర్చులను షేర్ చేసుకోవడం లేదు. కళాబృందాలకు భోజనాల సదుపాయాలు సైతం ఖర్చులను పెంచుతున్నాయి.మరోవైపు సదరు భద్రత మాసోత్సవాలలో మంత్రులు, బ్యూరోక్రట్ల లాంటి వి.ఐ.పిల తాకిడితో ఖర్చులు తడిసి మోపెడౌతుండడం గమనార్హం. అదిగాకుండా రవాణాశాఖ అధికారులు మాసోత్సవాల మూలంగా రోజువారీ శాఖాపరమైన విధులకు దూరంగా వుండాల్సి వస్తుండడంతో డ్రైవింగ్ లైసెన్సుల కోసం,వాహనాల రిజిస్ట్రేషన్ కోసం, ఫిట్నెస్ కోసం రవాణాశాఖ కార్యాలయాలకు వెళ్ళే ప్రజలు ఇబ్బందులకు గురికాక తప్పడం లేదనే భావన సర్వత్రవెల్లువెత్తుతోంది. గత పదిహేను రోజులుగా రాష్ట్రంలో ఓ వైపు భారీ ఎత్తున జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాలు కొనసాగుతున్నా మరోవైపు రాష్ట్ర రహదారులపై రోడ్డు ప్రమాదాలు మాత్రం ఆగడం లేదు. నల్గొండ సూర్యాపేట చివ్వెంలో, మహబూబ్ నగర్‌లో, కామారెడ్డిలో,ఆదిలాబాద్‌లో, బెల్లంపల్లిలో, మెదక్‌లో, మైలార్ దేవపల్లిలో, సంగారెడ్డిలతోపాటు నిన్నరాత్రి హైదరాబాద్ వరంగల్ హైవేలో భువనగిరి వద్ద మరో ఘోర రోడ్డు ప్రమాదంతోపాటు రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలలో ప్రమాదాల పరంపర కొనసాగుతూనే వుంది. వాహన చోదకులు అతివేగం, నిద్రమత్తులో, మద్యం మత్తులో వాహనాలను నడపడం, పొగ మంచుతో రహదారులపై వాహనాలు కనపడక ఒక దానితో మరొకటి ఢీకొట్టడం, డ్రైవింగ్‌లో మొబైల్ ఫోన్ల వినియోగం, డ్రైవనిర్లక్ష్యం, వాహనాల ఫిట్‌నెస్‌లో లోపాల మూలానలతో రహదారుల పై నిలిపి వేసిన ట్యాంకర్ల లాంటి భారీ వాహనాలను ఢీకొట్టడంతో పాటు హిట్ అండ్ రన్‌లాంటి ఘటన వాహన చోదకుల,ప్రయాణీకుల,పాదచారుల ప్రాణాలు గాలిలో కలిసిపోతున్న వైనం ఆందోళన కలిగిస్తోంది.అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా ప్రపంచ ఆరోగ్యసంస్థ, ఐక్యరాజ్యసమితి నిర్దేశాలకు అనుగుణంగా మన దేశంలో, రాష్ట్రంలోనూ రోడ్డు ప్రమాదాలు తగ్గాలంటే ఎలాంటి బ్లైండ్ స్పాట్లు లేని పూర్తి భద్రతతో కూడిన రహదారుల నిర్మాణం జరపడంతో పాటు ఇదివరకే రహదారులపై వున్న బ్లైండ్‌స్పాట్లను తొలగించాలి. పబ్లిక్ ట్రాన్స్‌పోర్ట్ సదుపాయాల కల్పనతో మెజారిటీ ప్రజలను ఆకర్షించడం ద్వారా ప్రయాణ అవసరాల కోసం వ్యక్తిగత వాహనాలను కొనుగోలుని నియంత్రించడం ద్వారా రహదారులపై రద్దీని తగ్గించాలి. ట్రాఫిక్ నియమాలను త్రికరణ శుద్ధిగా అమలుపరుస్తూ ఉల్లంఘనలకు పాల్పడుతున్న వారిపై కఠినశిక్షలతోపాటు జరిమానాలను విధించాల్సిందే. ఐరాడ్, ఐరాస్టే లాంటి ప్రపంచ బ్యాంక్ ప్రాయోజిత పథకాలను అమలు పరచడం ద్వారా రోడ్డు ప్రమాదాల డేటా బ్యాంకుని తయారుచేయాలి.ప్రమాద బాధితులకు తక్షణమే అత్యవసర వైద్య సేవలను అందించడానికవసరమైన గోల్డెన్ అవర్ పథకాన్ని మరింత ప్రచారం చేయాలి. గుడ్ సమారిటన్‌లకు ఇచ్చే బహుమతిని 5000 లనుండి 25000 లకు పెంచిన పెంపుకాగితాలకే పరిమితం కాకుండ కార్యాచరణలోకి తేవాలి.హైవేలు, ఎక్స్‌ప్రెస్ వేలలోనే అధిక శాతం ప్రమాదాలు జరుగుతున్న నేపథ్యంలో వాటికి చేరువలో మల్టీ స్పెషాలిటీ సదుపాయాలున్న హాస్పిటల్స్‌ని నెలకొల్పాలి. ఇలాంటి కార్యక్రమాల నిర్వహణ కోసం పెద్ద మొత్తంలో ఆర్థిక వనరులు అవసరమున్న నేపథ్యంలో ట్రాఫిక్ నియమాల ఉల్లంఘనల ద్వారావసూలు చేస్తున్న కోట్ల రూపాయల జరిమానాల నుండి కొంత మొత్తాన్ని కేటాయించి ప్రమాదాల నివారణ పై అవగాహన కలిగించడానికి ఓ శాశ్వత నిధిని ఏర్పాటు చేయాలి. ●

# తొలిరోజునే ట్రంప్ 10 ఉత్తర్వులు!

## రేపు ప్రమాణ స్వీకారానికి భారీగా ఏర్పాట్లు

## 'టైటిల్-42'తో అక్రమ వలసదారులను వెనక్కి పంపే చర్యలు

**వాషింగ్టన్, జనవరి 18:** ప్రమాణస్వీకారంచేసిన మొదటిరోజునే అమెరికా కొత్త అధ్యక్షుడు డొనాల్డ్‌ట్రంప్ పది కార్యనిర్వాహక ఉత్తర్వులపై సంతకంచేయాలనినిర్ణయించారు. గతంలో ఒబామా కేర్‌స్కీంనే టార్గెట్‌గా చేసుకున్న ట్రంప్ ఇపుడు మరికొన్ని కొత్త ఉత్తర్వులు జారీ చేసేందుకు నిర్ణయించుకున్నారు. వీటిలో ముఖ్యంగా వలసవిధానాలు కీలకంగా ఉన్నాయి అక్రమ వలసదారులను గుర్తించి సామూహిక అప్పగింత కార్యాచరణ ఉత్తర్వులపై సంతకం చేయనున్నారు. ఎలాంటి డాక్యుమెంట్లులేని వలసదారులకు ఈ స్కీం అమలవుతుంది. అమెరికా చరిత్రలోనే ముందెన్నడూ లేని విధంగా సామూహికంగా వెనక్కి పంపించే ఏర్పాట్లు చేస్తామని, క్రిమినల్స్ అమెరికాలో ఉండ కూడదన్న లక్ష్యమే కీలకమని ట్రంప్ వ్యాఖ్యలు చేసారు. అదేవిధంగా అమెరికాలో జన్మించిన విదేశీయులకు జన్మతహా వచ్చే పౌరసత్వాన్ని కూడా రద్దుచేస్తామని క్రటించారు. అమెరికా రాజ్యాంగం 14వ సవరణ కింద ఎవరైనా సరే అమెరికాలో జన్మించినవారికి జన్మతహా పౌర సత్వం లభిస్తుంది. ఇపుడు ట్రంప్ చేస్తున్న చర్య లవల్ల న్యాయపరమైన చిక్కులు కూడా ఎదు రయ్యే ప్రమాదం ఉందని నిపుణుల అంచనా.

బైడెన్ పాలనలోని అన్ని విధివిధానాలను కూడా సమీక్షించి అవసరమైతే రద్దుచేస్తామని అందు కోసం తాను టైటిల్42ను వినియోగిస్తామని ఈచట్టంప్రకారం శరవేగంగా అక్రమ వలసదా రులను వెనక్కి పంపించేందుకు వీలుకలుగు తుందన్నారు. అలాగే ట్రంప్ ఓటమి సం దర్భంగా అమెరికా పార్లమెంట్ భవనం క్యాపిటల్ హిల్స్‌పై జరిగిన దాడి కేసులో నిందితులందరికీ క్షమాబిక్ష ప్రసాదిస్తామన్నారు. ఇప్పటికే ఆయన తన ఎన్నికల ప్రచారంలో పదేపదే ప్రస్తా వించారు. ఎన్నికయిన తర్వాత కూడా మరికొన్ని



సార్లు చేసారు. జనవరి ఆరో తేదీ దాడుల్లో పాల్గొన్నవారికి క్షమాబిక్ష ప్రసాదించడం చట్టాలను అవమానించడమేనన్న విమర్శలు కూడా వచ్చాయి. తాను బాధ్యతలుచేపట్టిన వెం టనే రష్యా ఉక్రెయిన్ యుద్ధాన్ని ముగిస్తానని ప్రకటించిన సంగతి తెలిసిందే. ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ తనకు బాగా తెలుసునని, అలాగే పుతిన్‌కూడా తెలుసని అన్నారు. ఇద్దరితోను మంచి సంబంధాలున్నాయని, అదే విధంగావారు కూడా తనను గౌరవిస్తారన్నారు. వారు బైడెన్‌ను గౌరవించరని ట్రంప్ ఛలోక్తులువేసారు. ఇక మెక్సికో కెనడాలనుంచి దిగుమతయ్యే ఉత్పత్తులపై 25శాతం సుంకాలు వేస్తామని ప్రకటించారు. ఇలాంటి సుంకాలు అమెరికా ఆర్థికవ్యవస్థను దెబ్బతీస్తాయని చెపుతున్నారు. బైడెన్‌కు ఉన్న విద్యుత్ వాహనాలు తప్పనిసరి విధానాన్ని రద్దుచేస్తామని అన్నారు. అమెరికాలో ఉన్న కార్లలో 2030 నాటికి 50శాతం కర్బన ఉద్గారాలు లేని కార్లుగా ఉండాలన్న లక్ష్యంతో బైడెన్ విద్యుత్ వహనాలు తప్పనిసరిచేసారు. అలాగే అమెరికాలో చము రుడ్రిల్లింగ్‌ను కూడా పెంచుతామని, దేశంలో చమురు ఉత్పత్తి ఇంధన వ్యయాన్ని తగ్గిస్తుందని ట్రంప్ చెపుతున్నారు. మహిళల క్రీటల్లో ట్రాన్స్ జెండర్ క్రీడాకారులకు నిషేధం విధించాలని నిర్ణ యించారు. ట్రాన్స్‌జెండర్లను పురుషులుగానే గుర్తించాలని మహిళా క్రీడల్లో పాల్గొనడాన్ని నిషేధిస్తామని అన్నారు. మహిళ క్రీడలనుంచి పురుషులను తాను బాధ్యతలు చేపట్టిన మొద టిరోజునుంచే నిషేధిస్తామన్నారు. అలాగే మేడిన్ అమెరికా ఆటో పరిశ్రమకు ప్రోత్సాహకాలి స్తామన్నారు. అమెరికా ఆటోరంగానికి జవస త్వాలు పెంపొందిస్తామని ట్రంప్ చెపుతున్నారు. తాను బాధ్యతలుచేపట్టిన మరుసటిరోజే వీటిపై సంతకంచేస్తానన్నారు.



## ఒలింపిక్ బంగారు పతకం వేలంలో రూ.4.72 కోట్లు!

**వాషింగ్టన్, జనవరి 18:** అమెరికా గడ్డపై తొలి సారిగా సెయింట్ లూయి నగరంలో 1904లో జరిగిన ఒలింపిక్స్ క్రీడల బంగారుపతకం తాజా వేలంలో రూ.4.72 కోట్లు పలికినట్లు సంబం ధిత కంపెనీ వెల్లడించింది. ఈ పతకానికి ఓ వైపున ఒలింపియాడ్, 1904 అనే అక్షరాలతో పాటు విజేతగా నిలిచిన అథ్లెట్ పూలదండ పట్టుకొన్న బొమ్మ ఉంది. మరోవైపు పురాతన గ్రీకు పురాణాల్లోని విజయదేవత నైక్‌తో పాటు దేవతల రాజు అయిన జ్యూస్ బొమ్మను చిత్రిం చారు. 110 మీటర్ల హార్డిల్స్ పోటీల విజేత అయిన అమెరికన్ క్రీడాకారుడు ఫ్రెడ్ షుల్‌కు ఈ స్వర్ణపతకాన్ని ప్రదానం చేశారు. దీంతో పాటు ఇచ్చిన రిబ్బను, లెదర్ బాక్సుకూడా అలాగే ఉన్నాయి. వీటితోపాటు మరికొన్ని స్మారక వస్తువులను వేలం వేశారు. సెయింట్ లూయి ఒలింపిక్స్‌లోనే విజేతలకు తొలిసారిగా అచ్చుమైన బంగారు పతకాలు ఇచ్చారు. నాటి క్రీడల్లో మొతనతం 96 బంగారు పతకాల్లో 78 మెడల్స్ అమెరికన్లే గెలుచుకున్నారు. 1932 లాస్‌ఏంజెలెస్ ఒలింపిక్స్, 1964 టోక్యో, 1998 నగానో, 2012 లండన్ ఒలింపిక్స్‌లలో గెలిచిన స్వర్ణరజత పతకానికి వేలంలో రూ.4.2 కోట్లు ధర పలికింది.

# కేజ్రీవాల్ కాన్వాయ్‌పై రాళ్లదాడి..

**న్యూఢిల్లీ, జనవరి 18:** ఆప్ అధినేత అరవింద్ కేజ్రీవాల్ ప్రయాణిస్తున్న కారుపై రాళ్లుపడటంతో బిజెపి దాడులు చేయిస్తోందంటూ ఆప్ కేడర్ ఆగ్రహావేశాలు వ్యక్తంచేసింది. నగరంలో వచ్చే నెలలో జరగనున్న ఎన్నికలకు సంబంధించి విస్తృత ప్రచారం నిర్వహిస్తున్న కేజ్రీవాల్‌ను అడ్డుకోలేక బిజెపి ఈ విధంగా కుట్రలుచేస్తోందని ఆగ్రహావేశాలు వ్యక్తంచేస్తున్నారు. బిజెపికి చెందిన పర్వేశ్ వర్మ న్యూఢిల్లీ నియోజకవర్గంలో కేజ్రీవాల్‌పై పోటీలో ఉన్న సంగతి తెలిసిందే. బిజెపి కార్యకర్త ఒకరు మాజీ సీఎం కారును ఢీకొట్టారన్న ఆరోపణలు కూడా వెలువడ్డాయి. ఓటమి భయం బిజెపిని పట్టుకుని పీడిస్తోందని అందుకే తమ అధినేతపై ఇలా దాడులు చేస్తోందంటూ ఆప్ నేతలు ఆగ్రహం వ్యక్తం చేసారు. ఢిల్లీ మాజీ సీఎం సాహిబ్‌సింగ్ వర్మ కుమారుడయిన పర్వేశ్‌వర్మ మద్దతుదారులే ఈ ఘాతుకానికి పాల్పడ్డారని, ప్రచారంనుంచి తమ



నాయకుడిని తప్పించే లక్ష్యంతోనే ఈ కుట్రలు చేస్తున్నారని, ఢిల్లీప్రజలు తగిన గుణపాఠం చెపుతారని అన్నారు. బిజెపి అభ్యర్థి గూండాలే ఈపనులకు పాల్పడ్డారని ఆరోపించారు. కేజ్రీవాల్ కారుపై దాడి జరిగిన ఘటనను మాజీ డిప్యూటి సిఎం మనిశ్‌సిసోడియా తీవ్రంగా ఖండించారు. కేజ్రీవాల్‌చేసిన కృషికి ధీటుగా పోటీచేసే ధైర్యం లేకనే ఈ చర్యలకు పాల్ప డుతున్నారని ఆయన ఆరోపించారు. ఎన్నికల్లో ఓటర్లు సరైన గుణపాఠం చెపుతారన్నారు. ఒక నల్లటి ఎస్‌యువి కారుకు ఓపక్క సెక్యూరిటీ ఉంటే మరోవైపు కొందరు నిరసనకారులు వెంటపడుతున్నట్లు విడియోలు వైరల్ అయ్యాయి. ఒక పెద్దరాయి కారు రూఫ్‌ను తాకడం కూడా కనిపించింది. అయితే బిజెపి అభ్యర్థి పర్వేష్ వర్మ కేజ్రీవాల్ తెంపరితనంతో వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. కారు దూసు కుని పోవడంతో మా బిజెపి కార్యకర్త కాలు దెబ్బతిన్నదని ఆతని ఆరోగ్యం క్షీణిస్తోందని చికిత్స పొందుతునన లేడీ హార్డింగ్ వైద్యకళాశాల ఆసుపత్రికి ఇపుడు వెళుతున్నానని, కేజ్రీవాల్ చర్యలు సిగ్గుచేటని వర్మ ప్రత్యారోపణలుచేసారు. అంతకుముందురోజే అరవింద్ కేజ్రీవాల్‌పై ఖలిస్తానీ సానుకూల వాదులు దాడులకు కుట్రలు చేస్తున్నారని నిఘా వర్గాలు హెచ్చరించాయి. ఈ హెచ్చరికలపై కేజ్రీవాల్ స్పందిస్తూ ఆదేవుడే తనను కాపాడతాడని అన్నారు. దేవుడు శాసిం చినంతకాలం తాను జీవించే ఉంటానన్నారు.

## తాము మళ్లీ అధికారంలోకి వస్తే అద్దె ఇళ్లలో ఉండేవారికి ఉచిత విద్యుత్, నీరు: కేజ్రీవాల్

**న్యూఢిల్లీ, జనవరి 18:** త్వరలో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో అధికార ఆమ్ ఆద్మీ ఢిల్లీ ప్రజలకు వరుస సంక్షేమ పథకాలను ప్రకటి స్తోంది. ఆప్ జాతీయ కన్వీనర్, మాజీ సిఎం అరవింద్ కేజ్రీవాల్ తాజాగా మరో హామీని ప్రకటించారు. తాము మళ్లీ అధికారంలోకి వస్తే దేశ రాజధానిలోని అద్దె ఇళ్లల్లో నివసించే వారికి ఉచిత విద్యుత్, నీరు అందిస్తామని పేర్కొన్నారు. పూర్వాంచల్‌కు చెందిన అనేక మంది కౌలు దారులకు సైతం ఉచిత విద్యుత్, నీటి సౌక ర్యాలు అందిస్తామని హామీ ఇచ్చారు. తాము ఉచిత పాఠశాలలు, ఆసుపత్రుల నుంచి ప్రయో జనం పొందుతున్నామని, కానీ ఉచిత విద్యుత్, నీరు వంటి పథకాలకు దూరంగా ఉంటున్నామని అద్దె ఇళ్లల్లో నివసించేవారు పేర్కొంటున్నారని కేజ్రీవాల్ అన్నారు. అందుకే వారి సమస్యను



పరిష్కరించి వారికి ప్రయోజనం కలిగించేలా చర్యలు తీసుకోవడానికి తమ పార్టీ కృషి చేస్తోం దని తెలిపారు. ఉచితాలకు దూరంగా ఉండే బిజెపి సైతం సంకల్ప పత్రా పార్ట్ 1 పేరుతో విడుదల చేసిన పార్టీ మేనిఫెస్టో గర్భిణులకు రూ.21వేల ఆర్థిక సాయం, పేద కుటుంబాలకు సబ్సిడీపై రూ.500లకే ఎల్పీజి సిలిండర్లు, మహిళా సమృద్ధి యోజన కింద ఢిల్లీలోని మహిళలకు నెలకు రూ.2500 ఆర్థికసాయం వంటి హామీలను ప్రకటించింది. నేడు ఢిల్లీలో విలేకరులతో జరిగిన సమావేశంలో అన్‌బ్రేకబుల్ అనే డాక్యుమెంటరీని ఆప్ ప్రదర్శించడంపై వివా దం చెలరేగింది. ఈ డాక్యుమెంటరీ ప్రదర్శిం చడానికి ఆప్ నేతలు తమ అనుమతి తీసుకో లేదని పేర్కొంటూ పోలీసులు ప్రసారాన్ని నిలిపి వేశారు. దీనిపై కేజ్రీవాల్ స్పందిస్తూ ఎన్నికలను ఉద్దేశించి ఈ డాక్యుమెంటరీ ప్రసారం చేయ లేదని స్క్రీనింగ్ ప్రదేశంలో ఎన్నికల జెండా, ప్రచారం వంటివేమీ నిర్వహించలేద న్నారు. బిజెపి చేస్తున్న రాజ్యాంగ విరుద్ధమైన, చట్ట వ్యతిరేక చర్యలను బహిర్గతం చేస్తున్నామనే భయంతో ఆ పార్టీ ఈ విధమైన చర్యలకు పాల్పడుతోందని దుయ్యబట్టారు.

## ఆర్జీకర్ కేసులో సంజయ్‌రాయ్ దోషి

### మీకు శిక్ష పడాల్సిందే: న్యాయమూర్తి
### సోమవారం శిక్షలు నిర్ధారిస్తాం
### కన్నీటిపర్యంతం అయిన బాధితురాలి తండ్రి



**కోల్‌కత్తా, జనవరి 18:** దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన ఆర్జీకర్ ఆసుపత్రి వైద్యురాలి హత్యాచారంకేసులో తీర్పు వెలువడింది. కేసులో మొత్తం 160 పేజీలతో కూడిన తీర్పుకాపీని కూడా న్యాయమూర్తి రూపొందించారు. జడ్జి తీర్పు చదువుతుంటే దోషి సంజయ్ మరోవైపు బాధితురాలి తండ్రి,బంధువుల కన్నీటి రోద నలతో కోర్టుహాలు మారుమోగింది. నిందితుడు సివిక్ పోలీస్ వలంటీర్ సంజయ్‌రాయ్‌ను దోషిగా న్యాయమూర్తి నిర్ధారించారు. ఆయన సీటులో ఆసీనులవుతూనే సంజయ్‌వైపు చూసి మీకు శిక్ష పడాల్సిందేనని వ్యాఖ్యలుచేసారు. అయితే తాను ఈపనిచేయలేదని, ఈ కేసులో నన్ను ఇరికించారని, తప్పుచేసినవాళ్లను ఎం దుకు వదిలేస్తున్నారని, ఏతప్పుచేయని నన్ను ఎందుకు శిక్షిస్తున్నారని గట్టిగా రోదించాడు. ఆ సమయంలోనే జడ్జి అనిర్‌బన్ దాస్ జోక్యం చేసుకుని నువ్వేమైనా మాట్లాడదలుచుకుంటే సోమ వారం శిక్ష ఖరారుచేసే సమయంలో అవకాశం ఇస్తామని అన్నారు. దీనితోసంజయ్ మౌనం వహించాడు. కోల్‌కత్తాలోని రాధా గోవింద్‌కర్ ఆసుపత్రిలోని సెమినార్ హాలులో గత ఏడాది ఆగస్టు ఏడోతేదీ ఒక పిజి వైద్య విద్యార్థిని అర్థనగ్నంగా విగతజీవిగా కనిపిం చింది. వైద్యసిబ్బంది దేశవ్యాప్తనిరసనలకు దారితీసింది. మూడురోజుల తర్వాత సంజయ్ రాయ్ అనే సివిక్ పోలీస్ వాలంటీర్‌ను పోలీ సులు అరెస్టుచేసారు.తర్వాత ఈకేసు సిబిఐకి బదలాయించడంతో సిబిఐ సంజయ్‌రాయ్ మా త్రమే దోషి అని తేల్చి అభియోగపత్రాన్ని దాఖ లుచేసింది. అయితే సాక్ష్యాలు తారుమారు చేసేం దుకు ప్రయత్నించారన్న అభియోగాలు కళా శాలప్రిన్సిపల్ సందీప్‌ఘోష్, కళాశాల ఆవ రణ లోని తాలా పోలీస్‌స్టేషన్ హౌస్ ఆఫీసర్ అభి జిత్ మోండల్‌ను కూడా సిబిఐ అరెస్టు చేసింది. అయితేవారికి తర్వాత న్యాయస్థానంలో బెయిల్ లభించింది. బిఎన్‌ఎస్ సెక్షన్ 64,66,103(1) కింద అత్యాచారం హత్య నేరాలకింద సంజయ్ రాయ్‌ను దోషిగా ప్రకటించింది.దీనితో మరణశిక్ష లేదా జీవితఖైదుకానీ పడే అవకాశాలున్నాయి.

## మోహన్ భగవత్ వ్యాఖ్యలను ఖండించిన రాహుల్ గాంధీ

**పాట్నా, జనవరి 18:** దేశ స్వాతంత్ర్యం విష యంలో ఆర్‌ఎస్‌ఎస్ చీఫ్ మోహన్ భగవత్ చేసిన వ్యాఖ్యలపై కాంగ్రెస్ అగ్రనాయకుడు రాహు ల్‌గాంధీ విరుచుకుపడ్డారు. ఆయన రాజ్యాంగ విరుద్ధంగా వ్యాఖ్యానించారని మండిపడ్డారు. బీహార్ రాజధాని పాట్నాలో జరిగిన సంవిధాన్ సురక్ష సమ్మేళన్ కార్య క్రమంలో పాల్గొన్న రాహుల్ ఈ వ్యాఖ్యలు చేశారు. బిజెపి, ఆర్‌ఎస్‌ఎస్ రాజ్యాంగాన్ని నిర్వీర్యం చేసేందుకు ప్రయత్నిస్తున్నాయి. అణగారిన వర్గాలను నిర్లక్ష్యం చేస్తు న్నాయి. మైనారిటీ, దళితులు రాజకీయా ల్లో ప్రాతినిధ్యం వహిస్తున్నారు. కానీ, వారికి ఎలాంటి అధికారాలు ఉండటం లేదు. ఆర్‌ఎస్ ఎస్ సహా మరికొన్ని సంస్థలే దేశాన్ని నడుపు తున్నాయి. దేశ సంపద కొందరు పారి శ్రామిక వేత్తల చేతుల్లోనే ఉంది. భారత రాజ్యాంగం ఒక పుస్తకం మాత్రమే కాదని దళితులు ఎదుర్కొన్న అన్యాయాల గురించి అది మాట్లా డుతుంది అని రాహుల్ పేర్కొన్నారు. దేశవ్యా ప్తంగా కులగణన ఖచ్చితంగా అవసరమని, ఇది అభివృద్ధిలో కీలక పాత్ర వహిస్తుందని రాహుల్ అన్నారు. కాగా ఇటీవల ఆర్‌ఎస్‌ఎస్ చీఫ్ మో హన్ భగవత్ స్వాతంత్ర్యం విషయంలో కీలక వ్యాఖ్యలు చేశారు. అయోధ్యలో రామమందిర ప్రతిష్టాపన



రోజునే భారత్ నిజమైన స్వాతం త్ర్యాన్ని పొందిందన్నారు. శత్రువులతో భారత్ ఎన్నో శతాబ్దాల పాటు పోరాడిందని, అయితే రామ మందిర ఉద్యమం ఎవరినీ వ్యతిరేకించ డానికి ప్రారంభించింది కాదన్నారు. దేశం తనను మేలు కొల్పుకోవడానికి చేసింది మాత్రమేనని అన్నారు. భారత్ తన కాళ్లపై నిలిచి ప్రపంచానికి మార్గం చూపుతుందని, రామమందిర ప్రతిష్టా పన సందర్భంగా దేశంలో ఎలాంటి అసమ్మతి చోటు చేసుకోలేదన్నారు. ఈ వ్యాఖ్యలపై రాహుల్ గాంధీ తీవ్రంగా స్పందించారు. మోహన్ భగవత్ రాజ్యాంగ విరుద్ధంగా మాట్లాడారని విమ ర్శించారు.





# ఛత్తీస్‌గఢ్ దుర్గ్ రైల్వేస్టేషన్‌లో పట్టుబడిన సైఫ్ కేసు నిందితుడు

## దాడికేసులో ముంబయి పోలీసుల దర్యాప్తు ముమ్మరం

**ముంబయి, జనవరి 18:** బాలివుడ్‌నటుడు సైఫ్ ఆలీఖాన్‌పై దాడికి దిగిన ఆగంతకుడిని పోలీ సులు గుర్తించారు. 31 ఏళ్ల ఆకాశ్‌కైలాశ్ కన్నో జియా అని పేరును సైతం వెల్లడించిన పోలీ సులు ఛత్తీస్‌గఢ్‌లోని దుర్గ్‌రైల్వేస్టేషన్‌లో అదు పులోకి తీసుకున్నారు. రైల్వేరక్షక అధికారులు ముంబయి హౌరా జ్ఞానేశ్వరి ఎక్స్‌ప్రెస్‌లో ఛత్తీస ఘర్‌కు పారిపోయి వచ్చాడని తెలిపారు. రాత్రి రెండు గంటలసమయంలో దుర్గ్ రైల్వేస్టేషన్‌కు రైలు వచ్చిందని, జనరల్ కంపార్టుమెంట్‌లో ఉన్న నిందితుడు స్టేషన్‌లో దిగిన వెంటనే అదుపులోకి తీసుకున్నామని ఆతడిని ప్రస్తుతం ఇంటరాగేషన్‌చేస్తున్నట్లు తెలిపారు. ముంబయి పోలీసులు నిందితుడి ఫోటో, రైలు నంబరు, లొకేషన్ వంటివి ఆర్పీఎఫ్‌కు పంపించడంతో వెంటనే పట్టుకున్నట్లు తేలింది. ప్రస్తుతం ఆర్‌పిఎఫ్ కస్టడీలో నిందితుడు ఉన్నట్లు పోలీ సులు ప్రకటించారు. విడియో కాల్‌ద్వారా ఆగం తకునితో ముంబయి పోలీసులు మాట్లాడారు. మయుంబయినుంచి ఒక పోలీస్ టీమ్ దుర్గ్‌కు వెళ్లింది. నిందితుడా కాదా అని నిర్ధారించి అను మానితుడిని ముంబయికి తీసుకువస్తామన్నారు. టికెట్‌లేకుండా నిందితుడు ప్రయాణించినట్లు తేలింది. ముందు నాగ్‌పూర్‌కు వెళుతున్నట్లు చెప్పాడని, ఆ తర్వాత బిలాస్‌పూర్‌కు పోతానని చెప్పినట్లు ఆర్‌పీఎఫ్ తెలిపింది. ఒకసారి బాంద్రా రైల్వేస్టేషన్‌లోకనిపించాడని, మరోసారి దాదం రైల్వేస్టేషన్‌లో సిసిటివిలకు చిక్కిన నిందితుడు ముంబయినుంచి పరారయ్యేందుకు యత్నిం చినట్లు గుర్తించారు. దీనితో ఆగంతకుడని ప్రశ్నిం చిన తర్వాత పోలీసులు ముంబయి పోలీస్‌కు అప్పగించేందుకు సిద్ధం చేసారు. అంతకు ముం దు వారిస్ ఆలీ సల్మాని అనే వడ్రంగిని అదుపు లోకి తీసుకున్నాడు. ఆగంతకుడిని పోలిన ఈతడిని ప్రశ్నించిన పోలీసులు ఆతడు కాదని నిర్ధారించుకున్నారు.

## సైఫ్‌పై పదేపదే ఆగంతకుడు కత్తితో దాడిచేసాడు

### బాంద్రాపోలీసులకు కరీనాకపూర్ వాంగ్మూలం

**ముంబయి, జనవరి 18:**తన బాంద్రా నివాసం లోకి చొరబడిన ఆగంతకుడు తన భర్త సైఫ్ ఆలీఖాన్‌ను పదేపదే పొడిచాడని సైఫ్ భార్య బాలివుడ్‌నటి కరీనాకపూర్‌ఖాన్ పోలీసులకు వాంగ్మూలం ఇచ్చారు. బాంద్రాపోలీసులు శని వారం కరీనా వాంగ్మూలాన్ని నమోదుచేసారు. ఆగంతకుడు కోపంతో ఊగిపోతూ కనిపించాడని, ఉద్రేకపూరితంగా ఉంటూ సైఫ్‌పై పదేపదే దాడి చేసాడని ముందు సైఫ్‌ను ఆసుపత్రికి తీసుకెళ్లే లక్ష్యంతో మరేమీ పట్టించుకోలేదని ఆమె పోలీ సులకు తెలిపింది. మొత్తం అందరూ వస్తున్నట్లు పసిగట్టిన ఆగంతకుడు స్పాట్‌నుంచి పారిపో యాడని, ఎలాంటి విలువైన వస్తువులు కూడా తనవెంట తీసుకెళ్లలేదని ఆమె చెప్పారు. సైఫ్



తన పిల్లలు తైమూర్, జహంగీర్‌లను రక్షిం చేం దుకు ఆగంతకుడిని ప్రతిఘటించారని, జేహ్‌కు సమీపిస్తాడన్న ముందస్తు అంచనాతోనే సైఫ్ ప్రతిఘటించడంతో పదేపదే పొడిచాడని కరీనా వెల్లడించింది. ఈసంఘటన తర్వాత తన సోదరి కరిష్మా ఇంటికివెళ్లానని, సైఫ్‌నువెంటనే ఆసు పత్రికితరలించి శస్త్రచికిత్సలుచేసినట్లు తెలిపారు.

## ఫ్యాన్‌కు ఉరివేసుకుని మరో విద్యార్థి ఆత్మహత్య

### నాలుగురోజుల్లో జెఇఇ పరీక్ష

**జైపూర్, జనవరి 18:** జెఇఇ పరీక్షలకు శిక్షణ పొందుతున్న రాజస్థాన్‌లోని బుండి ప్రాంత విద్యార్థి ఒకరు ఆత్మహత్యకు పాల్పడినట్లు పోలీసులు ధృవీకరించారు. జవహర్‌నగర్‌పోలీస్ స్టేషన్‌పరిధిలోని కోటా ప్రాంతంలో తన తాత ఇంట్లోనే ఈ విద్యార్థి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. మరోవైపు జెఇఇ పరీక్షలకు కేవలం నాలుగు రోజులే ఉంది. మృతుడిని మనన్‌శర్మగా గుర్తిం చారు. 12వ తరగతి చదువుతూనే జెఇఇకి శిక్షణ కోసం కోటకు వచ్చి తన తాతగారింట్లో ఉంటు న్నాడు. ఉదయంపూట మనన్‌కు ఫోన్‌చేస్తే స్పం దించలేదని, ఆ తర్వాత ఆతడి సోదరుడు పక్కనే గదిలో నిద్రిస్తుండగా ఆతడికి ఫోన్‌చేసారు. ఆతడు లేచి మనన్ ఉంటున్న గదిలోకి వెళ్లి చూడగా ఇంట్లో ఉరివేసుకుని వేలాడుతున్న మనన్‌ను చూసినట్లు పోలీసులు తెలిపారు. ఎస్‌ఐ జవహర్‌సింగ్ మాట్లాడుతూ 17 ఏళ్ల ఇంటర్‌విద్యార్థి బుండిజిల్లాలోని ఇందర్ ఘర్ ప్రాంతానికి చెందినవాడన్నారు. మనన్ కుటుం బం ఆతడికి పోస్టుమార్టం చేయడానికి నిరా కరించారు. అయితే ఆతని మేనమామ మహా వీర్‌జైన్ మాత్రం తల్లితండ్రుల అంగీకారంతో కళ్లను దానం చేసారు. మూడేళ్లనుంచి కోటలోనే చదువుతున్నాడని, అత్యంత తెలివైన వాడని మేనమామ జైన్ చెప్పారు. తల్లితండ్రులకు మనన్ ఒక్కడే కుమారుడని, మనన్ తండ్రి మనిష్‌జైన్ వ్యాపారి అని పోలీసులు తెలిపారు. మనన్ ఆత్మహత్యకు గలకారణాలు మాత్రం తెలి యరాలేదు. ఈనెలలోనే రాజస్థాన్‌లోని కోటకు సంబంధించినంతవరకూ నాలుగో ఆత్మహత్యగా పోలీసులు చెపుతున్నారు. ఈనెల 8వతేదీ విజ్ఞాన్‌నగర్ పోలీస్‌స్టేషన్ ప్రాంతంలో 19ఏళ్ల అభిషేక్‌లోధా మధ్యప్రదేశ్‌లోని గుణనుంచి వచ్చి కోచింగ్‌కు వెళుతున్నాడు. ఫ్యాన్‌కు ఉరివేసుకని చనిపోయాడు. ఈనెల ఏడో తేదీ నీరజ్‌జాట్ అనే విద్యార్థి హార్యానాలోని మహేందర్‌ఘర్ నుంచి వచ్చి చదువుకుంటున్నాడు. ఆతడు కూడా హాస్టల్‌రూంలో ఫ్యాన్‌కు ఉరివేసుకుని చనిపో యాడు. రెండేళ్లుగా ఆతడు కోటలోనే ఉంటూ చదువుకుంటున్నట్లు పోలీసులు తెలిపారు.

## అమెరికన్లకు 'ట్రంప్ సుంకాలు, పన్నుల దెబ్బ' అనివార్యం

### కెనడా విదేశాంగ మంత్రి మెలానీ జోలీ

**ఒట్టావా, జనవరి 18:** భరించలేని స్థాయిలో టారి ఫ్‌లు విధిస్తానని అమెరికాకు కాబోయే అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ బెదరిస్తున్న నేపథ్యంలో కెనడా విదేశాంగ మంత్రి మెలానీ జోలీ స్పందించారు. ట్రంప్ సుంకాలు పెంచితే అమెరికన్లకు కూడా 'ట్రంప్ సుంకాలు, పన్నుల దెబ్బ' తప్పదంటూ హెచ్చరించారు. ఈ మేరకు విలేకరుల సమా వేశంలో ఆమె వ్యాఖ్యానించారు. అమెరికా, కెనడాల మధ్య దశాబ్దాల కాలంలో ఇదే అతిపెద్ద వాణిజ్య యుద్ధమని మెలానీ పేర్కొన్నారు. ఏ వాణిజ్యంలోనైనా కఠినమైన ప్రతిస్పందన తప్పకుండా ఉంటుందని ఆమె ప్రతిజ్ఞ చేశారు. ట్రంప్ తన హెచ్చరికలు అమలుచేస్తే ఎదుర్కొనేందుకు కెనడా సిద్ధంగా ఉందన్నారు. ఆ చర్య తమ వినియోగదారులు, కెనడా ఉద్యోగులపై తీవ్ర ప్రభావం చూపుతుందన్నారు. ఇటీవల కెనడా, మెక్సికోలపై 25 శాతం సుంకం విధించనున్నట్లు ట్రంప్ హెచ్చరించిన విషయం తెలిసిందే. వలసలు, డ్రగ్స్ అక్రమరవాణాను సరిహద్దుల్లోనే కట్టడి చేయలేకపోతే అమెరికాలో



51వ రాష్ట్రంగా చేరాలంటూ కెనడా ప్రధాని జస్టిన్ ట్రూడోకు చురకలంటించారు. ట్రంప్ హెచ్చరికలు ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉన్నామని కెనడా ఇప్పటికే స్పష్టం చేసింది. మరోవైపు ట్రూడో తన ప్రధాని పదవితోపాటు లిబరల్ పార్టీ నాయకత్వం బాధ్యతల నుంచి వైదొలుగుతున్నట్లు ఇటీవల ప్రకటించారు. తన వారసుడిని పార్టీ ఎంపిక చేసే వరకు ప్రధాని పదవిలో కొనసాగుతానని స్పష్టీకరించారు.

## ఒహాయో నుంచి గవర్నర్ రేసులో వివేక్ రామస్వామి!



**వాషింగ్టన్, జనవరి 18:** భారతీయ అమెరికన్ వ్యాపారవేత్త వివేక్ రామస్వామి తన సొంత రాష్ట్రం ఒహాయో నుంచి గవర్నర్ ఎన్నికల్లో పోటీ చేస్తారని అమెరికాకు చెందిన పలు వార్తా సం స్థలు వెల్లడిస్తున్నాయి. ఈ పోటీ గురించి రామ స్వామి త్వరలో ప్రకటన విడుదల చేయనున్నట్లు సంబంధిత వర్గాలు పేర్కొన్నాయి. ప్రస్తుతం డొనాల్డ్ ట్రంప్ రూపొందించిన డిపార్ట్‌మెంట్ ఆఫ్ గవర్నమెంట్ ఎఫిషియెన్సీ (డిఒజిఇ)కు వివేక్, టెస్లా అధిపతి ఎలాన్ మస్క్ సంయుక్త సారథులుగా వ్యవహరిస్తున్న విషయం తెలి సిందే. వృథా ఖర్చులను తగ్గించడం, ప్రభుత్వ వ్యవస్థలో సమూల మార్పులే లక్ష్యంగా డోజ్ పని చేస్తోంది. అమెరికా 250వ స్వాతంత్ర్య దినోత్సవం జరుపుకొనే 2026 జూలై 4వ తేదీలోపు డోజ్ లక్ష్యాన్ని పూర్తి చేసి, గవర్నర్ ఎన్నికల్లో పోటీ చేయడానికి వివేక్ సమా యత్తమవుతున్నట్లు సమాచారం. ఒహైయో గవర్నర్ ఎన్నికలు నవంబరు 2026లో జర గనున్నాయి. ఇటీవల జరిగిన అధ్యక్ష ఎన్నికల్లో రిపబ్లికన్ పార్టీ తరఫున అధ్యక్ష అభ్యర్థిగా అవ కాశం కోసం రామస్వామి తీవ్రంగా ప్రయత్నించి విఫలమయ్యారు.తర్వాత రిపబ్లికన్ పార్టీ అభ్యర్థి డొనాల్డ్ ట్రంప్ విజయం కోసం తీవ్రంగా శ్రమించారు. 38 యేళ్ల ఈ బయోటెక్ పారిశ్రా మికవేత్త నిస్సంకోచంగా మాట్లాడతారనే పేరుంది. ట్రంప్ తరఫున ఇంటర్వ్యూల్లో వాదనలు వినిపించారు. రామస్వామి పనితీరును గమనించి డొనాల్డ్.. పెన్సిల్వేనియాలో జరిగిన సభలో ఆయనను తన కార్యవర్గంలోకి తీసు కొంటానని ప్రకటించారు. మొదట ఆయనకు విదేశాంగశాఖ బాధ్యతలు అప్పగించనున్నట్లు వార్తలు వచ్చాయి. అయితే ట్రంప్ ప్రచార బృం దంలో కీలక భూమిక వహించిన మార్కో రూబి యోకు ఆశాఖ దక్కే అవకాశం ఉన్నట్లు సంబం ధిత వర్గాలు వెల్లడించాయి.

వివేక్ రామస్వామి ఒహారియోలో 1985 ఆగస్టు 9న జన్మించారు. ఆయన వయస్సు 37 సం వత్సరాలు. కేరళకు చెందిన ఆయన తల్లిదం డ్రులు అమెరికాకు వలస వచ్చారు. ఆయన సోషల్ మీడియాలో తనను తాను క్యాపిటలిస్ట్, సిటిజెన్‌గా అభివర్ణించుకుంటారు. హార్వర్డ్ నుంచి బయోలజీలో గ్రాడ్యుయేషన్ పూర్తి చేశా రు. యేల్ లా స్కూల్‌లో ఉన్నతవిద్యను పూర్తి చేశారు. విద్యాభ్యాసం తర్వాత సొంతంగా బయోటెక్ సంస్థ(రాయివంట్ సైన్సెస్)ను స్థాపించారు.

# మృత్యువు నుంచి త్రుటిలో తప్పించుకున్నాం

## బంగ్లాదేశ్ మాజీ పిఎం షేక్ హసీనా

**ఢాకా, జనవరి 18:** అనూహ్యంగా పదవిని కోల్పో యిన బంగ్లాదేశ్ మాజీ ప్రధాని షేక్ హసీనా భారత్‌లో ఆశ్రయం పొందుతోన్న విషయం తెలిసిందే. ఈ క్రమంలో షేక్ హసీనా కీలక విష యాలు వెల్లడించారు. అధికారంలో ఉన్నప్పుడు తనపై జరిగిన హత్యాయత్నాల గురించి ఆమె తెలిపారు. గతేడాది ఆగస్టులో అవామీ లీగ్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా జరిగిన ఆందోళనలు హింసాత్మంగా మారడంతో దాదాపు 600 మందికిపైగా మరణించారు. దాంతో ప్రధానిగా ఉన్న షేక్ హసీనా తన పదవికి రాజీనామా చేశారు. ఈ క్రమంలోనే తనపై హత్యాయత్నం జరిగిందని హసీనా పేర్కొన్నారు. ఆ సమ యంలో తాను, తన సోదరి రెహానా 20-25 నిమిషాల వ్యవధిలో చావు నుంచి తప్పిం



చుకున్నట్లు తెలిపారు. ఆ తర్వాత భారత్‌కు చేరుకున్నామన్నారు. అవామీ లీగ్ పార్టీ ఫేస్‌బుక్ ఖాతాలో ఆడియో సందేశంలో ఆమె ఈ మేరకు వ్యాఖ్యానించారు.

గతంలోనూ పలుసార్లు తనపై జరిగిన హత్యా యత్నాల గురించి హసీనా వెల్లడించారు. '2000 యేడాదిలో కోటలీపర బాంబు దాడి నుంచి బయటపడ్డాను. 2004 ఆగస్టులోనూ ప్రాణాపాయస్థితిలోంచి బయటపడ్డా. మరోసారి 2024 ఆగస్టు 5న చావు నుంచి తప్పించు కోగలిగాను. లేకపోతే ఈపాటికే ప్రాణాలు కోల్పోయిఉండేదాన్ని'అని హసీనా పేర్కొ న్నారు. 'నేను ప్రాణాలతో ఉన్నప్పటికీ.. నా దేశంలో, నా ఇంట్లో ఉండే అవకాశం లేకుండా పోయింది' అంటూ ఆమె భావోద్వేగానికి గురయ్యారు.

2000 యేడాదిలో గోపాల్‌గంజ్ జిల్లాలోని కోటలీపరలో ఎన్నికల ర్యాలీకి వెళ్లిన హసీనాపై ఉగ్రవాదులు దాడికి యత్నించారు. 'హర్కతుల్ జీహాద్ బంగ్లాదేశ్‌కు చెందిన ఉగ్రవాదులు బాం బులు పెట్టి ఆమెను హతమార్చాలని చూశారు. పక్కా సమాచారంతో బాంబు నిర్వీర్య బృందాలు వాటిని తొలగించడంతో దాడి నుంచి హసీనా బయటపడ్డారు. 2004 ఆగస్టులో ఉగ్రవాద వ్యతిరేక ర్యాలీలో దాడి జరిగింది. ఇందులో 24 మంది మృతి చెందగా, 500 మంది గాయ పడ్డారు. ఈదాడిలో హసీనాకు సైతం గాయాల య్యాయి.

పదహారేళ్లుగా కొనసాగుతున్న షేక్ హసీనా ప్రభుత్వం గతేడాది ఆగస్టులో జరిగిన ఉద్యమం కారణంగా పడిపోయింది. దీంతో పదవీచ్యుతు రాలైన ఆమె స్వదేశాన్ని వీడి భారత్‌కు వచ్చి ఓ రహస్య ప్రాంతంలో నివసిస్తున్నారు. ఆ తర్వాత స్వదేశంలో ఆమెపై అనేక కేసులు నమోద య్యాయి.అరెస్టు వారెంట్లు కూడా జారీ అయ్యాయి. ఈ క్రమంలోనే హసీనాను తమకు అప్పగించాలంటూ గత డిసెంబరులో బంగ్లా తాత్కాలిక ప్రభుత్వం భారత ప్రభుత్వానికి ఒక దౌత్య సందేశం పంపింది. అయితే, 'ఈ వ్యవ హారంపై తాము వ్యాఖ్యానించాల్సిందేమీ లేదు' అని భారత విదేశీ వ్యవహారాలశాఖ ప్రతినిధి రణధీర్ జైస్వాల్ అప్పట్లో ప్రకటించారు. ఈ క్రమంలోనే ఆమె పాస్‌పోర్టును బంగ్లా ప్రభుత్వం రద్దు చేసింది.

# ప్రైవేటు భాగస్వామ్యంతో రాష్ట్రంలో టూరిజం అభివృద్ధి

## - పర్యాటకశాఖ మంత్రి కందుల దుర్గేష్



**సూళ్లూరుపేట, జనవరి 18 ప్రభాతవార్త** రాష్ట్రంలో ప్రైవేటు భాగస్వామ్యంతో టూరిజాన్ని అభివృద్ధి చేయాలన్న లక్ష్యంతో కూటమి ప్రభుత్వం పనిచేస్తుందని రాష్ట్ర పర్యాటకశాఖ మంత్రి కందుల దుర్గేష్ వెల్లడించారు. శనివారం ఆయన ఫ్లెమింగో ఫెస్టివల్‌ను ప్రారంభించిన అనంతరం జరిగిన సభలో ప్రసంగించారు. సీఎం చంద్రబాబునాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ తదితరుల సూచనల మేరకు రాష్ట్రంలో టూరిజంను అభివృద్ధి చేయాలన్న దృఢ సంకల్పంతో ప్రైవేటు భాగస్వామ్యం తీసుకోవాలని నిర్ణయం తీసుకోవాలన్నారు. ఇందుకోసం ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ముగ్గురు మంత్రులతో కేబినెట్ కమిటీని వేయడం జరిగిందని తెలిపారు. టూరిజంతోనే రాష్ట్రం ప్రగతిపథంలో నడుస్తుందన్నది సీఎం అభిమతమని దుర్గేష్ చెప్పారు. పర్యావరణంతో పాటు మానవుల జీవనోపాధిని దృష్టిలో ఉంచుకొని పులికాట్ తీరప్రాంతంలో ఉన్న మత్స్యకారులకు ఉపయోగపడేలా వన్యప్రాణి విభాగంలోని కొన్ని నిబంధనలు సులభతరం చేయాలని యోచిస్తున్నట్లు తెలిపారు. ఇందుకోసం ఒక రాజకీయ నిర్ణయం అవసరమని, ప్రభుత్వం ఈ దిశగా చర్యలు చేపడుతుందని తెలిపారు. పులికాట్ పరిధిలోని బివిపాలెం రిసార్ట్ వద్ద కొన్ని శిథిలావస్థలో ఉన్నాయని, తడ, దొరవారిసత్రంలోని పున్నమి రెస్టారెంట్లు కొంత దెబ్బతిని ఉండటాన్ని తన దృష్టికి తీసుకొచ్చారని తెలిపారు. వీటన్నింటిని ప్రభుత్వ పర్యవేక్షణలో ప్రైవేటు సంస్థలకు అప్పగిస్తామని చెప్పారు. రాష్ట్రంలో టూరిజంను పరిశ్రమలా గుర్తించామని, దీనిద్వారా ఆదాయ వనరులు ఎక్కువగా ఉంటాయని దుర్గేష్ తెలిపారు. ఇప్పటికే పారిశ్రామికవేత్తలతో విజయవాడ, వైజాగ్‌లలో చర్చలు జరిపామన్నారు. విశాఖ ఉత్సవం, తిరుపతి, కాకినాడ ప్రాంతాల్లో ఫ్లెమింగో ఫెస్టివల్ తరహాలో ఉత్సవాలు నిర్వహించి పర్యాటకరంగ అభివృద్ధికి కృషి చేస్తామని చెప్పారు. నేలపట్టు, పులికాట్, బివిపాలెం, ఇతర ప్రాంతాలను కలుపుకొని టూరిజం హబ్‌గా చేసుకొని అభివృద్ధి చేసేందుకు ప్రణాళికలు రూపొందిస్తామని మంత్రి దుర్గేష్ వెల్లడించారు. ఈ సందర్భంగా వన్యప్రాణి విభాగం వారు రూపొందించిన పులికాట్, నేలపట్టు పక్షుల అట్లాస్, బుక్‌లెట్‌ను ఆవిష్కరించారు. అంతకుముందు విద్యార్థులు ఫ్లెమింగో నృత్యంతో ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. కలెక్టర్ వెంకటేశ్వర్, జాయింట్ కలెక్టర్ శుభంబన్సల్, ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ, మాజీ ఎంఎల్‌సి వాకాటి నారాయణరెడ్డి, మాజీ ఎంపీ నెలవల సుబ్రహ్మణ్యం, మాజీ మంత్రి పరసా రత్నం తదితరులు పులికాట్ విశిష్టతను గురించి ప్రసంగించారు.

# కన్నుల పండువగా హరిహరుని ఆలయ కుంభాభిషేకం

## రూ.40లక్షలతో కొత్త ఆలయం - మహా శివరాత్రికి ముస్తాబు



**శ్రీకాళహస్తి,జనవరి 18 ప్రభాతవార్త** శ్రీకాళహస్తీశ్వరాలయానికి అనుబంధంగా నిర్వహిస్తున్న ఆలయాల జీర్ణోద్ధారణ జరుపుకున్న ఆలయాల కుంబాభిషేకం సంబరాలు నిర్వహిస్తున్నట్లు ఇఒ టి.బాపిరెడ్డి శనివారం తెలిపారు. రూ.40లక్షలతో శ్రీకాళహస్తి పట్టణానికి సమీపంలోని రాజీవ్‌నగర్ వద్ద ఉన్న కైలాసగిరి పనస కోనలో వెలసిన అన్నపూర్ణేశ్వరి సమేత హర హరుని ఆలయం కుంబాభిషేకం సంబరాలు ప్రారంభమయ్యాయన్నారు.శ్రీకాళహస్తి దివ్యక్షేత్రం శైవాలయాలకు నిలయంగా ఉందన్నారు. శ్రీకాళహస్తి చుట్టూ ఉన్న పురాతన ఆలయాలకు మహర్దశ కల్పించబడుతుందన్నారు. పురాతన కాలం నాటి శిథిలావస్థకు చేరుకున్న ఆలయాలను జీర్ణోద్ధారణ గావించి కొత్తగా రూపొందిస్తున్నట్లు వివరించారు. ఈ నేపథ్యంలో పర్యటక కేంద్రంగా ఉన్న హరహర తీర్థంలో వెలసిన స్వామి అమ్మవార్ల ఆలయాలను కొత్తగా నిర్మించామన్నారు. జలపాతాలు కొండ కొనల్లో వెలసిన స్వామి అమ్మవార్లకు నిర్మించిన కొత్త ఆలయాల కుంబాభిషేకం కార్యక్రమాలకు శ్రీకారం చుట్టామన్నారు. శ్రీకాళహస్తిలో దర్శనీయ స్థానాల్లో పనస కోన ఓ దివ్యానుభూతికి అందిస్తుం దన్నారు. ఇక్కడ చక్కగా పరమేశ్వరునితో పాటు యోగ చేసుకోవటానికి ఎంతో అనుకూలంగా ఉంటుందన్నారు. రాజీవ్‌నగర్, కైలాసగిరి కాలనీ, రామచంద్రాపురం, చుట్టుపక్కల గ్రామాల వారికి ఓ అందమైన భక్తిభావంతో కూడిన శివాలయం వచ్చిందన్నారు. కాగా రూ.25లక్షలతో కుమారస్వామి కొండ దిగువ భాగాన వినాయకునికి కొత్త మండపంను నిర్మించామని, బిక్షాల గాలిగోపురం పక్కన ఎంతో కాలంగా పూర్తి కాని రూ.1.25కోట్లతోనిర్మించిన వాహనాల మండపం పనులు పూర్తి చేసామని వాటి కుంబాభిషేకం ఈ నెల 20న నిర్వహించనున్నట్లు వివరించారు. శ్రీకాళహస్తీశ్వ రాలయానికి అనుబంధంగా నూతనంగా నిర్మించిన హరహరుని ఆలయం కుంభాభిషేకం కార్యక్రమాలను అంకుర్పారణతో శ్రీకారం చుట్టారు. ఆలయంలో అభిషేక దీక్షా గురుకుల్ డాక్టర్ స్వామినాథన్ పర్యవేక్షణలో నిర్వహించారు. ఆలయంలోని గర్భాలయం ఎదురుగా హోమాలను ఏర్పాటు చేసారు. ఆలయ పొరోహితులు వేదపండితుడు అర్ధగిరి స్వామి మంత్రాలను పఠిస్తుండగా స్వామినాధన్ పూజలు నిర్వహించారు.

మూడు రోజుల పూజలకు కలశ స్థాపన గావించారు.ఆలయ ఎఇఒ లోకేష్‌రెడ్డి హాజరై అర్చకులకు కొత్త బట్టలను అందించారు. ప్రధానార్చకులు సంబంధం గురుకుల్,ఉప ప్రధానార్చక దక్షిణామూర్తి, సుబ్రమణ్యం శర్మ తదితరులు హాజరయ్యారు.

# రఘురామ కస్టోడియల్ టార్చర్ కేసు, అజ్ఞాతంలోకి డాక్టర్ పద్మావతి!



**విజయవాడ, జనవరి 18 ప్రభాతవార్త ప్రతినిధి:** శాసనసభ ఉపసభాపతి కనుమూరి రఘు రామరాజు ఎంపీగా ఉన్న సమయంలో కస్టోడియల్ టార్చర్ కేసులో గుంటూరు జీజీహెచ్ మాజీ సూపరింటెండెంట్ అధికారి డాక్టర్ పద్మావతి అజ్ఞాతంలోకి వెళ్ళినట్లు సమాచారం.ఆమెని అరెస్ట్ చేసేందుకు విచారణ అధికారి, జిల్లా ఎస్పీ ఏఆర్ దామోదర్ ఆదేశాల మేరకు పోలీసు బృందాలు రంగంలోకి దిగాయి. అయితే, ఆమె పోలీసుల కళ్లుగప్పి విచారణకు హాజరు కాకుండా అజ్ఞాతంలోకి వెళ్లిపోయారు. పద్మావతి ఆచూకీని గుర్తించి అరెస్ట్ చేసేందుకు నాలుగు పోలీసు బృందాలు రంగంలోకిదిగి గాలింపు చర్యలు చేపట్టినట్లు తెలుస్తుంది. ఇప్పటికే విచారణకు హాజరుకావాలని నాలుగు సార్లు ఆమె ఇంటికివెళ్లి పోలీసులు నోటీసులు అందించిన విషయం తెలిసిందే. అయినా పోలీసు విచారణకు పద్మావతి హాజరుకాలేదు.పద్మావతి అజ్ఞాతంలోకి వెళ్లడంతో ఆమె నివాసానికి పోలీసులు నోటీసులు అంటించారు. ఇటీవల ముందస్తు బెయిల్ మంజూరు చేయాలంటూ పద్మావతి హైకోర్టును ఆశ్రయించగా.. ఈనెల 10న పిటిషన్ ను కోర్టు తిరస్కరించింది. దీంతో ఆమె విదేశాలకు వెళ్లకుండా పోలీసులు లుకౌట్ నోటీసులు జారీ చేశారు. రఘు రామరాజు కస్టోడియల్ సమయంలో ఆయనపై థర్డ్ డిగ్రీ ప్రయోగించారనే అభియోగంలో శరీరంపై ఎటువంటి గాయాలు లేవని డాక్టర్ పద్మావతి తప్పుడు నివేదిక ఇచ్చారని అభియోగాలున్నాయి.రఘు రామరాజు కస్టోడియల్ టార్చర్ కేసులో ఇప్పటికే సీఐడీ విభాగపు మాజీ ఏఎస్పీ విజయ్ పాల్, కొడాలి నాని మంత్రిగా ఉన్న సమయంలో ఆయన అనుచరుడిగా కొనసాగిన తులసి బాబు అరెస్ట్ అయ్యారు. వారిద్దరూ రిమాండ్ లో ఉన్నారు. తులసిబాబు బెయిల్ కోసం ప్రయత్నిస్తున్నాడు.

# తెలంగాణలో టిడిపిని పునర్నిర్మిస్తాం

## ఎన్టీఆర్ ఘాట్ నిర్వహణ తీరుపై ఏపి మంత్రి నారా లోకేశ్ అసహనం

## తెలుగు ప్రజల ఆరాధ్యదైవం ఎన్టీఆర్: నందమూరి బాలకృష్ణ

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జనవరి 18:** తెలుగుదేశం వ్యవస్థాపకుడు, దివంగత మాజీ ముఖ్యమంత్రి ఎన్టీఆర్ 29వ వర్ధంతి సందర్భంగా కుటుంబ సభ్యులు, రాజకీయ ప్రముఖులు, అభిమానులు ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా శనివారం ఎపి విద్యా, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ ఎన్టీఆర్ ఘాట్ వద్ద నివాళి అర్పించి తర్వాత మీడియాతో మాట్లాడారు. ఎన్టీఆర్‌కు భారతరత్న ఇవ్వాలనే డిమాండ్ ఉందన్నారు. అందుకోసం ఎపి సిఎం చంద్రబాబు కేంద్ర ప్రభుత్వంతో మాట్లాడుతున్నారని చెప్పారు. ఈనెలాఖరు నుంచి రాజధాని అమరావతి పనులు ఊపందుకుంటాయన్నారు. తెలంగాణలో తెలుగుదేశం పార్టీని పునర్నిర్మాణం చేస్తామని ఉద్ఘాటించారు. రెండు రాష్ట్రాల సీనియర్ నేతల సూచనలతో పార్టీని బలోపేతం చేస్తామని చెప్పారు. ఎన్టీఆర్ కేవలం మూడు అక్షరాలు కాదు.. అదొక ప్రభంజనమని అన్నారు. రాజకీయాల్లో కూడా ఎన్టీఆర్ ఎన్నో సేవలు చేశారని గుర్తుచేశారు. రూ.2లకే కిలో బియ్యం అందించారని తెలిపారు. మహిళలకు ఆస్తిలో హక్కు కల్పించిన గొప్ప వ్యక్తి ఎన్టీఆర్ అని వ్యాఖ్యానించారు. ఏదైనా తప్పు జరిగితే.. దానిని సరిదిద్దడానికి పార్టీలో పెద్దలు ఉన్నారని అన్నారు. తన చిన్న తనంలో తాతయ్య ఆబిడ్స్‌లో ఉండేవారని గుర్తు చేసుకున్నారు. మనుమళ్లు, మనమరాళ్లను కారులో తీసుకుని స్వయంగా ఆయనే డ్రైవ్ చేస్తూ గండిపేట్ తీసుకెళ్లేవారని అన్నారు. అది తనకు ఎప్పుడూ గుర్తుండిపోయే జ్ఞాపకమని చెప్పారు. తెలంగాణలోనూ టీడీపీపై ప్రజలకు ఎంతో ప్రేమ ఉందన్నారు. అందుకు ఉదాహరణ స్వచ్ఛందంగా లక్షా 60వేల సభ్యత్వాలు ప్రజలు తీసుకోవడమని గుర్తుచేశారు.

ఎన్టీఆర్ ఘాట్ నిర్వహణ తీరుపై లోకేశ్ అసంతృప్తి వ్యక్తం చేశారు. ఎన్టీఆర్ 29వ వర్ధంతి సందర్భంగా హైదరాబాద్‌లోని ఎన్టీఆర్ ఘాట్ వద్ద లోకేశ్ నివాళులు అర్పించారు. అయితే ఘాట్ నిర్వహణను చూసి ఆయన తీవ్ర ఆవేదనకు గురయ్యారు. ఘాట్ నిర్వహణ బాధ్యతలు చూడాల్సిన హెచ్ఎండీఏ తీరుపై అసహనం వ్యక్తం చేశారు. ఎన్టీఆర్ ఘాట్ మరమ్మతు పనులు తన సొంత నిధులతో వెంటనే చేపట్టాలని సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు. ఘాట్ నిర్వహణ తమకు అప్పగించాలని గతంలో పలుమార్లు తెలంగాణ ప్రభుత్వానికి ఎన్టీఆర్ ట్రస్ట్ విజ్ఞప్తి చేసింది. దీనిపై తెలంగాణ ప్రభుత్వం నుంచి ఎలాంటి స్పందన లేదు. తాజాగా ఎన్టీఆర్ ఘాట్ నిర్వహణను చూసి ఎంతో బాధపడిన మంత్రి లోకేశ్.. అవసరమైన అనుమతులు తీసుకొని వీలైనంత తొందరగా మరమ్మతు పనులు పూర్తి చేయాలని సిబ్బందికి సూచించారు.

కాగా, అంతకుముందు ఎన్టీఆర్‌ఘాట్ వద్దకు నందమూరి, నారా కుటుంబ సభ్యులు, బంధు వులు, ఎన్టీఆర్ అభిమానులు పెద్ద ఎత్తున తరలివచ్చి నివాళులు అర్పించారు. జూ.ఎన్టీఆర్, కళ్యాణ్‌రామ్, లక్ష్మీ పార్వతి, ఏపీ అసెంబ్లీ డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణరాజు సహా పలువురు ప్రముఖులు వచ్చి ఎన్టీ ఆర్‌కు నివాళులు అర్పించారు.



శనివారం ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా హైదరాబాద్‌లోని ఎన్టీఆర్ ఘాట్ వద్ద నివాళులర్పిస్తున్న నందమూరి బాలకృష్ణ, ఎపి మంత్రి నారా లోకేష్, ఎపి సిఎం సతీమణి నారా భువనేశ్వరి తదితరులు

ఎన్టీఆర్ కుమారులు బాలకృష్ణ, రామకృష్ణ, మనవరాలు నందమూరి సుహాసిని తదితర కుటుంబ సభ్యులు నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా బాలకృష్ణ మాట్లాడుతూ నటుడిగా, నాయకుడిగా ఎన్టీఆర్ తనకుతానే సాటి అని చెప్పారు. ఎన్టీఆర్‌తోనే తెలుగువారిలో రాజకీయ చైతన్యం వచ్చిందని అన్నారు. ఎన్టీఆర్ ముందు.. ఆ తర్వాత అనే విధంగా తెలుగు రాజకీయాలు ఉన్నాయని నందమూరి బాలకృష్ణ అన్నారు. ప్రజల వద్దకు పాలన తీసుకు రావటానికి ఎన్టీఆర్ ఎన్నో సంస్కరణలు తీసుకువచ్చారని చెప్పారు. ఇప్పటికీ ఎన్టీఆర్ పథకాలనే ప్రస్తుత ప్రభుత్వాలు అమలు చేస్తున్నాయన్నారు. ఎన్టీఆర్ అంటే ఒక వర్సిటీ.. తెలుగుజాతికి మార్గదర్శకమని అని చెప్పారు. ఎన్టీఆర్ అంటే నటనకు నిర్వచనం.. నవరసాలకు అలంకారమని తెలిపారు. పేదలకు ఉపయోగపడే పథకాలను ఎన్టీఆర్ ప్రవేశపెట్టారని ఉద్ఘాటించారు. కష్టజీవుల కన్నీళ్లు, అన్నార్తుల ఆకలి నుంచి టీడీపీ పుట్టిందని బాలకృష్ణ ఉద్ఘాటించారు. వివిధ వర్గాల వారికి ఎన్టీఆర్ దైవసమానమని అన్నారు. కార్యకర్తలను నాయకులుగా తయారుచేసింది ఎన్టీఆర్ మాత్రమే అని చెప్పారు. మద్రాసు నగరానికి మంచి నీళ్లు ఇచ్చిన మహానుభావుడు ఎన్టీఆర్ అని నందమూరి బాలకృష్ణ కొనియడారు.

# వారాంతం.. వైకుంఠద్వారం చివరి ఘడియలు

## - అమాంతం పెరిగిన భక్తులు



**తిరుమల,జనవరి 18 ప్రభాతవార్తప్రతినిధి:** దర్శన టిక్కెట్లు, టోకెన్లుఉంటేనే ఆలయంలోనికి అనుమతించి వైకుంఠద్వార దర్శనాలు కల్పిస్తున్నా వారాంతం శనివారం అమాంతంగా తిరుమలలో భక్తులు పోటెత్తారు. గత వారంలో వరుసగా నాలుగురోజులు పండుగ సెలవులొచ్చినా కనిపించని భక్తులు వైకుంఠద్వార ఘడియలు చివరిరోజు విపరీతంగా భక్తులరద్దీ ఉంది. శనివారం తిరుమలకొండ భక్తులతో కిటకిటలాడుతోంది. సోమవారం నుండి సాధారణ సర్వదర్శనంలో భక్తులను అనుమతిస్తామని టిటిడి అధికారులు ముందుగానే ప్రకటించినా ఇవేమీ ఖాతరుచేయని భక్తులు దేవుని ఆలయం ఎదుట మొక్కులు చెల్లించుకునేందుకు రావడం విశేషం. వైకుంఠద్వార దర్శనాలు ఆదివారం రాత్రి వరకు కొనసాగుతుండటంతోబాటు పైగా 50వేల టోకెన్లు జారీచేయడంతో సామాన్యభక్తులు తిరుమలలో ఉన్నారు. ఇష్టదైవమ్ దర్శించుకునేందుకు భక్తులు భారీగా చేరారు. ఎక్కడా క్యూలైన్లలోనికి భక్తులను అనుమతించడంలేదు. కొండపైకి చేరుకున్న భక్తులకు నిరంతరాయంగా శ్రీవారిసేవకులుఅన్నప్రసాదాలు, టీ,పాలు,కాఫీ పంపిణీచేస్తున్నారు. ఆదివారం అర్ధరాత్రి దాటిన తరువాత భక్తులను వైకుంఠమ్ 2లోనికి అనుమతించేలా చూడనున్నారు.

# కోటిన్నర సభ్యత్వాలతో ఎన్టీఆర్‌కు లోకేష్ నివాళి

## - స్టీల్ ప్లాంట్‌కు నిధులు తీసుకువచ్చిన దమ్మున్న నాయకుడు చంద్రబాబు : టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి విజయ్

**అనకాపల్లి, జనవరి 18, ప్రభాతవార్త** తెలుగు దేశం పార్టీ వ్యవస్థాపకు అధ్యక్షులు నందమూరి తారకరామారావుకు మంత్రి నారా లోకేష్ కోటిన్నర సభ్యత్వాలతో ఘన నివాళులు అర్పించారని పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చింతకాయల విజయ్ అన్నారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడారు దేశంలో మరే ప్రాంతీయ పార్టీకి కనీసం కోటి సభ్యత్వాలు లేవని కోటిన్నర సభ్యత్వాలు చేయించి తన తాత ఎన్టీఆర్‌కు లోకేష్ నిజమైన నివాళులు అర్పించారని అన్నారు. అలాగే రాష్ట్రంలో నిరుద్యోగుల సంఖ్య నానాటికి పెరిగిపోతుందని దీనిపై లోకేష్ దృష్టి సారించారని అన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటినుంచి జాబ్ మేళ కార్యక్రమాలు ఊపందుకున్నాయని అన్నారు. పెద్ద పెద్ద కంపెనీలు ఇప్పుడు ఆంధ్రప్రదేశ్ వైపు చూస్తున్నారని ఈ ఘనత ఐటీ శాఖ మంత్రి లోకేష్ దేనని అన్నారు. మన జిల్లాలో పరిశ్రమలు మొదలుకానున్నాయని త్వరలో నిరుద్యగ యువతకు ఉపాధి లభిస్తుందని అన్నారు. ఆంధ్రులకు ప్రతిష్టాత్మకమైన విశాఖ స్టీల్ ప్లాంట్ కు నిధులు రప్పించి దమ్మున్న నాయకుడు చంద్రబాబు అని మరోసారి నిరూపించుకున్నారని విజయ్ అన్నారు. ఎన్నికల ముందు తర్వాత కూడా స్టీల్ ప్లాంట్‌ను కాపాడుకుంటామని చంద్ర బాబు ఇచ్చిన హామీ నిలబెట్టుకున్నారని అన్నారు. గత వైసీపీ పాలకులు తమ కేసులను కాపాడుకోవడానికి కేంద్ర నాయకుల చుట్టూ ఢీల్లీలో చక్కెర్లు కొట్టారని ఎద్దేవా చేశారు. విశాఖ ఉక్కు కర్మాగారంకు 11,440కోట్ల రూపాయలు నిధులు తీసుకురావడమే కాకుండా అచ్చుతాపురం, నక్కపల్లి వద్ద లక్షా 85వేల కోట్ల రూపాయలతో భారీ పరిశ్రమలు రానున్నాయని అన్నారు. అలాగే రాంబిల్లి వద్ద రిలయన్ సంస్థ సోలార్ పవర్ ప్యానల్ భారీ పరిశ్రమల రానుందని భూకేటాయింపు కూడా జరిగిందని అన్నారు. గత ప్రభుత్వంలో రాని భారీ పరిశ్రమలు ఇప్పుడెందుకు వస్తున్నాయని చంద్రబాబు నాయ కత్వంపై నమ్మకంతో పారిశ్రామికవేత్తలు తరలి వస్తున్నారని అన్నారు.

# గ్రంథాలయ ఉద్యమ పితామహుడు అయ్యంకి వెంకటరమణయ్య సంస్మరణార్ధం ఠాగూర్ లైబ్రరీకి పుస్తకాల వితరణ

**విజయవాడ, జనవరి18,ప్రభాత వార్తప్రతినిధి:** తెలుగు భాష, పుస్తకాలయాలపై ప్రత్యేకమైన శ్రద్ధ కలిగిన గ్రంధాలయ ఉద్యమ పితామహుడు అయ్యంకి వెంకటరమణయ్య నేటి తరానికి స్ఫూర్తి దాయకుడని పలువురు వక్తలు అభిప్రాయపడ్డారు, అయ్యంకి వారసుడు. సరస్వతి సామ్రాజ్య ట్రస్ట్ అధ్యక్షులుఅయ్యంకి మురళీకృష్ణ తమ తాతగారి సంస్మరణార్ధం విజయవాడలోని ఠాగూర్ స్మారక గ్రంథాలయానికి విలువైన పుస్తకాలను వితరణగా అందజేసారు. విద్యార్థిని విద్యార్థులు.పాఠకుల కోరిక మేరకు విజయవాడ పుస్తక మహోత్సవంలో విద్యార్థులకు నీతి కథలకు సంబంధించిన పుస్తకాలను వ్యకిత్త వికాస పుస్తరాలు నవలలను సుమారు 8 వేల రూపాయల విలువ కలిగిన పుస్తకాలను బహూకరించారు. ఈ పుస్తకాలను బహూకరించినందుకు గ్రంథాలయ అధికారిని రమాదేవి. సిబ్బంది అయ్యంకి మురళీకృష్ణకు ధన్యవాదాలు తెలిపారు.ఈ పుస్తకాలను ప్రత్యేకంగా లైబ్రరీలో ప్రదర్శించారు.



అయ్యంకి వెంకటరమణయ్య సంస్మరణార్ధం ఠాగూర్ లైబ్రరీకి వితరణగా ఇచ్చిన పుస్తకాల ప్రదర్శన

# జాతీయ రహదారిపై ఆర్టీసి బస్సు దగ్ధం

## - 19 మంది ప్రయాణికులు సురక్షితం



**కందుకూరు, జనవరి 18, ప్రభాతవార్త** జాతీయ రహదారిపై ఆర్టీసీ బస్సు దగ్ధమైన సంఘటన శుక్రవారం వేకువజామున 3గంటల ప్రాంతంలో జరిగింది. తిరుపతి నుంచి ఎన్టీఆర్ జిల్లా తిరువూరు వెళ్తున్న ఏపీ 39 యూవై 8484 ఆర్టీసీ సూపర్ లగ్జరీ బస్సు 19 మంది ప్రయాణికులతో శుక్రవారం రాత్రి తిరుపతిలో బయలుదేరింది. ఉలవపాడు మండలం మన్నేటి కోట అడ్డరోడ్డు వద్ద టీ తాగేందుకు డ్రైవర్ బస్సును నిలిపారు. బస్సులో నుంచి ఒక మహిళ బస్సు దిగి వెనుకకు వచ్చింది. బస్సు వెనుక భాగంలో పొగలు రావడం గమనించి బస్సులోని ప్రయాణికులను పెద్దగా కేకలు వేస్తూ హెచ్చరించింది. బస్సు డ్రైవర్తో పాటు ప్రయాణికులు అలర్ట్ చెందేలోపు చూస్తు ఉండగానే కళ్లముందు ఉన్న పలంగా మంటలు బస్సుని కమ్మేశాయి. బస్సుల్లో నలుగురు వృద్ధులు కూడా ఉన్నారు. బస్సులోని ప్రయాణికులు అందిన వరకు వారి వస్తువులను తీసుకొని కిందకు దిగారు. బస్సు వెనుక, పక్కలన ఉన్న డిక్కిల్లోని వస్తువులను తీసుకుని అవకాశం లేకుండా మంటలు అలుముకున్నాయి. చూస్తుండగానే బస్సు మొత్తం మంటలు ఆక్రమించుకుని ఎగిసిపడ్డాయి. విషయం తెలియడంతో ఉలవపాడు ఎస్సై అంకమ్మ సిబ్బందితో సంఘటనా స్థలంకు చేరుకుని అగ్నిమాపక శాఖ వారికి సమాచారం అందించారు. హుటాహుటీన వచ్చిన ఫైర్ సిబ్బంది మంటలను ఆర్పారు. పూర్తిగా తలబడిన బస్సు అవశేషంగా మిగిలిపోయింది. సంఘటనలో చిక్కుకున్న ప్రయాణికులను మరో బస్సులో వారి గమ్యస్థానాలకు చేర్చినట్లు ఆర్టీసీ అధికారులు తెలిపారు. శనివారం ఉదయం విజయవాడ, నెల్లూరు, కావలిఆర్టీసీ అధికారులు సంఘటనా స్థలంకు చేరుకుని పరిశీలించారు.

# గ్రామవార్డు సచివాలయ సిబ్బందికి కూటమి ప్రభుత్వం న్యాయం చేయాలి

**విజయవాడ, జనవరి 18, ప్రభాతవార్త :** గ్రామ వార్డు సచివాలయాలలో రేషనలైజేషన్‌పై శుక్రవారం జరిగిన క్యాబినెట్ సమావేశంలో తీసుకున్న నిర్ణయంతో ఎటువంటి ప్రయోజనం వుండదని, వారికి కూటమి ప్రభుత్వం సత్వర న్యాయం చేయాలని ఏపి రాష్ట్ర గ్రామ రెవెన్యూ అధికారుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు భూపతిరాజు రవీంద్రరాజు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం అప్పలనాయుడులు కోరారు. గత ప్రభుత్వం ఏ ప్రభుత్వ ఉద్యోగ సంఘాలతో చర్చించకుండా తీసుకొచ్చిన సచివాలయ వ్యవస్థ లో పనిచేసే వారికి ఎటువంటి జాబ్‌కార్డు ప్రమోషన్ చానల్ లేదని, రెండు సంవత్సరాలవరకు రు.15వేలతో పనిచేసి నష్టపోయారన్నారు. వారికి కూటమి ప్రభుత్వం వస్తే న్యాయం జరుగుతుందని ప్రమోషన్లు ఇస్తారని ఆశపడినప్పటికి వారికి న్యాయం చేయలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఏపి రాష్ట్ర గ్రామ రెవెన్యూ అధికారుల సంఘం 2019లో సచివాలయ వ్యవస్థ ప్రారంభించినప్పుడు విఆర్‌ఓలను లైన్ డిపార్ట్‌మెంట్లో వుండేలా నిర్ణయం తీసుకోవాలని కోరామన్నారు. అప్పట్లో గ్రేడ్1 విఆర్‌ఓలకు మాత్రమే డిడిఓగా తహసీల్దారు వుండేలా నిర్ణయం తీసుకున్నారన్నారు. ఒకే జాబ్‌కార్డుతో పనిచేస్తున్న గ్రేడ్2 విఆర్‌ఓలకు కూడా తహసీల్దార్లు డిడిఓగా వుండేలా చర్యలు తీసుకోవాలని కోరామని కానీ

ఇప్పటివరకు నిర్ణయం తీసుకోలేదన్నారు. మరల ఇప్పుడు 3 కేటగిరిలుగా సచివాలయ సిబ్బందిని విభజించి వారికి పంచాయితీ సెక్రటరి, వార్డు ఎడ్మిన్ వారిని హెడ్‌గా పెడుతూ విధివిధానాలు ఖరారు చేయడం గురించి రెవెన్యూ మంత్రిని చైర్మన్‌గా నియమించారన్నారు. ఒకపక్క విఆర్‌వోలు లైన్ డిపార్ట్‌మెంట్ పనులు చేస్తుండగా ఇతర పనులు కూడా అప్పగించడంతో పనిఒత్తిడి పెరిగిపోయిందని, దీన్ని దృష్టిలో వుంచుకుని సచివాలయ రేషనలైజేషన్ కన్నా ఎవరి లైన్ డిపార్ట్‌మెంట్ ద్వారా వారు విధులు నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. అలాగే రాష్ట్రంలో ఖాళీగా వున్న పోస్టులను సచివాలయ సిబ్బందితో భర్తీచేస్తే అందరికి న్యాయం జరుతుందన్నారు.

# పట్టణాలు, గ్రామాల పరిశుభ్రతే స్వచ్ఛ ఆంధ్ర ఉద్దేశం

## - ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె విజయానంద్

**విజయవాడ,జనవరి 18, ప్రభాతవార్తప్రతినిధి:** స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ కార్యక్రమం ద్వారా పట్టణాలు, గ్రామాలను పరిశుభ్రంగా ఉంచేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటోందని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె విజయానంద్ అన్నారు.శనివారం ఆయన విజయవాడ నగర సమీపంలోని కాటూరు గ్రామంలో పెనమలూరు శాసనసభ్యులు బోడె ప్రసాద్, కృష్ణా జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ, జాయింట్ కలెక్టర్ గీతాంజలి శర్మ, అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ కార్యక్రమంలో పాల్గొన్నారు. కార్యక్రమంలో బాగంగా గ్రామంలో రహదారులను, డ్రైనేజ్, పరిసరాలను పరిశుభ్రం చేసి గ్రామస్తులకు స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ కార్యక్రమ ప్రాముఖ్యతను, పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. గ్రామ సచివాలయం వద్ద మొక్కలు నాటారు. తడి పొడి చెత్తను వేరు చేసే డస్ట్ బిన్ లను గ్రామస్తులకు పంపిణీ చేశారు. అనంతరం నేను, నా పరిసరాల పరిశుభ్రత కొరకు ప్రతి రోజు కొంత సమయం కేటాయిస్తానని, నా వంతు కృషిగా స్వచ్ఛత కార్యక్రమాల కోసం శ్రమదానం చేసి పరిశుభ్ర ఆంధ్రప్రదేశ్ సాధించే సంకల్పానికి కట్టుబడి ఉంటానని, ఈ రోజు పరిశుభ్రత గురించి నేను వేసే ఈ ముందడుగు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని శుభ్రపరచడంలో సహాయం చేస్తుందని నమ్ము తూ... ఈరోజు నుండి నా తోటి వారికి కూడా స్వచ్ఛతపై అవగాహన కల్పించడానికి ప్రయత్నిస్తానని మన ఆంధ్రప్రదేశ్ ను స్వచ్ఛ ఆంధ్రప్రదేశ్ గా తీర్చిదిద్దేటట్లు నా వంతు కృషి చేస్తానని సిఎస్ అధికారులు, గ్రామస్తులతో ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ పట్టణాలు, గ్రామా లను పరిశుభ్రంగా ఉంచేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ కార్యక్రమంతో ప్రజలకు పిలుపునిచ్చారన్నారు.ఇది ఒకరోజు కార్యక్రమం కాదని నిరంతర ప్రక్రియ అని చెబుతూ, ప్రతి నెలలో మూడో శనివారం నాడు ప్రజా ప్రతినిధులు, అధికారులు, ప్రజలందరూ భాగస్వామ్యం అయ్యి వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచేందుకు కృషి చేయాలన్నారు.ప్రభుత్వ కార్యాలయాల వద్ద అధికారులు, సిబ్బంది పరిసరాలను శుభ్రం చేసుకుని ఆదర్శంగా ఉంటూ ప్రజలకు అవగాహన కలిగించాలన్నారు. ప్రజలందరూ స్వచ్ఛందంగా ముందుకు వచ్చి ఈ కార్యక్రమంలో పాల్గొని స్వచ్ఛ ఆంధ్ర లక్ష్యానికి కృషి చేయాలన్నారు.అలాగే చెత్త నుండి సంపద సృష్టిలో భాగంగా ప్లాస్టిక్ వ్యర్థాలను రీసైక్లింగ్ చేపట్టడంతో పాటు వ్యర్థాల నిర్వహణ సక్రమంగా చేపట్టడానికి పది రకాల కార్యక్రమాలను చేపడుతున్నామని తెలిపారు.జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ మాట్లాడుతూ జిల్లావ్యాప్తంగా స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ కార్యక్రమం నిర్వ హించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటామన్నారు.



కాటూరులో స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్, ఎంఎల్ఏ బోడే ప్రసాద్



కుంభమేళాలో పాల్గొన్న పల్లా శ్రీనివాసరావు ప్రయాగరాజ్ లో జరుగుతున్న కుంభమేళాలో శుక్రవారం రాష్ట్ర తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గాజువాక శాసనసభ్యులు పల్లా శ్రీనివాసరావు పుణ్య స్నానాలు ఆచరించారు



ప్యాకేజీ ప్రకటనతో జనసేన నాయకుల సంబరాలు
మోడీ, చంద్రబాబు, పవన్ చిత్రపటాలకు పాలాభిషేకం
8 లో..

## కోటిన్నర సభ్యత్వాలతో... ఎన్టీఆర్‌కు లోకేష్ నివాళి

స్టీల్ ప్లాంట్ కు నిధులు తీసుకువచ్చిన దమ్మున్న నాయకుడు చంద్రబాబు
టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి విజయ్



**అనకాపల్లి, జనవరి 18, ప్రభాత వార్త :**
తెలుగు దేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు నందమూరి తారక రామారావు కు మంత్రి నారా లోకేష్ కోటిన్నర సభ్యత్వాలతో ఘన నివాళులు అర్పించారని పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చింతకాయల విజయ్ అన్నారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడారు. దేశం లో మరే ప్రాంతీయ పార్టీ కి కనీసం కోటి సభ్యత్వాలు లేవని, కోటిన్నర సభ్యత్వాలు చేయించి తన తాత ఎన్టీఆర్ కు లోకేష్ నిజమైన నివాళులు అర్పించారని అన్నారు. అలాగే రాష్ట్రంలో నిరుద్యోగుల సంఖ్య నానాటికీ పెరిగిపోతుందని, దీనిపై లోకేష్ దృష్టి సారించారని అన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటినుంచి జాబ్ మేళా కార్యక్రమాలు ఊపందుకున్నాయని అన్నారు. పెద్ద పెద్ద కంపెనీలు ఇపుడు ఆంధ్రప్రదేశ్ వైపు చూస్తున్నారని ఈ ఘనత ఐటీ శాఖ మంత్రి లోకేష్ దేనని అన్నారు. మన జిల్లాలో పరిశ్రమలు మొదలుకానున్నాయని, త్వరలో నిరుద్యోగ యువతకు ఉపాధి లభిస్తుందని అన్నారు.

**దమ్మున్న నాయకుడు చంద్రబాబు...**
ఆంధ్రులకు ప్రతిష్టాత్మకమైన విశాఖ స్టీల్ ప్లాంట్ కు నిధులు రప్పించి దమ్మున్న
8 లో..

# మధ్యవర్తిత్వం ద్వారా.. కేసుల పరిష్కారంలో మరింత పురోగతి

- ఐసీటీ, ఏఐ వంటి సాంకేతిక సహాయంతో వేగవంతమైన తీర్పులు సాధ్యం
- సౌత్ జోన్-2 జ్యుడీషియల్ కాన్ఫరెన్స్ ప్రారంభోత్సవంలో
- సుప్రీం కోర్టు న్యాయమూర్తి పి.ఎస్. నరసింహ



**విశాఖపట్నం, జనవరి 18, ప్రభాతవార్త:**
మధ్యవర్తిత్వం, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం వినియోగించటం ద్వారా కేసులకు సత్వర పరిష్కారం లభిస్తుందని, పురోగతి కలుగుతుందని సుప్రీం కోర్టు న్యాయమూర్తి జస్టిస్ పి.ఎస్. నరసింహ పేర్కొన్నారు. ఐసీటీ, ఏఐ వంటి సాంకేతిక సహాయంతో వేగతంతమైన తీర్పులు ఇవ్వొచ్చని అభిప్రాయపడ్డారు. మధ్యవర్తిత్వం, ఆర్బిట్రేషన్ విధానాల్లో మరిన్ని పారదర్శక పద్ధతులు అవలంబించాల్సి ఉందని పేర్కొన్నారు. నేషనల్ జ్యుడీషియల్ అకాడెమీ, ఆంధ్రప్రదేశ్ జ్యుడీషియల్ అకాడెమీ సంయుక్త ఆధ్వర్యంలో విశాఖపట్నంలోని ఏయూ కన్వెన్షన్ సెంటర్ వేదికగా రెండు రోజుల పాటు (18, 19వ తేదీల్లో) జరగబోయే సౌత్ జోన్ -2 ప్రాంతీయ సదస్సులో భాగంగా తొలి రోజు కార్యక్రమాన్ని ఏపీ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ధీరజ్ సింగ్ ఠాకూర్, నేషనల్ జ్యుడీషియల్ అకాడమీ డైరెక్టర్ జస్టిస్ అనిరుద్ధ బోస్, ఝార?ండ్ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ రామచంద్ర రావు, ఉత్తరాఖండ్ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జి. నరేందర్ లతో కలిసి శనివారం ఉదయం జస్టిస్ పి.ఎస్. నరసింహ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన ఎందరో మహానుభావులు అందరికీ వందనాలు అంటూ తన ప్రసంగాన్ని మొదలు పెట్టారు. న్యాయపరమైన అంశాలపై శిక్షణ, అవగాహన కల్పించే విషయాల్లో లా కమిషన్, నేషనల్ జ్యుడీషియల్ అకాడెమీలు కీలక పాత్ర పోషిస్తున్నాయని గుర్తు చేశారు. ఇలాంటి కాన్ఫరెన్స్ లు కోర్టుల వ్యవహారాలు, న్యాయమూర్తులు అనుసరిస్తున్న విధానాలు, పద్ధతులపై తప్పకుండా ప్రభావితం చూపిస్తాయన్నారు. అవసరం లేని
వివరాలు 8లో..






విశాఖ నగరాన్ని పర్యాటకంగా **మరింత అభివృద్ధి చేస్తాం**
విశాఖ ఎక్స్ పో 2025ను సందర్శించిన ప్రణవ్ గోపాల్
మిగతా 8 లో..



తెలుగు వారి గుండె చప్పుడు **ఎన్టీఆర్**
లోక్ నాయక్ ఫౌండేషన్ పురస్కారాల ప్రదానోత్సవంలో భీమిలి ఎమ్మెల్యే గంటా
వివరాలు 8లో..

## నిబంధనలను ఉల్లంఘిస్తే చర్యలు తప్పవు

సీఐ కుమారస్వామి



వివరాలు 8లో..

## రాజ్యాంగాన్ని ప్రతి ఒక్కరూ గౌరవించాలి

త్రిపుర గవర్నర్ ఇంద్రసేనారెడ్డి



**విశాఖపట్నం, జనవరి,18, ప్రభాతవార్త**
రాజ్యాంగాన్ని కాపాడుకోవాలంటే ప్రజాస్వామ్యాన్ని కాపాడుకోవాలని వాటికోసం ప్రతి ఒక్కరూ తన ఓటు హక్కు ఉపయోగించుకోవాలని త్రిపుర గవర్నర్ ఇంద్రసేనారెడ్డి తెలిపారు. శనివారం హోటల్ దస్పల్లాలో సంవిధాన్ గౌరవ్ అభియాన్ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మన భారతదేశ రాజ్యాంగం ఏర్పడి 75 ఏళ్ల పూర్తి కావడంతో సంవిధాన్ గౌరవ్ అభియాన్ కార్యక్రమాన్ని నిర్వహించుకుంటున్నామని తెలిపారు. భూమిపై ఉన్న ప్రాణులు అన్ని జీవించడానికి
వివరాలు 8లో..

## విశాఖ స్టీల్ ప్లాంట్ ప్యాకేజీ పై కార్మికుల్లో అనుమానాలు

మాజీ మంత్రి గుడివాడ అమర్‌నాథ్

**విశాఖపట్నం, జనవరి 18, ప్రభాతవార్త:**



విశాఖ స్టీల్ ప్లాంట్‌కు దాదాపు రూ.25 వేల కోట్ల లోటు ఉంటే, కేవలం ఈ రూ.11 వేల కోట్ల రూపాయలను విడుదల చేసి కూటమి నాయకులు సంబరాలు చేసుకుంటున్నారని, ఈ ప్యాకేజీ తీర్చడానికే సరిపోదని, ప్యాకేజీపై కార్మికుల్లో అనుమానాలు వ్యక్తమవుతున్నాయని మాజీ మంత్రి గుడివాడ అమర్నాథ్ అన్నారు. స్థానిక వైయస్సార్‌సీపీ సిటీ కార్యాలయంలో అమర్‌నాథ్ మాట్లాడుతూ ఈ ప్యాకేజీపై ప్రధాని విశాఖ పర్యటనలో
వివరాలు 8లో..

## విశాఖ జిల్లా వైసిపికి కొత్త సమన్వయకర్తలు










**విశాఖపట్నం, జనవరి 18, ప్రభాతవార్త:**



విశాఖ జిల్లా లోని పరువు నియోజవర్గాలకు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు జగన్ సమన్వయకర్తలను నియమించారు. అనకాపల్లి పార్లమెంట్ నియోజకవర్గ పరిశీలకునుగా కరణం ధర్మశ్రీ ని నియమించారు. చోడవరం నియోజకవర్గం సమన్వయకర్తగా గుడివాడ అమర్నాథ్ ను నియమించారు. మాడుగుల నియోజకవర్గ సమన్వయకర్తగా బూడి ముత్యాల నాయుడుని, భీమిలి నియోజకవర్గం సమన్వయకర్తగా మజ్జి శ్రీనివాసరావు ను నియమించారు. గాజువాక నియోజకవర్గం సమన్వయకర్తగా తిప్పల దేవన్ రెడ్డి నియమితులయ్యారు.



టిడిపి శ్రేణుల **రక్తదానం**
వివరాలు 8వ పేజీలో

## దేశానికి విశాఖ స్టీల్‌ప్లాంట్ సత్తా అంటే ఏంటో చూపించే సమయం వచ్చింది - ఎంపీ శ్రీభరత్

- స్టీల్ ప్లాంట్ ను పూర్వ వైభవం తీసుకువచ్చేలా ప్యాకేజీ రూపకల్పన
- అసాధ్యం అనుకున్న పనులను సుసాధ్యం చేసి చూపిస్తున్నాం.
- విశాఖ స్టీల్ ప్లాంట్ కు ప్రత్యేక ప్యాకేజీ ని కేటాయించిన కేంద్ర ప్రభుత్వానికి ధన్యవాదాలు..
- ఇచ్చిన హామీలను నెరవేరుస్తా - ఎంపీ శ్రీభరత్



**విశాఖపట్నం, జనవరి,18, ప్రభాతవార్త**
విశాఖ స్టీల్ ప్లాంట్ సత్తా ఏంటో దేశానికి చూపించాల్సిన సమయం వచ్చింది అని ఎంపీ శ్రీభరత్ అన్నారు. స్టీల్ ప్లాంట్ కు కేటాయించిన 11,440 కోట్ల రూపాయల ప్రత్యేక ప్యాకేజీ ని సద్వినియోగం చేసుకొనే విధంగా ఉద్యోగులు, కార్మికులు కృషి చేయాలి అని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. రానున్న రోజుల్లో ఈ ప్యాకేజీ కి పదింతలు ఎక్కువగా దేశానికి తిరిగి ఇవ్వాలి అని ఆయన పేర్కొన్నారు.. ఈ ప్యాకేజీలో కొత్త ఈక్విటీ ఇన్ఫ్యూషన్, వర్కింగ్ క్యాపిటల్ సహాయం, ప్రిఫరెన్స్ షేర్ల జారీకి అనుమతి పొందడం విశాఖ ఉక్కు కార్యకలాపాలకు కొత్త శక్తి చేరుస్తుందన్నారు.
ఈ సందర్భంగా స్థానిక తెలుగుదేశం పార్టీ
- మిగిలింది 8లో..

## జవాబుదారీతనానికి దూరంగా గత ప్రభుత్వం



మిగతా 8 లో..

## పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

జాయింటు కలెక్టరు ఎం. జాహ్నవి



మిగతా 8 లో..

## కార్యకర్తలకు బీమా సౌకర్యం కల్పించిన ఏకైక నాయకుడు లోకేష్


టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి విజయ్



**నర్సీపట్నం (అనకాపల్లి), జనవరి 18, ప్రభాతవార్త :**
భారతదేశంలో రాజకీయ పార్టీలకు చెందిన కార్యకర్తలకు బీమా సౌకర్యం కల్పించడం ఎక్కడా లేదని, మన రాష్ట్రంలో ఆ ఘనత కల్పించిన ఏకైక నాయకుడు లోకేష్ మాత్రమేనని టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చింతకాయల విజయ్ అన్నారు. నర్సీపట్నంలో తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకుడు నందమూరి తారక రామారావు
- మిగిలింది 8లో..

## మిలీనియం సాఫ్ట్‌వేర్ సొల్యూషన్స్ ద్వారా 35 మంది విద్యార్థులకు ప్లేస్మెంట్

**విశాఖపట్నం, జనవరి,18, ప్రభాతవార్త**
శనివారం మిలీనియం సాఫ్ట్వేర్ సోల్యూషన్స్, ద్వారకానగర్, విశాఖపట్నం నిర్వహించిన క్యాంపస్ డ్రైవ్లో 35 మంది విద్యార్థులు ప్లేస్మెంట్సు పొందారు. ఈ సందర్భంగా మిలీనియం సాఫ్ట్వేర్ సోల్యూషన్స్ సెంట్రల్ మేనేజర్ శ్రీ వరదా రవి కుమార్ మాట్లాడుతూ, ఈ క్యాంపస్ డ్రైవ్ ఎం/ఎస్ భార్గో ఇన్నోవేషన్స్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ , విశాఖపట్నం
- మిగిలింది 8లో..



# నిబంధనలను ఉల్లంఘిస్తే చర్యలు తప్పవు

నక్కపల్లి, జనవరి, 18, ప్రభాతవార్త

గ్రామాల్లో సంక్రాంతి అనంత అనంతరం జరుపుకునే గ్రామ పండుగలను భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలని తప్ప ఆ పండగ పేరు చెప్పుకొని నిబంధనలను ఉల్లంఘించి ఎటువంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడిన కఠిన చర్యలు తప్పు అని సిఐ కె. కుమారస్వామి హెచ్చరించారు. శుక్రవారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ సంక్రాంతి పండుగను మండలంలో ఎంత సంతోషకరమైన వాతావరణంలో జరుపుకున్నారు. ఆ విధంగా చట్టాన్ని గౌరవిస్తూ భవిష్యత్తులో గ్రామాల్లో జరిగే తీర్థాలు సంబరాల్లో ఏ ఒక్కరు కూడా నిబంధనలు దాటి వ్యవహరించవద్దని పోలీసులకు సహకరించాలని కోరారు. అసాంఘిక కార్యకలాపాలకు ప్రోత్సహించిన ఏర్పాటుచేసిన దానికి సంబంధించిన వారిపై కేసులు నమోదు చేస్తామని అటువంటి పరిస్థితులు తెచ్చుకోవద్దని సీఐ సూచించారు. ఇప్పటికే గ్రామాల్లో దీనిపై పెద్ద ఎత్తున ప్రచారం చేయడం జరుగుతుందని అన్నారు. ఎస్సై సన్నిబాబు ఉన్నారు.

# ప్యాకేజీ ప్రకటనతో జనసేన నాయకుల సంబరాలు

### మోడీ, చంద్రబాబు, పవన్ చిత్రపటాలకు పాలాభిషేకం

విశాఖపట్నం, జనవరి 18, ప్రభాతవార్త

విశాఖ ఉక్కు కర్మాగారంకు కేంద్రం ప్యాకేజీ ప్రకటించిన నేపథ్యంలో జనసేన పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యేలు, పార్టీ శ్రేణులు సంబరాలు నిర్వహించారు పత్రికా సమావేశం అనంతరం ప్రధాని మోడీ, సిఎం చంద్రబాబు, డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్ చిత్ర పటాలకు పాలభిషేకం నిర్వహించారు. ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ మాట్లాడుతూ స్టీల్ ప్లాంట్ కి కేంద్రం ప్రకటించిన ప్యాకేజ్ పై హర్షం వ్యక్తం చేశారు. జన సేన అధినేత పవన్ కళ్యాణ్ కృషి తో స్టీల్ ప్లాంట్ కి ఊరట లభించిందని కొనియాడారు. కూటమి నేతల కృషి తో ఉక్కు పరిశ్రమ పునరుద్ధరణ వైపు అడుగులు వేస్తుందని చెప్పారు. స్టీల్ ప్లాంట్‌కి కేంద్రం కోట్ల నిధులు ఇవ్వడానికి పవన్ కళ్యాణ్ ప్రధాన కారకులన్నారు. కేంద్రం సహకారంతో కూటమిప్రభుత్వం అనేక అభివృద్ధి కార్యక్రమాలతో ముందుకు వెళ్తుందని చెప్పారు. పెందుర్తి ఎమ్మెల్యే పంచకర్ల రమేష్ బాబు మాట్లాడుతూ మోడీ విశాఖ పర్యటన తరువాత కొంతమంది చాలా ఎక్కువ మాట్లాడారన్నారు. సరైన సమయంలో ప్రధాని మోడీ సరైన నిర్ణయం తీసుకున్నారని తెలిపారు. విశాఖ స్టీల్ ప్లాంట్ కు సొంత గనులు కూడా సాధించి దేశంలోనే నెంబర్ వన్ ప్లాంట్ గా చెయ్యడానికి కూటమి ప్రభుత్వం ముందుకెళ్తుందన్నారు. అనకాపల్లి ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ మాట్లాడుతూ ప్లాంట్ పునరుద్ధరణ పనులు శరవేగంగా జరుగుతున్నాయని చెప్పారు. కాప్టివ్ మైన్స్ కూడా సాధించేలా ఎన్డీయే శ్రమిస్తుందన్నారు. విడిపోయిన రాష్ట్ర ములో అతి పెద్ద పరిశ్రమ విశాఖ ఉక్కును కాపాడుకోవాలని మోడీ ఈ ఆర్థిక ప్యాకేజి ఇచ్చారని తెలిపారు. కార్మికులు విశేష కృషి చేశారు..వారందరికీ అభినందనలు తెలిపారు. ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ గారు, రాష్ట్ర కార్పొరేషన్ ఛైర్మన్ శివ శంకర్, pac సభ్యులు తాతారావు మీడియాతో పలు అంశాలు ప్రస్తావించారు. అనంతరం పార్టీ శ్రేణులు భారత ప్రధాని నరేంద్ర మోడీ, సిఎం చంద్రబాబు నాయుడు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ చిత్ర పటాలను పాలాభిషేకం చేశారు . అనంతరం భారీగా భానాసంచా కాల్చి సంబరాలు జరుపుకున్నారు. చివరిగా ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా ఎన్టీఆర్ పటానికి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో వివిధ హోదాల్లో వున్న పార్టీ నేతలు, ఇన్చార్జులు, రాష్ట్ర నాయకులు, జిల్లా నాయకులు, జనసైనికులు, వీర మహిళలు పాల్గొన్నారు.

# పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

### జాయింటు కలెక్టరు ఎం. జాహ్నవి

అనకాపల్లి, జనవరి 18, ప్రభాత వార్త :

ప్రతి ఒక్కరు వారి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని జాయింటు కలెక్టరు ఎం. జాహ్నవి తెలిపారు. "స్వచ్ఛ ఆంధ్ర %-% స్వచ్ఛ దివాస్" కార్యక్రమంలో భాగంగా వి.మాడుగుల లో నిర్వహించిన స్వచ్ఛత కార్యక్రమంలో జాయింటు కలెక్టరు పాల్గొని పరిసరాలను శుభ్రం చేసి, చెత్తను ట్రాక్టరులో వేసారు. ప్రజలతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి ఒక్కరు ఈ కార్యక్రమంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. దేశంలోనే అత్యంత పరిశుభ్ర రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ ను తీర్చిదిద్దాలనే లక్ష్యంతో నెలలో ఒక శనివారం "స్వచ్ఛత" కోసం అంకితం కావాలని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పిలుపు మేరకు ప్రతి నెలలో మూడవ శనివారం "స్వచ్ఛ ఆంధ్ర %-% స్వచ్ఛ దివాస్" కార్యక్రమాన్ని భారీ స్థాయిలో నిర్వహించేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు, ప్రజలు పాల్గొనాలన్నారు. ప్రతి నెల ఒక్కో థీమ్తో స్వచ్ఛఆంధ్ర- స్వచ్ఛదివాస్ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్టు జాయింటు కలెక్టర్ తెలిపారు. కార్యాలయాలు, పాఠశాలలు, ఆసుపత్రులు, బస్టాండు, మార్కెట్, బహిరంగ ప్రదేశాలలో పారిశుధ్యం పాటించాలని, ఇంటిలోని చెత్తను తడి-పొడి చెత్తగా విభజించి పంచాయతీ సిబ్బందికి అందించాలని తెలిపారు. గ్రామాలలో చెత్తకుప్పలు, మురుగునీటి కుంటలు లేకుండా చూడాలని, మురుగునీటి కాలువలలో చెత్తనువేయకూడదని తెలిపారు. ప్లాస్టిక్ వాడకం మూలంగా నీరు, భూమి వనరులు కలుషితమవుతున్నాయని, కావున ప్లాస్టిక్ వాడకం మానివేయాలని సూచించారు. అనంతరం డంపింగుయార్డును పరిశీలించారు. డంపింగు యార్డులో గల వర్మికంపోస్టు తయారీ షెడ్డును వినియోగంలోనికి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు. గ్రామాలలో ఎక్కడా చెత్తకుప్పలు ఉండకూడదని, ప్రజలు చెత్తను పంచాయతీ సిబ్బందికి అందజేసేవిధంగా చర్యలు చేపట్టాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీరాజ్ ఇఇ వీరన్నాయుడు, తహశీల్దారు కె. రమాదేవి, ఎం పి డి ఒ కె. అప్పారావు, ఇఒపిఆర్డి పి.ఎల్.సతీష్ కుమార్, గ్రామ సర్పంచ్ యడ్ల కళావతి, ప్రజలు పాల్గొన్నారు.

# టిడిపి శ్రేణుల రక్తదానం

విశాఖపట్నం, జనవరి 18, ప్రభాతవార్త :

స్వర్గీయ ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా శనివారం జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో సుమారు వందమంది రక్తదానం చేశారు. ముందుగా తెలుగుదేశం పార్టీ కార్యాలయం ఆవరణలో ఉన్న ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి పొలమర శెట్టి శ్రీనివాసరావు, ఉత్తర నియోజకవర్గం టిడిపి నాయకులు వెల్లంకి భరత్, తోట రత్నం , ఎర్నాగుల జగదీష్, కాళ్ల శంకర్, నడిగట్ల, కోయిలాడ వెంకటేష్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# తెలుగు వారి గుండె చప్పుడు ఎన్టీఆర్

### లోక్ నాయక్ ఫౌండేషన్ పురస్కారాల ప్రదానోత్సవంలో భీమిలి ఎమ్మెల్యే గంటా

విశాఖపట్నం, జనవరి 18, ప్రభాతవార్త



తెలుగు వారి గొప్పతనాన్ని ప్రపంచానికి చాటిన ఎన్టీఆర్ సదా స్మరణీయుడని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు అన్నారు. ఏయూ డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ అసెంబ్లీ హాల్ లో శనివారం జరిగిన లోక్ నాయక్ ఫౌండేషన్ ఎన్టీఆర్ 29 వ పుణ్య తిథి, ఎ.ఎన్.ఆర్. శత జయంతి ఉత్సవాల ముగింపు కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలుగు వారి గుండె చప్పుడైన ఎన్టీఆర్ అనే మూడు అక్షరాలు ఒక ప్రభంజనమని పేర్కొన్నారు. వివిధ రంగాల్లో అత్యున్నత సేవలందించిన ప్రముఖులకు గడిచిన 20 ఏళ్లుగా ఎన్టీఆర్ పుట్టిన రోజున లోక్ నాయక్ ఫౌండేషన్ పురస్కారాలు అందిస్తున్న యార్లగడ్డ లక్ష్మీప్రసాద్ నిబద్ధతను ప్రశంసించారు. తాను రాజకీయాల్లోకి వచ్చిన కొత్తలో ఎన్నికల్లో గెలవడమే ప్రధానమని లక్ష్మీప్రసాద్ చెప్పిన మాటను ప్రేరణగా తీసుకుని ఆరు సార్లు ఓటమి లేకుండా ఎన్నికవుతూనే వస్తున్నానని వివరించారు. ఎన్టీఆర్ పై లక్ష్మీప్రసాద్ కు ఉన్న అభిమానానికి హద్దులు లేవన్నారు. హెల్త్ యూనివర్సిటీకి ఎన్టీఆర్ పేరును మార్పు చేశారన్న ఒకే ఒక్క కారణంతో వైసీపీ ప్రభుత్వంలో కేబినెట్ ర్యాంక్ పదవిని లక్ష్మీప్రసాద్ తృణ ప్రాయంగా వదిలేశారని తెలిపారు. ప్రపంచంలో ఎక్కడకు వెళ్లినా లక్ష్మీప్రసాద్ కు అభిమానులు ఉండడానికి కారణం నిరతరం మానవ సంబంధాలను కొనసాగించడమేనని తెలిపారు. త్రిపుర గవర్నర్ నల్లు ఇంద్రసేనారెడ్డి, లోక్ నాయక్ ఫౌండేషన్ వ్యవస్థాపకుడు యార్లగడ్డ లక్ష్మీ ప్రసాద్, ప్రముఖ నటుడు కన్నెగంటి బ్రహ్మానందం, నిర్మాత సి. అశ్వనీదత్, దర్శకుడు వై.వి.ఎస్. చౌదరి, లావు రాణి రుద్రమదేవి, లోక్ నాయక్ ఫౌండేషన్ కార్యదర్శి ఎన్.బాబయ్య తదితరులు మాట్లాడారు. లోక్ నాయక్ ఫౌండేషన్ పురస్కార గ్రహీతలు కవి అందెశ్రీ,, ఖాజా మొహిద్దీన్, దీపా వెంకట్, శాస్త్రి, డాక్టర్ హరినాథ్ పోలిచర్ల లను సత్కరించారు.

## విశాఖ నగరాన్ని పర్యాటకంగా మరింత అభివృద్ధి చేస్తాం

### విశాఖ ఎక్స్ పో 2025ను సందర్శించిన ప్రణవ్ గోపాల్

**విశాఖపట్నం,జనవరి 18, ప్రభాతవార్త:** విశాఖ నగరాన్ని పర్యాటకంగా మరింత అభివృద్ధి చేస్తామని వి.ఎం.ఆర్.డి.ఏ చైర్మన్ ఎం.వి ప్రణవ్ గోపాల్ అన్నారు. శనివారం సాయంత్రం బీచ్ రోడ్ లో పోలీస్ మెస్ వెనుక భాగంలో మైదానంలో ఏర్పాటు చేసిన వైజాగ్ ఎక్స్ పో 2025 ప్రదర్శనను ఆయన సందర్శించారు. విశాఖ నగరంలో తొలిసారిగా ఏర్పాటు చేసిన మిరమైడ్స్ (జలకన్యల) ప్రదర్శనను నగరవాసులతో కలిసి వీక్షించారు. విశాఖ ప్రజలను పర్యాటకులను అమితంగా ఆకర్షించే విధంగా ఈ విశాఖ ఎక్స్ పో 2025 నిలుస్తోందని అన్నారు. ఇటువంటి ప్రత్యేక ఆకర్షణలు విశాఖ నగరానికి మరింత గుర్తింపును తీసుకువస్తాయని చెప్పారు. పర్యాటకంగా మరింత ముందుకు తీసుకువెళ్లే దిశగా విశాఖ ఎక్స్ పో 2025 లో ఏర్పాటు చేసిన వైవిధ్యమైన అంశాలను, కాశ్మీర్ సిటీ నమూనాను, అమ్యూజ్మెంట్ పార్కులను ఆయన తిలకించి నిర్వాహకులను అభినందించారు.

# జవాబుదారీతనానికి దూరంగా గత ప్రభుత్వం

### టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి విజయ్ .

విశాఖపట్నం, జనవరి 18, ప్రభాతవార్త

గత వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఐదేళ్ల పాలనలో జవాబుదారీతనానికి దూరంగా ఉన్నట్లు ఆరోపించారు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చింతకాయల విజయ్ . నాతవరం మండలం తాండవ రిజర్వాయర్‌లో నూతన నీటి సంఘం చైర్మన్, వైస్ చైర్మన్, డైరెక్టర్లు, డిసి సభ్యులతో నిర్వహించిన సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా విజయ్ మాట్లాడుతూ, గత వైసిపి పాలనలో పండిన పంట కోనే నాథుడు లేకుండా పోయిందని, తాండవ జలాశయానికి చైర్మన్ కూడా నియమించలేకపోయారని అన్నారు. రైతులు చెల్లించవలసిన ఇన్సూరెన్స్ డబ్బులు కూడా చెల్లించకుండా పచ్చి అబద్ధాలు ఆడినట్లు ఆరోపించారు. 56 వేల ఎకరాలకు నీరు అందించే తాండవ జలాశయం నుంచి కేవలం 22 వేల ఎకరాలకు మాత్రమే నీరు అందించగలిగారు. ఇది రైతులపై వారి చిత్తశుద్ధిని క్షణంలోనే అర్థం చేసుకోవచ్చని అన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే 13 కోట్లు తాండవ జలాశయానికి మంజూరు చేయడం జరిగిందని తెలిపారు. గత వైసిపి పాలనలో గేట్ల మరమ్మతులకు కేవలం 7 లక్షలు కూడా ఖర్చు పెట్టలేకపోయారని విమర్శించారు. పోలవరం ఎడమ కాలువ నుంచి తాండవ లిఫ్ట్ ప్రాజెక్టు అమలుకై స్పీకర్ గౌరవ అయ్యన్న పాత్రుడు గారు ఎంతో కృషి చేస్తున్నారని, ఆ ప్రాజెక్టు త్వరలో ప్రారంభమవుతుందని అన్నారు. అలాగే చోడవరం ప్రాంతంలో సుజల స్రవంతి ప్రాజెక్టు నిర్మాణం జరుగుతుందని చెప్పారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 8 నెలల్లోనే నిప్పాన్ స్టీల్ ప్లాంట్, విశాఖ స్టీల్ ప్లాంట్‌కు 11 వేల కోట్లు నిధులు మంజూరు చేసినట్లు వివరించారు. గ్రామీణ రోడ్ల అభివృద్ధికి నిధులు కూడా కేటాయించినట్లు చెప్పారు. ఈ సమావేశంలో తాండవ చైర్మన్ కరక సత్యనారాయణ, వైస్ చైర్మన్ జోగుబాబు, మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు నందిపల్లి వెంకట రమణ, డీఈ అనురాధ, ఈఈ భాలసూర్యం, టీడీపీ కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

## దేశానికి విశాఖ స్టీల్‌ప్లాంట్ సత్తా అంటే ఏంటో

# చూపించే సమయం వచ్చింది - ఎంపీ శ్రీభరత్

కార్యాలయం లో ఆయన మాట్లాడుతూ "విశాఖ ఉక్కు ఆంధ్రుల హక్కు అని ఉమ్మడి రాష్ట్రంలో అందరూ కలిసికట్టుగా పోరాడి సాధించుకున్నాం. వాజ్ పేయి గారు ప్రధానిగా ఉన్నపుడు నిర్వహణ కష్టంగా మారితే నాడు చంద్రబాబు గారు, ఎర్రన్నాయుడు గారు, తాత మూర్తి గారు కలిసి కష్టపడి విశాఖ ఉక్కును కాపాడుకున్నారు. నేడు విశాఖ ఉక్కును కాపాడుకోవడానికి చంద్రబాబు గారు, ప్రధాని నరేంద్రమోడీ గారు , నిర్మలా సీతారామన్ గారు , కుమారస్వామి గారు ఉమ్మడిగా చర్చించి రివైవల్ ప్యాకేజి ప్రకటించారు. రాష్ట్రప్రభుత్వం పవర్, వాటర్ సబ్సిడీ ఇచ్చి విశాఖ ఉక్కును కాపాడుకునేందుకు అన్నివిధాలా సహాయ, సహకారాలను అందిస్తోంది. విశాఖ ఉక్కు ఏపీకి వ్యూహాత్మకమైన ఆస్తి, దానిని కాపాడుకునేందుకు అన్నివిధాలా ప్రయత్నించి ఏడునెలల్లో నిధులు సాధించుకున్నాం. అని ఆయన తెలిపారు. ఈ ప్యాకేజీ సద్వినియోగం చేసుకొని, త్వరలోనే రెండు బ్లాస్ట్ ఫర్నేస్‌లను ప్రారంభించి, ఆగస్ట్ నాటికి మూడో బ్లాస్ట్ ఫర్నేస్‌ను ప్రారంభించే దిశగా ప్రయత్నాలు జరుగుతున్నాయని శ్రీభరత్ గారు వివరించారు. రా మెటీరియల్ సరఫరా కోసం NMDCతో చర్చలు కొనసాగుతున్నాయని, స్టీల్ ప్లాంట్ అనుబంధ సంస్థలను బలోపేతం చేసి మెటీరియల్ భద్రతను పెంపొందించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.

**స్టీల్ ప్లాంట్ లో సమూల మార్పులు తీసుకురావాలి**

స్టీల్ ప్లాంట్ లో అన్ని స్థాయిల్లో సంల్ల మార్పులు తీసుకురావాలి అని అందుకు ఉక్కు మంత్రిత్వ శాఖ ముందడుగు వేసేలా స్థానిక ఎంపీ గా బాధ్యత తీసుకుంటానని ఎంపీ శ్రీభరత్ స్పష్టం చేశారు. గత ఐదేళ్ళలో వైసీపీ ప్రభుత్వం కనీసం ఎప్పుడూ స్టీల్ ప్లాంట్ ను పట్టించుకున్న పాపాన పోలేదని, అందుకే స్టీల్ ప్లాంట్ కు తీవ్ర నష్టం వాటిల్లింది అని ఆయన అభిప్రాయపడ్డారు.

**గత ఏడునెలల కృషి ఫలితం ఈరోజు ఈ ప్యాకేజీ**

గత ఎన్నికల మానిఫెస్టోలో నేను ఇచ్చిన ఏడు హామీలలో ఒకటి - విశాఖ స్టీల్ ప్లాంట్ ను ప్రైవేటీకరణ చేయకుండా ఆపుతాం అని చెప్పాను. అందుకు అనుగుణంగా నేను ప్రమాణస్వీకారం చేసిన వెంటనే కుమార స్వామి గారి వద్దకు వెళ్లి, ఇలా స్టీల్ ప్లాంట్ గురించి వివరించాను. అంతే కాకుండా, వివిధ సందర్భాల్లో కేంద్ర మంత్రులను కలిసి ఇక్కడ పరిస్థితి వివరించి ఎప్పటికప్పుడు ఇక్కడ కార్మికులకు భరోసా కల్పిస్తూ వచ్చాను..ఈరోజు నా నమ్మకాన్ని, ప్రజల నమ్మకాన్ని నిలబెడుతూ కేంద్ర ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకోవడం ఎంతో హర్షణీయం అని ఎంపీ శ్రీభరత్ తెలియజేశారు..

**కూటమి నాయకులకు నా కృతజ్ఞతలు**

ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారి కృషి తో పాటు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ గారు మరియు నారా లోకేష్ గారి కృషి వలనే ఈరోజు ఈ ప్యాకేజీ సాధ్యమైంది అని ఎంపీ శ్రీభరత్ తెలిపారు. ఈ సందర్భంగా వారికి తన కృతజ్ఞతలను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీ శ్రీభరత్ తో పాటు ఎమ్మెల్సీ, ప్రభుత్వ విప్, వేపాడ చిరంజీవి రావు గారు, విశాఖ జిల్లా టీడీపీ అధ్యక్షులు, ఆయిల్ సీడ్స్ కార్పొరేషన్ చైర్మన్ గండి బాబ్జీ గారు, విశాఖ దక్షిణ నియోజకవర్గ టీడీపీ ఇంచార్జి సీతంరాజు సుధాకర్ గారు, మరియు ఇతర నాయకులు పాల్గొన్నారు..

# కోటిన్నర సభ్యత్వాలతో... ఎన్టీఆర్‌కు లోకేష్ నివాళి

నాయకుడు చంద్రబాబు అని మరోసారి నిరూపించుకున్నారని విజయ్ అన్నారు. ఎన్నికల ముందు తర్వాత కూడా స్టీల్ ప్లాంట్ ను కాపాడుకుంటామని చంద్రబాబు ఇచ్చిన హామీ నిలబెట్టుకున్నారని అన్నారు. గత వైసీపీ పాలకులు తమ కేసులను కాపాడుకోవడానికి కేంద్ర నాయకుల చుట్టూ ఢిల్లీ లో చక్కెర్లు కొట్టారని ఎద్దేవా చేశారు. విశాఖ ఉక్కు కర్మాగారం కు 11,440 కోట్ల రూపాయలు నిధులు తీసుకురావడమే కాకుండా అచ్యుతాపురం, నక్కపల్లి వద్ద లక్షా 85 వేల కోట్ల రూపాయలతో భారీ పరిశ్రమలు రానున్నాయని అన్నారు. అలాగే రాంబిల్లి వద్ద రిలయన్ సంస్థ సోలార్ పవర్ ప్యానల్ భారీ పరిశ్రమ రానుందని, దీనికి 15 వందల ఎకరాల భూ కేటాయింపు కూడా జరిగిందని అన్నారు. గత ప్రభుత్వంలో రాని భారీ పరిశ్రమలు ఇప్పుడెందుకు వస్తున్నాయని, చంద్రబాబు నాయకత్వంపై నమ్మకంతో పారిశ్రామికవేత్తలు ఏపీకి తరలి వస్తున్నారని అన్నారు. ఈ కంపెనీలు ఏర్పాటు అయితే భారీ సంఖ్యలో నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు దొరుకుతాయని అన్నారు.

## మధ్యవర్తిత్వం ద్వారా.. కేసుల పరిష్కారంలో మరింత పురోగతి

సుదీర్ఘ వాదనలు, సంబంధం లేని ప్రక్రియలు, కాలయాపన చేయడానికి జరుగుతున్న వివిధ రకాల పిటీషన్లు న్యాయవ్యవస్థపై తీవ్ర ఒత్తిడి చూపిస్తున్నాయన్నారు. వీటి నుంచి బయటపడి సాంకేతితో కూడిన విధానాలను పాటించాలని జస్టిస్ నరసింహ సూచించారు. న్యాయమూర్తులు, న్యాయవాదులు ఒక్కటిగా కలిసి పని చేస్తే కక్షిదారులకు మంచి తీర్పులు వస్తాయని అభిప్రాయపడ్డారు. ఈ తీర్పుల ప్రభావం ఎగువ కోర్టులపై పని చేస్తుందన్నారు. చిన్నచిన్న కేసులు, మోటార్ ప్రమాద కేసులు, కుటుంబ న్యాయస్థానానికి సంబంధించిన వివిధ కేసులు 12 ఏళ్లకు పైగా కాలయాపన జరుగుతోందని గుర్తు చేశారు. ఐసీటీ, ఏఐ వంటి ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం వినియోగం ద్వారా ప్రయోజనాలు ఎన్ని ఉన్నాయో... ఇబ్బందులు కూడా అదేవిధంగా ఉన్నాయని పేర్కొన్నారు. ఉదాహరణకు కంప్యూటర్ వాడకం ద్వారా చేతిరాత నైపుణ్యం కోల్పోతాం, స్వతహాగా ఆలోచించే శక్తిని కూడా కోల్పోతామని గుర్తు చేశారు. ఇటీవల కాలంలో ప్రతి చిన్నవిషయానికి దిగువ కోర్టులను విస్మరించి నేరుగా హైకోర్టులో దాఖలు చేస్తున్న విషయాన్ని తన ప్రసంగంలో ప్రస్తావించారు.

**చట్టబద్ధమైన హక్కులపై ప్రజల్లో విరివిగా అవగాహన కల్పించాలి**

చట్టబద్ధమైన హక్కులపై ప్రజల్లో విరివిగా అవగాహన కల్పించాల్సిన ఆవశ్యకత ఉందని ఆంధ్రప్రదేశ్ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ధీరజ్ సింగ్ ఠాకూర్ పేర్కొన్నారు. దీని ద్వారా ప్రజల్లో న్యాయవ్యవస్థపై మరింత నమ్మకం పెరుగుతుందని, ఎన్నో సవాళ్లకు పరిష్కారం లభిస్తుందని, ఎన్నో అడ్డంకులను తొలగిస్తుందని అన్నారు. కాగిత రహిత న్యాయస్థానాల సాధన ఎంతో దూరంలో లేదని ఒక ఉదహరణగా పేర్కొన్నారు. దిగువ న్యాయస్థానాల్లో కేసుల విచారణ బాధ్యతాయుతంగా ఉండాలన్నారు. కేసులు విచారణలో మానవత్వం, మానవ హక్కులు, మధ్యవర్తిత్వం, ప్రత్యామ్నాయ మార్గాలు పాటించాలన్నారు. ఈ విధానాల వల్ల ఏ కక్షిదారునికీ అన్యాయం జరగదని పేర్కొన్నారు. సమర్థవంతమైన తీర్పులు వస్తాయన్నారు. తీర్పుల వెలువరణలో ప్రమాణాలు పాటించడం ముఖ్యం అన్నారు. దిగువ కోర్టుల పరిధిలో సాంకేతికత విషయంలో మార్పులు చేస్తున్నట్లు చెప్పారు. త్వరలోనే పూర్తి కంప్యూటర్ ఫైలింగ్, కృత్రిమ మేధా సేవలు, కాగిత రహిత మార్పులు, వంటివి అమలులోకి వస్తాయన్నారు. ఐటీ రంగం విస్తరిస్తున్న నేపథ్యంలో ఈ ఆధునిక విధానాన్ని అమల్లోకి తెస్తున్నట్లు ఆయన చెప్పారు. న్యాయ వ్యవస్థకు న్యాయవాదులు, న్యాయమూర్తులు రాయబారులు వంటి వారిని భవిష్యత్తులో వచ్చే విప్లవాత్మక మార్పులకు అనుగుణంగా సాంకేతిక నైపుణ్యాన్ని అందిపుచ్చుకోవాలని హితవు పలికారు.

**సగటున 38 లక్షల కేసులు నమోదవుతున్నాయి : జస్టిస్ అనిరుద్ధ బోస్**

సుప్రీం కోర్టు విశ్రాంత న్యాయమూర్తి, నేషనల్ జ్యుడీషియల్ అకాడమీ డైరెక్టర్ జస్టిస్ అనిరుద్ధ బోస్ మాట్లాడుతూ రోజురోజుకూ కేసుల నమోదు సంఖ్య పెరుగుతూ వస్తోందని, దేశవ్యాప్తంగా గత ఏడాది 37 లక్షల కేసులు నమోదయ్యాయని పేర్కొన్నారు. ప్రస్తుతం దేశంలోని అన్ని న్యాయస్థానాల్లో 4.5 కోట్ల కేసులు పరిష్కరించాల్సి ఉందని గుర్తు చేశారు. గత సంవత్సర గణంకాలను చూసినట్లయితే సగటున ఒక సంవత్సర కాలంలో 38 కేసులు నమోదవుతున్నాయని తెలిపారు. జనాభా పెరుగుదలతో పాటు కేసులు సంఖ్య కూడా పెరుగుతుందన్నారు. ముఖ్యంగా అతి తక్కువ సమయంలో పరిష్కరించవలసిన కుటుంబ న్యాయస్థానం, మోటార్ ప్రమాదాలు, నిరాధారణ కలిగిన చెక్కులు వంటివి సత్వర పరిష్కారానికి కూడా జాప్యం ఇటువంటి వాటి విషయంలో మధ్యవర్తిత్వ ప్రత్యామ్నాయ విధానాలను అమలు చేయడం మంచిదన్నారు. ఈ సందర్భంగా జస్టిస్ కృష్ణయ్య తీర్పులను ఉటంకించారు. సాంకేతికతో పాటు మౌలిక సదుపాయాల కల్పన కూడా ముఖ్యమన్నారు. న్యాయం అందరికీ అందుబాటులో ఉండాలని అభిప్రాయపడ్డారు.

**పలు అంశాలపై సుదీర్ఘ చర్చ**

తొలిరోజు శనివారం ముందుగా న్యాయస్థానాల్లో వాజ్యాల జాబితా అన్వేషణ - మినహాయింపులు అనే అంశంపై సుదీర్ఘ చర్చ జరగ్గా రిసోర్స్ పర్సన్లుగా పి.ఎస్. నరసింహ, జస్టిస్ జయశంకరన్ నంబియార్ పలు అంశాలపై వారి అనుభవాలను, అభిప్రాయాలను పంచుకున్నారు. ఇతర సీనియర్, జూనియర్ న్యాయమూర్తులు అడిగిన ప్రశ్నలకు బదులిచ్చారు. అలాగే కేసుల పరిష్కారంలో ప్రత్యామ్నాయ పద్ధతుల అనుసరణ అనే అంశంపై ద్వితీయ చర్చ జరగ్గా... జస్టిస్ శామ్ కోషి, జస్టిస్ అనిత సుమంత్ రిసోర్స్ పర్సన్లుగా వ్యవహరించారు. మధ్యవర్తిత్వ విధానంలో అనుసరించాల్సిన ప్రత్యామ్నాయ పద్ధతులు, ఆన్లైన విధానాలపై విస్తృతంగా చర్చించారు. అనంతరం డిజిటల్ డివైడ్ - రోల్ ఈ.సర్వీసెస్ అనే అంశంపై జస్టిస్ అను శివరామన్, జస్టిస్ సీఎం జోషిల ఆధ్వర్యంలో చర్చ సాగింది. పలు అంశాలపై వివరణ ఇస్తూ ఇతర న్యాయమూర్తుల సందేహాలను నివృత్తి చేశారు. కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, తమిళనాడు, కేరళ, కర్ణాటక రాష్ట్రాల హైకోర్టు న్యాయమూర్తులు, జిల్లా కోర్టుల న్యాయమూర్తులు, విశాఖపట్టణం జిల్లా కోర్టు ప్రధాన న్యాయమూర్తి ఆలపాటి గిరిధర్, న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి ఎం.వి. శేషమ్మ, విశాఖ కోర్టు పరిధిలోని ఇతర న్యాయమూర్తులు తదితరులు పాల్గొన్నారు

## రాజ్యాంగాన్ని ప్రతి ఒక్కరూ గౌరవించాలి

ఒక కట్టుబాటుతో ఉంటాయని అవి రాసుకున్న కట్టుబాట్లు కావని ఆయన అన్నారు. ప్రతి వ్యక్తి ఒక పద్ధతిగా ఉండాలని క్రమ పద్ధతిలో నడవడానికి ఆనాడు రాజ్యాంగాన్ని రాసుకున్నామని తెలిపారు. ప్రపంచంలో ఉన్న రాజ్యాంగాల్లో మన రాజ్యాంగం చాలా బాగుంటుందని ఆయన తెలిపారు. భారతదేశంలో పురుషులకు ఎటువంటి హక్కులు ఉన్నాయో మహిళలకు కూడా అదే హక్కులు ఉన్నాయని ఆయన చెప్పారు. అన్ని రకాల లో ముందు ఉంది అని చెప్పుకునే అమెరికా సైతం మహిళలకు హక్కులు లేవని ఆయన చెప్పారు. ప్రతి ఒక్కరు ఓటింగుకు విలువ ఇచ్చి బాధ్యతగా ఓటు వేయాలని ఆయన సూచించారు. కొంతమంది చదువుకున్న బుద్ధిహీనులు కనీసం ఓటు వేయడానికి కూడా వెళ్లడం లేదని ఆయన దుయ్యబట్టారు. ఈనెల 25వ తేదీన ఓటర్స్ డే జరుగుతుందని 18 సంవత్సరాల నిండిన ప్రతి వ్యక్తి ఓటర్ కార్డు తీసుకొని ఓటర్స్ డే కార్యక్రమంలో పాల్గొన్నవారు. అదేవిధంగా గోల్డెన్ హవర్ కార్యక్రమాల్లో పాల్గొన్న వారికి ప్రభుత్వం ప్రోత్సాహకాలు చేసుకుందాం తెలిపారు. ప్రమాదంలో గాయపడి నా వారు కి చివరి గంట ఎంతో విలువైందని. అటువంటి సమయంలో వారిని ఆసుపత్రిలో చేర్పించిన వారికి ప్రభుత్వం 5000 రూపాయలు అందిస్తుందని, ఆసుపత్రి వైద్యులు లక్ష యాభై వేల రూపాయల వరకు వైద్య సేవలు కూడా అందించగలుగుతున్నారని ఆయన తెలిపారు.

## విశాఖ స్టీల్ ప్లాంట్ ప్యాకేజీ పై కార్మికుల్లో అనుమానాలు

ఎందుకు మాట్లాడలేదు? అని ప్రశ్నించారు. క్యాపిటివ్ మైన్స్, సెయిల్‌లో విలీనం, లేదా స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ పై కేంద్రం ఎందుకు స్పష్టత ఇవ్వడం లేదని ఆయన ప్రశ్నించారు. ప్రైవేటీకరణ ఆగిపోతుందని కేంద్రం స్పష్టమైన ప్రకటన చేయాలని అమర్నాథ్ డిమాండ్ చేశారు. విశాఖ స్టీల్ ప్లాంట్ ప్యాకేజీ వైయస్సార్‌సీపీ పోరాట ఫలమే అని ఆయన చెప్పారు. తాము అధికారంలో ఉన్నా కార్మికులకు అండగా నిలబడ్డాం. కార్మికుల పక్షానే వైయస్సార్‌సీపీ నిలబడి పోరాడుతుందని నా స్పష్టం చేశారు. విశాఖ స్టీల్ ప్లాంట్ కోసం కేంద్రం రూ.11,440 కోట్ల ప్యాకేజీ ప్రకటించడం సంతోషంగానే ఉన్నా, అది అప్పులకే సరిపోదని, ఆ మొత్తంతో స్టీల్ ప్లాంట్ ఏ మాత్రం గట్టెక్కే పరిస్థితి లేదని వైయస్సార్‌సీపీ విశాఖ జిల్లా అధ్యక్షుడు, మాజీ మంత్రి గుడివాడ అమర్‌నాథ్ స్పష్టం చేశారు. ప్రధానంగా మూడు అంశాలు.. విశాఖ స్టీల్ ప్లాంట్‌కు క్యాపిటివ్ మైన్స్, ప్లాంట్‌ను సెయిల్‌లో విలీనం చేయడం, సంస్థను ప్రైవేటీకరించబోం అన్న వాటిపై కేంద్రం స్పష్టత ఇవ్వలేదని ఆయన గుర్తు చేశారు. విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ ఆపేస్తున్నట్టు కేంద్రం వెంటనే స్పష్టమైన ప్రకటన చేయాలని విశాఖలో మీడియాతో మాట్లాడిన మాజీ మంత్రి డిమాండ్ చేశారు. విశాఖ స్టీల్ ప్లాంట్ కోసం కేంద్రం ప్రకటించిన రూ.11,440 కోట్ల ప్యాకేజీ.. పీకల్లోతు కష్టాలు, నష్టాల్లో ఉన్న విశాఖ స్టీల్ ప్లాంట్‌కి ఆక్సిజన్‌గా పని చేస్తుందని భావిస్తున్నాం. అంతేతప్ప సంస్థ కష్టాలు తీరిపోవు. సంస్థ కార్మికుల మాట కూడా ఇదే. 7.2 మిలియన్ టన్నుల కెపాసిటీ ఉన్న ఈ ప్లాంట్ ఇప్పుడు కేవలం 4.2 మిలియన్ టన్నుల కెపాసిటీతోనే పని చేస్తోంది. 20 వేల మంది ఉద్యోగులకు గానూ, 12 వేల మంది మాత్రమే పని చేస్తున్నారు. వారిలోనూ 4 వేల మంది త్వరలో పదవీ విరమణ చేస్తున్నారు. మరో 1000 మందికి వీఆర్ఎస్ ఇవ్వాలని నిర్ణయించారు. వీటన్నింటి నేపథ్యంలో స్టీల్ ప్లాంట్ తిరిగి ఎలా నిలబడుతుంది? ఎలా పని చేస్తుంది? అని ఆయన ప్రశ్నించారు.

**కూటమి ప్రభుత్వం ఏం చేసింది?:**

కూటమి అధికారంలోకి వచ్చాక గడిచిన ఏడు నెలలుగా స్టీల్ ప్లాంట్ గురించి పట్టించుకున్న దాఖలాలు లేవు. కార్మికులకు మూడు నెలలుగా జీతాల్లేవు. ఉద్యోగులకు హెచ్‌ఆర్ఏ కట్ ఏశారు. ప్లాంట్ పూర్తి స్థాయి కెపాసిటీతో నడవడం లేదు. చివరకు మొన్న జనవరి 8న విశాఖలో ప్రధాని నరేంద్రమోదీ పాల్గొన్న బహిరంగ సభలో కూడా.. ఆయన కానీ, సీఎం కానీ, డిప్యూటీ సీఎం కానీ.. స్టీల్ ప్లాంట్‌పై కనీసం నోరు మెదపలేదు. ఆ సభలో పీఎం, సీఎం, డిప్యూటీ సీఎం.. ముగ్గురూ ఎలాంటి ప్రకటన చేయకపోవడం చూస్తుంటే అనేక అనుమానాలు తలెత్తుతున్నాయి. అందుకే ఈ ప్యాకేజీ వెనక ఏదో మతలబ్ ఉందనిపిస్తుందని అమర్నాథ్ అభ్యానించారు.

# కార్యకర్తలకు బీమా సౌకర్యం కల్పించిన ఏకైక నాయకుడు లోకేష్

29వ వర్ధంతి వేడుకలు నర్సీపట్నం లో జరిగాయి. ఎన్టీఆర్ స్టేడియంలో ఎన్టీఆర్ విగ్రహానికి విజయ్ పూలమాలలు వేసి నివాళి అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా కోటికి పైగా సభ్యత్వ నమోదు చేసి ఎన్టీఆర్ కు లోకేష్ నివాళి అర్పించారని అన్నారు. దేశ చరిత్రలోనే కార్యకర్తలకు రూ.5 లక్షల బీమా అందించడంలో లోకేష్ ప్రత్యేకత అన్నారు. 2014 మహానాడులో కార్యకర్తల్ని అన్నదమ్ములుగా, అక్కాచెల్లెళ్లుగా భావించి, ఇచ్చిన మాటను నిలబెట్టుకున్నారన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక లోకేష్ కార్యకర్తలు, యువత ఉపాధి పై దృష్టి సారించారని అన్నారు. స్టీల్ ప్లాంట్ అభివృద్ధి కి 11,440 వేల కోట్లు తీసుకువచ్చి నారా చంద్రబాబు నాయుడు సత్తా చాటుకున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ కౌన్సిలర్లు నాయకులు పాల్గొన్నారు.


## మిలీనియం సాఫ్ట్‌వేర్ సొల్యూషన్స్ ద్వారా

# 35 మంది విద్యార్థులకు ప్లేస్మెంట్

అసోసియేట్ సాఫ్ట్వేర్ ఇంజనీర్ స్థానం కోసం నిర్వహించబడిందని తెలిపారు. ఈ సంస్థ అనువర్తన అభివృద్ధి మరియు నిర్మాణ సాంకేతికతలో ప్రముఖ సంస్థగా గుర్తింపు పొందింది. ఈ క్యాంపస్ డ్రైవ్లో 250 మంది బిటెక్ తాజా పట్టభద్రులు/గ్రాడ్యుయేట్లు పైథాన్, జావా, నెట్ లో మంచి నైపుణ్యాలు ఉన్నవారు పాల్గొన్నారు. వీరిలో 35 మందికి ప్లేస్మెంట్ లభించింది. శ్రీ రవి కుమార్ 17 ఆగస్టు 2024 న నిర్వహించిన మరో క్యాంపస్ డ్రైవ్లో 45 మంది సి.ఎస్.ఇ విద్యార్థులు ప్లేస్మెంట్ పొందిన విషయాన్ని గుర్తు చేశారు. అలాగే, భవిష్యత్తులో మరిన్ని జాబ్ ఫెయిర్స్ మరియు క్యాంపస్ డ్రైవ్స్ నిర్వహించే యోచనలో ఉన్నామని తెలిపారు. మిలీనియం సాఫ్ట్వేర్ సోల్యూషన్స్ ప్రస్తుతం డేటా సైన్స్, ఏడబ్ల్యుఎస్, డెవ్ఓప్స్, ఫుల్ స్టాక్ డెవలప్మెంట్ వంటి ట్రెండింగ్ కోర్సులను పరిశ్రమకు అనుగుణంగా, అనుభవజ్ఞులైన అధ్యాపకులతో అందిస్తున్నది. మిలీనియం హెచ్ ఆర్ మేనేజర్ దివ్య జ్యోతి , తదుపరి క్యాంపస్ డ్రైవ్ సివిల్ విద్యార్థుల కోసం నిర్వహించబడుతుందని ప్రకటించారు. ఆమె 25 సంవత్సరాల అనుభవంతో మిలీనియం సాఫ్ట్వేర్ సోల్యూషన్స్ ఇప్పటివరకు 5,00,000 మందికి పైగా విద్యార్థులకు ప్లేస్మెంట్లను అందించిందని, భవిష్యత్తులో ఇంకా ఎక్కువ మందిని ప్లేస్ చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామని తెలిపారు. భార్గో ఇన్నోవేషన్స్ ప్రైవేట్ లిమిటెడ్ సీనియర్ సిస్టమ్ అనలిస్ట్ ఎన్. వి. బి. ప్రదీప్, వెబ్ అప్లికేషన్ అభివృద్ధిలో కృత్రిమ మేధ (ఏఐ) ప్రాముఖ్యతను గుర్తు చేసి, అభ్యర్థులు మంచి కెరీర్ అవకాశాల కోసం డేటా సైన్స్ వంటి అత్యున్నత సాఫ్ట్వేర్ కోర్సులు నేర్చుకోవాలని సూచించారు. మిలీనియం సాఫ్ట్వేర్ సోల్యూషన్స్ సాఫ్ట్వేర్ కోర్సులలో మంచి గుర్తింపు పొందిన శిక్షణ సంస్థగా పేర్కొని, క్యాంపస్ డ్రైవ్ను నిర్వహించిన మేనేజ్మెంట్ను అభినందించారు.ఈ కార్యక్రమంలో మిలీనియం సాఫ్ట్వేర్ సోల్యూషన్స్ హెచ్ ఆర్ ఎగ్జిక్యూటివ్ శ్రీ జి. సాగర్, భార్గో ఇన్నోవేషన్స్ నుండి అసిస్టెంట్ హెచ్ ఆర్ మేనేజర్ వైవి రాజు, టీమ్ లీడ్ బి.శ్రీనివాస్ తదితరులు కూడా పాల్గొన్నారు.

# ఎన్టీఆర్‌కు ఘన నివాళులు

ఆనందపురం జనవరి 18, ప్రభాతవార్త



దివంగత ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు వర్ధంతిని టీడీపీ శ్రేణులు శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆనందపురం మండలం వేములవలస మార్కెట్ కూడలిలో ఉన్న ఎన్టీఆర్ విగ్రహానికి నాయకులు, కార్యకర్తలు పూలమాలలు వేసి నివాళు లర్పించారు. రాష్ట్ర ప్రజల శ్రేయస్సు కోసం ఎన్టీఆర్ చేసిన సేవలను నాయకులు ఈ సందర్భంగా కొనియాడారు. ఈ కార్యక్రమంలో నాయకులు కోరాడ రాజబాబు, బి ఆర్ బి నాయుడు, తాత్రాజు అప్పారావు, బమ్మిడి ఉమా దేవి, గంధ్రెడ్డి స్వామి నాయుడు, కొట్యాడ రెడ్డి బాబు, మీసాల సత్య నారాయణ, లొడగల రమణ, చందవరపు కుమార్, బంటుబిల్లి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## స్వచ్ఛ ఆంధ్రా అందరి లక్ష్యం కావాలి

ఆనందపురం జనవరి 18, ప్రభాతవార్త




రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిల్లా పంచాయితి అధికారి ఎం.శ్రీనివాసరావు కోరారు. మండలంలోని కుసులువాడ, గొట్టిపల్లి పంచాయితీలలో అయన శనివారం పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మట్లాడుతూ ప్రతి నెల మూడవ శనివారం స్వచ్ఛ ఆంధ్ర దినోత్సవాన్ని నిర్వహించాలన్నారు. జనవరి నెలలో నిర్దేశించిన థీమ్ లో భాగంగా సిబ్బంది మొత్తం ప్రతిజ్ఞ చేయాలన్నారు. ఈ సందర్భంగా శుభ్రత కార్యక్రమాలు, చెత్త తీయడం, పొదలు కత్తిరించడం, ప్రజా ప్రదేశాలైన బస్ స్టాప్‌లు, మార్కెట్ ప్రాంతాలను, కాలువలను, ప్రజా మరుగుదొడ్లను శుభ్రపరచడం వంటి కార్యక్రమాలు చేపట్టడడంతో పాటు అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ఎంపీడీవో డాక్టర్ వి.జానకి, ఈవోపిఆర్డీ సత్యనారాయణ, పంచాయితి కార్యదర్శులు పాల్గొన్నారు.

## చోడవరంలో ఘనంగా ఎన్టీఆర్ వర్ధంతి వేడుకలు



చోడవరం, జనవరి 18, ప్రభాతవార్త

ముఖ్యమంత్రి తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకుడు నందమూరి తారక రామారావు వర్ధంతి వేడుకలు శనివారం చోడవరం నియోజకవర్గంలో వాడ వాడల ఘనంగా నిర్వహించారు. నాలుగు మండలాల్లో కూడా ఆయా మండల కమిటీలు ఆధ్వర్యంలో ఎన్టీఆర్ వర్ధంతి వేడుకలు నిర్వహించి వివిధ సేవా కార్యక్రమాలు చేపట్టారు. అందులో భాగంగా చోడవరం ఎమ్మెల్యే కెఎస్ఎన్ఎస్ రాజు క్యాంపు కార్యాలయంలో ఎన్టీఆర్ విగ్రహానికి ఎమ్మెల్యే పూలమాలలు వేసి నివాళులర్పించారు. అలాగే పంచాయతీ కార్యాలయంలో కూడా జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొని ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. మండలంలో గల వెంకన్నపాలెం, ఖండేపల్లి గ్రామాల్లో జరిగిన ఎన్టీఆర్ వర్ధంతి వేడుకల్లో ఎమ్మెల్యే పాల్గొన్నారు. గోవాడలో ఏడవక లక్ష్మణ్ కుమార్ ఆధ్వర్యంలో పేదలకు దుస్తులు పంపిణీ చేశారు, అలాగే అంబేరపురం, వెంకన్నపాలెం గంధవరం, రాయపు రాజపేట తదితర గ్రామాల్లో కూడా ఎన్టీఆర్ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర తెలుగు రైతు ఉపాధ్యక్షుడు గునూరు మల్లు నాయుడు, ఎస్సీ సెల్ ఎంపీ కాన్స్టెన్సీ ప్రెసిడెంట్ ఎలకా మల్లిబాబు, మండల పార్టీ అధ్యక్షుడు బొడ్డేడ నాగ గంగాధర్, పట్టణ పార్టీ అధ్యక్షులు దేవరపల్లి వెంకట అప్పారావు, మాజీ జెడ్పిటిసి కాని శెట్టి మచ్చిరాజు, మాజీ ఎంపీపీ పెదబాబు, సకురు కోటేశ్వరరావు, ఈర్లె శ్రీనివాస్, గొర్ల సుధాకర్, మాజీ మెంబర్ చిన్న, దారా నూకరాజు, పలువురు పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను సందర్శించిన అదనపు వైద్యాధికారిణి ప్రశాంతి

గొలుగొండ జనవరి 17, ప్రభాతవార్త



రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించే విధంగా సిబ్బంది పనిచేయాలని నర్సీపట్నం అదనపు వైద్యాధికారిణి ప్రశాంతి అన్నారు. మండలంలో గొలుగొండ, చీడిగుమ్మల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను ఆమె సంద ర్శించారు. ఈ సందర్భంగా ఆసుపత్రులను పరిశీలించి రోగులకు అందిస్తున్న సేవలను పరిశీలించారు. అనంతరం నమోదవుతున్న వివరాలు, రికార్డులను తనిఖీ చేశారు. ప్రస్తుతం స్థానిక పరిస్థితులు, ప్రజాసేవకు కావలసిన వసతులు అనుకూలంగా ఉన్నది లేనిది వైద్యాధికారులను అడిగి తెలుసుకున్నారు. మందులు కొరత లేకుండా చూసుకోవాలని సూచించారు. ప్రజా సేవలో ఎటువంటి ఇబ్బందులు తలెత్తకూడదని ఆమె అన్నారు. కార్యక్రమంలో వైద్యాధికారులు శ్యామ్ కుమార్, మధుసూదన్, సిబ్బంది పకీర్ నాయుడు, ప్రసాద్, స్టాఫ్ నర్సులు, ఏఎన్ఎంలు, ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

## కాలువల్లో త్రాగునీటి పైపులైన్లు తొలగించండి..

### స్వచ్ఛ ఆంధ్ర-స్వచ్ఛ దివస్ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే సుందరపు...



ఎలమంచిలి, జనవరి 18, ప్రభాతవార్త

కూటమి ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ కార్యక్రమాన్ని మండలం పులపర్తి గ్రామంలో ఎమ్మెల్యే సుం దరపు విజయకుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా పులపర్తి గ్రామంలో మురుగు కాలవలు, మంచినీటి కొళాయిలను పరిశీలించారు. ఈ సంద ర్భంగా త్రాగునీరు కుళాయిలు మురికి కాలువలోంచి వెళ్లడంతో తక్షణమే ఈ పైపులైన్లను మార్చాలని అధికారులను ఆదేశించారు. అనంతరం గ్రామంలో కాలువలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే స్వచ్ఛ ఆంధ్ర ప్రతిజ్ఞను ప్రజల చేత చేయించి చెత్త వల్ల కలిగే నష్టాలను ప్రజలకు వివరించారు. నెలలో ప్రతి మూడో శనివారం ప్రజలందరూ స్వచ్ఛందంగా పాల్గొని మన గ్రామం కోసం ఒక గంట కేటాయించి స్వచ్ఛంగా ఉండేటట్లు చూసుకోవాలని దీని వల్ల గ్రామంలో అంటూ వ్యాధులు ప్రబలకుండా మురుగు లేకుండా తయారవుతుందని ప్లాస్టిక్ రహిత గ్రామం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ అధికారులు కూటమి నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా నందమూరి తారక రామారావుకు నివాళులు

నక్కపల్లి, జనవరి 18, ప్రభాతవార్త



స్వర్గీయ నందమూరి తారక రామారావు 36వ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. మండలం లోని ఉపమాక గ్రామంలో ఉన్న పార్టీ కార్యాలయంలో మాజీ జడ్పిటిసి కొప్పిశెట్టి కొండబాబు పూలమాల వేసి నివాళులర్పించారు. ఆయన మాట్లాడుతూ రాజకీయాలకు చరిత్ర సృష్టించిన వ్యక్తి నందమూరి తారకరామారావు అని అటువంటి వ్యక్తి మరోసారి పుట్టలేరని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు సర్పంచ్ ప్రగఢ వీరబాబు, కొప్పిశెట్టి జగదీశ్వరరావు, వంగలపూడి శ్రీను ఉన్నారు.

## ఎన్టీఆర్ తెలుగు ప్రజల ఆశాజ్యోతి..

### ఎన్టీఆర్ వర్ధంతి కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్..

ఎలమంచిలి, జనవరి 18, ప్రభాతవార్త



నియోజకవర్గంలోని పులపర్తి, చూచుకొండ, గణపర్తి, గ్రామాలలో నిర్వహించిన ఎన్టీఆర్ వర్ధంతి కార్యక్రమాల్లో ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళు లర్పించారు. ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ మాట్లాడుతూ ఎన్టీఆర్ టిడిపిని స్థాపించి తొమ్మిది నెలల్లోనే అధికారంలోకి తీసుకువచ్చారని అన్నారు. కూడు గూడు నీడ నినాదంతో పార్టీని అధికారంలోకి తీసుకురావడంతో పాటు పేదలకు అనేక సంక్షేమ కార్యక్రమాలను అందించి పాలనలో తనదైన ముద్రను వేసుకున్నారని అన్నారు. తెలుగు ప్రజలను ప్రపంచానికి చాటి చెప్పిన ఘనత స్వర్గీయ ఎన్టీ రామారావుది అని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం జనసేన బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## కేంద్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు : రాష్ట్ర హెూంమంత్రి వంగలపూడి అనిత

నక్కపల్లి, జనవరి 18, ప్రభాతవార్త



విశాఖ ఉక్కు - ఆంధ్రుల హక్కు నినాదం వెనుక దాగున్న తెలుగుప్రజల భావోద్వేగాలని, దాని ప్రతిష్టను తెలియజేస్తూ పలుమార్లు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, భారత ప్రధాని మోదీతో సహ కేంద్రమంత్రులతో జరిపిన చర్చలకు ఈనాడు ప్రతిఫలం దక్కిందని దీని ద్వారా కేంద్ర ప్రభుత్వం కొత్త ఊపిరి ఊదిందని రాష్ట్ర హెూం శాఖ మాత్యులు వంగలపూడి అనిత సంతోషం వ్యక్తం చేశారు ఈ మేరకు కేంద్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు ఆమె స్థానిక విలేకరులతో మాట్లాడుతూ విశాఖ స్టీల్ ప్లాంట్ కు కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్ నేడు అధికారికంగా రూ.11,440 కోట్లతో ఆర్థిక ప్యాకేజీ ప్రకటించడం కూటమి ప్రభుత్వం సాధించిన ఘనవిజయం అన్నారు. నాడు ఉమ్మడి ఏపీ ముఖ్యమంత్రిగా ఉన్న చంద్రబాబు నాయుడు చొరవతీసుకుని స్వర్గీయ వాజ్ పేయ్ ప్రధానిగా ఉన్న సమయంలో రూ.1600 కోట్ల రుణాలను మాఫీ చేసిన విషయం చెప్పుకోవడం కూడా అనివార్యం అన్నారు. అది మా అధినాయకుడు చంద్రబాబు దార్శనికత, చిత్తశుద్ధి, అంకితభావానికి నిదర్శనం అని చెబుతూ భారత ప్రధాని మోడీకి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. మెడలు వంచుతామని ప్రజలకిచ్చిన మాటను వమ్ము చేస్తూ 23 మంది ఎంపీలనిచ్చినా తలొగ్గి గత జగన్ ప్రభుత్వం మొక్కుబడిగా లేఖలు రాసి చేతులు దులుపుకుంది అని విమర్శించారు. కూటమి ప్రభుత్వం మాత్రం ప్రజలకు ఇచ్చిన మాటను చేతల్లో నిలబెట్టుకుంది సంతోషం వ్యక్తం చేశారు. ప్రధాన మంత్రి మోదీ, కేంద్ర మంత్రులు నిర్మలా సీతారామన్, కుమారస్వామి, అశ్విని వైష్ణవ్ లకు ఆంధ్రప్రదేశ్ ప్రజలు, విశాఖ స్టీల్ ప్లాంట్ కార్మికుల తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ప్రజలందరికీ ఉపయోగపడే కార్యక్రమాలకు శ్రీకారం చుట్టాలంటే అది చంద్రబాబుకే దక్కుతుందని అనిత అన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడినప్పటి నుంచి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ రాష్ట్ర బిజెపి అధ్యక్షురాలు పురందేశ్వరి లా నాయకత్వంలో ఈ రాష్ట్రం అభివృద్ధి వైపు నడిపిస్తుందని అందుకు నిదర్శనం నక్కపల్లి పారిశ్రామికగా అభివృద్ధి చెందడమే కాకుండా విశాఖ జిల్లాలో భారత ప్రధాని మోదీ అడుగుపెట్టి వరాల జల్లు కురిపించారని ఆమె అన్నారు. భారత ప్రధానమంత్రి మోడీ నోటిన నక్కపల్లి అనే పేరు వినిపించడం జన్మలో మర్చిపోలేని విషయమని ఆమె అన్నారు. ఆమెతోపాటు కూటమి నాయకులు ఉన్నారు.

## స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో పోలీస్ అధికారులు



అనకాపల్లి, జనవరి 18, ప్రభాతవార్త

స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ కార్యక్రమంలో భాగంగా శనివారం అనకాపల్లి జిల్లా పోలీస్ కార్యాలయ ఆవరణలో అదనపు ఎస్పీ ఎం.దేవ ప్రసాద్ నాయకత్వంలో పరిసరాలను పరిశుభ్రంగా ఉంచారు. పోలీసులు, కార్యాలయ సిబ్బంది చురుకుగా పాల్గొన్నారు. అదనపు ఎస్పీ స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ ప్రాధాన్యాన్ని వివరిం చుతూ, ప్రతి ఒక్కరూ తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడం సమాజానికి మన ప్రధాన బాధ్యత అని చెప్పారు. పోలీసులు క్రమశిక్షణతో ఇటువంటి కార్యక్రమాల్లో పాల్గొనడం ద్వారా ఆత్మసంతృప్తిని పొందే అవకాశం ఉంటుం దని, సమాజ అభివృద్ధికి తోడ్పడాలని పేర్కొన్నారు. అంతేకాక, కార్యాలయ సిబ్బందిని డస్ట్ బిన్‌ల విని యోగానికి అలవాటు పడాలని సూచించారు. ఎస్.బి.డీఎస్పీ బి.అప్పారావు, ఇన్‌స్పెక్టర్ టీ.లక్ష్మి, ఎస్సైలు రమణయ్య, వెంకన్న, ఆదినారాయణ, కామేశ్వరరావుతోపాటు పోలీస్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## అభిమానాన్ని చాటుకున్న కార్యకర్త..!

నక్కపల్లి, జనవరి 18, ప్రభాతవార్త



స్వర్గీయ నందమూరి తారకరామారావు 36వ వర్ధంతి సందర్భంగా తన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించి తన అభిమానాన్ని చాటుకున్నారు. తను టిడిపి కార్యకర్తగా గర్వంగా చెప్పుకోగలుగుతున్నాం అంటే ఆనాడు నందమూరి తారకరామారావు చూపించిన ఆదరణ పార్టీ సిద్ధాంతాలేనని టిడిపి మండల నాయకులు కర్రి వెంకట సత్యనారాయణ( కేవీ) ఈ సందర్భంగా అన్నారు. ఆయన విగ్రహం వద్ద రెండు నిమిషాలు మౌనం పాటించారు.

## ప్రశాంతంగా ముగిసిన నవోదయ పరీక్షలు..!

నక్కపల్లి, జనవరి 18, ప్రభాతవార్త



నక్కపల్లి సాంఘిక సంక్షేమ గురుకుల పాఠ శాలలో శనివారం నిర్వహించిన నవోదయ ఆరవతరగతి ప్రవేశ పరీక్షలు ప్రశాంతంగా ముగిశాయి. ఛీఫ్ సూపరింటెండెంట్ ఆర్. నాగన్నదొర ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ పరీక్షలను స్క్వాడ్ బృందం జిల్లా ఉమ్మడి పరీక్షల నిర్వహణాధికారి శ్రీధర్ రెడ్డి, స్థానిక మండలవిద్యాశాఖాధికారు కె.నరేష్, వేమగిరి నూకరాజు ఆకస్మికంగా సందర్శించారు. పరీక్షల నిర్వహణ పట్ల వారు సంతృప్తి వ్యక్తం చేశారు. ఛీఫ్ సూపరిం టెండెంట్ ఆర్.నాగన్నదొర మాట్లాడుతూ 240 మంది పరీక్షలకు హాజరుకావలసి యుండగా 211 మంది హాజరయ్యారన్నారు. వీరిలో బాలురు 18,బాలికలు 11 వెరశి 29 మంది పరీక్షలకు హాజరు కాలేదన్నారు. జిల్లా కలెక్టర్ వారి ఆదేశాలమేరకు మండల తహశీల్దార్ బృందం పరీక్షలు నిర్వహణను దగ్గర ఉండి పర్యవేక్షించారు. విద్యార్థులుఎటువంటి అసౌకర్యానికి గురికాకుండా వైద్యం, త్రాగునీరు, విద్యుత్ సౌకర్యం కల్పించారు. పరీక్షా కేంద్రం సమీపంలో 144 సెక్షన్ విధించామన్నారు. పరీక్షలు ప్రశాంతమైన వాతావరణంలో జరగడంతో అధికారులు ఊపిరి పీల్చుకున్నారు.

## ఘనంగా వెంకటేశ్వర స్వామి కళ్యాణం.. తరలివచ్చిన భక్తులు..!

నక్కపల్లి, జనవరి 18, ప్రభాతవార్త



మండలంలోని డొంకాడ గ్రామంలో పండగ వెళ్లిన మొదటి వారంలోనే జరిగే వెంకటేశ్వర స్వామి కళ్యాణం శనివారం వేలాదిమంది భక్తులు నడుమ ఘనంగా జరిగింది. కళ్యాణ కార్యక్రమాన్ని వేదమంత్రాలు నడుమ అర్చకులు నిర్వహిం చారు. ఈ కల్యాణోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన భారీ అన్న సమారాధన కార్యక్రమానికి భక్తులు తరలి వచ్చారు. స్వామివారిని సాయంత్రం వీధుల్లో ఘనంగా ఊరేగింపు కార్యక్రమం నిర్వహించారు. గోవింద నామస్మరణతో డొంకాడ గ్రామం మారుమ్రోగింది. ఈ కళ్యాణోత్సవానికి పెద్ద ఎత్తున గ్రామ ప్రజలు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## ఆయన ఆశయాలే మా అందరికీ శ్రీరామరక్ష -ఘనంగా ఎన్టీఆర్ వర్ధంతి..!

నక్కపల్లి, జనవరి 18, ప్రభాతవార్త



స్వర్గీయ నందమూరి తారక రామారావు ఆశయాలే ఈనాడు మా అందరికీ శ్రీరామరక్షని మండల తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు వైబోయిన వెంకటరమణ, మాజీ జడ్పిటిసి జిల్లా పార్టీ ఉపాధ్యక్షులు కురందాసు నూకరాజు, మం డల టిడిపి నాయకులు కర్రి వెంకట సత్య నారాయణ (కేవీ), పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు అద్దూరి లోవరాజు సంయుక్తంగా అన్నారు. నందమూరి తారక రామారావు 36వ వర్ధంతి సందర్భంగా నక్కపల్లి ఆర్టీసీ కాంప్లెక్స్ వద్ద ఉన్న ఆయన విగ్రహానికి తెలుగుదేశం పార్టీ మండల శాఖ అధ్యక్షులు కొప్పుశెట్టి వెంకటేష్ నాయకత్వంలో మండల పార్టీ ఉపాధ్యక్షులు వైబోయిన వెంకటరమణ, పట్టణ అధ్యక్షులు అద్దూరి లోవరాజు ఆధ్వర్యంలో పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. కొద్ది సమయం నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు మీగడ సత్యనారాయణమూర్తి, సిహెచ్ఆర్ఎస్ఎన్ రాజు (పెంకల రాజు), వెలగా శ్రీనివాసరావు, పిక్కి కోదండరావ్, బీసీ నాయకులు కోసూరు శ్రీనివాసరావు, నడిగట్ల వెంకట రమణ, పెద్దిరెడ్డి రమేష్, కర్రీ ఆంజనేయులు, కక్కిరాల సురేష్, నున్న కాశీ విశ్వనాథ్, అల్లాడ తాతారావు, సన్యాసిరావు, మాజీ సర్పంచ్ వెదుళ్ళ పాపారావు, అద్దూరి భూషణం, పచ్చిపులుసు నాగేశ్వరరావు, రమేష్, కర్రీ సుబ్బారావు, ఓసిపల్లి సత్యం, దేవుడు తదితరులు ఉన్నారు.

## వెంకటేశ్వర స్వామిని దర్శించుకున్న వీసం కుటుంబీకులు



నక్కపల్లి, జనవరి 18, ప్రభాతవార్త

మండలంలోని డొంకాడ గ్రామంలో శనివారం ప్రతిష్టాత్మక నిర్వహించిన వెంకటేశ్వర స్వామి కళ్యాణోత్సవంలో భాగంగా స్వామివారిని రాష్ట్ర కాపు కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ వీసం రామకృష్ణ, మండల పరిషత్ ఉపాధ్య క్షులు నానాజీ, దేవి, ఉప సర్పంచ్ అచ్చి రాజు, శ్రీనివాసరావులు దర్శించుకున్నారు. ఈ సందర్భంగా నిర్వాహకులు స్వామివారి చిత్రపటాన్ని వారికి అందజేశారు. వారితోపాటు అల్లాడ కొండబాబు, గొడుగుల బంగార్రాజులు దర్శించుకున్నారు.

## రీ-సర్వే పైలట్ ప్రాజెక్టుగా లచ్చన్నపాలెం

మాకవరపాలెం జనవరి 18 ప్రభాతవార్త



ఆంధ్రప్రదేశ్ రీ-సర్వే ప్రాజెక్టు ద్వారా రెవెన్యూ సమస్యలు పరిష్కారం అవుతాయని ఇన్స్పెక్టర్ ఆఫ్ సర్వేర్ ఎం.ఆర్.పి బాబు అన్నారు. ఈ మేరకు శనివారం మండలంలోని పైడిపాల రెవిన్యూ లచ్చన్నపాలెంలో రీ- సర్వే గ్రామసభ - అవగాహన కార్యక్రమం జరిగింది. మండల డిప్యూటీ తహసిల్దార్ సోమశేఖర్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో బాబు రీ సర్వే పై రైతులకు అవగాహన కలిగించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా పైలట్ ప్రాజెక్టు కింద మండలానికి ఒక గ్రామం ఎంపిక చేయడం జరిగిందన్నారు. మాకవరపాలెం మండలం సంబంధించి పైడిపాల రెవిన్యూ పరిధిలోని లచ్చన్నపాలెం గ్రామాన్ని పైలట్ ప్రాజెక్టుగా ఎంపిక చేయడం జరిగిందన్నారు. జనవరి 20వ తేదీ నుంచి ప్రారంభమయ్యే జరిగే విధానము, రైతులకు ఏ విధంగా ఉపయోగపడుతుంది సర్వే అధికారులు వివరించారు. లచ్చన్నపాలెం గ్రామ పెద్దలు పోతల రాంబాబు మాట్లాడుతూ గౌరవ ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు ఆదేశాల మేరకు లచ్చన్నపాలెంలో భూములు రీ- సర్వే ప్రారంభమవుతుందన్నారు. గత కొన్నాళ్లుగా భూ సమస్యల పరిష్కారం కాలేదని, తద్వారా రైతులు నానా అవస్థలు పడుతున్నట్లు రాంబాబు తెలిపారు. రైతు సమస్యలను అయ్యన్నపాత్రడు దృష్టికి తీసుకెళ్లడంతో నర్సీపట్నం ఆర్డీవో వివి రమణ స్పందించి సర్వే ప్రక్రియ ప్రారంభించడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. లచ్చన్న పాలెం రైతులకు చెందిన భూములను పూర్తిస్థాయిలో సర్వే నిర్వహించి రైతులకు న్యాయం చేయాల్సిందిగా రాంబాబు రెవెన్యూ అధికారులను కోరారు. కార్యక్రమంలో మండల సర్వేలు బి.వెంకటేశ్వరరావు డిప్యూటీ తహసిల్దార్( సర్వే) కృష్ణమూర్తి, సచివాలయ సర్వే శేఖర్, లచ్చన్నపాలెం సర్పంచ్ పోతల రామలక్ష్మి, మాజీ ఎంపీటీసీ బొడ్డు దేముడు అధిక సంఖ్యలో లచ్చన్నపాలెం రైతులు ప్రజలు పాల్గొన్నారు.




## స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో స్థాయి అధికారులు

నక్కపల్లి, జనవరి 18, ప్రభాతవార్త



స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ కార్యక్రమంలో భాగంగా శనివారం మండల పరిషత్ ఆవరణలో ఎండిఓ ఇందుకూరి సీతా రామరాజు ఆధ్వర్యంలో మండల స్థాయి అధికారులు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచారు. కార్యాలయంలో ఉన్న పూజలను దులిపి శుభ్రం చేశారు. ఇదే కాకుండా మండలంలోని పెద్ద దొడ్డి గళ్ళు, చిన్న దొడ్డిగళ్ళు, ఎన్. నర్సాపురం పంచాయతీలతోపాటు అన్ని పంచాయతీ పరిధిలో స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివాన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమ సందర్భంగా ప్రతిజ్ఞ చేశారు. కార్యాలయాలతో పాటు మిగతా ప్రాంతాలను శుభ్రం చేశారు. ఈ కార్యక్రమంలో ఆ గ్రామ సర్పంచులతోపాటు కార్యదర్శులు ఈవోపీఆర్డి మజ్జి శ్రీనివాసరావు, పీవీపీ రాజశేఖర్ లతోపాటు అధికారులు ఉన్నారు.

## ప్రశాంతంగా రీ సర్వే గ్రామసభ అవగాహన ర్యాలీ



నక్కపల్లి, జనవరి 18, ప్రభాతవార్త

స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ కార్యక్రమంలో భాగంగా శనివారం మండల రెవెన్యూ ఆవరణలో ఎండిఓ తాసిల్దార్ ఆర్. నరసింహమూర్తి ఆధ్వర్యంలో రెవెన్యూ సాయి అధికారులు పరిసరాలను పరిశు భ్రంగా ఉంచారు. కార్యాలయంలో ఉన్న పూజలను దులిపి శుభ్రం చేశారు. ఇది ఇలా ఉండగా పైలట్ గ్రామమైన మండలంలోని గుల్లిపాడు గ్రామంలో జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు రీ సర్వే గ్రామసభను నిర్వహించి అవగాహన ర్యాలీ చేపట్టారు. అనంతరం గ్రామసభ నిర్వహించి భూములపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో రి సర్వే డిప్యూటీ తాసిల్దార్ బాలరాజు దొర, మండల సర్వేయర్ పొడగట్ల సత్తిబాబు, రెవిన్యూ ఇన్స్పెక్టర్ కన్నబాబు, తోపాటు ఎంపిటిసి, సర్పంచ్, రెవిన్యూ కార్యదర్శి తదితరులు పాల్గొన్నారు.

## రోగులకు రొట్టెలు, పండ్లు పంపిణీ

అనకాపల్లి, జనవరి 18, ప్రభాతవార్త



తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు, కీర్తిశేషులు నందమూరి తారక రామారావు 29వ వర్ధంతి సందర్భంగా అనకాపల్లి జిల్లా ఎన్టీఆర్ ఏరియా ఆసుపత్రిలో మాజీ శాసన మండలి సభ్యులు బుద్ద నాగ జగదీశ్వ రరావు ఆధ్వర్యంలో 150 మంది రోగులకు రొట్టెలు, పళ్ళు తెలుగుదేశం పార్టీ శ్రేణులు పాల్గొని పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కుప్పిలి జగన్మోహన్, బోడి వెంకట్రావు, కాండ్రేగుల సత్యనారాయణ, మల్ల గణేష్, దొడ్డి జగదీష్, కర్రీ మల్లేశ్వరరావు, విల్లూరి రమణ బాబు, బొడ్డేడ దేవయ్య, బుద్ద కాశీ మాస్టర్, బుద్ధ లక్ష్మీ అప్పారావు, శ్రీకాకుళం గణపతి వీపురాజు విల్లూరి అప్పలనాయుడు, కొమ్మర్తి నారాయణ, సూరిశెట్టి బల్లమ్మ, పెంటకోట శివరాం, సారిపల్లి శ్రీనివాసరావు, పెంటకోట వరప్రసాద్, దోసపత్ని గంగాధర్, కాండ్రేగుల అప్పల నరసయ్య, సారిపల్లి శ్రీనివాసరావు, బుద్ధ భువనేశ్వరరావు, బొడ్డేడ నూకరాజు, బుద్ధ విశ్వనాథం, బుద్ధ మహాలక్ష్మి నాయుడు, నాదముని ఫణీంద్ర తదితరులు పాల్గొన్నారు.

## ఐదేళ్ల వైసిపి పాలనలో జవాబుదారితనంను దూరం

### టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చింతకాయల విజయ్



నర్సీపట్నం, జనవరి 18,ప్రభాతవార్త

గత వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఐదేళ్ల పాలనలో జవాబుదారీతనానికి దూరంగా ఉందని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చింతకాయల విజయ్ ఆరోపించారు. నాతవరం మండలం తాండవ రిజర్వాయర్లో నూతన నీటి సంఘం చైర్మన్, వైస్ చైర్మన్, డైరెక్టర్లు, డిసి సభ్యులతో నిర్వహించిన సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా విజయ్ మాట్లాడుతూ గత వైసిపి పాలనలో పండిన పంట కొనే నాధుడు లేకుండా పోయిందని, తాండవ జలాశయానికి చైర్మన్ కూడా నియమించలేకపోయారన్నారు. రైతులు చెల్లించవలసిన ఇన్సూరెన్స్ డబ్బులు కూడా చెల్లించకుండా పచ్చి అబద్ధాలు ఆడినట్లు ఆరోపించారు. 56 వేల ఎకరాలకు నీరు అందించే తాండవ. జలాశయం నుంచి కేవలం 22 వేల ఎకరాలకు మాత్రమే నీరు అందించగలిగారు. ఇది రైతులపై వారి చిత్తశుద్ధిని క్షణంలోనే అర్థం చేసుకోవచ్చని అన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే 13 కోట్లు తాండవ జలాశయానికి మంజూరు చేయడం జరిగిందని తెలిపారు. వైసిపి పాలనలో గేట్ల మరమ్మతులకు కేవలం 7 లక్షలు కూడా ఖర్చు పెట్టలేకపోయారని విమర్శించారు. పోలవరం ఎడమ కాలువ నుంచి తాండవ లిఫ్ట్ ప్రాజెక్టు అమలుకై స్పీకర్ అయ్యన్నపాత్రుడు ఎంతో కృషి చేస్తున్నారని, ఆ ప్రాజెక్టు త్వరలో ప్రారంభమవుతుందని అన్నారు. అలాగే చోడవరం ప్రాంతంలో సుజల స్రవంతి ప్రాజెక్టు నిర్మాణం జరుగుతుందని చెప్పారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 8 నెలల్లోనే నిప్పాన్ స్టీల్ ప్లాంట్, విశాఖ స్టీల్ ప్లాంట్‌కు 11 వేల కోట్లు నిధులు మంజూరు చేసినట్లు వివరించారు. గ్రామీణ రోడ్ల అభి వృద్ధికి నిధులు కూడా కేటాయించినట్లు చెప్పారు. ఈ సమావేశంలో తాండవ చైర్మన్ కరక సత్య నారాయణ, వైస్ చైర్మన్ జోగుబాబు, మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు నందిపల్లి వెంకటరమణ, డీఈ అనురాధ, ఈఈ భాలసూర్యం, తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

## నర్సీపట్నం డీఎస్పీ మోహన్ బదిలీ

నర్సీపట్నం, జనవరి 18,ప్రభాతవార్త



నర్సీపట్నం డీఎస్పీగా పని చేస్తున్న జీఆర్ఆర్.మోహన్ బదిలీ అయ్యారు. ఈ మేరకు ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. మోహన్ గత ఏడాది కాలంగా ఇక్కడ పని చేస్తున్నారు. ఆయన హయాంలో ఎన్నో క్లిష్టమైన కేసులను పరిష్కరించినందుకు అధికారుల ప్రశంసలు అందుకున్నారు. సార్వత్రిక ఎన్నికలు ప్రశాంతంగా జరగడానికి కృషి చేశారు. ఆయన స్థానంలో బొబ్బిలిలో డీఎస్పీగా పని చేస్తున్న పోతురెడ్డి శ్రీనివాసరావును ఇక్కడ నియమించింది. ఈయన తొందరగా ఇక్కడ డీఎస్పీగా బాధ్యతలు చేపట్టనున్నారు.



## పేదల ఆశాజ్యోతి ఎన్టీఆర్

అనకాపల్లి, జనవరి 18, ప్రభాతవార్త

తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నంద మూరి తారక రామారావు 29వ వర్ధంతి అనకాపల్లి పార్లమెంట్ కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు బత్తుల తాతయ్య బాబు, రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి బుద్ధ నాగ జగదీశ్వరరావు ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు. రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి దాడి రత్నాకర్, పార్లమెంట్ మీడియా కోఆర్డినేటర్ కొణతాల వెంకటరావు, నోబుల్ టీచర్స్ అసోసియేషన్ జిల్లా గౌరవ అధ్యక్షులు కాండ్రేగుల సత్యనారాయణ పాల్గొని భారీ గజమాలను వేసి అమర్ రహే ఎన్టీఆర్ నినాదాలతో ఘనమైన నివాళులర్పించారు. తెలుగువారి ఆత్మగౌరాన్ని ప్రపంచ ప్రపంచానికి చాటి చెప్పిన మహనీయు లని బడుగు బలహీన వర్గాలకి ఆశాజ్యోతి అని కొనియాడారు. జాతీయ అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు పొందిన నందమూరి తారక రామారావుకి భారతరత్న ఎన్డీఏ ప్రభుత్వం తక్షణమే ప్రకటిం చాలని తాతయ్య బాబు నాగ జగదీష్ ప్రధాని మోడీకి విజ్ఞప్తి చేశారు. మల్ల గణేష్, కుప్పిలి జగన్, మల్ల శివన్నారాయణ, కర్రీ గోపి, పెంటకోట శివరాం, బుద్ధ మహాలక్ష్మి నాయుడు, గుడాల సత్యనారాయణ, కోట్ని ఉమా, వేదుల సూర్యప్రభ, కూరాకుల భారతి, శంకర్ల పద్మలత పివి రమణ ఎలమంచిలి బంగారు రాజు బుద్ధ కాశీ విశ్వనాథ్, విల్లూరి రమణబాబు, బోడి వెంకటరావు, కోట్ని రాంబాబు పాల్గొన్నారు.

## ఆదివాసి ట్రస్ట్ ఆధ్వర్యంలో చేయూత

### కాలేయం సమస్యతో బాధపడుతున్న గిరిజనుడికి భరోసా

నూడెంకొత్తవీధి, జనవరి 18, (ప్రభాతవార్త)



మండలంలో వనసర్తి గ్రామానికి చెందిన కొర్రా సీతన్న అనే గిరిజనుడు కాలేయం సంబంధిత సమస్యతో గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో మంచాన పడ్డాడు. ఆర్థిక సమస్యల కారణంగా ఆసుపత్రికి వెళ్లలేక ఇంటికే పరిమితమ య్యాడు. కుటుంబ పెద్ద అనారోగ్యంతో బాధపడుతుండడంతో ఏమి చేయాలో దిక్కు తోచక నిశ్చయ స్థితిలో ఉన్న ఆ కుటుంబం ఆదివాసి ట్రస్ట్ సభ్యులను ఆశ్రయించారు. ఇటీవల కాలంలో గిరిజనుల సమస్యలపై గళం విప్పుతూ అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న వారికి ట్రస్ట్ నిధులతో ఆదుకుంటున్న ఆదివాసి ట్రస్ట్ చైర్మన్ కేబీ పడాల్ దృష్టికి విషయం తెలిసింది. తక్షణమే ఆయన స్పందించారు. బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేస్తూ ఆదివాసి ట్రస్ట్ హెల్త్ కార్డు ద్వారా మెరుగైన వైద్యం కోసం విశాఖపట్నం కార్పొరేట్ ఆసుపత్రికి పంపించారు. అయినవారే కాదని రోజుల్లో మేమున్నామంటూ భరోసా కల్పించి చేయూతనిస్తున్న ఆదివాసి ట్రస్ట్ చైర్మన్ కేబీ పడాల్‌ను పలువురు అభినందించారు. ఆయన సేవలు గిరిజనులకు ఎంతో అవసరమని కొనియాడారు.

## కూనవరంలో ఘనంగా ఎన్టీఆర్ వర్ధంతి

కూనవరం, జనవరి 18, (ప్రభాతవార్త)



తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ దివంగత ముఖ్య మంత్రి నందమూరి తారక రామారావు 29వ వర్ధంతిని అల్లూరి జిల్లా కూన వరంలో టిడిపి శ్రేణులు ఘనంగా నిర్వ హించారు. ముందుగా ఎన్టీఆర్ విగ్రహా నికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లు అర్పించారు. ఈ కార్యక్రమానికి ప్రముఖ ఆయుర్వేద వైద్యులు డివిజన్ పార్టీ నాయకులు డాక్టర్ జమాల్ ఖాన్ హాజరయ్యారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడారు. సమాజమే దేవాలయం.. ప్రజలే దేవుళ్ళు అన్న స్ఫూర్తిని రాజకీయాలకు పరిచయం చేసిన మహోన్నత వ్యక్తి అని కొనియాడారు. సంక్షేమ పథకాలను అమలు చేయడంలో శ్రీకారం చుట్టిన మహా నాయకుడని కీర్తించారు. ఆంధ్రుల ఆరాధ్య దైవమని, ఒక పురుషుడుగా కీర్తి గడించారని అన్నారు. అనంతరం ఆసుపత్రిలోని రోగులకు పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో అరకు పార్లమెంట్ అధికార ప్రతినిధి ఎడవల్లి భాస్కర్ రావు, మండల పార్టీ అధ్యక్షులు బరపాటి ప్రకాశరావు, మాజీ ఎంపీపీ పాడియం అప్పారావు, మాజీ జడ్పిటిసి ఎడవల్లి కన్యకా పరమేశ్వరి, మండల నాయకులు గాదేసుల ప్రేమ్కుమార్, పలకాని ఉమ, షరీఫ్, గద్దిపాటి ప్రసాద్, గాదేసుల రంజిత్, రసూల్, నోముల సత్యనారాయణ, బందారు శివయ్య, చదలవాడ ప్రతాప్, శివ, శివయ్య, నాగేశ్వరరావు, సర్వేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## చిన్నారి వైద్యానికి ఎమ్మెల్యే ఆర్థిక సహాయం

రాజవొమ్మంగి, జనవరి 18, (ప్రభాతవార్త)



మండలంలోని చిన్నయ్యపాలెం గ్రామ శివారులో నివాసం ఉంటున్న నిరుపేద గిరిజన కుటుంబంలో జన్మించిన గెమ్మెల మౌనిక 6 డెంగ్యూ వ్యాధి గురై కాకినాడ ప్రభుత్వ సామాన్య ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న నేపథ్యంలో విషయం తెలుసుకొని బాలిక వైద్య ఖర్చుల నిమిత్తం సహృదయంతో రంపచోడవరం ఎమ్మెల్యే మిరియాల శిరీషా దేవి, విజయభాస్కర్ దంపతులు శనివారం రూ 5 వేలు ఆర్థిక సహాయం అందజేశారు. డెంగ్యూ వ్యాధి గురైన బాలిక మౌనిక గత నాలుగు రోజుల నుండి కాకినాడ ప్రభుత్వ సామాన్య ఆసుపత్రిలో చికిత్స పొందుతుంది. బాలిక ఆరోగ్య పరిస్థితిని మౌనిక తల్లిదం డ్రులు గెమ్మెల పెంటయ్య,రాధ లను రంపచోడవరం నియోజకవర్గం తెలుగు యువత అధ్యక్షులు మఠం విజయభాస్కర్ అడిగి తెలుసుకున్నారు.అధైర్య పడవద్దని అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.ఆర్థికంగా ఆదుకున్నందుకు ఎమ్మెల్యే మిరియాల శిరీష దేవి, విజయభాస్కర్ దంపతులకు మౌనిక తల్లిదండ్రులు కృతజ్ఞతలు తెలియజేశారు.



## మద్యం అధికధరలు అవాస్తవం సుమీ..!

కొయ్యూరు, జనవరి18, (ప్రభాతవార్త)

మండల కేంద్రమైన రాజేంద్రపాలెం కులశేఖర్ వైన్స్ షాపులో మద్యాన్ని అధిక ధరలకు విక్రయిస్తున్నారంటూ జరుగుతున్న ప్రచారంలో వాస్తవం లేదని నిర్ధారణ అయింది. ఈ సంక్రాంతి పండగ సందర్భంగా విక్రయాలు అధికమవడంతో ఒక దశలో మద్యం స్టాక్ కొరత ఏర్పడింది. ఈ క్రమంలో కొంతమంది స్థానికులు మద్యం కొలుగోలుకై పోటీ పడిన తరుణంలో కొంతమందికి మద్యం కొరత ఏర్పడింది. ఇదే సమయంలో యజమాని కూడా లేకపోవడంతో సేల్స్ బాయ్ అరువు ఎట్టి పరిస్థితుల్లో లేదని చెప్పడంతో ఆగ్రహించిన కొంతమంది కొనుగోలుదారులు ఉద్దేశపూర్వకం గానే మద్యం అధిక ధరలకు విక్రయిస్తున్నారంటూ తప్పుడు ప్రచారం చేసినట్లు తెలిసింది. ఈ విషయమై సేల్స్ బాయ్ పల్లోజు సూరకాంతారావు వివరణ కోరగా- వరుసగా పండగ రెండు రోజులు మద్యం డిపోలు సెలవు కావడంతో మద్యం స్టాక్ కొరత ఏర్పడిందని, మద్యం అధిక ధరలకు విక్రయించారనడంలో ఎటువంటి వాస్తవం లేదని వివరణ ఇచ్చారు.

## ఘనంగా ఎన్టీఆర్ వర్ధంతి

డుంబ్రిగుడ రూరల్, జనవరి 18, (ప్రభాతవార్త)



మండల కేంద్రంలో దివంగత మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు వర్ధంతి వేడుకలను శనివారం దుమ్ముగూడ మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూల మాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షుడు సుబ్బారావు మాట్లాడుతూ పార్టీని స్థాపించి మంచి ముఖ్యమంత్రిగా ఎన్నో పేరు ప్రతిష్టలు తెచ్చుకున్నారు. ఎన్టీఆర్ అడుగుజాడల్లో నడవాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు ఎం. స్వామి,ఎంపీటీసీ గీత, మాజీ ఎంపీపీ దన్నిరావు, నిరీక్షణ రావు, సింహాద్రి, తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ రహదారి భద్రతా మాసోత్సవాల పోస్టర్‌ను ఆవిష్కరించిన ఐటీడీఏ పీవో

చింతూరు, జనవరి 18, (ప్రభాతవార్త)



జాతీయ రహదారి భద్రత మాసోత్సవ పోస్టర్‌ను శనివారం చింతూరు ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి అపూర్వ భరత్ చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈనెల 16 నుండి ఫిబ్రవరి 15 వరకు రహదారి భద్రత కార్యక్రమాలు నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమంలో చింతూరు మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ బి. చెల్లారావు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## కొయ్యూరులో ఘనంగా ఎన్టీఆర్ వర్ధంతి

కొయ్యూరు, జనవరి18, (ప్రభాతవార్త)



మండలంలోని రాజేంద్ర పాలెంలో టీడీపీ రాష్ట్ర కార్యదర్శి, జీసీసి మాజీ చైర్మన్ ఎంవివి ప్రసాద్ ఆధ్వర్యంలో పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి ఎన్టీఆర్ 29వ వర్ధంతిని ఘనంగా నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఎంవివి ప్రసాద్ మాట్లాడుతూ పేదరిక నిర్మూలనకు అనేక సంక్షేమపథకాలు తీసుకొచ్చిన యుగపురుషుడు ఎన్టీఆర్ అని, బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి పాటుపడిన నాయకుడని, గిరిజనుల కోసం ప్రత్యేకంగా ఐటీడీఏలను, గురుకుల పాఠశాలలను స్థాపించారని అన్నారు. అటుపై నిరుపేద వృద్ధులకు చీరలు పంపిణీ చేసారు. సర్పంచులు మాకాడ బాలరాజు, జె.వెంకటలక్ష్మి, పీటా సింహాచలం నేతలు మట్టపర్తి అప్పలరాజు, ఉండా నాగేశ్వరరావు, బాసి, కాకూరు చంద్రరావు, స్థానికనేతలు మేడిబోయిన చిన్న, పాల్గొన్నారు. కాగా మండలంలోని ఎం.మాకవరంలో గొలిసింగి సత్యనారాయణ, కొర్రు రామమూర్తి, పొటుకూరి సన్యాసిరావు, కొర్రు పుల్లయ్య ఆధ్వర్యంలో వర్ధంతి వేడుకలు నిర్వహించారు.

## చికిలింతలో మలేరియా పాజిటివ్ కేసు నమోదు

రాజవొమ్మంగి, జనవరి 18, (ప్రభాతవార్త)



చికిలింత గ్రామంలో మలేరియా పాజిటివ్ కేసు నమోదు అయినట్లు వైద్యులు తెలిపారు. చికిలింత గ్రామానికి చెందిన జేడెం దుర్గా ప్రసాద్ ఈనెల 16 తేదీన జ్వర ంతో పి.హెచ్.సి రావడం జరి గింది. పి.హెచ్.సిలో వైద్యసేవలు రెండు రోజులు అందించడం జరిగింది. ఆసమయంలో జరిపిన పరీక్షల్లో నిర్ధారణ కావడంతో శనివారం దోమలమందు పిచికారి చేయించి, వైద్యశిబిరాన్ని నిర్వహించారు. ప్రతీ ఒక్కరూ దోమతెరలను వినియోగించాలని సబ్ యూనిట్ ఆఫీసర్ చీడిపల్లి ప్రసాద్ ప్రజలకు అవగాహనను కల్పించారు. చీడిపల్లి ప్రసాద్, కంచెం శామ్యూల్, మురళి, గోవింద్, రాజు, ఆశ వర్కర్లు సత్యవేణి, కాంతం పాల్గొన్నారు.

## తల్లిదండ్రులు మందలించడంతో ఆత్మహత్యకు పాల్పడిన డిగ్రీ విద్యార్థిని

పాడేరు, జనవరి 18, (ప్రభాతవార్త)



ప్రేమ వ్యవహారానికి పాల్పడుతున్న కుమార్తెను తల్లిదండ్రులు మందలించడంతో మనస్తాపానికి గురై పాడేరు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బిఏ ప్రథమ సంవత్సరం స్పెషల్ ఇంగ్లీష్ విద్యనభ్యసిస్తున్న ఎస్.కృష్ణకుమారి(19) బావిలో దూకి ఆత్మ హత్యకు పాల్పడినట్లు పాడేరు పోలీస్ ఇన్ స్పెక్టర్ డీ.దీనబంధు స్థానిక విలే కరులకు తెలిపారు. పోలీస్ ఇన్ స్పెక్టర్ డీ.దీనబంధు అందించిన వివరాలు ఈ విధంగా ఉన్నాయి.పాడేరు మండలం గొండెలి పంచాయితీ లంపేలి గ్రామానికి చెందిన ఎస్.సన్యాసిరావు కుమార్తె కృష్ణకుమారి పాడేరు డిగ్రీ కళాశాలలో ప్రథమ సంవత్సరం విద్యనభ్యసిస్తుంది. అదే గ్రామానికి చెందిన వై.సోంబాబు అనే యువకుడితో ప్రేమలో పడటంతో ఇటీవల రాత్రి సమయంలో ఇంటికి ఆలస్యంగా రావడంతో శు క్రవారం కుమార్తె కృష్ణ కుమారి నీ తల్లిదండ్రులు మందలించారు. దీంతో కృష్ణకుమారి శుక్రవారం రాత్రి ఏడు గంటల సమయంలో గ్రామ సమీపంలోనున్న బావిలో దూకి ఆత్మహత్యకు పాల్పడింది. మృతురాలు తండ్రి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి బావినుండి మృత దేహాన్ని వెలుకు తీసి పోస్టుమార్టం నిమిత్తం జిల్లా ఆస్పత్రికి తరలించినట్లు పోలీస్ ఇన్‌స్పెక్టర్ డీ.దీనబంధు తెలిపారు.

## స్వచ్ఛభారత్ కార్యక్రమం

రాజవొమ్మంగి, జనవరి 18, (ప్రభాతవార్త)



శుక్రవారం జడ్డంగి పోలీస్ స్టేషన్‌లో ఎస్.ఐ చిన్నబాబు ఆధ్వర్యంలో స్వచ్ఛభారత్ కార్యక్రమా న్ని పోలీసులు నిర్వహించారు. పోలీస్ స్టేషన్ ఆవరణలో ఉన్న చెత్త, వ్యర్థ పదార్థాలను సంచుల్లో వేసి వాటిని సుదూర ప్రాంతాలలో పారవేశారు. ప్రతీ ఒక్కరూ స్వచ్ఛభారత్‌లో భాగస్వాములు కావాలని, చెత్తలేని సమాజమే అందరి లక్ష్యమని ఎస్.ఐ అన్నారు. ఈకార్యక్రమంలో కానిస్టేబుల్ ప్రసాద్ రెడ్డి, ఏ.పి.ఎస్.పి.సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రజా భాగస్వామ్యంతోనే స్వచ్ఛాంధ్ర సాధన : జేసి డా.అభిషేక్

పాడేరు,జనవరి18, (ప్రభాతవార్త)



ప్రజల భాగస్వామ్యంతోనే స్వచ్ఛాంధ్ర సాధన సాధ్యమని సంయుక్త కలెక్టర్ డా.అభిషేక్ గౌడ పేర్కొన్నారు. స్వచ్ఛ భారత్‌లో భాగంగా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్వచ్ఛాంధ్ర -స్వచ్ఛాంధ్ర కార్యక్రమాను శనివారం స్థానిక అంబేద్కర్ కూడలి వద్ద ప్రజలు, ప్రజా ప్రతి నిధులు, అధికారులు, సిబందితో ఏర్పాటు చేసిన స్వచ్ఛ దివస్ ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వచ్ఛ దివస్ కార్యక్రమంలో భాగంగా గ్రామాలలో ఘన వ్యర్థ పదార్థాల నిర్వహణ, సంపద సృష్టి, పరిశుభ్రత కార్యక్రమాలలో ప్రజలు భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు ప్రతి నెల మూడవ శనివారం తప్పనిసరిగా స్వచ్ఛ దివస్ కార్యక్రమం నిర్వహించా ల్సి ఉందన్నారు. అదేవిధంగా ప్లాస్టిక్ రహిత జిల్లాగా తీర్చి దిద్దడానికి, ఇప్పటికే సేకరించిన ప్లాస్టిక్ ను రీ సైక్లింగ్ చేయడానికి చర్యలు తీసుకోవాలని సూచించారు. స్థానిక రైతు బజారులో నిల్వ ఉన్న చెత్తను తొలగిం చడంతో పాటు, అక్కడ దుర్గంధ భరితంగా ఉన్న కాలువలను పూడిక తీసి పరిశుభ్రం చేయించారు. ముందుగా అంబేద్కర్ కూడలి వద్ద హాజరైన వారందరూ మానవ హారంగా ఏర్పడి ప్రముఖుల ప్రసంగాలను విని అవగాహన కల్పించి స్వచ్ఛాంధ్ర, స్వచ్ఛ దివస్ ప్రతిజ్ఞ చేయించారు. జీసీసి చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ ప్రసంగించారు.ఈ కార్య క్రమంలో సబ్ కలెక్టర్ సౌర్యమాన్ పటేల్, జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ వి.కాంతమ్మ, మాజీ మంత్రి మణి కుమారి, మాజీ ఎంపిపి బి. విజయ రాణి, జీసీసి డైరెక్టర్ బి.నాగరాజు, స్థానిక సర్పంచ్ కె.ఉషారాణి, కొట్టగుల్లిసుబ్బారావు, సర్పంచులు పాండురంగ స్వామి, పార్వతమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## పాడేరు డీఎస్పీ కె.ప్రమోద్‌కు ఆళ్లగడ్డ బదిలీ

### పాడేరు డీఎస్పీగా షేక్ షాబాజ్ అహ్మద్ నియామకం

పాడేరు,జనవరి18, (ప్రభాతవార్త)



అల్లూరి జిల్లా పాడేరు సబ్ డివిజనల్ పోలీస్ అధికారిగా(డీఎస్పీ) విధులు నిర్వహిస్తున్న కొల్లిపూడి ప్రమోద్‌ను ఆళ్లగడ్డ డీఎస్పీ గా బదిలీ చేస్తూ డిజిపి ఉత్తర్వులు జారీ చేసారు.అలాగే పాడేరు నూతన డీఎస్పీగా షేక్ షాబాజ్ అహ్మద్ నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసారు.పాడేరు డీఎస్పీ గా కె.ప్రమోద్ గత ఏడాది అక్టోబర్ నెల ఐదవ తేదీన బాధ్యతలు స్వీకరించిన మూడు నెలలు వ్యవధిలో డిజిపి బదిలీ చేసారు.

## డీలర్ పోస్టుల రాత పరీక్షకు పకడ్బందీ ఏర్పాట్లు ..

పాడేరు, జనవరి 18, (ప్రభాతవార్త)



చౌక దుకాణాల డీలర్ పోస్టుల రాత పరీక్ష కు పకడ్బంది ఏర్పాట్లు చేయాలని సబ్ కలెక్టర్ సౌర్యమాన్ పటేల్ పేర్కొన్నారు. స్థానిక డిగ్రీ కళాశాలలో నిర్వహించనున్న డీలర్ పోస్టుల రాత పరీక్షల ఏర్పాట్లను శనివారం ఆయన పరిశీలించారు.ఈ సం దర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 19 వ తేదీన ఉదయం 10.30 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు రాత పరీక్ష జరుగుతుందన్నారు. అభ్యర్థులకు తాగునీటి సౌకర్యం కల్పించాలని, విద్యుత్ నిరంతరాయంగా ఉండేలా చూడాలని ఆదేశించారు. పరీక్షలకు హాజరయ్యే అభ్యర్థులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు చేయాలని చెప్పారు. అభ్యర్థులు ఉదయం 9 గంటలకు పరీక్షా కేంద్రానికి చేరుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పరిపాలనాధికారి చిరంజీవి పడాల్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మాజీ సిఎం స్వర్గీయ ఎన్టీర్ 28వ వర్ధంతి

పాడేరు,జనవరి18, (ప్రభాతవార్త)



తెలుగుదేశం వ్యవస్థాపకులు, మాజీ ముఖ్యమంత్రి నట సామ్రాట్ విశ్వ విఖ్యాత పద్మశ్రీ నందమూరి తారక రామారావు 29వ వర్ధంతి, ఆంధ్ర రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు చేపట్టినటువంటి స్వర్ణాంధ్ర స్వచ్ఛంద్ర పురస్కరించుకొని అల్లూరి జిల్లా పాడేరు మేజర్ పంచాయితీలో ఉన్న స్వర్గీయ ఎన్టీర్ విగ్రహానికి మాజీ మంత్రి మత్స్యరాస మణి కుమారి, పాడేరు మేజర్ పంచాయితీ సర్పంచ్ కొట్టగుల్లి ఉషారాణి, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి కొట్టగుల్లి సుబ్బారావు,జీసీసి డైరెక్టర్ బొర్రా నాగరాజు, టూరిజం డైరెక్టర్ రమేష్ నాయుడు, మాజీ జెడ్పి ఛైర్పర్సన్ వంజంగి కాంతమ్మ,బీసీ సెల్ పాడేరు అధ్యక్షులు రొబ్బి రాము పూలదండలు వేసి ఘనంగా నివాళి అర్పించారు. అన్న ఎన్టీర్ గిరిజనుల పట్ల ప్రేమ..అభివృద్ధి పనులు తెలుగుదేశం పార్టీ చేపట్టిన పనులు స్మరించు కుంటూ ఎన్టీర్ అన్నను గౌరవిస్తూ ఎన్టీర్ అమరహే..టిడిపి జిందాబాద్ అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేసారు. మాజీ మంత్రి మత్స్యరాస మణికుమారి, పాడేరు మేజర్ పంచాయితీ సర్పంచ్ కొట్టగుల్లి ఉషారాణి, జీసీసి డైరెక్టర్ బొర్రా నాగరాజు, టూరిజం డైరెక్టర్ రమేష్ నాయుడు, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి కొట్టగుల్లి సుబ్బారావు, మాజీ జెడ్పి ఛైర్పర్సన్ వంజంగి కాంతమ్మ, బీసీ సెల్ పాడేరు అధ్యక్షులు రొబ్బి రాము, తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు, ప్రజలు,ఎన్టీర్ అభిమానులు భారీ ఎత్తున హాజరై ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారని రాష్ట్ర కార్యదర్శి కొట్టగుల్లి సుబ్బారావు తెలిపారు. ఆర్టీసీ కాంప్లెక్స్ రోడ్డు మణికంఠ లాడ్జ్ ఎదురుగా ఉన్న స్వర్గీయ ఎన్టీర్ విగ్రహం వద్ద టిడిపి రాష్ట్ర కార్యదర్శి కొట్టగుల్లి సుబ్బారావు ఆధ్వర్యంలో ఎన్టీర్ 29వ వర్ధంతి ఘనంగా నిర్వహించారు. ఎన్టీర్ విగ్రహానికి మాజీ మంత్రి మత్స్యరాస మణికుమారి, పాడేరు మేజర్ పంచాయితీ సర్పంచ్ కొట్టగుల్లి ఉషారాణి, కొట్టగుల్లి సుబ్బారావు తదితరులు పూలదండలు వేసి ఘనంగా నివాళులు అర్పిం చారు. మాజీ జిల్లా ఛైర్పర్సన్ కాంతమ్మ,రామ్ నాయుడు,కోడా వెంకట సురేష్ కుమార్ పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.




## సర్దార్ వల్లభాయ్ పటేల్, పొట్టి శ్రీరాములు పోరాటం మరువలేనిది

### రాష్ట్ర గిరిజన సహకార సంస్థ చైర్మన్ మాజీ మంత్రి అరకు పార్లమెంట్ అధ్యక్షులు కిడారి శ్రావణ్ కుమార్

పాడేరు,జనవరి18, (ప్రభాతవార్త)



అల్లూరి సీతారామరాజు జిల్లా కేంద్రంలో స్వాతంత్ర సమర యోధులు సర్దార్ వల్లభాయ్ పటేల్ ఆంధ్ర రాష్ట్ర అవతరణ కై ఉద్యమం చేసిన పొట్టి శ్రీరాములు వర్ధంతి సందర్భంగా వారి చిత్రపటానికి పూలు వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా రాష్ట్ర గిరిజన సహకార సంస్థ చైర్మన్, మాజీ మంత్రి అరకు పార్లమెంట్ అధ్యక్షులు కిడారి శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ భారత దేశ స్వాతంత్ర్య ఉద్యమంలో సర్దార్ వల్లభాయ్ కీలక పాత్ర పోషించారు అని దేశ ప్రజల సంక్షేమం కోసం అనేక ఉద్యమాలు చేశారు అని 1942 క్విట్ ఇండియా ఉద్యమంలో బ్రిటిష్ వారికి వ్యతిరేకంగా జరిగిన ఉద్యమంలో చురుగ్గా పాల్గొన్నారు అని భారత రాజ్యాంగ సభ్యుడిగా ఉన్నారు అని అలాగే రాజ్యాంగ సభలో ప్రాథమిక హక్కుల సభ్యుడు గా పని చేశారు అని దేశం కోసం బ్రిటిష్ వారితో చేసిన ఉద్యమం మరువలేనిది అని వారి ఉద్యమం ఫలితం గానే దేశానికి స్వాతంత్ర్యం వచ్చింది అని అలాగే పొట్టి శ్రీరాములు ఆంధ్ర రాష్ట్ర అవతరణకు స్వాతంత్ర ఉద్యమ తరహాలో పోరాటం చేశారు అని మహాత్మా గాంధీతో కలిసి క్విట్ ఇండియా ఉద్యమంలో పాల్గొన్నారు అని పొట్టి శ్రీరాములు పోరాటం ఫలితం గానే ఆంధ్ర రాష్ట్రం ఏర్పడింది అని వారి త్యాగాలు మరువలేనివి అని రాష్ట్ర గిరిజన సహకార సంస్థ చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ కొనియాడారు. మాజీ జీసిసి చైర్మన్ శెట్టి లక్ష్మణుడు, ఎంపీటీసీ మహేశ్వరరావు, సర్పంచ్ పాంగి పాండు రంగ స్వామి, మాజీ ఎంపీటీసీ దేముడు మాజీ ఎంపీటీసీ సూకరాజు, మాజీ సర్పంచ్ వెంకటరావు, టీడీపీ నాయకులు త్రినాధ్ అచ్చి బాబు అశోక్ ఉన్నారు.

## అమ్మవారి తీర్థ మహోత్సవాలకు ముస్తాబు అయిన పాడేరు అమ్మవారి ఆలయం

పాడేరు,జనవరి18, (ప్రభాతవార్త)



ఉత్తరాంధ్ర జిల్లా ఆరాధ్యదేవత, మన్యప్రజలు ఇలవేల్పు పాడేరు శ్రీ మోద కొండమ్మ అమ్మవారి తీర్థ మహోత్సవాలకు అమ్మవారి ఆలయం విద్యుత్ దీపాలు అలంకరణతో ఆకర్షణీయంగా ముస్తాబు అయింది.ఈ నెల 19వ తేదీ ఆదివారం అమ్మవారు తీర్థ మహోత్సవాలకు సందర్భంగా అమ్మవారి ముఖద్వారం నుంచి ఆలయం వరకు విద్యుత్ దీపాలను ఏర్పాటు చేసారు. అలాగే అమ్మవారి ఆలయం అంతా విద్యుత్ దీపాలతో అలంకరించడంతో ప్రత్యేక ఆకర్షణీయంగా ఉంది. ఆలయంలో అమ్మవారి పెరిట ఆదివారం ప్రత్యేక పూజలు, అభిషేకాలు ఏర్పాటుకు ఆలయ కమిటీ ఏర్పాట్లు చేసింది.అలాగే అమ్మవారి దర్శనానికి వచ్చే భక్తులకు ప్రసాద పంపిణీ అలాగే సాయంత్రం ప్రత్యేక అమ్మవారి పల్లకీ ఊరేగింపు లో ముందుగుండు కాల్చుతూ నిర్వహించేందుకు కమిటీ అన్నీ ఏర్పాట్లు పూర్తి చేసింది.పల్లకీ యురేగింపు అనంతరం రాత్రి పలు సాంస్కృతిక కార్యక్రమాలు కమిటీ ఏర్పాటు చేసింది.తీర్థ మహోత్సవంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని విజయవంతం చేయాలని ఆలయ కమిటీ ప్రధాన కార్యదర్శి కిల్లు కోటిబాబు నాయుడు కోరారు.

## జిల్లా కార్యాలయం, పరిసరాలు శుభ్ర పరిచిన సమాచార శాఖ

పాడేరు, జనవరి 18, (ప్రభాతవార్త)



కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్వచ్ఛ భారత్, స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో భాగంగా శని వారం జిల్లా సమాచార పౌర సంబంధాల అధికారి వారి కార్యాలయం లో స్వచ్ఛ దివస్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా పౌర సంబంధాల అధికారి పి. గోవింద రాజులు మాట్లాడుతూ ఇక నుండి ప్రతి నెల మూడవ శనివారం అధికారులు, సిబ్బంది అందరూ కలిసి స్వంత కార్యాలయంతో పాటు కార్యాలయ పరిసరాలను శుభ్ర పరచాలని కోరారు. అదేవిధంగా కార్యాలయంలో పైళ్ళను నిభందనల ప్రకారం సకాలంలో డిస్పోజ్ చేయాలని, ఎప్పటి పనిని అప్పుడే పూర్తి చేయాలని మరుసటి రోజుకు వాయిదా వేయవద్దని సూచించారు. కార్యాలయ సిబ్బందితో స్వచ్ఛ దివస్ ప్రతిజ్ఞ చేయించారు. డివిజనల్ పిఆర్ఓ పండు రాములు, సీనియర్, జూనియర్ సహాయకులు పి.శ్రీనివాసరావు, కె.సంధ్యారాణి, టైపిస్ట్ ఇ.శ్రీనివాస రావు, రికార్డ్ అసిస్టెంట్ కె.మోహన రావు, ఆఫీసు సబార్డినేట్లు గమ్ బహదూర్, పి. వరలక్ష్మి, పాల్గొన్నారు.

## తెలుగు ప్రజల ఆత్మగౌరవం నందమూరి తారక రామారావు...

చింతపల్లి, జనవరి 18, (ప్రభాతవార్త)



తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు నందమూరి తారక రామారావు తెలుగు ప్రజల ఆత్మగౌరవానికి దేశవ్యాప్తంగా గుర్తింపును తీసుకొని వచ్చిన మహనీయుడని అరకు పార్లమెంట్ కార్య నిర్వాహక కార్యదర్శి చల్లంగి జ్ఞానేశ్వరి అన్నారు. శనివారం స్థానిక పాత బస్టాండ్ వద్ద ఎన్టీఆర్ 29వ వర్ధంతిని టిడిపి మండలాధ్యక్షుడు కిలో పూర్ణచంద్రరావు అధ్యక్షతన జరిగింది. తొలుత ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. జ్ఞానేశ్వరి మాట్లాడుతూ నేటితరం రాజకీయ లకు ఎన్టీఆర్ ఆదర్శనీయుడు అన్నారు. పార్టీపై అంకితభావం క్రమశిక్షణ పాలనాదక్షత సేవాభావం కలిగిన మహనీయుడు అన్నారు. భౌతికంగా ఆయన లేకపోయినప్పటికీ ఆయన రాష్ట్ర ప్రజలకు అందించిన సేవలు చిరస్మరణీయంగా ఉంటాయన్నారు. ఎన్టీఆర్ ఆశయ సాధనకు ప్రతి కార్యకర్త కృషి చేయా లన్నారు. టిడిపి పురోగతికి కార్యకర్తలు చిత్తశుద్ధితో పనిచేయాలన్నారు. ప్రభుత్వ పథకాలు అర్హులందరికీ అందజేసేందుకు కృషి చేయాలన్నారు. రాష్ట్రానికి సమర్థవంతమైన సీఎం నారా చంద్రబాబు నాయుడు ఒక్కరేనన్నారు. 1.26 కోట్ల టిడిపి సభ్యత్వాలను నమోదు చేసి ఎన్టీఆర్ కు ఘన నివాళిగా టిడిపి పార్టీ అందించిందన్నారు. రాష్ట్రానికి సమర్థవంతమైన పాలన అందించడానికి సీఎం చంద్రబాబు నాయుడు ఒక్కరే సమర్థుడు అన్నారు. స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలోని రోగులకు పండ్లు, రొట్టెలు, పంపిణీ చేశారు. పార్టీ జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి చల్లంగి లక్ష్మణరావు, సీనియర్ నాయకులు ప్రేమల ఆనందరావు, పెదిరెడ్ల బేతాళుడు, అంద్రాయి లక్ష్మణ్, అబ్బాయి దొర, శేషవరావు, కృష్ణవేణి, చిరంజీవి పాల్గొన్నారు.

## చింతూరులో స్వచ్ఛ ఆంధ్ర-స్వచ్ఛ దివాస్‌కు అనూహ్య స్పందన

చింతూరు, జనవరి 18, (ప్రభాతవార్త)



చింతూరులో శనివారం నిర్వహించిన స్వచ్ఛ ఆంధ్ర-స్వచ్ఛ దివాస్‌కు అనూహ్య స్పందన లభించింది. చింతూరు ఐటిడిఏ ప్రాజెక్ట్ అధికారి అపూర్వ భారత్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. చింతూరు ప్రధాన సెంటర్లో మానవహారం నిర్వహించి, బస్టాండ్ వరకు ర్యాలీ నిర్వహించారు. బస్టాండ్లో పేరుకుపోయిన ప్లాస్టిక్ వ్యర్థాలు, మద్యం సీసాలు, గడ్డి, పిచ్చి మొక్కలు, శుభ్రపరిచారు. బస్టాండ్ పరిసరాలు అధ్వాన్నంగా ఉండటంతో ఐటిడిఏ పిఓ అపూర్వ భరత్‌తో పాటు, యంపిడిఓ చైతన్య, ఉప వైద్యాధికారి డా.పుల్లయ్య, వివిధ శాఖల అధికారులు, వైద్య ఆరోగ్య శాఖ, పంచాయతీ సిబ్బంది, ఇఓఆర్ డి మోహన్, స్థానికులు పాల్గొని చెత్తను తొలగించారు. ఉత్తమ సేవలు కనబర్చిన వారికి పిఓ బహుమతులు ప్రదానం చేశారు. బస్టాండ్ పరిసరాల్లో మద్యం త్రాగితే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని యంపిడిఓను పిఓ ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన నట్లు ప్రతి నెల మూడవ శనివారం స్వచ్ఛ ఆంధ్రప్రదేశ్, స్వచ్ఛ దివస్ పాటించాలని పిఓ అందరికి సూచించారు.



## ఎన్టీఆర్‌కు ఘన నివాళి

విజయనగరం, జనవరి 18 ప్రభాతవార్త

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ ఎన్టీఆర్‌కు తెలుగుదేశం పార్టీ నాయకులు ఘనంగా నివాళులు అర్పించారు. ఎన్టీఆర్ వర్ధంతిని పురస్కరించుకుని నగరంలోని పలు ప్రాంతాల్లో టీడీపీ నాయకులు ఆయనకు ఘనంగా నివాళులు అర్పించారు. ముందుగా స్థానిక కోట జంక్షన్‌లోని ఎన్టీఆర్ విగ్రహానికి టీడీపీ పోలిట్ బ్యూరో సభ్యుడు, కేంద్ర మాజీ మంత్రి పూసపాటి అశోక్ గజపతి రాజు, విజయనగరం ఎమ్మెల్యే పూసపాటి అదితి గజపతిరాజు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం నగరపాలక సంస్థ కార్యాలయం జంక్షన్ వద్ద గల ఎన్టీఆర్ విగ్రహానికి, తరువాత కాళ్ళనాయుడు మందిరం జంక్షన్ వద్ద, కలెక్టరేట్ జంక్షన్ వద్ద గల ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ పాఠశాలలో పదో తరగతిలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన వారికి, ఐఐటి సాధించిన 12 మంది విద్యార్థులకు రెండు వేల రూపాయల చొప్పున పార్టీ తరపున ప్రోత్సాహకం అందించారు. సదరు చెక్కులను పోలిట్ బ్యూరో సభ్యుడు పూసపాటి అశోక్‌గజపతిరాజు, ఎమ్మెల్యే అదితి గజపతి రాజు చేతుల మీదుగా అందచేశారు. ఈ కార్యక్రమాల్లో ఎంపీ కలిశెట్టి అప్పల నాయుడు, టీడీపీ నాయకులు ఐవీపీ రాజు, ప్రసాదుల లక్ష్మీ వర ప్రసాద్, ప్రసాదుల కనక మహాలక్ష్మి, కనకల మురళీ మోహన్, గంటా పోలినాయుడు, పిళ్ళా విజయ్‌కుమార్ తదితరులు కూడా పాల్గొన్నారు.

## స్వచ్ఛ ఆంధ్ర, స్వచ్ఛ దివస్ దిశగా అడుగులు : జిల్లా కలెక్టర్

గరుగుబిల్లి, జనవరి 18 ప్రభాతవార్త



తోటపల్లి జట్టు సంస్థ నూతన కార్యాలయ ప్రాంగణంల స్వచ్ఛ సుందర పార్వతీపురం మన్యం జిల్లా మాస్టర్ ట్రైనీస్ శిక్షణా కార్యక్రమంలో భాగంగా జట్టు వ్యవస్థాపకులు డాక్టర్ డి.పారినాయుడు అధ్యక్షతన జిల్లాలో వంద మంది మాస్టర్ ట్రైనర్లకుపది రోజులు శిక్షణా ప్రారంభ కార్యక్రమం కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ జ్యోతి ప్రజ్వలనతో ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ శనివారం ఈ కార్యక్రమం రాష్ట్ర వ్యాప్తంగా ప్రారంభించడం జరిగిందని, అందులో భాగంగానే మన జిల్లాలో ఈ శిక్షణ కార్యక్రమం ప్రారంభించడం జరిగిందన్నారు. సామాజిక బాగస్వామ్యాన్ని ప్రోత్సహించడం ప్రజారోగ్య రక్షణకు పరిశుభ్రమైన వాతావరణం కల్పించాలన్నారు. పర్యావరణ పరిశుభ్రతపై ప్రజల్లో అవగాహన కల్పించాలన్నారు. చెత్తకుప్పలు తొలగింపు, తాగునీరు వసతులలో క్లోరినేషన్, మురుగు కాలువలు శుభ్రం చేయడం చెరువుల వద్ద చెత్త లేకుండా చూడాలన్నారు. తడి చెత్త, పొడి చెత్త వేరు చేయాలన్నారు. దీనిపై మాస్టర్ ట్రైనీలు కృషి చేయాలన్నారు. అన్ని గ్రామ పంచాయతీలను బహిరంగ మల, మూత్ర విసర్జన రహిత పంచాయతీలుగా మార్చాలన్నారు. గ్రామాల్లో 80 రోజులు ప్రత్యక్షంగా సుందర గ్రామాల రూపకల్పనలో పని చేయాలన్నారు. అప్పుడు పన అనుభవం, నైపుణ్యాలను గుర్తించడానికి ఎగ్జామ్ పరీక్ష నిర్వహించడం జరుగుతుందన్నారు. అందులో ఎంపిక చేయబడిన వారిని కార్యకర్తలుగా నియమించడం జరుగుతుందన్నారు. వారికి కొంత గౌరవ వేతనం చెల్లించడం జరుగుతుందన్నారు. భవిష్యత్‌లో అనేక రోగాలు ప్రబలే అవకాశం ఉందని ఇప్పుడు పర్యావరణ కార్యకర్తలు, సమాజం మేల్కొనకపోతే ప్రపంచ వినాశం జరుగుతుందని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో జట్టు బావ సమైక్య ఆశ్రమ నిర్వాహకులు పద్మజ, డిఎండబ్ల్యుఎస్ స్వచ్ఛంద సేవా వ్యవస్థాపకులు శాంతి, జట్టు సిబ్బంది, మాస్టర్ ట్రైనీలు పాల్గొన్నారు.

## సినిమా థియేటర్‌పై కేసు



కొత్తవలస, జనవరి 18 ప్రభాతవార్త

అధిక ధరలకు సినిమా టిక్కెట్లు అమ్ముతున్న కొత్తవలసలోని లక్ష్మీ నరసింహ థియేటర్‌పై కొత్తవలస తహశీల్దార్ శనివారం కేసు నమోదు చేశారు. స్థానికులు అందించిన ఫిర్యాదు మేరకు కొత్తవలస తహశీల్దార్ నీలకంఠరావు, సిబ్బందితో తనిఖీ చేయగా సంక్రాంతికి వస్తున్నా సినిమా ఆన్‌లైన్‌లో టిక్కెట్లు లేకపోవడం బ్లాక్ టిక్కెట్లు అమ్ముతుండటంతో వారిని పట్టుకుని కేసు నమోదు చేసినట్లు తహశీల్దార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో విఆర్ఓ రాధాకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## తెలుగు వారి ఆత్మ గౌరవాన్ని చాటి చెప్పిన వ్యక్తి ఎన్టీఆర్

గరివిడి, జనవరి 18 ప్రభాతవార్త



తెలుగు వారి ఆత్మగౌరవాన్ని చాటిచెప్పిన మహోన్నత వ్యక్తి, పేదల అరాధ్యదైవం స్వర్గీయ ఎన్టీఆర్ అని చీపురుపల్లి ఎమ్మెల్యే కిమిడి కళా వెంకట్రావు అన్నారు. స్వర్గీయ ఎన్టీఆర్ 29 వర్ధంతి వేడుకలు స్థానిక ఎన్టీఆర్ గార్డెన్‌లో శనివారం ఘనంగా నిర్వహించారు. వర్ధంతి వేడుకల్లో ఎన్టీఆర్ విగ్రహానికి ఆయన పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలుగుజాతి గౌరవాన్ని చాటి చెప్పిన మహోన్నత వ్యక్తి ఎన్టీఆర్ అన్నారు. పాఠశాల విద్యార్థులకు మధ్యాహ్న భోజనం పథకం ఎన్టీఆర్ ప్రారంభించారని, కళాశాల విద్యార్థులకు మంత్రి నారా లోకేష్ మధ్యాహ్న భోజన పథకం అమలు చేశారని ఆయన అన్నారు. రాజకీయ సినీ రంగాల్లో మకుటం లేని మహారాజు నందమూరి తారకరామారావు అని కళా వెంకటరావు కొనియాడారు. కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర కార్యదర్శి కిమిడి రామ్‌మల్లిక్‌నాయుడు, మాజీ ఎంపిపి పైల బలరాం, టీడీపీ నాయకులు సారేపాక సురేష్, శీరపు శ్రీను, గొట్టిముక్కల సత్తిరాజు, తూట శ్రీను, బొడ్డేపల్లి ప్రసన్నకుమార్, చీపురుపల్లి నియోజకవర్గ జనసేన ఇన్‌ఛార్జి విసినిగిరి శ్రీను, వెంపడాపు రమణ పాల్గొన్నారు.



## ఘనంగా ఎన్టీఆర్ వర్ధంతి వేడుకలు

వేపాడ, జనవరి 18 ప్రభాతవార్త

మండల కేంద్రమైన వేపాడలో స్వర్గీయ నందమూరి తారకరామారావు 29వ వర్ధంతి వేడుకలను తెలుగుదేశంపార్టీ మండల అధ్యక్షుడు గొంప వెంకట్రావు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని నివాళులు అర్పించారు.

## స్వచ్ఛ ఆంధ్రప్రదేశ్‌గా తీర్చిదిద్దాలి

మెరకముడిదాం, జనవరి 18 ప్రభాతవార్త



రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్ఠాత్మకంగా ప్రతి నెల మూడో శనివారం వచ్చేవిధంగా పరిసరాల శుభ్రతపై ప్రజలకు అవగాహన కల్పించాలన్న సదుద్దేశ్యంతో స్వచ్ఛఆంధ్ర దివస్ కార్యక్రమం చేపట్టాలని పిలుపునిచ్చింది. రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన పిలుపు మేరకు మండలంలో అన్ని గ్రామ పంచాయతీల్లో స్వచ్ఛ దివస్ పరిశుభ్రతపై అవగాహన కార్యక్రమాలు చేపట్టారు. మండలంలో మేజర్ పంచాయతీ అయిన గర్భాంలో మండల అభివృద్ధి అధికారి జి. భాస్కరరావు ఆధ్వర్యంలో స్వచ్ఛ ఆంధ్ర, స్వచ్ఛ దివస్ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా పరిసరాల పరిశుభ్రత కోసం స్వచ్ఛ ఆంధ్రప్రదేశ్‌గా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తానని నాయకులు అధికారులు చేత ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం గ్రామ పురవీధుల్లో ర్యాలీగా వెళ్లి పరిసరాల పరిశుభ్రతపై నినాదాలు చేస్తూ ప్రజలకు అవగాహన కల్పించారు. గర్భాంలో మండల అధికారులు, మండల అధ్యక్ష ప్రతినిధి తాడ్డి వేణుగోపాలరావు, ఉప సర్పంచ్ తాడ్డి సత్యంనాయుడు, బుదరాయవలసలో సర్పంచ్ సారికి తమ్మినాయుడు బాలి మహేష్ తెలుగుదేశం నాయకులు రెడ్డి వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

## 29వ వర్ధంతి పక్కి గ్రామంలో ఘనంగా శంబంగి

బొబ్బిలి, జనవరి 18,ప్రభాతవార్త



మండలంలోని పక్కిగ్రామంలో మాజీ ముఖ్యమంత్రి నంద మూరి తారక రామారావు 29 వర్ధంతి మాజీ వైసిపి ఎమ్మెల్యే శంబంగి వెంకట చినప్పల నాయుడు, శంబంగి వేణు గోపాలనాయుడు ఆధ్వర్యంలో ఘననివాళులు అర్పించారు. శనివారం పక్కిగ్రామంలో మాజీ శంబంగి సోదరులు ఆధ్వర్యం లో గ్రామంలో ఉన్న ఎన్‌టిఆర్ విగ్రహానికి పూలమాలవేసి ఘననివాళులు అర్పించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్‌టిఆర్ అమరరేమే అని నినాదాలు చేస్తూ, ఉమ్మడి రాష్ట్రానికి ముఖ్యమంత్రి ఎన్‌టిఆర్ అనేక పథకాలు ప్రవేశపెట్టారని దీనితో ఎన్‌టిఆర్ ప్రజలగుండెలలో చిరస్థాయిగా నిలిచిపోయారని అన్నారు. గ్రామ ప్రజలు పెద్దలు పెద్దఎత్తున పాల్గొన్నారు.

## తెలుగు జాతి ఆత్మగౌరవాన్ని చాటిచెప్పిన వ్యక్తి ఎన్టీఆర్



చీపురుపల్లి, జనవరి 18 ప్రభాతవార్త :

ప్రపంచ వ్యాప్తంగా తెలుగు జాతి ఆత్మగౌరవాన్ని వ్యాపింప జేసిన ఏకైక వ్యక్తి ఎన్టీ రామారావు ఒక్కరే అని చీపురుపల్లి శాసనసభు ్యడు, మాజీ మంత్రి తెలుగుదేశం పార్టీ పొలిట్‌బ్యూరో సభ్యుడు కిమిడి కళావెంకట్రావు అన్నారు. ఎన్టీఆర్ రామారావు వర్ధంతి సందర్భంగా చీపురుపల్లి మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో గల ఎన్టీరామారావు విగ్రహానికి అయినా పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద బడుగు బలహీన ఆశాజ్యోతి ఎన్టీరామారావు అని ఆయన అభివర్ణించారు. కూడు గూడు గుడ్డ అనే నినాదంతో తెలుగుదేశంపార్టీని స్థాపించి పేదల సంక్షేమ అభివృద్ధి కోసం పాటుపడ్డారని ఆయన అన్నారు. పేదల కోసం ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేసి ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచారని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా చీపురుపల్లి మాజీ ఎమ్మెల్యే గద్దె బాబూరావు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి కిమిడి రామ్ మల్లిక్‌నాయుడు, చీపురుపల్లి నియోజకవర్గంలో గల గరివిడి, గుర్ల, మెరకముడిదాం, చీపురుపల్లి మండలాలకు చెందిన టీడీపీ పార్టీ మండల స్థాయి నాయకులు ప్రజాప్రతినిధులు ఎన్టీ రామారావు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా చీపురుపల్లి తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరానిన నిర్వహించారు. రక్తదాన శిబిరంలో ఎన్టీఆర్ అభిమానులు పాల్గొని స్వచ్ఛందంగా రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలో రౌతు కామనాయుడు వెన్నె సన్యాసినాయుడు, పైలబలరాం, సారిపాక సురేష్, దన్నాన రామచంద్రుడు, తాడి సన్యాసినాయుడు, గరివిడి చీపురుపల్లి, గుర్ల, మెరకముడిదాం మండలాల కార్యకర్తలు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## ఈ నెల 20 నుంచి పశు ఆరోగ్య శిబిరాలు

శృంగవరపుకోట, జనవరి 18 ప్రభాతవార్త

మండలంలోని ఈ నెల 20 నుంచి 31 వరకు పశు ఆరోగ్య శిబిరాలు రోజుకు రెండు గ్రామాల్లో నిర్వహించడం జరుగుతుందని దర్మవరం పశువైద్యాధికారిణి హేమ తెలిపారు. ఈ శిబిరాలను పశువులకు, దూడలకు, గొర్రెలు, మేకలకు, కోళ్ళకు నట్టల నివారణ మందులు ఇవ్వడం, గొర్రెల, మేకలకు టీకాలు వేయడం, గర్భకోశ వ్యాధులకు చికిత్సలు చేయడం, జబ్బుతో బాధపడుతున్న పశువులకు వైద్యం చేయడం తదితర కార్యక్రమాలు మండల పశువైద్యాధికారుల ఆధ్వర్యంలో నిర్వహించడం జరుగుతుందని ఆమె తెలిపారు. కాబట్టి ఆయా గ్రామాల రైతులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని ఆమె కోరారు.

## ఘనంగా ఎన్టీఆర్ వర్ధంతి వేడుకలు

రామభద్రపురం, జనవరి 18 ప్రభాతవార్త



స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యనిర్వాహక కార్యదర్శి చింతల రామకృష్ణ ఆధ్వర్యంలో ఎన్టీఆర్ వర్ధంతి వేడుకలు శనివారం ఘనంగా జరిగాయి. ముందుగా చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి మౌనం పాటించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలుగు రాష్ట్రాల్లో ఎన్టీఆర్ వల్లే రాజకీయ చైతన్య వచ్చిందన్నారు. ఆయన ప్రవేశపెట్టిన కిలో రెండు రూపాయల బియ్యం, పక్కా ఇల్లు నిర్మాణం వంటి పథకాలు మరువలేనివని ఆయన గుర్తు చేశారు. తెలుగుదేశంపార్టీ ఏర్పడిన తరువాత అన్ని వర్గాల వారికి సమాన న్యాయంతో హక్కులు కల్పించిన ఘనత స్వర్గీయ నందమూరి తారక రామారావుకే దక్కిందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ర్వ ఈశ్వరరావు రిటైర్డ్ ఉపాధ్యాయుడు తూముల దాలయ్య తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా ఎన్టీఆర్ వర్ధంతి

కురుపాం, జనవరి 18 ప్రభాతవార్త

తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకుడు, నట సామ్రాట్, మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారకరామారావు 29 వర్ధంతి కురుపాం మండల తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. రాష్ట్ర విప్, ఎమ్మెల్యే తోయక జగదీశ్వరి గాంధీనగర్ సెంటర్ లో ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. బడుగు, బలహీన వర్గాలు కోసం ఎన్టీఆర్ రూపొందించిన పథకాలు కొనియాడారు. ఎన్టీఆర్ ఆశయాలు సాధనకు ప్రతీ ఒక్క కార్యకర్త పని చేయాలని కోరారు. అనంతరం కురుపాం సామాజిక ఆరోగ్య కేంద్రంలో రోగులకు పండ్లు, రొట్టెలను పంపిణీ చేశారు. మండల కన్వీనర్ కె.వి. కొండయ్య, మాజీ మార్కెట్ కమిటీ అధ్యక్షుడు కోలా రంజిత్‌కుమార్, పార్టీ సీనియర్ నాయకులు దొంకాడ రామకృష్ణ, జి.వి రమణమూర్తి, కర్రి శ్రీనివాస్, ఆకుల రమేష్, కూటమి నాయకులు పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలి



గుర్ల, జనవరి 18 ప్రభాతవార్త

ఎన్టీఆర్ ఆశయ సాధనకోసం కార్యకర్తలంతా కృషి చేయాలని ఉత్తరాంధ్ర విద్యార్థి సేవ వ్యవస్థాపకులు సుంకరి రమణమూర్తి తెలిపారు. ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా పాలవలస గ్రామంలో మాజీ ముఖ్యమంత్రి, స్వర్గీయ ఎన్టీరామారావు విగ్రహానికి పాలవలస గ్రామంలో ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా రమణమూర్తి మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాలకు ఎన్టీఆర్ చేసిన సేవలు మరువలేనివని, రాష్ట్ర ప్రజలంతా ఆయన సిద్ధాంతాలకు రుణపడి ఉండాలని తెలిపారు. ఆయన హయాంలో ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు చేపట్టి అట్టడుగు ప్రజలను ఆదుకున్న ఘనత ఆయనకే దక్కుతుందని కొనియాడారు. అటు నటనలోను ఇటు ప్రజా సేవలోను చారిత్రాత్మక పాత్ర పోషించిన మహా నాయకుడు ఎన్టీఆరేనన్నారు. అటువంటి మహానేత ప్రతి ఒక్కరికి ఆదర్శనీయమని, ఆయన ఆశయాలను సాధించేందుకు ప్రతి కార్యకర్త కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశంపార్టీ నాయకులు గేదెల అప్పలనాయుడు, వల్లూరు బాస్కరరావు, సుంకరి ఉపేంద్ర, గడిగెడ్డ సాగునీటి సంఘ సభ్యులు వల్లూరు పైడితల్లినాయుడు, సుంకరి సత్యంనాయుడు తదితరులు పాల్గొన్నారు.

## దేశ రాజకీయాలను శాసించిన గొప్ప వ్యక్తి నందమూరి

పార్వతీపురం, జనవరి 18 ప్రభాతవార్త



దేశ రాజకీయాలను శాసించిన గొప్ప వ్యక్తి నంద మూరి తారకరామారావు అని ఎమ్మెల్యే విజయ్ చంద్ర అన్నారు. తెలుగుదేశంపార్టీ వ్యవస్థాపకులు స్వర్గీయ నందమూరి తారక రామారావు వర్ధంతి సందర్భంగా పట్టణంలోని పాతబస్టాండ్ వద్ద నర్సీపురంలో నందమూరి విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం క్యాంప్ ఆఫీస్ వద్ద మెగా వైద్య సేవ నిర్వహించాచరు. ఈ శిబిరాల్లో వివిధ విభాగాలకు చెందిన వైద్యులు వైద్య పరీక్షలు నిర్వహించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలుగువారికి సుపరిపాలన అందించేందుకు నందమూరి తారకరామారావు తెలుగుదేశంపార్టీని స్థాపించి ఎనిమిది నెలల్లోనే అధికారాన్ని చేపట్టి పేదలు బడుగు బలహీనవర్గాలకు అనేక సంక్షేమ పథకాలు అందజేశారన్నారు. తెలుగు ప్రజల కోసం క్రమశిక్షణ గల పార్టీ టీడీపీ పార్టీ అని చాటి చెప్పారని ఎమ్మెల్యే అన్నారు. అనంతరం ప్రభుత్వం పిలుపు మేరకు స్వచ్ఛ పరిసరాలు లక్ష్యంగా కృషి చేయాలని ఆయన ప్రజలకు పిలూపునిచ్చారు. నియోజకవర్గ కేంద్రం పురపాలక సంఘం నెహ్రూ మార్కెట్ వద్ద ఆయన స్వచ్ఛత కార్యక్రమాన్ని ప్రారంభించారు. మున్సిపల్ చైర్‌పర్సన్, మున్సిపల్ కమిషనర్, అధికారులు టిడిపి నాయకులు, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

## శంబర ఏర్పాట్లను పరిశీలించిన ఆశుతోష్ శ్రీవాత్సవ్

మక్కువ, జనవరి 18 ప్రభాతవార్త



పోలమాంబ జాతర పనులు వేగవంతం చేయాలని పార్వతీపురం ఐటిడిఎ పివో ఆశుతోస్ శ్రీవాత్సవ్ అధికారులు ఆదేశించారు. పోలమాంబ జాతర ఏర్పాట్లను పరిశృలన చేశారు. నూతనంగా నిర్మించిన రహదారికి ఇరువైపులా ఉన్న కాలువలపైన మూతలను ఏర్పాటు చేయాలని సూచించారు. గోముకి నది తీరాన రహదారి మెరుగుపరచాలని సూచించారు. ఇకపై నిరంతర పర్యవేక్షణ ఉంటుందన్నారు. అధికారులు గ్రామస్తులు సమన్వయంతో పనిచేసే జాతర విజయవంతానికి అందరూ సహకరించాలని ఆయన కోరారు. చదురుగుడి, వనంగుడి పరిసరాలలో భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా క్యూలైన్లు సంఖ్య పెంచాలని దేవాదాయశాఖ సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్మంలో ఆలయ కార్యనిర్వహణ అధికారి వి.వి. సూర్యనారాయణ, తహశీల్దార్ షేక్ ఇబ్రహీం, ఎంపిడివో డి.డి స్వరూపరాణి, ఇతర శాఖాధికారులు, వైస్ ప్రెసిడెంట్ అల్లు వెంకటరమణ, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

విజయనగరం పార్వతీపురం మన్యం
25 Glorious years
వార్త

## ఐదు అంగన్వాడీ కేంద్రాలకు ఫ్రీ స్కూల్ కిట్స్

పాచిపెంట, జనవరి 18 ప్రభాతవార్త :



పాచిపెంట ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలో గల గుంటమామిడివలస, కందిరివలస తదితర అంగన్వాడీ కేంద్రాలకు రాష్ట్ర స్త్రీ,శిశు సంక్షేమశాఖ మంత్రి గుమ్మిడి సంధ్యారాణి ప్రీస్కూల్ కిట్స్ పంపిణీ ఏశారు. ఈ కిట్స్ చైల్డ్ ఫండ్ ఆర్గనైజేషన్ వారి సహకారంతో శనివారం అందజేశారు. అలాగే గర్భిణీలకు బాలింతలకు న్యూట్రిషన్‌కిట్స్ సాలూరు నియోజకవర్గంలో 94 మందికి పోషక ఆహారమైన గోధుమ పిండి, బెల్లం, రాగిపిండి, జీడిపప్పు, కిస్మిస్, ఖర్జూరం, తదితర పోషకాలను ఆమె అందజేశారు. ఈ కార్యక్రమంలో పాచిపెంట ఐసిడిఎస్ ప్రాజెకు ఓట అధికారిణి బి.అనంతలక్ష్మి పలువురు అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఇరువర్గాల కోట్లాట ముగ్గురికి తీవ్ర గాయాలు



దత్తిరాజేరు, జనవరి 18 ప్రభాతవార్త

మండలంలోని చినచామలాపల్లి గ్రామంలో ఇరువర్గాల మధ్య కొట్లాటలో 13 మందికి దెబ్బలు తగిలాయని అందులో ముగ్గురు వ్యక్తులైన కొయ్యాన సత్యం మన్యాల అప్పలస్వామి తిరుపతి సంద్యాల నర్సమ్మకు గాయాలతో పాటు మూడు తులాలు బంగారాన్ని మెడలో తెంపారని పదిమందికి స్వల్పగాయాలు తగిలాయని పోలీసులకు గ్రామస్తులు తెలిపారు. గాయపడిన ముగ్గురిని గజపతినగరం ప్రభుత్వాసుపత్రి తరలించి అక్కడి నుంచి మెరుగైన వైద్యం కోసం విజయనగరం సర్వజన ఆసుపత్రికి తరలించామన్నారు. శనివారం ఈ సంఘటన చోటు చేసుకుందని పోలీసులు తెలిపారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు.

## ఘనంగా ఎన్టీఆర్ వర్ధంతి

విజయనగరం, జనవరి 18 ప్రభాతవార్త



టీడీపీ వ్యస్థాపకులు, మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా గంట్యాడ మండలం నరవ గ్రామం, గజపతినగరం నియోజకవర్గంలో ఉన్న ఎన్టీఆర్ విగ్రహానికి సీనియర్ టీడీపీ నాయకులు కొండపల్లి కొండలరావు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా గజపతినగరం ప్రభుత్వ ఆసుపత్రలో ఉన్న కొంత మంది రోగులకు పండ్లు పంపిణీ చేశారు. అనంతరం కొండలరావు మాట్లాడుతూ ఎన్టీఆర్ సామాన్య కుటుంబంలో పుట్టి అంచలంచెలుగా ఎదగారని గుర్తు చేశారు. బీసీలకు రాజకీయ అవకాశం కల్పించిన వ్యక్తి ఎన్టీఆర్ అని దేశంలో సంక్షేమం అనే పదం పుట్టింది ఎన్టీఆర్ నోటి నుంచే అని ఈ సందర్భంగా ఆయన తెలిపారు.

## ఎన్టీఆర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి



విజయనగరం, జనవరి 18 ప్రభాతవార్త

పేదల అభ్యున్నతికి కృషి చేసిన స్వర్గీయ నందమూరి ఎన్టీరామారావు ఆశయ సాధనకు ప్రతీ ఒక్కరూ కృషి చేయాలని జనసేననేత గురాన అయ్యలు అన్నారు. ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా కార్పొరేషన్ కార్యాలయం వద్ద ఉన్న ఎన్టీఆర్ విగ్రహానికి శనివారం పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా గురాన అయ్యలు మాట్లాడుతూ తెలుగుదేశం రాష్ట్రాల్లో ఎన్టీఆర్ వల్లే రాజకీయ చైతన్యం వచ్చిందన్నారు. ఆయన ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలు చిరస్థాయిగా నిలిచిపోయాయని గుర్తు చేసుకున్నారు. సమాజమే దేవాలయం ప్రజలే దేవుళ్ల అనే నినాదంతో పేదవాడికి పట్టెడన్నం పెట్టాలనే సంకల్పంతో కిలో బియ్యం రెండు రూపాయల పథకం తీసుకొచ్చారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు ఆడబాల, వెంకటేష్‌నాయుడు, ఎంటి రాజేష్, రంగూరి భరత్, ఎం.పవన్‌కుమార్, గొల్లపల్లి మహేష్, వజ్రపు నవీన్‌కుమార్, పృధ్వీ, బార్గవ్, అబిలాష్ తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ రహదారిపై ఘోర రోడ్డు ప్రమాదం

### ఆగి ఉన్న లారీని ఢీకొన్న అనిట్స్‌వైద్య కళాశాల బస్సు

### -ఇద్దరు మృతి.... 15 మందికి తీవ్ర గాయాలు

గజపతినగరం, జనవరి 18 ప్రభాతవార్త



26వ నంబరు జాతీయ రహదారిపై మండల పరిధిలోని మదుపాడ వద్ద శనివారం తెల్లవారుజ్జామున ఘోర రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. ఈ ప్రమాదంలో ఒడిషా కు చెందిన తండ్రి, కూతురు ఇద్దరూ అక్కడికక్కడే మృతి చెందారు. మరో 15 మంది తీవ్రంగా గాయపడ్డారు. ఈ ప్రమాదానికి సంబంధించి పోలీసులు అందించిన వివరాలు ఇలా ఉన్నాయి. ఒడిషా రాష్ట్రంలోని మల్కాజ్‌గిరి నుంచి విశాఖపట్నం జిల్లా తగరపువలస అనిట్స్ డెంటల్ కళాశాలకు చెందిన బస్సులో 40 మంది ప్రయాణికులతో తగరపువలస వస్తున్నది. వీరిని అనిట్స్ ఆసుపత్రిలో వైద్య చికిత్సలు అందించేందుకు, శస్త్ర చికిత్సలుచేసేందుకు వైద్య కళాశాల బస్సులోనే తీసుకువస్తున్నారు.ఈ క్రమంలో శనివారం తెల్లవారుజ్జాము ఆరు గంటల సమయంలో మండలంలోని మధుపాడ గ్రామం వద్ద గల పాలధార చెరువు వద్దకు వచ్చే సరికి ఆగి ఉన్న లారీని బస్సు బలంగా ఢీకొంది. దీంతో బసు ్సలో ప్రయాణిస్తున్న తండ్రి కూతుళ్లు శుభ్రతో రాయ్(45), మోహితరాయ్ (3) అక్కడికక్కడే తుది శ్వాస విడిచారు. వీరి మృత దేహాలను పోస్టుమార్టం నిమిత్తం విజయనగరం మహారాజ ఆసుపత్రికి తరలించారు. అలాగే తీవ్రంగా గాయపడ్డ 15 మంది క్షతగాత్రులను గజపతినగరం ఏరియా ఆసుపత్రికి తరలించి ప్రాథమిక చికిత్స అనంతరం తగరపువలసలోని అనిట్స్ మెడికల్ కళాశాలకు తరలించారు. గాయపడ్డ వారికి అక్కడ చికిత్స అందిస్తున్నారు. అలాగే బస్సులో చిక్కుకున్న మిగిలిన ప్రయాణికులను బయటకు తీసేందుకు తీవ్రంగా శ్రమించారు.బస్సు ముందు భాగం నుజ్జునుజ్జయింది. బస్సు కొంత భాగం లారీ తొట్టిలోనికి దూసుకుపోవడంతో జసిబి సహాయంతో బయటకు తీశారు. ప్రమాద సంఘటన తెలిసిన వెంటనే ఎస్ఐ కె.లక్ష్మణరావు అక్కడికి చేరుకుని బస్సులో చిక్కుకున్న ప్రయాణికులను బయటకు తీసే ప్రయత్నం చేశారు. ట్రాఫిక్ అంతరాయం కలగకుండా చర్యలు చేపట్టారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

### రోడ్డు ప్రమాదంపై ఆరా తీసిన మంత్రి శ్రీనివాస్

మధుపాడ వద్ద శనివారం వేకువజామున జరిగిన రోడ్డు ప్రమాదం గురించి రాష్ట్ర ఎంఎస్ఎంఇ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ ఆరా తీశారు. ప్రమాదంలో గాయపడిన వారిని వెంటనే ఆసుపత్రికి తరలించి మెరుగైన వైద్యం అందించాలని జిల్లా అధికారులను ఆదేశించారు. అత్యవసర మయితే ప్రైవేటు ఆసుపత్రిలకు సైతం తరలించాలని ఆయన సూచించారు. జరిగిన ఘటనపై దర్యాప్తు చేయాలని పోలీసులను మంత్రి శ్రీనివాస్ ఆదేశించారు. జాతీయ రహదారిపై తరచు జరుగుతున్న ప్రమాదాలను నియంత్రించేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని ఆయన ఆదేశించారు. క్షతగాత్రులను ఆసుపత్రిలకు తరలించడంతో పాటు సంఘటన విషయాన్ని వారి కుటుంబీకులకు తెలియజేయాలని, వారు వచ్చే వరకు క్షతగాత్రులను బాగా చూసుకోవాలని అన్నారు.

## సతివాడలో యూనియన్ బ్యాంకు శాఖ ప్రారంభం

నెల్లిమర్ల, జనవరి 18 ప్రభాతవార్త



మండలంలోని సతివాడలో శనివారం యూనియన్ బ్యాంకు ఆఫ్ ఇండియా బ్యాంకు బ్రాంచిని ప్రారంభించారు. ఈ బ్రాంచిని ఆ బ్యాంకు విజయనగరం జిల్లా రీజనల్ మేనేజర్ పి.నరేష్ లాంచనంగా ప్రారంభోత్సవం చేశారు. ఆయన మాట్లాడుతూ తమ యూనియన్ బ్యాంకు అమలుచేస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. గ్రామ సర్పంచ్ రేవల్ల శ్రీనివాసరావు,ఎంపీటీసీ రెడ్డి సత్యనారాయణ, గ్రామ పెద్దలు ఆల్తి బెనర్జీ,ఎ.రమణ, బ్రాంచి మేనేజర్ పి.భాస్కర్ , ఖాతాదారులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఘనంగా ఎన్టీఆర్ 29వ వర్ధంతి వేడుకలు

కొత్తూరు, జనవరి 18 ప్రభాతవార్త



తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, విశ్వవిఖ్యాత నటసార్వభౌమ పద్మశ్రీ నందమూరి తారక రామారావు 29వ వర్ధంతి వేడుకలు శనివారం మండల కేంద్రం కొత్తూరులో స్థానిక ఎమ్మెల్యే మామిడి గోవిందరావు ఆదేశాల మేరకు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల తెలుగుదేశం నాయకులు మాట్లాడుతూ ఆంధ్రుల మహనేత,మాజీ ముఖ్యమంత్రి ఎన్టీఆర్ ఒక వ్యక్తి కాదు ఆయనో మహా శక్తి అని కొనియాడారు. పేదల కోసం అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టిన పార్టీ తెలుగుదేశం పార్టీ అని అన్నారు. కిలో బియ్యం రెండు రూపాయలకే అందించిన మహనేత ఎన్టీఆర్ అని ఆయన సేవలను కొనియాడారు. అంతకు ముందు స్థానిక టీడీపీ నేతలంతా ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం ఎమ్మెల్యే మామిడి గోవిందరావు ఆధ్వర్యంలో జరిగిన రక్తదాన శిబిరంలో పాల్గొని పలువురు నేతలు, కార్యకర్తలు రక్తదానాన్ని చేశారు. కార్యక్రమంలో మండల పరిషత్ మాజీ ఎంపీపీ ప్రతినిధి అగతముడి మాధవరావు, మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మాతల గాంధీ, హంస సర్పంచ్ ప్రతినిధి మజ్జి వెంకటరావు, పోడవరపు రాము, పోడవరపు వెంకటరావు, మగిలి కృష్ణారావు, పాలవలస గోవిందరావు, ఆకుల గణేష్, గుడబంది మహేష్, పైల కృష్ణారావు, వైశ్యరాజు నీలకంఠరాజు, ఉర్లాపు ధాలి, కొత్తపల్లి శ్రీను, జనసేన కార్యకర్త గోరుశెట్టి నాని, సురవరపు మోహనరావు, గండికోట వెంకటరావు, బెవర గోవిందరావులతో పాటు తెదేపా నేతలు, కార్యకర్తలు, అభిమానులు, పార్టీ శ్రేయోభిలాషులు పాల్గొన్నారు.

# యుగపురుషునికి ఘన నివాళి

కోటబొమ్మాళి, జనవరి 18 ప్రభాతవార్త



పేదల పెన్నిధి, తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకుడు, దివంగత ముఖ్యమంత్రి, ప్రముఖ సినీనటుడు నందమూరి తారక రామారావు ఆంధ్రుల ఆత్మ గౌరవాన్ని, తెలుగువారి ఖ్యాతిని ఖండాంతరాల్లో చాటి చెప్పిన మహనీయుడని, ఆయన ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని జిల్లా పీఏసీఎస్ అధ్యక్షుడు కింజరాపు హరివరప్రసాద్, టీడీపీ రాష్ట్ర కార్యదర్శి బోయిన గోవిందరాజులు అన్నారు. శనివారం ఎన్టీఆర్ 29వ వర్ధంతి సందర్భంగా స్థానిక పాతబస్టాండ్ ఆవరణలో నిర్మించిన పార్కులో ఉన్న ఎన్టీఆర్ విగ్రహానికి, మండల పరిషత్ ఆవరణలో ఉన్న ఎన్టీఆర్ విగ్రహానికి, టీడీపీ కార్యాలయ ఆవరణలో ఉన్న ఎన్టీఆర్, ఎర్రన్నాయుడు విగ్రహానికి మండల టీడీపీ పార్టీ అధ్యక్షుడు బోయిన రమేష్ ఆధ్వర్యంలో ఎన్టీఆర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ కీర్తికి 9 నెలల్లో ప్రపంచానికి చాటి చెప్పిన మహనీయుడు ఎన్టీఆర్‌యని ముఖ్యమంత్రిగా నిరుపేదల అభ్యున్నతికి ఆయన ఎనలేని కృషి చేశారని తెలిపారు. అనంతరం స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ టెక్కలి నియోజకవర్గ మహిళ అధ్యక్షురాలు పూజారి శైలజ, మాజీ ఏఎంసీ చైర్మన్ వెలమల విజయలక్ష్మి కామేశ్వరరావు, మండల మాజీ ఉపాధ్యక్షుడు కల్లి నాగయ్యారెడ్డి, పట్టణ టీడీపీ అధ్యక్షుడు కోరాడ గోవిందరావు, కల్లి లక్ష్మణరెడ్డి, పట్ట సింహాచలం, జెడ్పీటీసీ ప్రతినిధి నంబాళ్ల శ్రీనివాసరావు, కర్రి అప్పారావు, లాడి శ్రీనివాస్, పార్టీ నాయకులు, నాళ్ల ఆదినారాయణ(చిన్ని) తదితరులు పాల్గొన్నారు.

# ప్రశాంతంగా నవోదయ పరీక్షలు

కోటబొమ్మాళి, జనవరి 18 ప్రభాతవార్త



కోటబొమ్మాళి మండల కేంద్రంలో శనివారం జిల్లా పరిషత్ బాలుర, బాలికల పాఠశాలలో జరిగిన నవోదయ పరీక్షలు ప్రశాంతంగా జరిగాయి. జిల్లా పరిషత్ బాలుర పాఠశాలలో 288 మంది, జిల్లా పరిషత్ బాలిక పాఠశాలలో 199 మంది మొత్తం 487 మంది విద్యార్థులు హాజరు కావాల్సి ఉండగా 455 మంది హాజరు కాగా 32 మంది హాజరు కాలేదని స్థానిక మండల విద్యాశాఖాధికారి ఎల్వి ప్రతాప్ తెలిపారు. ఆయన రెండు పరీక్ష కేంద్రాలను పరిశీలించగా బాలుర పాఠశాలకు పరీక్ష చీఫ్ డి.గోవిందరావు, సిఎల్ఓగా టి.ఆదినారాయణ, బాలికల పాఠశాల పరీక్ష కేంద్రం చీఫ్‌గా రమాదేవి, సీఎల్ఓగా బి.ఖగేశ్వరరావులు బాధ్యతలు స్వీకరించారని ఆయన తెలిపారు.

# పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడం అందరి బాధ్యత : ఎంపీడీఓ ఫణీంద్రకుమార్



కోటబొమ్మాళి, జనవరి 18 ప్రభాతవార్త

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడం మన అందరి బాధ్యత అని స్థానిక ఎంపీడీఓ కె.ఫణీంద్ర కుమార్ అన్నారు. ఆయన శనివారం స్థానిక మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో ఉపాధి హామీ, ఐసీడీఎస్, పశుసంవర్ధకశాఖ అధికారులు, సిబ్బందితో కలిసి ఆంధ్ర స్వచ్ఛ దివాస్ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారితో పరిశుభ్రతపై ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రతి నెల మూడవ శనివారం ప్రభుత్వ పాఠశాలలు, అంగన్వాడీ, తహశీల్దార్, మండల పరిషత్ కార్యాలయాలతో పాటు ప్రభుత్వ ఆసుపత్రుల ఆవరణలో ఉన్న పిచ్చి మొక్కల తొలగించి మొక్కలు నాటే కార్యక్రమంతో పాటు పారిశుద్ధ్య పనులు చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక పశువైద్య ఉపసంచాలకులు ఎం.లోకనాధం, ఐసీడీఎస్ పీఓ, ఏపీఓ జి.హరిప్రసాద్, టీసీ రాంబాబు, పంచాయతీ కార్యదర్శి పాల్గొన్నారు.

# పారిశుద్ధ్యంపై దృష్టి సారించాలి

రేగిడి, జనవరి 18 ప్రభాతవార్త



పారిశుద్ధ్యంపై దృష్టి సారించాలని ఆయుర్వేద వైద్యాధికారి సునీల్‌కుమార్, గ్రామ సర్పంచ్ ముత్యాలమ్మలు అన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఆదేశాల మేరకు మండలం ఖండ్యాం గ్రామ ఎస్సీ కాలనీ వద్ద గల పంచాయతీ మంచినీటి ట్యాంక్ వద్ద స్థానిక ఆయుర్వేద వైద్యాధికారి ఎం.సునీల్‌కుమార్ ఆధ్వర్యంలో శనివారం పారిశుద్ధ్య కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమానికి గ్రామసర్పంచ్ ముత్యాలమ్మ పలువురు గ్రామపెద్దలు హాజరయ్యారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి గ్రామ సర్పంచ్ ముత్యాలమ్మ, వైద్యాధికారి సునీల్‌కుమార్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు సంపూర్ణ ఆరోగ్యంగా ఉండాలంటే పారిశుధ్యం, పరిశుభ్రత అతి ప్రధానమైనది అన్నారు. ప్రతి ఒక్కరు పారిశుధ్య పరిశుభ్రత పాటించి ఆరోగ్యవంతంగా ఉండాలని సూచించారు. ఈ పారిశుధ్యం కార్యక్రమం ప్రతినెల మూడవ శనివారం గ్రామ ప్రజల సమక్షంలో నిర్వహించుకోవడం జరుగుతుందని వైద్యాధికారి సునీల్‌కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో సెక్రటరీ పోలినాయుడు, పంచాయతీ సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# ఎన్టీఆర్ ఆశయ సాధనకు కృషి చేయాలి

ఇచ్ఛాపురం,జనవరి 18 ప్రభాతవార్త



దివంగత మాజీ ముఖ్యమంత్రి, తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు ఎన్టీఆర్ ఆశయ సాధనకు అందరూ కృషి చేయాలని మాజీ ఎంపీపీ దక్కత ఢిల్లీరావు అన్నారు. బస్టాండ్‌లో ఎన్టీఆర్ విగ్రహం వద్ద వర్ధంతి సందర్భంగా పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు కాళ్ల ధర్మారావు, నందికి జాని, పి.కృష్ణయ్య, సాడి సహదేవరెడ్డి, కౌన్సిలర్లు పత్రి తవిటయ్య, కాళ్ల దిలీప్, ఆశి లీలారాణి, దనపాన సత్యం, దట్టి శ్రీను, లోపింటి పద్మనాభం, తిప్పన తిరుమల, నందిగాం కోటి, రెయ్యి జానకిరావు, గిన్ని చిన్న, రామారావు, మోహన్, పురుషోత్తం, సారధి, సాలిన ఢిల్లీ, దక్కత విస్సు, సంతోష్‌రథో, లోహిదాసు, చంద్రశేఖర్‌రెడ్డి, ధర్మరాజు, రంగాల శ్రీను, ఊనా సంతోష్, దుక్క రామారావు, ప్రసాద్ ఆచారి, దక్కత కామేశ్వరరావు, సుభాష్ రౌళో, తదితరులు పాల్గొన్నారు.



నందమూరి తారకరామారావు 29వ వర్ధంతి సందర్భంగా కంచిలి మండలం తెలుగుదేశం పార్టీ మరియు కూటమి సభ్యులు కలిసి మఠం కంచిలిలో గల ఆయన విగ్రహంకు పూలమాల వేసి నివాళులు అర్పించడం జరిగింది. ప్రభాతవార్త-కంచిలి

# స్వచ్ఛాంధ్ర సాధనకు కృషి చేయాలి

## జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్

నరసన్నపేట, జనవరి 18 ప్రభాతవార్త



స్వచ్ఛాంధ్ర, స్వర్ణాంధ్ర సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ పిలుపునిచ్చారు. శనివారం నరసన్నపేట మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయం వద్ద స్వచ్ఛాంధ్ర పేరుతో నిర్వహించిన పారిశుద్ధ్య పనులను ఆయన లాంచనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధికారులు తప్పనిసరిగా పరిశుభ్రతపై దృష్టి సారించాలన్నారు. ప్రభుత్వ కార్యాలయాలతో పాటు పంచాయతీలలో కూడా పరిశుభ్రత పట్ల కూడా దృష్టి సారించి ఆరోగ్యకరమైన గ్రామాలను ఏర్పాటు చేసే విధంగా చూడాలన్నారు. ఈ క్రమంలో అక్కడే జరిగిన స్వచ్ఛ ఆంధ్ర పనుల్లో ఆయన స్థానిక ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తితో కలిసి పాల్గొన్నారు. అనంతరం విలేకరుల కాలనీ వద్ద మహిళలకు తడి చెత్త, పొడి చెత్త పట్ల అవగాహన కార్యక్రమం చేపట్టారు. ప్రధాన రహదారిలో ఉన్న స్థానిక శాఖ గ్రంథాలయం వెనుక అపారిశుధ్యం నెలకొని ఉండడంతో ఆయన అసహనం వ్యక్తం చేశారు. పల్లిపేట జంక్షన్, ఇందిరానగర్ కాలనీలో పారిశుధ్యం పట్ల స్థానికులకు అవగాహన కల్పించారు. అనంతరం అండర్ డ్రైనేజీ వ్యవస్థను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ మేరకు ఈ వ్యవస్థ పట్ల దృష్టి సారించి అభివృద్ధి చేయడం పట్ల స్థానిక ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి కృషిని ఆయన అభినందించారు. అనంతరం ప్రతిజ్ఞ చేపట్టారు. ఇకపై ప్రతి నెల మూడవ శనివారం ఈ కార్యక్రమం నిర్వహిస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ ఆర్అండ్‌బి, పంచాయతీరాజ్ తదితర శాఖ అధికారులతో పాటు డీపీఓ భారతి సౌజన్య తదితరులు పాల్గొన్నారు.

# కుష్టు రహిత సమాజం కోసం శ్రమిద్దాం



రేగిడి, జనవరి 18 ప్రభాతవార్త

కుష్టు రహిత సమాజం కోసం శ్రమిద్దామని రేగిడి ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి సి.హెచ్.అసిరినాయుడు అన్నారు. కుష్టువ్యాధి నిర్మూలన కార్యక్రమంపై 14 రోజులు పాటు సర్వే రేగిడి ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పరిధిలో గల గ్రామాల్లో జరుగుతుందని మండలంలో గల రేగిడి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి సి.హెచ్.అసిరినాయుడు శనివారం ఆశా కార్యకర్తలకు, ఆరోగ్య కార్యకర్తలకు కుష్టు వ్యాధి నిర్మూలనపై శిక్షణ నిర్వహించారు. ఈ శిక్షణ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మండల అభివృద్ధి అధికారి శ్యామలకుమారి హాజరయ్యారు. ఈ సందర్భంగా అసిరి నాయుడు, ఎంపీడీఓ శ్యామలకుమారిలు మాట్లాడుతూ కాళ్లు, చేతులు తిమ్మిర్లు, నొప్పితో కూడిన నరాలు, శరీరంపై స్పర్శ లేని మచ్చలు, రాగి రంగు మచ్చలు, ఇతరత్రా లక్షణాలు ఉన్న వారిని ఆశా కార్యకర్తలు, ఆరోగ్య కార్యకర్తలు గుర్తించి ప్రజలకు కుష్టు వ్యాధిపై అవగాహన కల్పించాలని తెలియజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అన్ని ప్రభుత్వ ఆసుపత్రుల్లో కుష్టువ్యాధి మందులు పూర్తి ఉచితంగా లభిస్తాయని, మందులు క్రమం తప్పకుండా వాడినట్లయితే ఈ వ్యాధి పూర్తిగా నయం అవుతుందని సూచించారు. కుష్టు రహిత సమాజం కోసం సిబ్బంది అందరూ బాధ్యతగా పని చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ సుందరేశ్వర్, హెల్త్ సూపర్‌వైజర్ అప్పారావు, ఎఎన్ఎంలు, ఎంఎల్‌హెచ్‌పీలు, ఆశా కార్యకర్తలు, ఆరోగ్య కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# ఫిబ్రవరిలో అంతర్జాతీయ దేవాలయాల సమావేశం

టెక్కలి, జనవరి 18 ప్రభాతవార్త

ఇన్ క్రెడిబుల్ ఇండియా కార్యక్రమం కింద భారత ప్రభుత్వ పర్యాటక మంత్రిత్వ శాఖ మద్ధతుతో టెంపుల్ కనెక్ట్ ఇండియా ఆధ్వర్యంలో తిరుపతిలో ప్రపంచంలోనే అతి పెద్ద అంతర్జాతీయ దేవాలయాల సమావేశం ఎక్స్‌పో (ఐటీసీఎక్స్ 2025) నిర్వహించనున్నట్లు టెంపుల్ కనెక్ట్ వ్యవస్థాపకులు గిరేష్ కులకర్ణి చెప్పారు. ఫిబ్రవరి 17వ తేదీ నుంచి 19వరకు జరగనుందన్నారు. ఈ ప్రత్యేకమైన జ్ఞాన భాగస్వామ్య కార్యక్రమం ఆలయ నిర్వహణలో ఉత్తమ పద్ధతులను గురించి చర్చిస్తుందన్నారు.

# మ్యూజిక్ ఫెస్టివల్ రాయల్ బూమ్ బాక్స్

గార, జనవరి 18 ప్రభాతవార్త

సమకాలీన హిప్ హాప్ బీట్స్‌తో బాలీవుడ్‌లో ప్రసిద్ధి చెందిన శ్రావ్యమైన గీతాలను మిశ్రమం చేసిన తమ మూడవ ఎడిషన్ కోసం సీగ్రమ్ రాయల్ స్టాగ్ బూమ్ బాక్స్ మళ్లీ వచ్చింది. ఈ సీజన్‌ను మిర్చి తయారు చేస్తుండటంతో ఈ లీనమయ్యే మ్యూజిక్ ఫెస్టివల్ తాజాగా జరిగిన ప్రత్యేక మీడియా ప్రివ్యూలో రాబోతున్న శ్రేణిని ప్రదర్శించింది. ఈ విలక్షణమైన సాంస్కృతిక కలయిక సంప్రదాయబద్ధమైన మరియు ఆధునిక భారతదేశపు సంగీతం యొక్క కూడలిని పునర్నిర్వచించడం కొనసాగింది. బ్రాండ్ యొక్క లివింగ్ ఇట్ లార్జ్ లీ సిద్ధాంతానికి చిహ్నంగా నిలిచింది. వినియోగదారులు పాల్గొనడానికి కీలకమైన మూల స్తంభంగా బ్రాండ్ కోసం మ్యూజిక్ నిలిచింది.

# కొత్తూరులో ప్రశాంతంగా ముగిసిన నవోదయ ప్రవేశ పరీక్షలు

కొత్తూరు, జనవరి 18 ప్రభాతవార్త



ప్రభుత్వం యేటా ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న నవోదయ ప్రవేశ పరీక్షలు శనివారం ప్రశాంతంగా ముగిసాయి. మండల కేంద్రమైన కొత్తూరులోని స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాల, శ్రీరాజ్ శ్రీనివాస్ ప్రైవేట్ పాఠశాలలో కట్టుదిట్టమైన భద్రత మధ్య ప్రశాంతంగా జరిగాయి. కొత్తూరులో రెండు వేర్వేరు కేంద్రాల్లో జరిగిన నవోదయ ప్రవేశ పరీక్షలకు కొత్తూరు, హిరమండలం, లక్ష్మీనర్సుపేట, భామిని మండలాలకు చెందిన విద్యార్థులు హాజరైనట్లు రెండు పరీక్షాకేంద్రాలసీఎస్‌లు ఎ.గోవిందరావు, బి.వెంకటరమణలు తెలిపారు. కొత్తూరు ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు 260 మంది హాజరవ్వాల్సి ఉండగా 223 మంది విద్యార్థులు మాత్రమే హాజరైనట్లు చీఫ్ సూపరింటెండెంట్ (సిఎస్) ఎ.గోవిందరావు తెలిపారు. శ్రీరాజ్ శ్రీనివాస్ ఇంగ్లీష్ మీడియం స్కూల్‌లో 336 మంది విద్యార్థులు హాజరవ్వాల్సి ఉండగా 298 విద్యార్థులు పరీక్షల్లో పాల్గొన్నారని సంబంధిత పరీక్ష కేంద్రం చీఫ్ సూపరింటెండెంట్ (సిఎస్) మాతల ప్రధానోపాధ్యాయులు బి.వెంకటరమణ తెలిపారు. రెండు పరీక్షా కేంద్రాల్లో జరుగుతున్న పరీక్షల తీరును ఎంఈఓ1 చందక గోవిందు పర్యవేక్షించారు. రెండు పరీక్షా కేంద్రాల్లో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కట్టుదిట్టమైన పోలీసు భద్రతల మధ్య ప్రశాంతంగా ముగియడం విశేషం.

# అయోధ్య రామ మందిర ప్రాణప్రతిష్ట వార్షిక శుభాకాంక్షలు తెలిపిన సలాన శరత్‌కుమార్

మెళియాపుట్టి, జనవరి 18 ప్రభాతవార్త

7లక్షల మంది బలిదానానికి 500 సంవత్సరాల నిరీక్షణకు యావత్ భారతదేశ హిందూ సోదరుల చిరకాల కోరికకు గుర్తింపుగా అయోధ్యలో రామ మందిరం ప్రాణప్రతిష్ట జరిగిన ఈ రోజు మన దేశంలోనే అత్యంత మహోన్నతమైన రోజు అని, ఇలాంటి శుభ దినాన్ని పురస్కరించుకుని వసుంధర నరసంద్ర కోసమాల గ్రామాల్లో భజన కార్యక్రమం నిర్వహించి అందరిలో దేశభక్తి మరియు భగవంతుడిపై విశ్వాసం పెరిగేలా ఉపన్యాసాలు, నినాదాలు చేస్తూ శ్రీరాముని ఫోటోతో ఊరేగింపు కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మూడు గ్రామాల ప్రజలు, రామభక్తులు, భజన బృందం పాల్గొని జయప్రదం చేయడం జరిగింది.

# ఉపాధి పనులు త్వరితగతిన పూర్తి చేయండి : ఎమ్మెల్యే రవికుమార్

ఆముదాలవలస, జనవరి 18 ప్రభాతవార్త



మండలంలో మంజూరైన ఉపాధిహామీ పనులు నాణ్యత లోపించకుండా త్వరితగతిన పూర్తి చేయాలని శాసనసభ్యులు కూన రవికుమార్ అన్నారు. శనివారం జరిగిన మండల బడ్జెట్ సమావేశంలో 2025-26 ఆర్థిక సంవత్సరానికి గాను 62842 మిగులు బడ్జెట్‌గా సభ్యులు ఆమోదం తెలిపారు. ఎంపీపీ తమ్మినేని భారతమ్మ అధ్యక్షతన జరిగిన బడ్జెట్ సమావేశంలో కొర్లకోట ఎంపీటీసీ అన్నెపు భాస్కరరావు ప్రతిపాదించగా సభ్యులు ఏకగ్రీవంగా ఆమోదించారు. 2024-25 ఆర్థిక సంవత్సరంలో సవరణ మిగులు బడ్జెట్ 54,842 రూపాయలుగా ఆమోదించారు. 15వ ఆర్థిక సంఘం నిధులు టైడ్, అన్‌టైడ్ నిధులు 50లక్షల 36,560 సవరణ ప్రతిపాదన మేరకు గ్రామాలలో పనులు జరుగుతున్నట్లు వివరించారు. 2025-26 ఆర్థిక సంవత్సరానికి గాను 66 కోట్ల 25లక్షల 10వేలు రాబడులు కాగా జీతభత్యాలు, మండల ప్రాదేశిక సభ్యుల గౌరవ వేతనం, మండల పంచాయతీ కార్యదర్శుల జీతాలతో 66లక్షల 22వేల 2000 రూపాయలు వ్యయంగా చూపించారు. దీంతో 2025-26 ఆర్థిక సంవత్సరానికి గాను 62,842 మిగులు బడ్జెట్‌గా ఆమోదం తెలిపారు. ఎంపీడీఓ వెంకటరావు, సూపరింటెండెంట్ వాసుదేవరావు, ఈఓపీఆర్‌డి గోపాలరావు, జెడ్పీటీసీ బెండి గోవిందరావు, ఎంపీటీసీలు బొడ్డేపల్లి సుగుణ, కూటుకుప్పల ఉషారాణి, పొన్నాడ అనసూయమ్మ, కళింగ కార్పొరేషన్ డైరెక్టర్ తమ్మినేని చంద్రశేఖర్, ఎంపీపీ ప్రతినిధి తమ్మినేని శ్రీరామ్మూర్తి, నీటి సంఘాల ప్రాజెక్టు అధ్యక్షులు సనపల ఢిల్లీశ్వరరావు, నూకరాజు, గురుగుబెల్లి నీలారావు, బొడ్డేపల్లి లక్ష్మీనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

# శ్రీకాకుళం వార్త



# రూ.84.5 లక్షల విలువ బంగారు ఆభరణాలు స్వాధీనం

## ఇద్దరు నిందితులు అరెస్ట్ : జిల్లా ఎస్పీ కె.వి.మహేశ్వరరెడ్డి

శ్రీకాకుళం, జనవరి 18 ప్రభాతవార్త



ఎచ్చెర్ల పోలీస్ స్టేషన్‌లో నమోదైన కేసులో పట్టుబడిన నిందితులను విచారణ చేయగా సదరు నేరస్తులు ఎచ్చెర్ల, లావేరు, శ్రీకాకుళం వన్‌టౌన్, శ్రీకాకుళం రూరల్, టుటౌన్, గార, పొందూరు, పోలాకి, విశాఖపట్నం సిటీ, పీఎం పాలెం పోలీస్‌స్టేషన్‌లలో వారు నేరం చేసినట్లు అంగీకరించినందున ఆయా కేసుల్లో కేసు సొత్తును రికవరీ చేయడం జరిగింది. నిందితుల నుంచి 32 కేసుల్లో 1 కిలో 206 గ్రాముల సొత్తును రికవరీ చేయడం జరిగిందని జిల్లా ఎస్పీ కె.వి.మహేశ్వరరెడ్డి శనివారం జిల్లా పోలీస్ కార్యాలయంలో నిర్వహించిన పత్రిక సమావేశంలో వెల్లడించారు. డిసెంబర్ 30వ తేదీన ఫిర్యాది తన బంధువుల ఇంటిలో జరుగు ఫంక్షన్‌కు వెళ్లుటకు తన అమ్మ సుశీల తనకు గల 5న్నర తులాల బంగారు కాసులపేరు మరియు బంగారు చైను వేసుకుని వెళ్లి వచ్చిన తర్వాత వాటిని ఇనుప బీరువాలో భద్రపర్చినట్లు, మరలా జనవరి 7న పండుగ సందర్భంగా ఇంటిని మరియు బీరువాను శుభ్రం చేస్తుండగా బీరువాలో గల 5న్నర తులాల బంగారు కాసులపేరు 1తులం బరువు బంగారు చైన్ కనబడనట్లు, ఎవరో చోరులు దొంగిలించినట్లు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు ఎచ్చెర్ల, లావేరు పోలీస్ స్టేషన్ ఎస్సై మరియు సిబ్బందికి వచ్చిన సమాచారం మేరకు ఈ నెల 17 సాయంత్రం 6 గంటల సమయంలో ఎచ్చెర్ల మండలం అరిణం అక్కివలస కూడలి, పకృతి లేఔట్ సమీపంలో అనుమానస్పదంగా తిరుగుతున్న పున్నాన రాంబాబు, గిడిజాల కోటేశ్వరరావులను అదుపులోకి తీసుకుని పైన తెలిపిన ప్రాపర్టీతో పాటు తెలుపు రంగు హోండా యాక్టివ్ ద్విచక్ర వాహన్ని స్వాధీనం చేసుకోవడం జరిగిందని తెలిపారు. ఇళ్లకు తాళాలు వేసి బయట ప్రదేశాలు, ఊర్లకు వెళ్లే ప్రజలు జాగ్రత్తలు పాటించాలని ఎట్టి పరిస్థితుల్లో తాళం వేసిన తాళాలు ఇంటి ఆవరణలో ఉంచరాదని అందుకు తగిన జాగ్రత్తలు పాటించాలని కోరారు. దూర ప్రాంతాలకు వెళ్లేటప్పుడు సంబంధిత పోలీసులకు సమాచారం అందిస్తే నిఘా ఏర్పాటు చేస్తామని తెలిపారు. శ్రీకాకుళం జిల్లాలో నమోదైన పలు ప్రాపర్టీ కేసులు చేధించేందుకు ఎస్పీ కెవి.మహేశ్వరరెడ్డి, అదనపు ఎస్పీ (క్రైమ్) పి.శ్రీనివాసరావు, శ్రీకాకుళం ఎస్డీపీఓ సిహెచ్.వివేకానంద డిఎస్పీ పర్యవేక్షణలో ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి క్రియాశీలమైన కేసులను చాకచక్యంగా చేధించడంతో పాటు కేసు ప్రాపర్టీ స్వాధీనం, ముద్దాయిలు అరెస్ట్‌లో కీలకపాత్ర పోషించిన పలువురు పోలీసు అధికారులను, సిబ్బందిని ప్రత్యేకంగా అభినందించి ప్రశంసించారు.

# స్వచ్ఛ ఆంధ్ర-స్వచ్ఛ దివాస్ సందర్భంగా కార్యక్రమాలు

ఇచ్ఛాపురం,జనవరి 18 ప్రభాతవార్త



రాష్ట్ర ప్రభుత్వం ప్రతి నెలా 3వ శనివారం స్వచ్ఛ ఆంధ్ర-స్వచ్ఛ దివాస్ కార్యక్రమం నిర్వహించాలన్న పిలుపుతో అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో కార్యక్రమాలు నిర్వహించారు. మున్సిపల్ కార్యాలయ ఆవరణలో పారిశుధ్య కార్మికులతో కమిషనర్ ఎన్.రమేష్ ప్రతిజ్ఞ చేశారు. అనంతరం పారిశుధ్య పనులు చేపట్టారు. ఈ కార్యక్రమంలో శానిటరీ ఇన్‌స్పెక్టర్ ఉపేంద్ర, పారిశుధ్య కార్మికులు పాల్గొన్నారు. ఫిషరీస్ డిపార్ట్‌మెంట్ ఆవరణలో దక్కత బాలాజీ తదితరుల ఆధ్వర్యంలో ప్రతిజ్ఞ చేసి స్వచ్ఛ కార్యక్రమం నిర్వహించారు. ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల ఆవరణలో ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం చేపట్టారు. పరిసరాలను శుభ్రం చేశారు. పీఓ రజనీకుమారి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో సుధాకర్, జగదీష్, తదితరులు పాల్గొన్నారు. ఐసిడిఎస్ కార్యాలయంలో పీఓ నాగరాణి, సూపర్‌వైజర్ నీలవేణి, ఇతర సిబ్బంది ఆధ్వర్యంలో స్వచ్ఛ దివాస్ కార్యక్రమం చేపట్టారు. ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో సీఐ దుర్గాప్రసాద్ ఆధ్వర్యంలో స్వచ్ఛ దివాస్ కార్యక్రమం జరిగింది.

# పరిసరాలు పరిశుభ్రంగా ఉంచండి

సీతంపేట, జనవరి 18 ప్రభాతవార్త



గ్రామాల్లో పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని మండల ప్రత్యేక అధికారి మహమ్మద్ ఘీయసుద్దీన్ స్పష్టం చేశారు. శనివారం సీతంపేటలో నిర్వహించిన స్వచ్ఛ ఆంధ్ర, స్వచ్ఛ దివాస్ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ పరిసరాలు పరిశుభ్రంగా ఉంటేనే ఆరోగ్యం బాగుంటుందని ప్రతి ఒక్కరు పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకునే విధంగా శ్రద్ధ వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో సీడీపీఓ రంగలక్ష్మి పంచాయతీ కార్యదర్శి రామకృష్ణ, సర్పంచ్ కళావతి తదితరులు పాల్గొన్నారు.

# బడుగుల ఆశాజ్యోతి ఎన్టీఆర్ : ఎమ్మెల్యే కూన

ఆముదాలవలస, జనవరి 18 ప్రభాతవార్త



బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి స్వర్గీయ ఎన్టీ రామారావు అని శాసనసభ్యులు కూన రవికుమార్ అన్నారు. శనివారం ఎన్టీఆర్ 29వ వర్ధంతి సందర్భంగా విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళి అర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రెండు రూపాయలకు కిలో బియ్యం అందించి బడుగుల గుండెల్లో చెరగని ముద్ర వేశారని అన్నారు. ఆయన సేవలను బడుగు బలహీన వర్గాల వారు మరువలేనివని తెలిపారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆధ్వర్యంలో అభివృద్ధి, సంక్షేమం గాడిన పడ్డాయని అన్నారు. స్థానిక జొన్నవలస ప్రభుత్వ ఆసుపత్రిలో స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ కార్యక్రమంలో భాగంగా ఆసుపత్రి ఆవరణలో ఉన్న పిచ్చి మొక్కలను ఎమ్మెల్యే కూన రవికుమార్ కత్తిపట్టి మొక్కలను కొట్టారు. పరిసరాలు పరిశుభ్రత ఎంతో కీలకమని తెలిపారు. ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా స్థానిక కృషి విజ్ఞాన కేంద్రం ఆవరణలో రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ శిబిరాన్ని ఎమ్మెల్యే కూన రవికుమార్ ప్రారంభించారు. యువత ఉత్సాహంగా రక్తదానం చేశారు. కూటమి నాయకులు పేడాడ రామ్మోహన్‌రావు, పేడాడ సురపు నాయుడు, మార్కెట్ ఫెడ్ డైరెక్టర్ ఆనెపు రామకృష్ణ, మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ తమ్మినేని గీత, విద్యాసాగర్, కళింగ కార్పొరేషన్ డైరెక్టర్ తమ్మినేని చంద్రశేఖర్, తమ్మినేని నాని, రెడ్డి గౌరీ, సుగుణ, తెలుగుదేశం పార్టీ సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, నాయకులు పాల్గొన్నారు.


## ఆమదాలవలస పురపాలక సంఘం

ఆర్.సి.నెం.928/2024/ఏ2.తే 18-01-2025 పురపాలకసంఘ కార్యాలయము, ఆమదాలవలస

## బహిరంగ వేలం నోటీసు

2025-26 సంవత్సరమునకు ఆమదాలవలస పురపాలక సంఘమునకు చెందిన ఈ దిగువ తెలిపిన గుత్తలు తేది:07.02.2025, శుక్రవారం ఉదయం 11.00 గంటలకు కమీషనరు వారిచే గాని వారి అనుమతి పొందిన వారిచేగాని పురపాలక సంఘ కార్యాలయపు ఆవరణలో బహిరంగవేలం వేయబడును. వేలంలో పాల్గొనదలచిన వారు ఈ దిగువ వివరించిన విధముగా నిర్ణీత డిపాజిట్టు మొత్తము బహిరంగవేలంనకు ముందుగా చెల్లించవలెను.

| వ. నెం. | గుత్తకిచ్చుటకు ఆస్తుల వివరములు | స్టాంపు డ్యూటీ డిపాజిట్ (రూ॥) | ధరావత్తు మొత్తం(రూ॥) | సాల్వెన్సీ సర్టిఫికేట్ మొత్తం(రూ॥) | రిజిస్ట్రేషన్ ఫీజు |
|---|---|---|---|---|---|
| 1. | 2025-26వ ఆర్థిక సంవత్సరము నకు అనగా తేది: 01.04.2025 నుండి తేది: 31.03.2026 వరకు రోజువారీ మార్కెట్టు ఆశీలు వసూలు చేయు హక్కు కొరకు (గెజిట్ రేట్ల ప్రకారము) | 20,000 | 5,00,000 | 10,00,000 | సబ్ రిజిస్ట్రార్ వారి సూచనల ప్రకారం స్టాంపు వేల్యు మరియు రిజిస్ట్రేషన్ ఫీజు చెల్లించవలసి యుండును |
| 2. | 2025-26వ ఆర్థిక సంవత్సరము నకు అనగా తేది: 01.04.2025 నుండి తేది: 31.03.2026 వరకు చింతాడ వారపు సంతలో ఆశీలు వసూలు చేయు హక్కు కొరకు (గెజిట్ రేట్ల ప్రకారము) | 10,000 | 3,00,000 | 5,00,000 | |
| 3. | 2025-26వ ఆర్థిక సంవత్సరము నకు అనగా తేది: 01.04.2025 నుండి తేది: 31.03.2026 వరకు మేకలు, గొర్రెలు వధశాలలో ఫీజు వసూలు చేయు హక్కు కొరకు | 10,000 | 10,000 | 50,000 | |

గమనిక:- ఇతర వివరములకు కార్యాలయ పనివేళలలో సంబంధిత అధికారులను సంప్రదించవలెను.

కమీషనరు
ఆమదాలవలస పురపాలక సంఘం

తెర

# శివుని ఆజ్ఞతోనే వస్తున్న 'కన్నప్ప'

డైనమిక్ హీరో విష్ణు మంచు డ్రీమ్ ప్రాజెక్ట్‌గా 'కన్నప్ప' చిత్రం భారీ ఎత్తున రూపొందుతోంది. అవా ఎంటర్టైన్మెంట్స్, 24 ఫ్రేమ్స్ ఫ్యాక్టరీ బ్యానర్లపై మంచు మోహన్ బాబు నిర్మిస్తున్న ఈ చిత్రానికి ముఖేష్ కుమార్ సింగ్ దర్శకత్వం వహిస్తున్నారు. ఏప్రిల్ 25, 2025న ఈ సినిమా గ్రాండ్ గా విడుదల కానుంది. ఇప్పటికే ఈ చిత్రం నుంచి వచ్చిన ఫస్ట్ లుక్ పోస్టర్లు, టీజర్ అందరినీ ఆకట్టుకున్నాయి. ఇక ఈ మూవీ ప్రమోషన్స్ ను శుక్రవారం నాడు బెంగళూరులో ప్రారంభించారు. అక్కడ ఏర్పాటు చేసిన కార్యక్రమంలో.. డైనమిక్ హీరో విష్ణు మంచు మాట్లాడుతూ, కన్నప్ప ప్రమోషన్స్ ను కన్నడ నేల నుంచి ప్రారంభించడం ఆనందంగా ఉంది. కన్నడ కంఠీరవ రాజ్ కుమార్ మొదటి సారిగా కన్నప్ప చిత్రాన్ని చేశారు. ఆ తరువాత శివ రాజ్ కుమార్ కూడా చేశారు. తెలుగులో స్వర్గీయ శ్రీ కృష్ణంరాజు బాపు రమణ దర్శకత్వంలో కన్నప్ప చేశారు. మళ్లీ ఇప్పుడు మేం కన్నప్ప కథను చెప్పబోతోన్నాం. ఈ తరానికి కన్నప్ప ఎవరు? ఆయన కథ ఏంటి? ఆయన చేసిన గొప్ప కార్యాలు ఏంటి? అని క్లియర్‌గా చూపించాలనే ఈ కన్నప్ప సినిమాను చేస్తున్నాం. ముఖేష్ కుమార్ సింగ్ బుల్లి తెరపై ఓ లెజెండ్. మహాభారతం సీరియల్‌ను అద్భుతంగా తెరకెక్కించారు. ఇండియా నుంచి టీంను న్యూజిలాండ్‌కు తీసుకెళ్లాం. ఇతర దేశాల నుంచి కూడా టెక్నీషియన్లను తీసుకొచ్చాం. శరత్ కుమార్ సెట్‌కి ఆన్ టైంకి వచ్చేవారు. ప్రభు దేవా అన్న అడిగిన వెంటనే మా ప్రాజెక్ట్ కోసం వచ్చారు. అసలు ఈ కథను అనుకున్నప్పుడు రాక్ లైన్ వెంకటేష్‌కే ఫోన్ చేసి చెప్పాను. అద్భుతంగా ఉంటుంది చేయ్ అని ధైర్యాన్ని ఇచ్చారు. శివుని ఆజ్ఞతోనే ఈ చిత్రం ప్రారంభమైందని అనిపిస్తుంది. నాకు ఈ కన్నప్ప ఎంతో ప్రత్యేకం. ఆర్ఆర్ అవ్వక ముందే రాక్ లైన్ వెంకటేష్ ఈ మూవీని చూశారు. అద్భుతంగా వచ్చిందని భరోసానిచ్చారు. ఇక ఆ శివుని ఆశీస్సులతో మేం ఏప్రిల్ 25న 2025 రాబోతోన్నామని అన్నారు.



# 'డాకు మహారాజ్' అఖండ విజయంపై బాలయ్య థాంక్స్

గాడ్ ఆఫ్ మాసెస్ నందమూరి బాలకృష్ణ కథానాయకుడిగా నటించినచిత్రం డాకు మహారాజ్. బ్లాక్‌బస్టర్ దర్శకుడు బాబీ కొల్లి ఈ చిత్రానికి దర్శకత్వం వహించారు. శ్రీకర స్టూడియోస్ సమర్పణలో సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ పతాకాలపై సూర్యదేవర నాగవంశీ, సాయి సౌజన్య భారీ బడ్జెట్ తో ఖడాకు మహారాజ్ఖను నిర్మించారు. తమన్ సంగీతం అందించిన ఈ చిత్రంలో బాబీ డియోల్, ప్రగ్యా జైస్వాల్, శ్రద్ధా శ్రీనాథ్, ఊర్వశి రౌతేలా కీలక పాత్రలు పోషించారు. డాకు మహారాజ్ చిత్రం సంక్రాంతి కానుకగా జనవరి 12న ప్రపంచ వ్యాప్తంగా భారీస్థాయిలో విడుదలైంది. మొదటి షో నుంచే ప్రేక్షకుల నుంచి విశేష స్పందనను సొంతం చేసుకున్న ఈ సినిమా భారీ వసూళ్లతో బాక్సాఫీస్ దగ్గర సంచలనాలు సృష్టిస్తోంది. కేవలం ఐదురోజుల్లోనే రూ.114 కోట్లకు పైగా గ్రాస్ రాబట్టి, బాలకృష్ణ కెరీర్‌లోనే అతి పెద్ద విజయం దిశగా దూసుకుపోతోంది. ఈ నేపథ్యంలో హైదరాబాద్‌లోని ఐటీసీ కోహినూర్‌లో విజయోత్సవ సభను నిర్వహించిన చిత్ర బృందం, డాకు మహారాజ్ సినిమాకి ఇంతటి విజయాన్ని అందించిన అభిమానులకు, ప్రేక్షకులను కృతజ్ఞతలు తెలిపింది. గాడ్ ఆఫ్ మాసెస్ నందమూరి బాలకృష్ణ మాట్లాడుతూ, నేను దైవాన్ని నమ్ముతాను. అలాగే నా తల్లిదండ్రుల ఆశీర్వాదం, కళామతల్లి ఆశీర్వాదం. ఇవన్నీ కలగలిపితే ఒక డాకు మహారాజ్. వరుసగా ఇది నాకు నాలుగో విజయం. కోవిడ్ సమయంలో సాహసించి అఖండ సినిమాను విడుదల చేశాము. ఆ సినిమా అఖండ విజయం సాధించడమే కాకుండా, ప్రేక్షకులు థియేటర్లకు వస్తారనే ధైర్యాన్ని ఇతర సినిమాలకు కలిగించింది. ఆ వీరసింహారెడ్డి, భగవంత్ కేసరి. ప్రతి సినిమాని ఒక ఛాలెంజ్ గా తీసుకొని చేస్తాను. ప్రేక్షకులకు ఎటువంటి సినిమా అందించాలనేది నటీనటులు, దర్శకనిర్మాతలు ఆలోచించుకోవాల్సిన విషయం. ఖడాకు మహారాజ్ఖ కథ అనేది నీటి గురించి. నీటి సమస్య గురించి ప్రజలకు అవగాహన కలిగించిన సినిమా డాకు మహారాజ్. ఒక తెలుగు ఇంజనీర్ రాజస్థాన్ వెళ్లి, అక్కడి ప్రజల కోసం డాకుగా మారడం ఈ సినిమాలో చూశారు. మా సినిమాని ఆదరించి, అఖండమైన విజయాన్ని అందించిన తెలుగు ప్రేక్షకులందరికీ నా హృదయపూర్వక కృతజ్ఞతలు. ప్రతి నటుడు నుంచి అందమైన హావభావాలను రాబట్టుకోగలిగాడు దర్శకుడు బాబీ. నన్ను ఎంతగానో ప్రేమించి, నాలో ఉన్న నట విశ్వరూపాన్ని ఆవిష్కరించేలా చేశాడు. మంచి సన్నివేశాలతో, క్లుప్తంగా, అందంగా సినిమాని రూపొందించాడు. థమన్ గురించి ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. అభిమానులు తన ఇంటిపేరు మార్చేశారు. ఎస్.ఎస్.థమన్ కాదు, నందమూరి థమన్ అంటున్నారు.




# షూటింగ్స్‌తో బిజీగా ఉన్న నిధి అగర్వాల్

యంగ్ టాలెంటెడ్ హీరోయిన్ నిధి అగర్వాల్ ప్రస్తుతం టాలీవుడ్‌లో రెండు భారీ చిత్రాల్లో నటిస్తూ మోస్ట్ హ్యాపెనింగ్ హీరోయిన్‌గా మారింది. ఆమె రెబెల్ స్టార్‌ప్రభాస్‌తో రాజా సాబ్, పవర్ స్టార్ పవన్ కల్యాణ్ సరసన హరి హర వీరమల్లు చిత్రాల్లో నటిస్తోంది. ఈ రెండు సినిమాల షూటింగ్‌లతో బిజీగా ఉంది నిధి. హరి హర వీరమల్లు చిత్రీకరణ విజయవాడలో జరుగుతోంది. ఉదయం 6 గంటల నుంచే షూటింగ్ ప్రారంభమవుతోంది. ఉదయం 6 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు హరి హర వీరమల్లు షూటింగ్‌లో పాల్గొంటున్న నిధి అగర్వాల్ విజయవాడ నుంచి హైదరాబాద్‌కు తిరిగి వచ్చి ఇక్కడ సాయంత్రం రాజా సాబ్ చిత్రీకరణలో జాయిన్ అవుతోంది. ఇలా ఒక రోజులో ఈ రెండు సినిమాల షూటింగ్స్ చేస్తూ తీరిక లేకుండా ఉంది నిధి అగర్వాల్. హరి హర వీరమల్లు సినిమా ఒప్పందంలో భాగంగా తనకు ఈ మధ్యలో వచ్చిన మూవీస్ కు సైన్ చేయలేక వదిలేస్తోంది నిధి అగర్వాల్. అయితే హరి హర వీరమల్లు సినిమా తనకు కోల్పోయిన మూవీస్ కంటే ఎక్కువగా గుర్తింపు, విజయాన్ని తీసుకొస్తుందని ఆమె నమ్ముతోంది. నిధి అగర్వాల్ మరికొన్ని ఇంట్రెస్టింగ్ ప్రాజెక్ట్స్ కు డిస్కషన్స్ జరుపుతోంది.



మిర్నా మీనన్ నయా లుక్



# 24న 'ఐడెంటిటీ' రిలీజ్

అఖిల్ బాయ్, అనాస్ ఖాన్ రచన దర్శకత్వంలో రాజు మల్లియాత్, రాయ్ సిజె నిర్మాతలుగా టోవినో థామస్, త్రిష ప్రధాన పాత్రలు పోషిస్తూ వినయ్ రాయ్, మందిర బేడి తదితరులు కీలకపాత్ర పోషిస్తూ ప్రేక్షకుల ముందుకు వచ్చిన చిత్రం ఐడెంటిటీ. మలయాళంలో విడుదలైన ఈ చిత్రం రెండు వారాలలో 50 కోట్లకుపైగా వసూలు చేసి 2025లో తొలి హిట్ సినిమాగా నిలిచింది. అయితే ఇప్పుడు తెలుగు ప్రేక్షకులకు అత్యంత చెరువుగా మూవీ మాక్స్ శ్రీనివాస్ మామిడాల సమర్పణలో శ్రీ వేదాక్షర మూవీస్ చింతపల్లి రామారావు గారు కలిసి ఈ చిత్రం తెలుగు రాష్ట్రాలలో విడుదల కానుంది. జేక్స్ బెజోయ్ ఈ చిత్రానికి సంగీతాన్ని అందించగా అఖిల్ జార్జ్ సినిమాటో



గ్రఫీ చేశారు. ఈ చిత్రానికి చామన్ చక్కో ఎడిటింగ్ చేశారు. ఆద్యంతం అనేక మలుపులు తిరుగుతూ ప్రేక్షకులకు ఉత్కంఠభరితంగా ప్రేక్షకులు కల్లప్పగించి చూసే విధంగా యాక్షన్ థ్రిల్లర్ చిత్రం ఐడెంటిటీ ఈ నెల 24వ తేదిన తెలుగు ప్రేక్షకుల ముందుకు రానుంది. తారాగణం: టోవినో థామస్, త్రిష, వినయ్ రాయ్, మందిరా బేడి తదితరులు. సాంకేతిక బృందం: రచన దర్శకత్వం: అఖిల్ పాల్, అనాస్ ఖాన్, నిర్మాతలు: రాజు మల్లియాత్, రాయ్ సిజె, సినిమాటోగ్రఫీ: అఖిల్ జార్జ్, ఎడిటర్: చామన్ చక్కో, సంగీతం: జేక్స్ బెజోయ్, సమర్పణ: మూవీ మాక్స్ శ్రీనివాస్ మామిడాల, తెలుగు థియేట్రికల్, డిస్ట్రిబ్యూషన్ రైట్స్: శ్రీ వేదాక్షర మూవీస్ చింతపల్లి రామారావు, పిఆర్ఓ: మధు విఆర్.

# 'లైలా' టీజర్

మాస్ కా దాస్ విశ్వక్సేన్, రామ్ నారాయణ్, సాహు గారపాటి, షైన్ స్క్రీన్స్ లైలా ఇచిపాడ్ టీజర్ రిలీజ్

మాస్ కా దాస్ విశ్వక్సేన్ అప్ కమింగ్ యూత్ ఫుల్ యాక్షన్ ఎంటర్‌టైనర్ లైలా. రామ్ నారాయణ్ దర్శకత్వంలో షైన్ స్క్రీన్స్ బ్యానర్‌పై సాహు గారపాటి నిర్మించిన ఈ మూవీ ఫిబ్రవరి 14న వాలెంటైన్స్ డే రిలీజ్‌కు సిద్ధమవుతోంది. ఈ సినిమా ప్రమోషన్స్ జోరుగా జరుగుతున్నాయి. సోను మోడల్, లైలాగా విశ్వక్సేన్ రెండు డిఫరెంట్ లుక్స్ బజ్ క్రియేట్ చేశాయి. మొదటి సింగిల్ కూడా అద్భుతమైన స్పందనను వచ్చింది. ఈ రోజు మేకర్స్ లైలా ఇచిపాడ్ టీజర్‌ను విడుదల చేశారు. ఈ టీజర్ విశ్వక్సేన్ పాత్ర ద్యుయాలిటీని ఎక్సయిటింగ్‌గా ప్రజెంట్ చేస్తోంది. ఇందులో అతను సోను మోడల్, లైలా కనిపించారు, ఇద్దరు డిఫరెంట్ పెర్సనాలిటీస్‌గా ప్రేక్షకులను నవ్వించి ఆశ్చర్యపరుస్తారు. సోను మోడల్ క్యారెక్టర్‌కు సిటీలో ఒక బ్యూటీ పార్లర్ వుంది, ఆ ప్రాంతంలోని మహిళలతో అతను మాట్లాడటం అక్కడ మగవాళ్ళకి నచ్చదు. సోను చరిస్మా అతన్ని మరిన్ని ఇబ్బందుల్లోకి నెట్టివేస్తుందనే సమయంలో విధి ఊహించని మలుపు తీసుకుంటుంది. ఇది అతను లైలాగా మారడానికి దారితీస్తుంది. విశ్వక్‌సేన్ రెండు పాత్రల అద్భుతంగా పోషించారు. సోను క్యారెక్టర్‌లో ఎనర్జీ అదిరింది. లైలాగా కట్టిపడేశారు. దర్శకుడు రామ్ నారాయణ్ ఫ్రెష్ స్టోరీ టెల్లింగ్ ప్రత్యేకంగా నిలిచింది. రిచర్డ్ ప్రసాద్ ఛాయాగ్రహణం స్టైలిష్ షాట్‌లతో టీజర్ విజువల్ ఎట్రాక్షన్‌ని పెంచుతుంది. లియోన్ జేమ్స్ నేపథ్య సంగీతం ఎనర్జీని పెంచుతుంది. షైన్ స్క్రీన్స్ బ్యానర్‌పై సాహు గారపాటి నిర్మాణ విలువలు గ్రేట్ సినిమాటిక్ ఎక్స్‌పీరియన్స్‌ని అందిస్తున్నాయి. స్క్రీన్‌ప్లేను వాసుదేవ మూర్తి రూపొందించగా, బ్రహ్మ కడలి ఆర్ట్ డైరెక్టర్ పనిచేస్తున్నారు. టీజర్ ఎక్సయిట్మెంట్‌ని క్రియేట్ చేయడంతో పాటు, క్యూరియాసిటీ పెంచింది. ఆకాంక్ష శర్మ కథానాయికగా నటిస్తున్న ఈ చిత్రం రొమాన్స్, యాక్షన్, కామెడీ పర్ఫెక్ట్ బ్లెండ్‌గా వుంటుంది. నటీనటులు: విశ్వక్సేన్, ఆకాంక్ష శర్మ, సాంకేతిక సిబ్బంది:



బ్యానర్: షైన్ స్క్రీన్స్, నిర్మాత: సాహు గారపాటి దర్శకత్వం: రామ్ నారాయణ్, రైటర్: వాసుదేవ మూర్తి, సంగీతం: లియోన్ జేమ్స్ సినిమాటోగ్రాఫర్: రిచర్డ్ ప్రసాద్ ఆర్ట్ డైరెక్టర్: బ్రహ్మ కడలి.

# 24న 'తల్లి మనసు' విడుదల

రచిత మహాలక్ష్మి, కమల్ కామరాజు, సాత్విక్, సాహిత్య ప్రధాన పాత్రధారులుగా తెరకెక్కిన చిత్రం తల్లి మనసు. పూర్వాశ్రమంలో పలువురు ప్రముఖ దర్శకుల వద్ద దర్శకత్వశాఖలో పనిచేసి, అనుభవం గడించిన వి.శ్రీనివాస్ (సిప్పీ) దర్శకుడిగా పరిచయమవుతున్నారు. ముత్యాల మూవీ మేకర్స్ పతాకంపై ప్రముఖ దర్శకుడు ముత్యాల సుబ్బయ్య సమర్పణలో ఆయన తనయుడు ముత్యాల అనంత కిషోర్ తొలి సారి నిర్మాతగా మారి, నిర్మించిన చిత్రమిది. ఇటీవలనే సెన్సార్ కార్యక్రమాలు సైతం పూర్తి చేసుకున్న ఈ చిత్రాన్ని ఈ నెల 24న థియేటర్లలో విడుదల చేస్తున్నామని హైదరాబాద్‌లోని ఫిలిం ఛాంబర్‌లో ఏర్పాటు చేసిన ప్రెస్ మీట్‌లో.. నిర్మాత ముత్యాల అనంత కిషోర్ తెలియజేశారు. చిత్ర సమర్పకులు ముత్యాల సుబ్బయ్య మాట్లాడుతూ, దర్శకుడిగా 50 చిత్రాలు తీశాను. అయితే సొంత చిత్ర నిర్మాణం మునుపు ఎన్నడూ చేయలేదు. మా పెద్ద అబ్బాయి అనంత కిషోర్ నిర్మాతగా ఓ మంచి చిత్రం తీయాలన్న అభిరుచి మేరకు ఈ సినిమాను సొంతగా నిర్మించాం. తల్లికి ఎన్ని నిర్వచనాలు ఇచ్చినా సరిపోవు. అలాంటి తల్లి సబ్జెక్టును తీసుకుని, పాత్రలకు తగ్గ నటీనటులనే ఎంచుకుని ఈ సినిమాను తీశాం. చూస్తున్న ప్రేక్షకులు కథలో, పాత్రలలో పూర్తిగా నిమగ్నమయ్యేవిధంగా సినిమా వచ్చింది. ఇలాంటి మంచి చిత్రాలను ఆదరిస్తే మరిన్ని మంచి చిత్రాలు వస్తాయి అని అన్నారు. ప్రధాన పాత్రధారిణి రచిత మహాలక్ష్మి మాట్లాడుతూ, ఇందులో నేను చేసిన తల్లి పాత్రకు కొందరు ప్రముఖ హీరోయిన్లను నిర్మాత, దర్శకులు సంప్రదించినపుడు కొడుకు పాత్ర ఉన్నందువల్ల తాము చేయమని చెప్పారట. ఈ నేపథ్యంలో ఆ అవకాశం నాకు లభించడం అదృష్టం. ఎందుకంటే మంచి నటనను ప్రదర్శించే అవకాశంతో పాటు నా కెరీర్ అంతా గుర్తుండిపోయే పాత్ర అని అన్నారు. దర్శకుడు వి.శ్రీనివాస్ (సిప్పీ) మాట్లాడుతూ, ఓ తల్లి ఎలాంటి సంఘర్షణలకు గురయ్యిందన్న అంశాన్ని ప్రేక్షకులకు హత్తుకునేలా వైవిధ్యముగా చెప్పాం. భావోద్వేగం, సెంటిమెంట్, ఎంటర్‌టైన్మెంట్ వంటి అంశాల మేళవింపుతో చిత్రం ఉంటుంది. నిర్మాత అభిరుచి లేకపోతే ఇంత మంచి చిత్రం రాదు అని చెప్పారు. ఈ ప్రెస్ మీట్లో ఇంకా హీరోలు కమల్ కామరాజు, సాత్విక్ వర్మ, నటులు దేవీ ప్రసాద్, జబర్దస్త్ ఫణి, రచయిత నివాస్, డీవోపీ సుధాకర్ రెడ్డి తదితరులు పాల్గొని, ప్రేక్షకులు తప్పనిసరిగా చూసి తీరాల్సిన చిత్రమిదని, ఇలాంటి చిత్రానికి పనిచేసిన అనుభూతి ఎప్పటికీ మిగిలిపోతుందని అభివర్ణించారు. ఈ చిత్రంలోని ఇతర ముఖ్యపాత్రలలో, రఘు బాబు, శుభలేఖ సుధాకర్, సాహిత్య, వైష్ణవి,దేవిప్రసాద్, ఆదర్శ్ బాల కృష్ణ, శాంత కుమార్, గౌతం రాజు దేవిశ్రీ.




# 'శివ శంభో' పోస్టర్ లాంచ్

అనంత ఆర్ట్స్ పతాకంపై నర్సింగ్ దర్శకత్వంలో రాజ గోపాల్, దోరవేటి సుగుణ నిర్మిస్తున్న తనికెళ్ల భరణి సుమన్ ముఖ్య పాత్రలో నటించిన చిత్రం శివ శంభో. ఈ సినిమా పోస్టర్ విడుదల ప్రముఖ గాయకుడు మరియు రచయిత, కేంద్ర సాహిత్య అకాడమీ పురస్కార గ్రహీత, ఎమ్మెల్సీ గోరటి వెంకన్న చేతుల మీదుగా చిత్ర బృందం సమక్షంలో విడుదల చేశారు. ఈ చిత్రంతో పరిచయం అవుతున్న హీరో కృష్ణ ఇస్లావత్, హీరోయిన్ కేశవర్ధిని, బేబీ రిషిత తదితరులు ఇందులో ముఖ్య భూమికలు పోషించారు. గోరటి వెంకన్న మాట్లాడుతూ, ఈ సందర్భంగా తెలుగు సాహిత్యం సంస్కృతితో పాటు అన్ని హంగులతో ఈ సినిమా ఉన్నట్లు తెలుస్తుంది. ఈ ఆడియో ఫంక్షన్‌కి తప్పకుండా వస్తా అంటూ చిత్ర బృందానికి అభినందనలు తెలిపారు. మంచి కాన్సెప్ట్‌తో నిర్మించిన ఈ చిత్రం ఘనవిజయం సాధిస్తుందని వెంకన్న పేర్కొన్నారు. దర్శకుడు నర్సింగ్‌ను ప్రత్యేకంగా అభినందించి ఆశీర్వదించారు. మహా శివరాత్రికి సినిమా విడుదల చేసేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు నర్సింగ్ ప్రకటించారు. సినిమా మాటలు, పాటల రచయిత దోరవేటి మాట్లాడుతూ, ఈనాటి సమాజానికి డబ్బుకు, సుఖాలకు, సౌకర్యాలకు కొరత లేదని, మనశ్శాంతి లేక కొట్టుకుంటున్నారని, పరమ శివుని నమ్ముకుంటేనే శాంతి దొరుకుతుందనే సందేశంతో రూపొందిన ఈ చిత్రం అందరికీ నచ్చుతుందన్న ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో దర్శకుడు నర్సింగ్, రచయిత దోరవేటితో పాటు నటీనటులు: వేణు, బేబీ రిషిత, ఎన్. రమేశ్ యాదవ్, అమరేంద్ర మరియు కో ప్రొడ్యూసర్ శ్రీశైలం రెడ్డి, మేనేజర్ చిట్టి బాబు, టెక్నీషియన్ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు. బ్యానర్ :అనంత ఆర్ట్స్ నిర్మాత: రాజా గోపాల్ మరియు దోరవేటి సుగుణ, శ్రీశైలం రెడ్డి, డైరెక్టర్: నర్సింగ్ రావు హీరో హీరోయిన్: కృష్ణ ఇస్లావత్, కేశవర్ధిని బేబీ రిషిత, పాటలు మాటలు, సంగీతం: దోరవేటి, ముఖ్యపాత్రలో: తనికెళ్ళ భరణి, సుమన్, టార్జాన్, విజయ్ రంగరాజన్, చిల్లర వేణు, రామస్వామి, రజాక్, మల్లేశ్, రవిరెడ్డి, రమేష్ యాదవ్, శ్రీకర్, విగ్నేష్, ఆర్టిస్ట్: సాయి మాధవ్ పిఆర్ఓ గోపి జర్నలిస్ట్.



# ఫిబ్రవరి 21న 'జాబిలమ్మ నీకు అంత కోపమా'

సినీ ఇండస్ట్రీలో విలక్షణ కథానాయకుడిగా ధనుష్‌కి ఓ ప్రత్యేకమైన గుర్తింపు ఉంది. హీరోగానే కాకుండా నిర్మాతగా, దర్శకుడిగానూ ఆయన ప్రత్యేకతను చాటుకుంటూంటారు. ఆయన దర్శకత్వంలో రూపొందుతోన్న తాజా చిత్రం 'జాబిలమ్మ నీకు అంత కోపమా'. పా పాండి, రాయన్ చిత్రాల తర్వాత ధనుష్ డైరెక్షన్‌లో తెరకెక్కుతోన్న సినిమా ఇది. ధనుష్ దర్శకత్వంలో ఆర్.కె.ప్రొడక్షన్స్‌తో కలిసి ధనుష్ సొంత నిర్మాణ సంస్థ వండర్‌బార్ ఫిల్మ్స్ ఈ సినిమాను నిర్మిస్తోంది. 2018లో విడుదలైన మారి2 తర్వాత ధనుష్ నిర్మిస్తోన్న సినిమా ఇది. రొమాంటిక్ కామెడీ కథను ధనుష్ రాయటం విశేషం. తమిళంతో పాటు తెలుగులో ఈ సినిమా ఫిబ్రవరి 21న విడుదలవుతుంది. ఈ సినిమా తెలుగు వెర్షన్‌ను ఏషియన్ సురేష్ ఎంటర్‌టైన్‌మెంట్ ఎల్ఎల్‌పి విడుదల చేస్తోంది. ధనుష్ హీరోగా నటిస్తూ దర్శకత్వం వహించిన రాయన్ సినిమాను కూడా ఇదే బ్యానర్ తెలుగులో విడుదల చేసిన సంగతి తెలిసిందే. తాజాగా ఇప్పుడు 'జాబిలమ్మ నీకు అంత కోపమా' సినిమాను తెలుగు రాష్ట్రాల్లో గ్రాండ్ రిలీజ్ చేస్తున్నారు. ఈ చిత్రంలో పవీష్, అనిఖ సురేంద్రన్, ప్రియా ప్రకాష్ వారియర్, మాథ్యూ థామస్, వెంకటేష్ మీనన్, రబియా ఖతూన్, రమ్యా రంగనాథన్ ప్రధాన పాత్రల్లో నటించారు. 'జాబిలమ్మ నీకు అంత కోపమా' సినిమాకు సెన్సేషనల్ మ్యూజిక్



డైరెక్టర్ జి.వి.ప్రకాష్ కుమార్ సంగీతాన్ని అందించగా లియోన్ బ్రిట్టో సినిమాటోగ్రాఫర్‌గా, జి.కె.ప్రసన్న ఎడిటర్‌గా వర్క్ చేశారు.

# ఛాంపియన్స్ ట్రోఫీ, వన్డేలకు భారత్ జట్టు ఖరారు

## సిరాజ్, శాంసన్ ఔట్

## శుభ్‌మన్‌కు వైస్ కెప్టెన్



**న్యూఢిల్లీ:** వచ్చే నెలలో జరిగే ఐసిసి ఛాంపియన్స్ ట్రోఫీ-2025తో పాటు, త్వరలో ఇంగ్లండ్‌తో జరగనున్న మూడు వన్డేలకు భారత్ జట్టు ఖరారైంది. 15 మంది సభ్యులతో కూడిన ఈ జట్టులో కెప్టెన్‌గా రోహిత్ శర్మ నేతృత్వం వహించనున్నాడు. ఈ మేరకు భారత క్రికెట్ నియంత్రణ మండలి (బిసిసిఐ) తమ జట్టును ప్రకటించింది. ఈ మెగా టోర్నీలో భాగమయ్యే ఆటగాళ్ల పేర్లను శనివారం టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మతో కలిసి చీఫ్ సెలక్టర్ అజిత్ అగార్కర్ జట్టు వివరాలను మీడియాకు తెలిపాడు. వన్డేలకు శుభమన్ గిల్ వైస్ కెప్టెన్‌గా నియమించారు. ఈ 15 మంది బృందంలో మహ్మద్ సిరాజ్, సంజూ శాంసన్‌లకు చోటు దక్క లేదు. ఛాంపియన్స్ ట్రోఫీ టీమ్‌లో స్థానం కల్పించిన బుమ్రా, ఇంగ్లండ్‌తో జరిగే వన్డేలకు మాత్రం ఆడటం లేదు. ఫిబ్రవరిలో అతని ఫిట్‌నెస్‌ను అంచనా వేయనున్నారు. ఒక వేళ బుమ్రా ఫిట్ అయితే ఆ టోర్నీలో అతడు ఆడతాడు. ఇంగ్లండ్‌తో జరిగే వన్డే సిరీస్ కోసం బుమ్రా స్థానంలో హర్షిత్ రాణాకు చోటు కల్పించారు. ఇక ఛాంపియన్స్ ట్రోఫీ-2025లో పాల్గొనబోయే భారత జట్టులో రోహిత్ శర్మ (కెప్టెన్), శుబ్మన్ గిల్ (వైస్ కెప్టెన్), యశస్వి జైస్వాల్, విరాట్ కోహ్లి, శ్రేయస్ అయ్యర్, కెఎల్ రాహుల్ (వికెట్ కీపర్), రిషభ్ పంత్ (వికెట్ కీపర్), హార్దిక్ పాండ్యా, రవీంద్ర జడేజా, అక్షర్ పటేల్, కుల్దీప్ యాదవ్, వాషింగ్టన్ సుందర్, జస్ప్రీత్ బుమ్రా (ఫిట్నెస్ ఆధారంగా) మహ్మద్ షమీ, అర్ష్దీప్ సింగ్ ఉన్నారు. కాగా ఫిబ్రవబ్రరి 19 నుంచి పాకిస్తాన్ వేదికగా చాంపియన్స్ ట్రో ఫీ ఆరంభం కానుంది. అయితే, భద్రతా ద్ర కారణాల దృష్ట్యా టీమిండియా అక్కడికి వెళ్లకుండా తటస్థ వేదికైన దుబాయ్‌లో తమ మ్యాచ్‌లను ఆడుతుంది. ఇక ఆతిథ్య జట్టు హోదాలో పాకిస్తాన్ ఈ ఐసిసి ఈవెంటుకు నేరుగా అర్హత సాధించగా, భారత్‌తో జరిగిన వన్డే ప్రపంచ కప్-2023లో అదరగొట్టిన ఏడు జట్లు తమ ప్రదర్శన ఆధారంగా చోటు దక్కించుకున్నాయి. వరల్డ్ కప్ ఛాంపియన్ ఆస్ట్రేలియా, రన్నరప్ టీమిండియాలతో పాటు, న్యూజిలాండ్, సౌతాఫ్రికా, అఫ్ఘనిస్తాన్, బంగ్లాదేశ్, ఇంగ్లండ్ ఈ మెగా టోర్నీకి క్వాలిఫై అయ్యాయి. వన్డే ఫార్మాట్లో జరిగే ఛాంపియన్స్ ట్రోఫీలో ఈ 8 జట్లను 2 గ్రూపులుగా విభజించారు. గ్రూప్ ఎ లో భారత్, న్యూజిలాండ్, పాకిస్థాన్, సౌతాఫ్రికా, గ్రూప్‌బి లో ఆస్ట్రేలియా, అఫ్ఘనిస్తాన్, బంగ్లాదేశ్, ఇంగ్లండ ఉన్నాయి. ఈ టోర్నమెంట్లో భారత్ తమ తొలి మ్యాచ్ బంగ్లాదేశ్‌తో తలపడనుంది. దుబాయ్ వేదికగా ఫిబ్రవరి 20న ఈ మ్యాచ్ జరుగుతుంది. ఇక చిరకాల ప్రత్యర్థులైన టీమిండియా, పాకిస్థాన్ మ్యాచ్ ఫిబ్రవరి 23న జరుగనుంది. కాగా చాంపియన్స్ ట్రో ఫీ కంటే ముందు టీమిండియా స్వదేశంలో ఇంగ్లండ్‌తో పరిమిత ఓవర్ల సిరీస్ ఆడనుంది. ఈ నెల 22 నుంచి ఇరు జట్ల మధ్య తొలి టీ20తో మెగా సమరం మొదలు కానుంది.



### ఖో ఖో ప్రపంచ కప్‌లో..

## సెమీస్‌లో భారత్ జట్లు

### దూసుకెళుతున్న మహిళ, పురుష టీమ్‌లు

**న్యూఢిల్లీ:** స్వదేశంలో జరుగుతున్న తొలి ఖో ఖో ప్రపంచ కప్ టోర్నమెంట్‌లో భారత మహిళల, పురుషుల జట్లు అద్భుత ప్రదర్శన చేస్తున్నాయి. ఈ నేపథ్యంలో రెండు జట్లు సెమీఫైనల్‌కు దూసుకెళ్లాయి. దేశీయ క్రీడలో దుమ్మురేపుతున్న భారత్ జట్లు క్వార్టర్స్‌లో అదే ఆధిపత్యం కనబర్చాయి. ఖో ఖో ప్రపంచ కప్ టోర్నీలో జరుగుతున్న ఆటల్లో భాగంగా జరిగిన మహిళల క్వార్టర్ ఫైనల్లో భారత్ జట్టు 109-16 పాయింట్ల తేడాతో బంగ్లాదేశ్‌ను మట్టి కరిపించింది. వరుసగా ఐదో మ్యాచ్‌లో 100 పాయింట్లకు పైగా స్కోరు చేసిన భారత్ అమ్మాయిలు ఆట ఆరంభం నుంచే చెలరేగిపోయారు. ప్రత్యర్థికి ఏమాత్రం అవకాశం ఇవ్వకుండా వరుస పాయింట్లతో ఉక్కిరి బిక్కిరి చేశారు. కెప్టెన్ ప్రియాంక ఇంగ్లె, నస్రిన్ షేక్, ప్రియాంక, రేష్మ రాథోడ్‌లు తమ సత్తా చాటారు. ఇతర క్వార్టర్ ఫైనల్ మ్యాచ్‌లో ఉగాండా 71-26 పాయింట్ల తేడాతో న్యూజిలాండ్‌పై, దక్షిణాఫ్రికా 51-46 పాయింట్ల తేడాతో కెన్యాపై, నేపాల్ 103-8 పాయింట్ల తేడాతో ఇరాన్‌పై గెలిచి సెమీస్‌లోకి అడుగుపెట్టాయి. ఇక పురుషుల క్వార్టర్ ఫైనల్లో భారత్ 100-40 పాయింట్ల తేడాతో శ్రీలంకను చిత్తుచేసింది. రామ్‌జీ కశ్యప్, ప్రతీక్, ఆదిత్య విజృంభించడంతో తొలి రౌండ్లోనే 58 పాయింట్లు సాధించిన భారత్ చివరి వరకు అదేజోరు కొనసాగించింది. రెండో రౌండ్‌లో తీవ్రంగా పోరాడిన శ్రీలంక ఓటమి అంతరాన్ని తగ్గించగలిగింది. ఇతర మ్యాచ్‌ల్లో దక్షిణాఫ్రికా 58-38తో ఇంగ్లండ్‌పైన, నేపాల్ 67-18తో కెన్యాపై గెలిచి సెమీస్‌కు చేరుకున్నాయి.

### వరల్డ్ టూర్ బ్యాడ్మింటన్ టోర్నీలో..

## ఇంటిదారి పట్టిన సింధు, కిరణ్

### సెమీస్‌కు సాత్విక్, చిరాగ్ జోడీ



**న్యూఢిల్లీ:** స్వదేశంలో జరుగుతున్న ఇండియా ఓపెన్ బ్యాడ్మింటన్ టోర్నీ సింగిల్స్ విభాగాల్లో భారత ఆశలు మోస్తున్న పివి సింధు, కిరణ్ జార్జి పోరాటం ముగిసింది. మహిళల సింగిల్స్‌లో పివి సింధు నిష్క్రమించగా, పురుషుల డబుల్స్‌లో రంకిరెడ్డి సాత్విక్ సాయిరాజ్, చిరాగ్ శెట్టి జోడీ ఇండియా ఓపెన్ బీడబ్ల్యూఎఫ్ సూపర్ 750 ఈవెంట్‌లో సెమీఫైనల్‌కు చేరుకుని త్రివర్ణ పతాకాన్ని రెపరెపలాడించింది. పురుషుల డబుల్స్ విభాగంలో సాత్విక్‌చిరాగ్ ద్వయం తమజోరును కొనసాగిస్తూ సెమీస్‌కు దూసుకెళ్లగా సింధు, జార్జి ఓటములు పాలై నిరాశపరిచారు. ఏకంగా 21 మందితో ఈ టోర్నీ బరిలోకి దిగిన భారత్ తరఫున ఇక మిగిలింది సాత్విక్ జోడీనే కావడం గమనార్హం. ఇందిరాగాంధీ స్టేడియంలో జరిగిన పురుషుల డబుల్స్ క్వార్టర్స్ పోరులో సాత్విక్, చిరాగ్ ద్వయం 21-10, 21-17తో జిన్ యంగ్‌కంగ్ మిన్ హ్యుక్ (దక్షిణ కొరియా) జంటను చిత్తుచేసింది. ఇక సింధు 9-21, 21-19, 17-21తో జార్జియానా మరిస్క (ఇండోనేషియా) చేతిలో పోరాడిఓడింది. పురుషుల సింగిల్స్‌లో కిరణ్ జార్జి 13-21, 19-21తో వెంగ్ హాంగ్ యంగ్ (చైనా)కు తలవంచాడు. సాత్విక్‌సాయిరాజ్ రంకిరెడ్డి మరియు చిరాగ్ శెట్టి గత ఏడాది కొరియాకు చెందిన యోంగ్ జిన్ మరియు కాంగ్ మిన్ హ్యూక్‌లపై సమగ్ర 21-10, 21-17 తేడాతో విజయం సాధించి, రన్నరప్‌గా నిలిచారు. తదుపరి ఏడో సీడ్‌లు తమ వరుసగా రెండో ఫైనల్‌లో స్థానం కోసం ఇండోనేషియాకు చెందిన స్జెఫీ గో మరియు నూర్ ఇజ్జుద్దీన్‌లతో తలపడతారు.

### ఆస్ట్రేలియన్ ఓపెన్ డబుల్స్‌లో..

## బాలాజీ జోడీ ఓటమి

**న్యూఢిల్లీ:** ఆస్ట్రేలియన్ ఓపెన్ పురుషుల డబుల్స్‌లో ఎన్ శ్రీరాం బాలాజీ, మిగుల్ ఏంజెల్ రియాస్ వరేలా జోడి.. రెండో రౌండ్‌లో ఓడిపోయింది. భారత ఆటగాడు బాలాజీ, మెక్సికో ప్లేయర్ వరేలా.. ఇద్దరూ గట్టి పోటీ ఇచ్చినా.. 67 (7), 64, 36 స్కోరుతో పోర్చుగీస్ జోడి నునో బోర్జెస్, ఫ్రాన్సిస్కో కాబ్రల్ చేతిలో పరాజయం చవిచూశారు. సుమారు రెండు గంటల 9 నిమిషాల పాటు మ్యాచ్ రసవత్తరంగా సాగింది. తొలి సెట్ 56 నిమిషాలపాటు హోరాహోరీగా సాగింది. ట్రైబేకర్‌లో బోర్జెస్, కాబ్రల్ జోడి వత్తిడిలో పైచేయిసాధించింది. ఆ తర్వాత రెండో సెట్‌లో ఇండో మెక్సికన్ జోడి తీవ్రంగా పోరాడింది. కీలకమైన మూడవ సెట్‌లో బోర్జెస్‌కాబ్రల్ జోడి ఆధిపత్యాన్ని ప్రదర్శించింది. అంతకు ముందు జరిగిన ఆస్ట్రేలియన్ ఓపెన్‌లో భారత ఆటగాడు ఎన్ శ్రీరామ్ బాలాజీ మరియు అతని మెక్సికన్ భాగస్వామి మిగ్యుల్ ఏంజెల్ రెయెస్‌వరేలా రాబిన్ హాస్ మరియు అలెగ్జాండర్ నెదోవిసోవ్‌లపై వరుస సెట్లలో విజయం సాధించి రెండో రౌండ్‌లోకి ప్రవేశించారు. బాలాజీ మరియు రెయెస్ వరేలా తమ ప్రత్యర్థుల 16తో పోలిస్తే 23 మంది విజేతలను అధిగమించి అత్యుత్తమ నిలకడ ప్రదర్శించారు.

## దేశవాళీ క్రికెట్‌కై స్టార్ ఆటగాళ్ల క్యూ



**న్యూఢిల్లీ:** బోర్డర్ గవాస్కర్ ట్రోఫీలో భారత్ పేలవ ప్రదర్శన చేసిన విషయం తెలిసిందే. తొలి మ్యాచ్‌లో గెలిచినప్పటికీ ఆ తర్వాత వరుసగా మ్యాచ్‌లు ఓడిపోయి సిరీస్‌ను 31తో కోల్పోయింది. దీంతో ఈ సిరీస్ తర్వాత భారత జట్టును ప్రక్షాళన చేస్తారనే వార్తలువచ్చాయి. ఇందులో భాగంగా ఇటీవల కాలంలో భారత జట్టు టెస్టుల్లో పేలవ ప్రదర్శన చేస్తున్న నేపథ్యంలో బిసిసిఐ కీలక నిర్ణయం తీసుకుంది. సీనియర్ ప్లేయర్లు విరాట్ కోహ్లి, రోహిత్ శర్మ, రవీంద్ర జడేజాలకు ఉద్వాసన తప్పదని ప్రచారం జరిగింది. అయితే ఈ సిరీస్‌పై బిసిసిఐ సమీక్ష సమావేశం నిర్వహించింది.

ఇందులో ఆటగాళ్లపై చర్యలు తీసుకోనప్ప టికీ డొమెస్టిక్ క్రికెట్‌లో ఆడాలని సూచించింది. జాతీయ జట్టు ఎంపికకు పరిగణలోకి తీసుకోవాలంటే ఇకపై ఆటగాళ్లు దేశవాలీ క్రికెట్‌లో తప్పనిసరిగా ఆడాలి. ఆటగాళ్లు బిసిసిఐ సెంట్రల్ కాంట్రాక్ట్ పొందాలంటే కూడా దేశవాళీ క్రికెట్‌లో తప్పనిసరిగా ఆడాలి. కాగా ప్రపంచ కప్ 2024 తర్వాత విరాట్ కోహ్లి, రోహిత్ శర్మలు ఆ ఫార్మాట్‌కు గుడ్‌బై చెప్పేశారు. ఇక త్వరలో ఇంగ్లాండ్‌తో జరగనున్న టి20 సిరీస్‌కు రిషభ్ పంత్‌ను ఎంపిక చేయలేదు. అతడికి విశ్రాంతి ఇచ్చారు. దీంతో ఈ ముగ్గురు రంజీ ట్రోఫీలో ఆడాలని డిసైడ్ అయినట్లు తెలుస్తోంది.


# వాణిజ్యం

## ప్రపంచంలో తొలి 'సిఎన్‌జి' స్కూటర్

**ముంబై, జనవరి 19:** ప్రముఖ ద్విచక్ర వాహన తయారీ సంస్థ టీవీఎస్ మోటార్ ప్రపంచంలోనే తొలి సిఎన్‌జి స్కూటర్‌ను తీసుకురానుంది. దీని కోసం సన్నాహాలు మొదలు పెట్టింది. భారత్ మొబిలిటీ ఎక్స్‌పో 2025లో టీవీఎస్ తన ఫస్ట్ సిఎన్‌జి స్కూటర్‌ను ఆవి ష్కరించింది. జుపిటర్ 125 సిఎన్‌జి పేరుతో దీన్ని పరిచయం చేసింది. సందర్శన సందర్భంగా స్కూటర్‌లోని కొన్ని ఫీచర్లను రివీల్ చేసింది. టీవీఎస్ జుపిటర్ 125 సిఎన్‌జిలో 124.8సీసీ, సింగిల్ సిలిండర్, ఎయిర్‌కూల్డ్ బై ఫ్యూయల్ ఇంజిన్ ఉంటుంది. ఇది 7.2 హార్స్, ఉత్పత్తి చేస్తుంది. సీవీటీ ఆటోమేటెడ్ గేర్బాక్స్ ఈ స్కూటర్ను తీసుకురానుంది. టాప్‌స్పీడ్ గంటకు 80.5కి రెండు ఇంధన కిలోల సరఫరాతో ఈ స్కూటర్2 లీటర్ల పెట్రోల్ ట్యాంక్, 1.4ల సామర్థ్యం గల సీఎన్‌జీ సిలిండర్ ఉంటాయి. స్కూటర్ ముందు భాగంలో ఫ్యూయల్ ఫిల్లర్ క్యాప్ ఉంటుంది. ఇక సిఎన్‌జి నాజిల్ సీటు వద్ద ఉంటుంది. సిఎన్‌జి పెట్రోల్ కంబైండ్ రేంజ్ 226 కిటకిట ఇస్తుందని టీవీఎస్ గుర్తిం చింది. ఇంటికి మాక్స్ బాడీతో జూపిటర్ 125 సిఎన్‌జిని తీసుకురానున్నారు. ఎస్ఈడీ హెడ్‌లైట్, మొబైల్ ఛార్జింగ్ పోర్ట్, ఆల్‌ఇన్‌వన్ లాక్, సైడ్ స్టాండ్ ఇండికేటర్ వంటి ఫీచర్లు ఉన్నాయి. ఎకోథ్రస్ట్ ఫ్యూయల్ ఇంజెక్షన్, ఇంటెలిగో టెక్నాలజీతో వస్తోంది. టీవీఎస్ జూపిటర్‌తో పాటు ఇథనాల్లో నడిచే రైడర్ 125ను ఆవి ష్కరించింది.

## టెల్కోలకు రూ.లక్ష కోట్ల ఊరట!

**ముంబై, జనవరి 19:** టెలికాం కంపెనీలను ఆదుకునేందుకు కేంద్ర ప్రభుత్వం మరో కీలక నిర్ణయం దిశగా అడుగులు వేస్తోంది. ఏజీఆర్ (స్థూల సర్దుబాటు ఆదాయం) బకాయిల్లో పెద్ద మొత్తంలో మాఫీ చేయాలని చూస్తోంది. టెలికాం కంపెనీలకు దాదాపు రూ.లక్ష కోట్ల మేరఊరట లభించే అవకాశం ఉంది. గతంలో దక్కించుకున్న స్పెక్ట్రమ్‌కుగానూ బ్యాంక్ గ్యారెంటీలు సమర్పించాలన్న నిబంధనను ఇటీవల తొలగించిన ప్రభుత్వం, మరోవిడత ఊరటకు సిద్ధమైనట్లు కథనాలు వెలువడ్డాయి. తాజా నిర్ణయంతో ముఖ్యంగా వొడాఫోన్ ఐడియా, ఎయిర్‌టెల్ వంటి సంస్థలకు మేలు చేకూర్చే అవకాశం ఉందని విశ్లేషకులు నిర్ధారించారు. ఏజీఆర్ విషయంలో ప్రభుత్వ నిర్వహణను సుప్రీంకోర్టు సమర్థిస్తూ తీర్పు వెలువరించడంతో ఆయా కంపెనీలపై దాదాపు రూ.1.47కోట్ల మేర భారం పడిపోయింది. ఇందులో దాదాపు 75 శాతం మేర వడ్డీ, పెనాల్టీ, పెనాల్టీ మీద వడ్డీని పొందుతున్నారు. వొడాఫోన్ ఐడియానే అత్యధికంగా చెల్లించాల్సి ఉండగా.. ఎయిర్‌టెల్, టాటా టెలీ సర్వీసెస్ రెండు, మూడు స్థానాల్లో ఉన్నాయి. 2025 మార్చి నాటికి వొడాఫోన్ ఐడియా బకాయిలు రూ.80వేల కోట్లకు, ఎయిర్‌టెల్ బకాయిలు రూ.42వేల కోట్లకు పెరిగే అవకాశం ఉందని టెలికాం వర్గాలు చెబుతున్నాయి. టెలికాం కంపెనీల ప్రతినిధులతో



టెలికాం విభాగం పలుమార్లు సమావేశమైంది. ఈసందర్భంగా ఆర్థికంగా తాము ఒత్తిడిని ఎదుర్కొంటున్న ఆయా కంపెనీలు ప్రభుత్వం దృష్టికి తెచ్చాయి. ఈ నేపథ్యంలో వడ్డీపై 50శాతం, పెనాల్టీలు, పెనాల్టీలపై విధించిన వడ్డీని 100 శాతం మేర మాఫీకి ప్రభుత్వం యోచిస్తున్నట్లు తెలిపాయి. ఈ ప్రతిపాదన యధాతథంగా కార్యరూపం దాల్చితే దాదాపు రూ.లక్ష కోట్ల మేర టెలికాం కంపెనీలకు ఊరట లభించనుంది. ముఖ్యంగా అప్పుల ఊబిలో కూరుకుపోయిన వొడాఫోన్ ఐడియాకు భారీఊరట లభించనుంది. ఈ నిర్ణయం వల్ల ఆ కంపెనీ బకాయిలు దాదాపు రూ.52 వేల కోట్ల మేర తగ్గనున్నాయి. ఎయిర్‌టెల్‌కు రూ.38వేల కోట్లు, టాటా టెలీసర్వీసెస్‌కు రూ.14 వేలకోట్ల మేర ఊరట లభించనుంది.


## క్రిప్టోకు కలిసొచ్చే కాలం

**వాషింగ్టన్, జనవరి 19:** గత నెలలో అమెరికా అధ్యక్ష ఎన్నికలు జరిగిన సంగతి మీకు తెలిసే ఉంటుంది. అయితే జనవరి 20న అమెరికా 47వ అధ్యక్షుడిగా డొనాల్డ్ ట్రంప్ బాధ్యతలు చేపట్టనున్నారు. ఈ తరుణంలో అమెరికా క్రిప్టోకరెన్సీకి జాతీయ ప్రాధాన్య త ఇచ్చే ఆర్డర్‌ను జారీ చేయాలని యోచిస్తున్నట్లు బ్లూమ్‌బెర్గ్ నివేదించింది. ఈ చర్య పాలసీ మార్పును సూచిస్తుందని అలాగే ప్రభుత్వ నిర్ణయాలను రూపొందించడంలో క్రిప్టో పరిశ్రమకు మరింత ప్రముఖ పాత్రను అందించాలని భావిస్తున్నారు. నివేదికలో పేర్కొన్న సమాచారం ప్రకారం, ఈ ఆర్డర్ క్రిప్టోకరెన్సీకి జాతీయ హోదా సూచిస్తుంది, పరిశ్రమతో సహకరించడానికి ప్రభుత్వ ఏజెన్సీలను ప్రోత్సహిస్తుం ది. దీనికితోడు క్రిప్టోకరెన్సీ సలహా మండలిని ఏర్పాటు చేసే అవకాశం ఉంది. బిట్‌కాయిన్ 101,021.39 బిలియన్ డాలర్ల మార్కెట్ క్యాప్‌తో 2 లక్షల కోట్ల వద్ద ట్రేడవు తోంది. డోనాల్డ్ ట్రంప్ ఇనాగురాల్ కమిటీకి కాయిన్‌బేస్, రిపుల్ వంటి ప్రముఖ సంస్థల నుండి విరాళాలతో సహా క్రిప్టోకరెన్సీ పరిశ్రమ నుండి గొప్ప సపోర్ట్ అందుకున్నారు. అతని రెండవ పదవీకాలం ప్రారంభానికి కొద్ది రోజుల ముందు వైట్ హౌస్‌లో పరిశ్రమ అడ్మినిస్ట్రేషన్‌తో సంబం ధాలను జరుపుకుంటూ వాషింగ్టన్‌లో క్రిప్టో బాల్ ప్రారంభం చేసుకునేందుకు సిద్ధమైంది.

మాజీ అధ్యక్షుడు జో బైడెన్ పరి పాలనలో ఎన్నో నియంత్రణ సవాళ్లను ఎదుర్కొన్న క్రిప్టో రంగానికి ఈ చొరవ భారీ మార్పును సూచిస్తుంది.



సెక్యూరిటీస్ అండ్ ఎక్స్ఛేంజ్ కమిషన్‌తో సహా ఫెడరల్ ఏజెన్సీలు ఇటీవలి సంవత్సరాలలో క్రిప్టో కంపెనీలకు వ్యతిరేకంగా 100 కంటే పైగా అమలు చర్యలను ప్రారంభించాయి. ఎగ్జిక్యూటివ్ ఆర్డర్‌లో అన్ని ప్రభుత్వ ఏజెన్సీలు డిజిటల్ ఆస్తులపై వాటి విధానాలను సమీక్షి ంచాల్సిన ఆదేశాలు ఉండవచ్చు. క్రిప్టోకరెన్సీ సంస్థలకు సంబంధించిన వాజ్యం గురించి కూడా చర్చ జరుగుతోంది అని సంబంధిత వర్గాలు బ్లూమ్‌బెర్గ్‌కి తెలిపాయి. అయితే బినాన్స్ హోల్డింగ్ లిమిటెడ్ వంటి ప్రముఖ కంపెనీలకు వ్యతిరేకంగా చట్టపరమైన చర్యలను నిలిపివేయవచ్చు, ఈ చర్యను పరిశ్రమ అత్యంత ప్రాధాన్యతగా పరిగణించింది. పరిశీలనలో ఉన్న మరో కీలక అంశం జాతీయ బిట్‌కాయిన్ స్టాక్‌పైల్‌ను సృష్టించడం అని నివేదిక పేర్కొంది.




Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Flat.No. 22, G Block ,Industrial park Auto Nagar , Gajuwaka, Visakhapatnam-530 012, Phones:2706784,2706785,2706786,2706787,2706622, Fax: 2706522, RNI No.64864/96, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.No. H/SD/337/12-14.